UNIVERSAL
LIBRARY
OU_204622
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81.1 N21 K Accession No. T112

Author నారాయణ తీర్థ

Title కృష్ణ లీలా తరంగిణి

This book should be returned on or before the date last marked below.

శ్రీ కృ ష్ణ.



శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ.

ఆంధ్రకావ్యసంగ్రహము.



హవిళ్ళ. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

మద్రాసు, 1916.

All Rights Reserved.

అకారాదితరఙ్గసూచీపత్రము.

కీర్తనసంఖ్య.		పుటసంఖ్య.
7	అక్రూరోగమయాతి	247
6	అగ్రేసరోమహాత్మానాం	13
1	అద్వయమఖండిత	164
11	అరణిపాత్రపాలాశకుశ	92
21	అనధారయమామిశ్వరం	34
6	అవలోకయతశ్రీగోవిందం	266
13	అశేషలోకకారణం	21
9	అసురారణ్యకుఠారో	14
8	ఆయాతిదేవకీదివ్య	13
11	ఆయాతిచతురాస్యో	16
13	ఆయాహిమాధవ	65
3	ఆయాతిశ్రీరుక్మిణీశనైరిహ	291
1	ఆయాహిప్రజయువ	126
7	ఆయాతినాగదారకదంబం	111
16	ఆలోకయేరుక్మిణి	327
4	ఆలోకయే శ్రీ	78
3	ఆవరణంమమనహితే	129
5	ఇతివదతిహిగోపీ	278
4	ఇంద్రయాగసమారంభ	132
1	ఉత్సాహంసర్వభూతానాం	271

కీర్తనసంఖ్య.		పుటసంఖ్య.
1	ఏకాంతభక్తిసంయుక్తః	234
4	ఏహిఏహివిజయగోపాల	262
9	ఏహిముదందేహిశ్రీ	54
10	ఏహిముదంమమదేహి	57
10	కథయకథయమాధవం	225
7	కరుణయాఽవలోకయమాం	155
9	కలధగవతికలితఘన	222
4	కలయకల్యాణాని	45
5	కలయతగోపికారుణ్య	81
12	కలయతవనభువికమలేక్షణ	194
5	కలయతవనభువికామగతిం	107
11	కలయతసురవనితా	192
12	కలయయశోచేతవ	62
3	కలయేదేవమిహసుఖకందం	179
12	కల్యాణంభవతుసదా	319
6	కంసాసురసంహరణం	281
3	కామమోహానికథయ	261
7	కాంక్షేతివరప్రసాదం	301
4	కిమురాజతేరాజసదసి	276
2	కుబ్జాసమాయాతిగోవింద	260

కీర్తనసంఖ్య.		పుటసంఖ్య.
8	సహచరిసమరస	219
6	సహస్రామరసేవితః	136
9	సురలోకవనితా	190
8	స్వామినంతనమాలినం	249
16	హరిమోడే శ్రీహరిమోడే	72
11	హరిమేకరసాకృతి మధునా	227
3	హలీబలీచముసలీ	77
10	హే కంసరాజసుత	15
6	హేరామహేకృష్ణ	245

విషయసూచిక.

విషయము.		పుట.
ప్రథమతరఙ్గము.		
మంగళాచరణము	...	1
అధికారినిరూపణము	...	11
ప్రబంధప్రతిపాద్యకథాసంగ్రహము	...	,,
ఆశరీరవాణీశ్రవణము	...	14
కంసప్రతిజ్ఞ	...	15
దేవకీవసుదేవులకారాగృహప్రవేశము	...	16
భూదేవి భగవంతుని శరణంబు వేఁడుట	...	17
శ్రీమన్నారాయణుసన్నిధికి సనకాదు లేతెంచుట	...	18
బ్రహ్మాదులు భగవంతుని స్తుతించుట	...	23
శ్రీకృష్ణావతారఘట్టము	...	27
బ్రహ్మాదులు కృష్ణు నుతించుట	...	28
దేవకీవసుదేవులు కృష్ణు స్తుతించుట	...	31
వసుదేవుఁడు భగవత్ప్రేరణచే కృష్ణుని గోకులమునకుఁ జేర్చుట	...	34
దుర్గావిలాసము	...	37
ద్వితీయతరఙ్గము.		
బాలలీలాకథాసంగ్రహము	...	40
నందయశోదాదులు రామకృష్ణుల లాలించుట	...	41
గర్గాచార్యుఁడు బాలురకు నామకరణముసేయుట	...	47

విషయము.		పుట.
యమళార్జునభంజనము	...	67
వత్సపాలవావర్ణనము	...	76
రామకృష్ణులు గోవులఁ గాచుట	...	77

చతుర్థతరఙ్గము.

కథాసంగ్రహము	...	103
బలరామకృష్ణులు గొల్లలఁ బాలించుట	...	106
కాళీయమర్దనము	...	109
శ్రీకృష్ణుఁడు కాళీయుని శిక్షించుట	...	113
శ్రీరామకృష్ణులు ఖరాదిరాక్షసులం జంపుట	...	114
భాండీరకవనవర్ణనము	...	116
ప్రలంబాఘబకాదివధ	...	119
దావానలభక్షణము	...	122

పఞ్చమతరఙ్గము.

కథాసంగ్రహము	...	125
గోపీవస్త్రాపహరణము	...	,,
శ్రీకృష్ణగోపీసంవాదము	...	129
గోవర్ధనోద్ధరణము	...	132
ఇంద్రకామధేనువులు శ్రీకృష్ణుని నుతించుట	...	136

షష్ఠతరఙ్గము.

కథాసంగ్రహము	...	142
శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనము	...	,,
శరద్ఋతువర్ణనము	...	145
గోపిక లన్యోన్యము సరససల్లాపంబు లాడుట	...	147
కృష్ణుఁడు గోపికలకు నీతిమార్గ ముపదేశించుట	...	150

విషయము.		పుట.
గోపికలు కృష్ణు నుతించుట	...	152
శ్రీకృష్ణుఁడు గోపికలం బరిగ్రహించుట	...	158

సప్తమతరఙ్గము.

కథాసంగ్రహము	...	161
శ్రీకృష్ణుఁడు గోపికలకుఁదత్త్వోపదేశము సేయుట	...	,,
రాసక్రీడావర్ణనము	...	174

అష్టమతరఙ్గము.

కథాసంగ్రహము	...	195
గోపికాగీతలు	...	196
శ్రీకృష్ణుని యంతర్ధానము	...	201
కృష్ణాన్వేషణము	...	202
శ్రీకృష్ణసాక్షాత్కారము	...	208
రాధాకృష్ణసంవాదము	...	222
గోపికలు కృష్ణునిగూర్చి రాధ నడుగుట	...	225
రాధ గోపికలకు శ్రీకృష్ణుని పరతత్త్వముం జెప్పుట	...	227

నవమతరఙ్గము.

కథాసంగ్రహము	...	233
కంసాక్రూరసంవాదము	...	,,
అక్రూరుఁడు బృందావనమున కేతెంచుట	...	236
అక్రూరుఁడు కృష్ణుని సేవించుట	...	241
అక్రూరుఁడు రామకృష్ణుల మేల్కొల్పుట	...	245
శ్రీకృష్ణుఁడక్రూరునితోడ మథురాపురికి వేంచేయుట	...	247
మథురాపురీవర్ణనము	...	254

విషయము.		పుట.
దశమతరఙ్గము.		
కథాసంగ్రహము.	...	256
మథురాపురీపౌరస్త్రీలు రామకృష్ణుల వర్ణించుట	...	258
శ్రీకృష్ణుఁడు కుబ్జనను గ్రహించుట	...	260
శ్రీకృష్ణుఁడు కువలయాపీడాదుల వధించుట.	...	,,
దేవతలు కంససభం జేరిన శ్రీకృష్ణు నుతించుట	...	266
కంసవధ	...	268
ఉద్ధవుఁడు గోపికలమాటల కృష్ణున కెఱిఁగించుట	...	278
ఏకాదశతరఙ్గము.		
కథాసంగ్రహము	...	270
గోపికోద్ధవసంవాదము	...	271
భ్రమరగీతలు	...	272
కాలయవనాదివధ.	...	282
ద్వాదశతరఙ్గము.		
కథాసంగ్రహము.	...	289
రుక్మిణీ మనోనిశ్చయము	...	292
రుక్మిణీ శ్రీకృష్ణునకుఁ బత్రిక సంపుట	...	298
రుక్మిణీవిరహము	...	304
రుక్మిణీస్వయంవరము	...	307
లగ్నాష్టకము	...	314
రుక్మిణీకల్యాణము	...	317
శ్రీకృష్ణుఁడు జాంబవతి మున్నగువారలఁ బెండ్లియాడుట	...	326
మంగళము.	...	331



శ్రీరస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

ప్రథమతరఙ్గము.

అవతారిక. గ్రంథకర్త విఘ్ననివారణార్థమై యిష్టదేవతాభివాదనమును నాచరించుచు అందుఁ దొలుత విఘ్నేశ్వరునిఁ బలంచుచున్నాఁడు.—

మంగళాచరణము.

శ్లో. హిమగిరితనయాపత్యం హేమాచలచాపసముదితం తేజఃకిమపిమహత్తమమాద్యం స్మర్తవ్యం విఘ్నతిమిరహరణాయ.
గిరిరాజసుతాసూనుఃకరిరాజనరాననఃపరిపంథిగణధ్వంసీ సురసేవ్యో విరాజతే. 2

తాత్పర్యము. తాను నిత్యసిద్ధుఁడగునాదిపురుషుఁ డైనను లీలార్థము పార్వతీదేవియందుఁ బరమేశ్వరునివలన గజాననరూపముగ నవతరించినపర మాత్మను విఘ్ననివారణార్థము సేవించు చున్నాఁడను.

౧. సౌరాష్ట్రరాగము - ఆటతాళము. (మోహన - చాపు.)

ప. జయజయ స్వామిన్ జయజయ
అ. జయజయ జిత్వైరి వర్గప్రచండ
జయజయ గజముఖ జయపక్షతుండ
1. మూషకవాహన మునిజననంద్య
దోషరహిత దళితాసురబృంద
శేషభూషణ శైవవారిధిచంద్ర
పోషితపరిజన పుణ్యైకకంద

2. అద్రిసుతాసుత అనవద్యచరిత
భద్ర భక్తభవ భయహర ముదిత
రుద్రోదిత ఋజు మస్తకసహిత
సద్రూప సరసిజ సముదితవినుత

3. లంబోదర ధీర లావణ్యసార
కంబుసుధానిధి కర్పూరగౌర
సాంబ సదాశివ సత్కృతిచతుర
సామవేదగీత సకలాధార

4. శక్రాదిసురగణ సన్నుతచరణ
శాతకుంభమణి దివ్యాభరణ
ధిక్కృతఘనవిఘ్న తిమిరావరణ
ధీరనారాయణ తీర్థసుకరుణ

ప - అ. స్వామీ! ఆశ్రయించినవారివిఘ్నములను అవలీలగ నణచు నట్టి విఘ్నేశ్వరా! నీవే సకలలోకముల నగ్రపూజ్యుడవు గదా!.

1. మూషకవాహనము నెక్కువాడ వనియును, అవిద్యాదిదోషములు లేనివాడ వనియును, శత్రువుల సంహరించువాడ వనియును, నాగాభరణముల ధరించువాడ వనియును, శివభక్తులకు సంతోషము గలిగించువాడ వనియును, నిన్నాశ్రయించినవారిని సంరక్షించు వనియును, సకలధర్మములకు మూలభూతుడ వనియును నిన్ను మునీంద్రులు స్తోత్రము చేయుచున్నారు.

2. పార్వతీదేవికిని బుత్రుడ వై పవిత్ర మైనచారిత్రముగలవాడవై పుణ్యాత్ములైనభక్తులకు సంసారభయమును హరించువాడ వై నిత్యసంతోషము గలవాడ వై రుద్రునివలె నుపయించినవాడ వై, చక్కనిశిరస్సుగలవాడ వై సద్రూపుడవైన శ్రీగణనాథా! నిన్ను బ్రహ్మాదులు తలంచి నుతించుచున్నారు.

3. జాబిలొజ్జగలవాడ వనియును, లావణ్యకాంతి మీఱినవాడ వనియును, శంఖము, చంద్రుడు, పచ్చకర్పూరము వీనివలె శుభ్రవర్ణముగలవాడ

వనియును, పరమేశ్వరుని భూజించుటయందు ఆసక్తిగలవాఁడ వనియును, సకలప్రపంచమునకు నాధారభూతుఁడ వనియును సామవేదము నిన్నుఁ గూర్చి పాడుచున్నది.

4. ఇంద్రాదిదేవగణములచే స్తుతింపఁబడినవాఁడ నై సువర్ణరత్నాభరణముల ధరించినవాఁడ నై విష్ణుము లను-చీఁకట్లకు సూర్యుఁడ వై వెలుంగుచు శ్రీవారాయణతీర్థు లనెడు యతీశ్వరుని గరుణించుగణేశ్వరా! నీకు నమస్కారములు సేయుచున్నారము.

శ్లో. అమృతకలశహస్తం శ్రీపతే ర్యానకేతుం,
సురరిపుతిమిరారిం సోమసూర్యాదిగీతం,
అమితబల మశేషప్రాణినాం ప్రాణభూతం
నిగమమయసుభాంగం భావయే మ్యాస్యకామం. 3

ఆవ. వేదస్వరూపుఁ డగుగరుడుని దలంచుచున్నారు.—

స్వర్గలోకమున దేవగణముల నందఱిని గెల్చి యమృతకలశముఁ దెచ్చిన వాఁడును, శ్రీమన్నారాయణునకు ధ్వజ మైనవాఁడును, శత్రువు లనెడుచీఁక ట్లకు సూర్యుఁ డై పూపుపూనువాఁడును, చంద్రసూర్యాదు లనువారిచేఁ గొనియాడఁబడినవాఁడును. సర్వలోకమును మించినబలముగలవాఁడును, సర్వప్రాణులకును ప్రాణస్వరూపుఁ డయినవాఁడును, వేదస్వరూప మైనవాఁడును దివ్యమంగళవిగ్రహము గలవాఁడును, సర్వార్థసిద్ధిగలవాఁడును నగు శ్రీగరుత్మంతుని నాశ్రయంబునఁ దలంచుచున్నాను.

శ్లో. వైనతేయం విరాజంతం విష్ణువాహన ముత్తమం,
వైకుంఠాశ్రయ మామ్నాయకాయం గాయామి కామసమమ్.

వినతాదేవిసుపుత్రుఁ డై శ్రీవిష్ణుదేవుని యుత్తమవాహ మై, శ్రీవైకుంఠమునందు నివసించుచు వేదస్వరూపుఁ డై, యాశ్రయించినవారియిష్టార్థములనిచ్చునట్టి గరుత్మంతునిఁ గూర్చి పాడుచున్నాఁడను.

౨. ముఖారిరాగము - ఆటతాళము.

ప. శ్రీనారాయణవాహన-శ్రిత మునిజనమండలపావన

అ. వినతావరతనయ వేదాంగశుభకాయ
వివిధవిశ్వాలయ వీరమాంపాలయ

1. సకలజగత్ప్రాణదాయక-సుర సన్నుతసర్వవినాయక
వికటాసురదివువిదారక-విశ్వ విపులకల్యాణవిధాయక
అకళంకశితికంఠ ఆశ్రితనైకుంఠ
వికచకమలతుండ విగతమోహకాండ
శకలితపాషండ శత్రుహరిప్రచండ
అధికబలోద్దండ అద్భుతదోర్దండ

2. అశుభతిమిరచండభాస్కర-సామ విశదఘుమోమసకుభాసుర
మశకీకృతసకలాసుర-మంజు నుణిరశనాశేషశుభకర
అసురభయంకర అమృతకలశహార
కుసుమనిచయభార క్రూరభుజగహార
అసదృశాచలాకార ఆశ్రితశుభకర
లసదరుణాధర లీలామయశరీర

3. నిరవధికామలపరాక్రమ-నిత్య నిర్మలఖలదురతివిక్రమ
మురరిపుచరణాబ్జసంభ్రమ-ముని నారాయణతీర్థమతిరను
అరవిందలోచన అఘబంధమోచన
సురరిపుశాసన సోమరవినయన
పరిజనపాలన పామరవిదళన
గురుకృతసేవన గోకులభవన

ప-అ. శ్రీమన్నారాయణునికి వాహనమై మునిగణములఁ బరిపాలించు మహానుభావా !.

1. వినతాదేవికి పుత్రరత్నమును నై వేదరూప మగుమంగళవిగ్రహముఁ గలవాఁడ నై సర్వలోకాధారుఁడ నైనట్టియాకరా ! నన్నుఁ గాపాడుమా.

2. సకలలోకములకును ప్రాణముల నిచ్చువాఁడ నై, సకలదేవతలచే స్తుతింపఁబడినవాఁడ నై, పక్షికులముల కెల్లను రాజనై, దుష్టశత్రువుల సంహరించువాఁడ నై, సకలలోకములకు మిగుల శుభములఁ గలిగించువాఁడనై, శివునిసఖ్యముగలవాఁడనై, విష్ణుదేవు నాశ్రయించినవాఁడనై, సంతోషముచే వికసించిన హృదయకమలముగలవాఁడ నై, అజ్ఞానమును ఖండించువాఁడ నై, పాషండులను సంహరించువాఁడనై, శత్రుసంహారమునందు మిగుల నుగ్రుఁడ నై, లోకాతిశయ మగుబలము గలవాఁడ నై, అద్భుతమైనపరాక్రమము గల యోగస్వామీ ! నైనతేయా ! నన్నుఁ బరిపాలింపుమీ !.

3 నాథా! నైనతేయా! నీవు అసంఖ్యములైన చెడుచీఁకట్లకు మధ్యాహ్నసూర్యుఁడవు, సానువేదఘోషము గల యొక్కలు గలవాఁడవు, రాక్షసుల నందటిని దోమలనుగ నులభ్యము చేసినవాఁడవు, రత్నములు చెక్కిన మొలనూలు గలవాఁడవు, శుభములు నన్నింటిని గలిగించువాఁడవు, అసురులకు భయమును గలిగించువాఁడవు, అమృతకలశముఁ దెచ్చినవాఁడవు, పుష్పముల ధరించుకొనువాఁడవు, నాగాభరణుఁడవు, పర్వతమువలె నున్నతి మగునాకారము గలవాఁడవు, ఆశ్రయించినవారికి శుభము లిచ్చువాఁడవు, ఎఱ్ఱనిముఖరము గలవాఁడవు, లీలామయమైన మంగళవిగ్రహము గలవాఁడవు, నన్నుఁ గాపాడుమా !.

4. పరిమితి లేనిపరాక్రమము గలవాఁడును, నిత్యనిర్మలుఁడును, దుష్టులకు భీఁకరుఁడనివాఁడును, విష్ణుమూర్తిపాదారవిందములను సేవించువాఁడును, నారాయణతీర్థస్వామిమనసున రమించువాఁడును, తామరలవంటి కన్నులు గలవాఁడును, పాపములఁ దొలగించువాఁడును, రాక్షసుల ఖండించువాఁడును, చంద్రసూర్యులు నేత్రములుగాఁ గలవాఁడును, పరిజనమును బాలించువాఁడును, దురహంకారుల నణఁచువాఁడును, తండ్రి మొదలగు గురుజనమును సేవించువాఁడును, గోకులమునందు సేవించువాఁడును నగు శ్రీగరుడదేవుఁడు నన్నుఁ గాపాడుగాత.

శ్లో. ప్రహ్లాదనారదపరాశరపుండరీక
వ్యాసాంబరీషశుకశౌనకభీష్మదాల్భ్యౌ,
రుక్మాంగదార్జునవసిష్ఠవిభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి. 5

అని. ప్రహ్లాదాది పరమభాగవతులఁ దలఁచుచున్నాఁడు.—

ప్రహ్లాదుఁడు, నారదుఁడు, పరాశరుఁడు, పుండరీకుఁడు, వ్యాసుఁడు, అంబరీషుఁడు, శుకుఁడు, శౌనకుఁడు, భీష్ముఁడు, దాల్భ్యుఁడు, రుక్మాంగదుఁడు, అర్జునుఁడు, వసిష్ఠుఁడు విభీషణుఁడు మొదలుగాఁ గలపరమభాగవతులను సదా స్మరించుచున్నవాఁడను.

శ్లో. నీలాచలవరనిలయం నిఖిలజగన్నాథ మేక మాకలయే,
నీరధివటతరునికటం నిజసేవకబృందహితవిచారం. 6

అని. జగన్నాథస్వామిని సేవించుచున్నాఁడు.—

పూర్వసముద్రతీరమునఁ బురుషోత్తమక్షేత్రము మహావటవృక్ష సమీపమున నీలగిరియందు నెలకొని సేవకులకు హితమొనర్చు సకలలోకైక నాథుఁడగు శ్రీజగన్నాథస్వామిని సేవించుచున్నాను.

3. సౌరాష్ట్రరాగము - త్రిపుటతాళము.

ప. సుభద్రాబలభద్ర సుదర్శనసహిత
అ. ఇభరాజతారక ఈశ మా మన దేవ

1. లవణజలధితీర లలితనీలాచల
నవమణిపరిశోభి నవ్యదివ్యభవన
2. వటవిటపినికట పరసింహాసన
నిటలాక్షవిధికృత నిత్యమంగళాచరణ
3. మార్కండేయజలధి మధ్యగణేశహిత
దుర్గతిహర అష్ట దుర్గాపరివేష్టిత

4. పతితజనపావన పరమదివ్యమంగళ
అతికరుణాకర అద్భుతమహాప్రసాద
5. జగన్మోహనమంటప జయశబ్దబహుళ
జగదేకనాయక జితసురారిమండల
6. వినతాతనయసేవ్య వినతమంగళకర
విదళితభవబంధ వేదవనసంచార
7. నారదాదిమునిగేయ నామధేయ సుఖద
నారాయణానంద తీర్థభావితానంద

ప-ఆ. సుభద్రాదేవితోడను బలభద్రునితోడను గూడినవాడై, సుదర్శన చక్రమునుధరించి గజేంద్రునిరక్షించినస్వామీ! జగన్నాథా! నన్నురక్షింపుమా!

1 సాగరతీరమునం దుండునీలగిరిమీదనరత్నములచే వెలుగొందునిలయమున నెలకొనినవాడును.

2. పట్టపృష్ఠసమీపమున దివ్యసింహాసనమున వేంచేసి బ్రహ్మరుద్రాదులచే నుతింపఁబడినవాఁడును.

3. మార్కండేయుఁడు, సముద్రము వీరిమధ్యనున్నగణపతికి హితము సేయుచు నతనిదుర్గతిని మాన్పునట్టివాఁడవై అష్టదుర్గలతోఁ గూడినస్వామీ! నీకు వందనము.

4. ఆచారభ్రష్టులమలభ్రష్టులగువారిని సంహరించు పరమపావనులుగఁ జేయునట్టి మంగళస్వరూపా! దయానిధీ! అద్భుతముగ ననుగ్రహించు మహానుభావా! శరణు.

5. జగన్మోహనమండపమునందు వేంచేసిన జగదేకనాయకా! జయము నొందుమనియు, నసురులజయింపుమా యనియు, స్తుతింపఁబడు మహనీయమూర్తీ! స్వామీ! రక్షింపుమీ!

6. గరుడునిచే సేవింపఁబడినవాఁడవు, నమస్కరించినవారికి మంగళము లిచ్చువాఁడవు, సంసారబంధములను ద్రుంచువాఁడవు, సకలవేదముల నుతింపఁబడిన వాఁడవు.

7. నారదాదిమునీంద్రులచే నుతింపఁబడిన పరమపావనమైన నామధేయము గలవాఁడవు, సుఖముల నిచ్చువాఁడవు, నారాయణతీర్థు లనుయతివరునకు నానంద మిచ్చువాఁడవు, జగన్నాథా ! నన్ను రక్షింపుమా ?

శ్లో. సర్వజ్ఞానక్రియాశక్తిం సర్వయోగీశ్వరప్రభుం,
సర్వవేదమయం విష్ణుం ప్రభవిష్ణు ముపాస్మహే. 7

సమస్తమును దెలిసినవాఁడును, సమస్తకార్యములఁ జేయువాఁడును, సర్వశక్తిగలవాఁడును, సర్వయోగులకు అధిపతియు, సర్వవేదస్వరూపమైన వాఁడును, సర్వకారణమును నగు శ్రీవిష్ణుమూర్తిని సేవించుచున్నాఁడము.

ర. నాటరాగము - జంపెతాళము.

ప. జయజయ రమానాథ జయజయ ధరానాథ
అ. జయజయ నరాహపురి శ్రీవేంకటేశ-జయజయ

1. నిగమగోచర నిత్య నిర్మలానందఘన
విగళితమహామోహా విమలవిజ్ఞాన
ఖగయానసంచార ఖండితాసురనికర
సకలగుణసంపన్న సత్యపరిపూర్ణ

2. మధుసూద నానంత మాయయా కృతభువన
విధుదివాకరనయన వేదాంతభవన
విధిముఖసురేంద్రనుత విపులకల్యాణయుత
విమలయోగిధ్యేయ వివిధమునిగేయ

3. మురనరకసంహారి మూఢమతిజనదూర
పరిజనశివంకర పరావరశరీర
నిరవధికకారుణ్య నిఖిలలోకశరణ్య
సరసనారాయణతీర్థ సద్గురువరేణ్య

స-అ. శ్రీవరాహక్షేత్ర మగువేంకటాచలమునందు శ్రీభూదేవీసమేతుఁడవై వేంచేసియున్న శ్రీనివాసా! నీవే సర్వోత్తమ మగుదైవతము; నీవే రక్షకుఁడవు; నీకే వందనములు.

1. సర్వకల్యాణగుణపరిపూర్ణుఁడవు. నిత్యానందమయుఁడవు. వేద స్వరూపుఁడగు గరుడు నధిరోహించి తమోమయు లగుననురుల సంహరించు లోకరక్షకుఁడవు.

2. నీమాయ మఱి యెన్వారికిని నెఱుఁగరానిది, అంతములేనిది, దానిచే సకలజగములను నిర్మించుచున్నవాఁడవు. సర్వప్రపంచస్వరూపుఁడవు. సూర్య చంద్రులు నీకు కన్నులు, భూమి నీపు పాదములు, ఆకాశము నీకు నాభి, వాయువు సకలప్రాణులు నీయందరమునందున్నవి. ఇట్లు బ్రహ్మాదిదేవతలును నారదాదిమునులును సనకాదియోగులును నుతించుచున్నారు.

3. భూభారమును హరించుటకై యదువంశమున నవతరించి మురాసురుఁడు నరకాసురుఁడు ఆదిగాఁగల దుష్టాత్ములను సంహరించి యాశ్రయించినవారికి సకలశుభము లిచ్చుచు లోకములఁ గాపాడు పరమదయాపరుఁడవు. సర్వలోకరక్షకుఁడవు. నారాయణతీర్థమునికిఁ దత్త్వార్థము నెఱిఁగించిన మహానుభావుఁడవు. లీలామానుషవిగ్రహుఁడవు.

శ్లో. కృష్ణ కృష్ణ కృపాసింధో భక్తసింధుసుధాకర,
మా ముద్ధర జగన్నాథ మాయామోహమహార్ణవాత్. 8

శ్రీకృష్ణా! దయాసాగరా! నీవు భక్తులకు నానందాతిశయమును గలిగించు నుంగళమూర్తివి. మాయామయ మైనసంసారసముద్రమునుండి నన్ను ద్ధరింపుమీ స్వామీ!.

ఱ. సౌరాష్ట్రీంగము - త్రిపుటతాళము.

1. మత్స్యకూర్మవరాహనరమృగ-వామనామరభార్గవ
కుత్సితారివిరామదశరథ-రామబలరామాభవ-కృష్ణ కృష్ణ

2. కృష్ణ కృష్ణ కృపాసముద్ర వి-తృష్ణ బుద్ధ గుణాకర
కృష్ణ కల్కిశరీర ఖలజన-కృంత నామర సుఖకర-కృష్ణ కృష్ణ
3. నిత్యశుద్ధసుఖానుభూతి - నిరంజ నాశ్రితరంజన
ప్రత్యగేకరసైకవిగ్రహ - పరమపావన పావన-కృష్ణ కృష్ణ
4. గోపగోపీగోధనావన - గూఢపరతత్త్వాచ్యుత [కృష్ణ.
తాపహరనారాయణతీర్థసం - తారకవిజయగోపాలక-కృష్ణ

స్వామీ ! శ్రీకృష్ణా ! నీవు సత్యజ్ఞానానందస్వరూపుడవు, కర్మబంధముల నంటనివాడవు, మాయాతీతుడవు, పరమపావనమూర్తివి, లోకము నుద్ధరించుటకై మత్స్యకూర్మాద్యనంతావతారములఁ దాల్చినవాడవు. అందు వేదాపహారియైనసోమకాసురవధార్థము మత్స్యావతారమును, దేవాసురులఁగూడి మందర పర్వతముతో క్షీరసముద్రమును మథించుచుండి నాపర్వతము మునుఁగఁగా దాని నెత్తుటకుఁ గూర్మావతారమును, హిరణ్యాక్షుఁడు భూమిని రసాతలమునకుఁ గొనిపోవ దానినుద్ధరించుటకు వరాహావతారమును, బరమభక్తుఁడగు ప్రహ్లాదుని బాధించుహిరణ్యకశిపుఁ జంపుటకు శ్రీనరసింహావతారమును, దేవభోగ్యమగు త్రైలోక్యము నపహరించి బలిని నియమించుటకు వామనావతారమును, దుష్టరాజులవధించుటకుఁ బరశురామావతారమును, రావణవధార్థము శ్రీరామావతారమును, ఇపుడు భూభారనివృత్తికి బలరామకృష్ణావతారమును దాల్చితివి. మఱియు బుద్ధకల్కిరూపములఁ దాల్చితివి. నీయవతారము లెవ్వియుఁ గర్మనిమిత్తములు గావు, స్వేచ్ఛాయత్తములు. నీవుగోపగోపీజనములతోను గోవుల తోను సమానముగా విహరించుచున్నవాఁడవైనను దేనినుస్వాదిసకలచేతనాచేతనవస్తువులకు అంతరాత్మవు, ఆధారమవు. సర్వప్రపంచమును లోపలను వెలుపలను వ్యాపించియుండు పరతత్త్వమువు, నిత్యుఁడవు, నారాయణతీర్థయతీశ్వరుని తాపత్రయమునుఁ బోఁగొట్టి సంరక్షించిన మహానుభావుఁడవు. ఇట్టి సర్వకల్యాణగుణాకరుఁడవగు శ్రీకృష్ణా ! నీకు జయము గలుగును గావుత. నీవె సర్వోత్కృష్టుఁడవు.

అధికారినిరూపణము.

శ్లో. వాసుదేవే భగవతి భక్తిప్రణయయా ధియా,
వ్యజ్యతే భక్తిసారాఖ్యా కృష్ణలీలాతరంగిణీ. 9

ఆన. ఇట్లు గ్రంథకర్త తాను రచించుగ్రంథము నిర్విఘ్నముగా నెరవేరుటకై స్వేష్టదేవతాస్మరణరూప మంగళము నాచరించి యీగ్రంథము సకు సధికారిని నిరూపించుమన్నాడు. వాసుదేవే భగవతి అనుశ్లోకమున —

ఈకృష్ణలీలాతరంగిణి భక్తిసారమును దెల్పుచున్నది గావున దీనియర్థము శ్రీకృష్ణునియందు భక్తి విశేషముగలవారికిఁ దెలియుచున్నది సామాన్యజనులకు బోధపడ నేరదు

ప్రబంధప్రతిపాద్యకథాసంగ్రహము.

ఆదౌ కృష్ణావతార స్తదను నరహరే ర్బాలలీలావిలాసో
నత్రాణాం పాలనంతచ్చరిత మథ భగవాంపాలనం ప్రౌఢభానుః,
గోపీవస్త్రాపహార స్తదను గిరివరోద్ధారణం రాసలీలా
కంసాదీనాం నిరాస స్తదనుజలనిధౌ ద్వారకాయాంప్రవేశః.
రౌహిణేయస్య కృష్ణస్య వివాహ స్తదనంతరం,
రుక్మిణ్యాదేవ్యష్టమహిషీసహితో గీయతేఽమరైః. 11
ఇత్యేవం సంగ్రహే ణోక్తా కృష్ణలీలాతరంగిణీ,
ఆద్యః కృష్ణావతారోఽయం సంగ్రహే ణాభిధీయతే. 12
ఉగ్రసేన స్సుతః కంసో దేవకీవసుదేవయోః,
తయోః కారాగృహే వాసః కంసేన విహితః కిల. 13
బ్రహ్మా సురేంద్రో ధరణీ సనకాద్యా స్తతో హరిః,
భగవత్ప్రార్థనా తేషాం తత్తత్స్థానవిశేషనం. 14
నారదస్యోపదేశేన షట్సుతానాం విదారణం,
దేవక్యా స్సుతమో గర్భః సంకర్షణ ఇతీరితః. 15
గోకులే కృష్ణగమనం దుర్గాయా మథురాగమః,
కథాయా స్సంగ్రహస్త్వేవం చరిత్రేఽస్మిన్నిగద్యతే. 16

ఆవ. ఈగ్రంథమునందుఁ బ్రతిపాదించు విషయములను గ్రమముగాఁ దెల్పుచున్నారు.—

మొదట శ్రీకృష్ణావతారము, తరువాత బాలక్రీడ, పత్సపాలనము (దూడలమేపుట), కామరలీల, గోపాలనము (ఆవులమేఁపుట), గోపికావస్త్రాపహారము, గోనర్ధనోద్ధరణము, రాసక్రీడ, కంసాదివధ, సముద్రమున ద్వారకానగరము నిర్మింపఁజేసి యందుఁ జేరుట, రామకృష్ణులవివాహము, రుక్మిణి, సత్యభామ, కాళింది, మిత్రవింద, నాగ్నజిత్తి, భద్ర, లక్ష్మణ, జాంబవతి, అను అష్ట(ర)మహిషులతో (పట్టపుదేవేరుల) సమేతుఁడై క్రీడించుట. శ్రీకృష్ణావతారమునందు ఉగ్రసేనుఁడు దేవకీదేవులకు వివాహముఁ జేసి యాఁడ నిచ్చి పంపుట గు, కంసుఁడు రథము నడపుచుఁ బోవుటయు, ఆపుడాకాశవాణి విని దేవకీదేవుల కారాగృహమునం దుంచుట గు, బ్రహ్మాది దేవతలును భూదేవియు శ్వేతకుంకమునకుఁ బోయి భూభారనివారణార్థము భగవంతునిఁ బ్రార్థించుటయు, భగవదనుగ్రహము గు, భగవత్సాహాయ్యార్థము దేవగణములు యదువంశమున నవతరించుటయు, నారదోపదేశమున దేవకీపుత్త్రుల నార్గురిని గంసుఁడు సంహరించుటయు, దేవకి సప్తమగర్భమునఁ బ్రవేశించిన బలరాముని యోగమాయ రోహిణిగర్భమునకుఁ దాను యశోదగర్భము జ్రొచ్చుటయు, భగవదవతారమును, గోపులమునఁ బ్రవేశించుటయు, యశోదగర్భమున నవతరించినయోగమాయ కారాగృహమునఁ జేరి కంసుని బరిభవించి దేవతలచేఁ బూజ లందుటయు, ఇట్లు భగవచ్చరిత్ర సంగ్రహముగాఁ దొలుతఁ జెప్పఁ బడుచున్నది.

కథా ప్రారంభము.

అథ తత్రాదౌ యుగ్రసేనాగమనమ్—

౭. దరువు - సౌరాష్ట్రిరాగము - ఆదితాళము.

అగ్రేసరో మహాత్మనాం అగ్రగణ్యోఽపి ధీమతాం
ఉగ్రశాసనకాగ్రణీ రుగ్రసేనో విరాజతే

మహాత్ములలో శ్రేష్ఠుడును బుద్ధిమంతులలో నుత్తముడును దుష్టులు దండించువాడును నగు నుగ్రసేనుడు భోజవంశమున రాజుగా నుండెను.

అథ కంసాగమనమ్—

౭. దరువు - సౌరాష్ట్రిరాగము - ఆదితాళము.

శతో హతా దధర్మకృన్ మహామూఢో మహాబలీ
కఠోరహృదయో నిత్యం కంసాసుర స్సమాయాతి

ఆతనిపుత్రుడగుకంసుడాలోచన యింమ కైనను లేక ధర్మము నాచరించువాడును, జ్ఞాన మనునది కొంచె మైనను లేనివాడును, మిగుల బలముగలవాడును, మనంబున దయలేనివాడును నై యుండెను.

అథ దేవక్యాగమనమ్—

౮. చరువు - నాదనామక్రియారాగము - ఆదితాళము.

ఆయాతి దేవకీ దివ్యసుందరీ విష్ణు
మా యేన సాకూ దియ మమరనారీ
నరాధిపనరగేహినీ శ్రీ
నారాయణీయదివ్యమూర్తిజననీ
ఇందువద నారవిందలోచనా శుభ
కుందరదనా కుటిలకుంతలఘనా.

ఆయుగ్రసేనునితమ్ముఁ డగుదేవకుఁ డనువానికూఁతురు దేవకి యను చిన్నది సాక్షాత్ విష్ణుమాయయో యనునట్లు దేవతాస్త్రీయో యనునట్లు రాజ గృహమున నవతరించి లక్ష్మియో యనునట్లు విలసిల్లి శ్రీమన్నారాయణ దివ్య లీలావతారమునకుఁ దల్లియై పూర్ణచంద్రునిఁబోలుమోమును తామరలం బోలు కన్నులను మొల్ల మొగ్గలఁ బోలు పలువరుసయు మేఘమువంబోలిశకురులుం గల్గి సకలసద్గుణవతి యై యుండెను.

అథ ఉగ్రసేనానుజ్ఞయా వసుదేవాగమనమ్—

ద. చరువు - శ్రీరాగము - ఆదితాళము.

అసురారణ్యకుఠారో వసుమత్యాం మహో నసౌ
వసుధాధిపతిలకో వసుదేవో విరాజతే

యదువంశమునందు శూరుఁ డనురాజునకు వసుదేవుఁ డుదయించె. ఆవసు హానుభావుఁడు రాజశ్రేష్ఠుఁ డై దుష్టరాక్షసుల సంహరించి లోకములఁ బ్రఖ్యాతిఁ గాంచె.

ఆకాశవాణీశ్రవణము.

గద్య. అథ దేవకీవసుదేవయోర్వివాహోత్సవానంతరం వసుదేవ గృహప్రవేశసమయే తయోర్వైరథ్యం కుర్వతి కంసే దేవ కాయాస్సప్తమో గర్భః కంసమృత్యుర్హి త్యాకాశవాక్యం శ్రుత్వా కంసో వసుదేవం ప్రత్యాహ. 17

ఇట్లుండఁగా దేవకుఁడు తనకుమార్తె దేవకిని వసుదేవున కిచ్చి వివాహము చేసె. అంత వివాహానంతరులు వారు ఇంటికిఁ బోవునపుడు కంసుఁడు రథము నడపుచున్నవాఁడై "కంసుఁడా! దేవకియొక్క అష్టమగర్భమున నుదయించినశిశువు నిన్నుఁ జంపును" అనునట్టి యాకాశవాణిని విని వసుదేవునితో నిట్లనియె.

కంసప్రతిజ్ఞ.

శ్లో. నసుదేవ మానిష్యామి కరిష్యా మ్యాత్మనో హితం,
దేవకీం భగినీ మేనాం మృత్యుబీజం మమా ప్యహమ్. 18

నసుదేవా! యీదేవకి నాకుఁ బెలియలైనను నాచావునకు మూలముగా నున్నది గావున నీమెను వధించెదను. ఆంతే నాభయము దీరును.

అథ వసుదేవః కంసంప్ర త్యాహ—

వసుదేవుఁడు కంసున కి ట్లనియె.

౧౦. మంజరీ - కాంభోజీరాగము - జంపెతాళము.

హే కంస రాజసుత హే నరశ్రేష్ఠ
హే సత్యసంధకుల జలధిభవరత్న
హే సౌమ్యగుణయుక్త హితజనాసక్త
కల్యాణవేద్యాం చ కలితబహుభద్రాం
ముంచ భగినీ మస్య ముహు రధికహృద్యాం
సత్యం వదామి తవ సత్యసం ధోఽస్మి
దాస్యామి తత్సుత నతా ననింద్య
మా సాహసం కృథ సుర్వాసి సదైవ
తవభగి నైష్యన సహా సుఖ మధినసాని
భవనే తనైవ నర మస్తు శుభ మద్య

కంసా! నీవు రాజపుత్రుఁడవు. ఉత్తమపురుషుఁడవు. సత్యమైన మర్యాద గలవంశమునందు రత్నముగ నుదయించినవాఁడవు. మంచిగుణము లు గలవాఁడవు. నీకు హితమును గోరువారిని ప్రేమించువాఁడవు. ఇప్పుడే పెండ్లి చేసికొని మంగళవతి యగు నీతోడఁబుట్టు దేవకి నీకు మిక్కిలి ప్రీతిపాత్రము గదా! ఈ మెను జంపకుము. నామాటవిందుము. నే సత్యము తెప్పువాఁడను గాను.

సత్యముగఁ బల్కుచున్నాను. నీవు బుద్ధిమంతుఁడవు. నామాట హితమగును వినుము. ఈచిన్నదాని యెనిమిదవగర్భము గదా నిన్నుఁ జంపుననివింటివి ! పుట్టినబిడ్డల నందఱిని నీకిచ్చెదను. నీయిష్టమువచ్చినట్లు చేసికొనుము. నాకొక్కఁ డది మిమ్ము. అది యేమనిన: —నాకు బిడ్డలులేకున్నను ఈచిన్నదానింగూడి సుఖింయించినఁ జాలును. మేమెట్టుకాని తప్పించుకొని పోవుదుము మేమో యని విచారింపవలను. మేము నీయింటనే యుండెదము.

దేవకీవసుదేవుల కారాగృహప్రవేశము.

గ. అథ వసుదేవవాక్యం శ్రుత్వా కంస స్తాం కారాగృహం ప్రవేశయత్. 19

అంత వాసుదేవునిమాట విని కంసుఁడు వారిని గారాగృహమునందుండునట్లు నియమించెను.

అథ బ్రహ్మాగమనమ్—

౧౧. దరువు - నాదనామక్రియారాగము - ఆదితాళము.

ఆయాతి చతురాస్యో బ్రహ్మా సదసి
గాయంగాయం ధ్యాయంధ్యాయం విష్ణుం చేతసి
దండకమండలుధారీ దానవవైరీ
అండబ్రహ్మాండవిధాతా అఖిలజనయితా

సత్యలోకమునందు బ్రహ్మనంబున భగవంతుని శ్రీమన్నారాయణుని ధ్యానము చేయుచున్నవాఁడై నాల్గుముఖములను శ్రీహరిగుణంబుల నుగ్గడించి పాడుచున్నవాఁడై హస్తంబుల దండకమండలువుల ధరించి సకలబ్రహ్మాండము నిర్మించువాఁడై లోకములఁ దండ్రులనుఁ దండ్రియై దుష్టరాక్షసుల నణంచువాఁడై కొలువు దీరియుండెను.

అథ దేవేంద్రాగమనమ్.—

౧౧-2. దరువు - శ్రీరాగము - ఆదితాళము.

బృందారకాదివినుతో మందం మందం మహాసుఖం
అంతరంగే విచింతయన్ ఇంద్రో మహాన్ విరాజతే

2. అంత దేవేంద్రుఁడు దేవగణంబులఁ గూడి కంసాదిదుష్టరాజులచేఁ గలిగిన భూభారమును జింతించి బ్రహ్మసభకు వచ్చెను.

→ఈ భూదేవి భగవంతుని శరణంబు వేఁడుట. ←

అథ ధరణ్యాగమనమ్.—

౧౧-3. దరువు - మధ్యమావతి - ఆదితాళము.

లావణ్యమూర్తి ర్ధరణీ సమాయాతి లలితభాసురధారిణీ
సర్వలోకహితకారిణీ సదా దేవీ సత్యలోకసంచారిణీ

3. ఆసమయంబున సర్వలోకములకు హితమును గోరినదై ఉత్తములైన బ్రాహ్మణులకు నాశ్రయమైనభూదేవి సత్యలోకమునకు వచ్చెను.

శ్లో. దృష్ట్వా సురేంద్రం బ్రహ్మాణం బ్రహ్మాణో ఽనుజ్ఞయా సహా,
బ్రహ్మణా చ సురేంద్రేణ విష్ణుం సా శరణం గతా. 20

బ్రహ్మను సేవించి తమనోగతము నివేదించి బ్రహ్మేంద్రాదిదేవతలఁ గూడి శ్రీమన్నారాయణుని శరణంబు వేఁడఁ జనెను.

గ. అథ భగవాన్ - అపరిమితచిదానందసత్యపరిపూర్ణః - పరమాత్మా - అనాద్యనిర్వచనీయాచింత్యశక్తిః - మాయావిలసితలోకానుజిఘృక్షయా పరిగృహీతదివ్యమంగళవిగ్రహమూర్తిః - శ్రీమన్నారాయణః - క్షీరాబ్ధౌ శేషపర్యంకశయనో - మహానసౌ సదాఽఽస్తే. తమేన మసురభార

భరాక్రాంతా గోరూపధారిణీ ధరణీ - సురపతిముఖసురపరి
వేష్టితా సతీ - అనన్యశరణా - శరణ మాజగామ. 21

అపరిమితసత్యజ్ఞానానందస్వరూపుఁడును, అనాదియై యిది యిట్టి దని యెఱుంగరానిశక్తిగలవాఁడును, తనమాయచేతి నిండియున్నలోకము ననుగ్ర హింపఁ గోరి దివ్యమంగళవిగ్రహమును దాల్చినవాఁడును, భగవంతుం డగు శ్రీమన్నారాయణుఁడు క్షీరసాగరమునందు శేషపర్యంకమున శ్రీదేవీసమేతుఁ డై వేంచేసియుండెను. ఆట్టిభగవంతుని సన్నిధికి భూదేవి గోరూపధారిణి యై బ్రహ్మాదిదేవగణములఁ గూడి పోయి శరణాగతి చేసెను.

అథ సనకాదీనాం ఋషీణాం భగవన్నామమాహాత్మ్యం ఖ్యాప యతా మాగమనం గీయతే.—

అంత సనకాదిమహామునులు భగవన్నామప్రభావమును వెల్లడి సేయుచు భగవత్సన్నిధానమున కరుదెంచిరి.

→ శ్రీమన్నారాయణుసన్నిధికి సనకాదు లేతెంచుట. ←

౧౭. భైరవిరాగము - ఆదితాళము.

ప. రామకృష్ణగోవిందేతి నామసంప్రయోగే
అ. కామ మిహ స్నాతవ్యం సర్వోత్తమప్రయాగే

1. దిగ్దేశకాలానవేక్ష్య సిద్ధసర్వసులభే
సద్గురుకృపాసముద్ర సంగహేతులాభే

2. రామనామగంగాసం మిళితకృష్ణనామ
యామునే గోవింద నామసరస్వతీప్రధితే

3. యోగమానసపరమ హంసకులకలితే
వాగీశవిష్ణురుద్రాది వాగ్లహరీలలితే

4. సర్వలోకాలోకకామ సాంగఫలదానే
నిర్విశేషనిత్యానంద లాభసునిదానే

5. ఋగ్యజుస్సామాదివేద శాఖిమూలవిలసితే
రాగలోభాదిసంతాప శాంతికరచరితే

6. స్నానసంధ్యాజపహోమ తర్పణానప్రేక్షితే
హానివృద్ధ్యాదిరహిత తాఖండసుఖఫలదే

7. స్నానం మానసికం తస్య స్మరణం వాచనికం
కీర్తనం కాయికం తస్య కీర్తనే సునర్తనం

8. యాగయోగరాగభోగ త్యాగసంబంధం వినా
భక్తివిరక్తివిజ్ఞానద్వారా ముక్తిఫలదే

9. బ్రహ్మవిద్యాలక్షణ నిరీక్షణవిచక్షణే
బాధితఘోరసంసార వారణతత్కారణే

10. సర్వపాపౌఘతిమిర చండసూర్యమండలే
సాధునారాయణతీర్థ తీర్థరాజవిమలే

ప-అ. 1-10. రామ, కృష్ణ, గోవింద అనెడు భగవద్దివ్యనామత్రయోచ్చారణమెసంపూర్ణత్తమైన ప్రయాగ; (అనగా ప్రయాగ యనునది గంగాయమునా సరస్వతు లనెడుమూడునదులచేరిక గనుక అట్లే యీనామత్రయోచ్చారణము ప్రయాగతో సమాన మనుట) ఇందు స్నానము చేసినవారికి (ఈనామత్రయమును బఠించినవారికి) ఇష్ట మైనఫలము లభించును. దీనికి దిగ్దేశకాలముల యపేక్ష లేదు. (అనగా నేదిక్కునగాని యేచోటగాని యెప్పుడుగాని తిలంచుకొన్నమాత్రమున నందఱికిని దొఱకునట్టిది) ఈ ప్రయాగ (అనగా భగవన్నామోచ్చారణమున నేలాటినియమ మక్కర లేకయే యభీష్టసిద్ధి గలుగుమన్నదిగాన లోకసాధారణమైన ప్రయాగకన్న నీప్రయాగ విలక్షణ మైన దని భావము.) మఱియు నీప్రయాగయందు సదాచార్యకృపయనెడు సముద్రమును జేరునట్టిరామనామ మనెడుగంగయు, కృష్ణనామమనెడుయమునయు, గోవిందనామ మనెడుసరస్వతియుఁ జేరియున్నవి. యోగీశ్వరులమనస్సులనెడు రాజహంసలతోఁ గూడినది. (అనగా నీ భగవన్నామ

త్రయము యోగీశ్వరులమనసున కెక్కిన దని యర్థము.) బ్రహ్మ,విష్ణు, రుద్ర ఇత్యాదినామములు ఈప్రయాగయందలి ఆలలు. (అనఁగా సమస్తనామములు సర్వస్వరూపుఁ డగుభగవంతునియందు నన్వయించుచున్న వనుట) ఇందు స్నానము చేసినవారికి (ఈనామత్రయమును బఠించినవారికి) పశుపుత్రాది దృష్టఫలములును స్వర్గాద్యదృష్టఫలములును నిత్యానందమయ మగుమోక్షమును గలుగుచున్నవి. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము, ఆనెడు వృక్షములమొదళ్లనుండి ప్రవహించునది యీప్రయాగ (అనఁగా సగ్వేదములను, ఈనామత్రయార్థమునే విస్తరించుచున్నందుననిది సర్వవేదసారమనితాత్పర్యము) ఇది కామక్రోధాదు లనెడుసంతాపముల హరించి చల్లపఱచునది. ఇటియందు నీప్రయాగయందు స్రుంకినమాత్రము చాలును. మఱి యేనియమ మక్కఱలేదు. ఈనామత్రయమును స్మరించుట మానసికస్నానము,కీర్తనము చేయుట వాచికస్నానము, కీర్తనముచేయునపుడు నర్తనము సల్పుట కాయికస్నానము, (అనఁగా నీనామత్రయమును దలంచినమాత్రమున మనసు పరిశుద్ధమగును. కీర్తించిన వాక్కు పరిశుద్ధమగును. నీనామము నుడుపుచు నర్తనము చేసిన శరీరము పవిత్ర మగును. ఇట్లు మనోవాక్కాయము లనెడుత్రికరణములు పవిత్రము లగుననుట) ఈప్రయాగయం దంగభూతము లగుయాగదానాదు లగునేసత్కర్మలను పని లేదు; జ్ఞానభక్తివైరాగ్యము లుండినఁ జాలును. మోక్షము సిద్ధము. ఉపనిషత్ప్రతిపాద్య మయిన బ్రహ్మస్వరూప మీనామత్రయముచే నెఱుఁగవచ్చును. సంసారనివారణమున కిది కారణ మైనది. సమస్తపాపము లనియెడు చీఁకట్లకిది చండసూర్యుఁడు. శ్రీనారాయణతీర్థమునిసేవించినది యీనామత్రయప్రయాగ.

గ. ఏవం సనకాదిభిః ప్రశంస్యమానదివ్యనామధేయోభగవాఁ
శేషశాయీ ఆవిరాసీత్. త దేత దభినీయతే. 22

ఇట్లు సనకాదులచేతఁ బ్రశంసింపఁబడినదివ్యనామధేయములు గలభగవంతుఁడు శేషపర్యంకమునందు శయనించి ప్రత్యక్ష మాయెను.

౧౩. దరువు - శంకరాభరణము - చాపుతాళము.

అశేషలోకకారణం అనాదిమధ్య మవ్యయం
సశేషశయనో విభు ర్విశేషతో విరాజతే
మహోఫణీంద్రశయనో మహామునీంద్రసేవితో
మహాలక్ష్మీమహీయుతో మహావిష్ణు ర్విరాజతే.

సర్వలోకములకుఁ గారణభూతుఁడును, ఆదిమధ్యాంతములు లేనివాఁడును సకుశ్రీమన్నారాయణుఁడు శేషపర్యంకమునందు శయనించినవాఁడై శ్రీదేవి భూదేవి అను సేవించుచుండ నిత్యసిద్ధులగుభాగవతోత్తములచే నుతింపంబడుచుఁ బ్రసన్నుఁడయ్యెను.

---

౫. ఏవం భగవతి ప్రసన్నే ప్రణిపాతపూర్వకం మహావిష్ణుం ప్రతి ధరణ్యువాచ. 23

ఇట్లు ప్రసన్నుఁడగుపరమపురుషునికి సాష్టాంగనమస్కారపూర్వకముగా భూదేవి విన్నవించుకొనెను.

శ్లో. శరణ ముపగతాఽహం త్వాం శరణ్యం జనానాం
నిఖిలభయవియోగం యోగిచింత్యం మహాంతం,
సురరిపుగణభారం దుస్సహం దుర్భర మ్మే
పరిహర పరమాత్మ న్భక్తసిద్ధైకమూర్తే. 24

స్వామీ! శ్రీమన్నారాయణా! సకలచేతనులకు రక్షకుఁడవు. సకలభయములను గీర్చువాఁడవు. యోగీశ్వరులచే ధ్యానింపఁబడువాఁడవు, మహానుభావుఁడవు. పరమాత్మవు. రాక్షసులు రాజవేషమున మిక్కుటముగఁ బుట్టియున్నారు. వారిభారమును సహింపలేక వచ్చి శరణుఁ జొచ్చినదానను. భక్తిసేయువారియెడ ననుగ్రహించు నాథా! దుర్భరమైనయీభారమును వారించి నన్నురక్షింపుమా.!

౧౪. సౌరాష్ట్రీరాగము - ఆదితాళము.

ప. శరణం భవ కరుణాం మయి కురు దీనదయాళో
కరుణారసవరుణాలయ కరిరాజకృపాళో

అ. అధునా ఖలు విధినా మయి సుధియా సురభరితం
మధుసూదన మధుసూదన హర మామకదురితం

1. వరనూపురధర సుందర సిరనోభితనిలయ
సురభూసురభయవారక ధరణీధర కృపయా
త్వరయా హర భర మీశ్వర సురనర్య మదీయం
మధుసూదన మధుసూదన హర మామకదురితం

2. ఘృణిమండలమణికుండల ఫణికుండలశయన
అణిమాదిసుగుణభూషణ మణిమంటపసదన
విధితాసుతఘనవాహన మునిమానసభవన
మధుసూదనమధుసూదన హర మామకదురితం

3. అరిభీకర హలిసోదర పరిపూర్ణసుఖాబ్ధే
సరకాంతక నరపాలక పరిపాలితజలధే
హరిసేవక శివనారా యణతీర్థఫరాశ్రీ
మధుసూదన మధుసూదన హర మామకదురితం

ప-అ. దీనులయెడ దయనేయునాథా ! కరుణారసమునకు సముద్రుడవు, (అపరిమితకరుణగలవాడవు. అనఁగా కష్టపడువారిని జూచి మిగులనగమవాడవు) గజేంద్రునిమొర యాలించి కాపాడిన సహాయుడవు. నన్నురక్షింపుము. మధుకైటభు లనురాక్షసులఁ జంపి లోకహిత మొనరించినస్వామీ ! నేఁ జేసిన పాపమున నేర్పడినయీదుష్టదానవభారమును హరించి నన్నుఁ గాపాడుమీ ?

1. నూపురాది(అందెలు) దివ్యాభరణముల ధరించి దివ్యసుందరమూర్తివై కంకణముల ధరించినశ్రీహస్తమున దేవబ్రాహ్మణులకు నభయ మొసంగి కృపతో

లోకమును గాపాడుస్వామీ! యీభారము త్వరగా హరించి నన్నుఁ గాపాడుమా.

2. దివ్యకాంతుల నొప్పెడురత్నకుండలముల ధరించినవాఁడవై శేషపర్యంకమునందు శయనించిన స్వామీ! నీవు అణిమ (అతిసూక్ష్మరూపము) మహిమ (అతిస్థూలరూపము) మొదలగుసిద్ధులు గలిగి దివ్యరత్నమండపమున వెలుగొందుచున్నవాఁడవు. ఆయినను యోగులమనంబుల నుండువాఁడవు. వేదస్వరూపుఁడగుగరుడి నెక్కి సంచరించువాఁడవు. (వేదములచే నెఱుఁగఁదగినవాఁడవు).

3. శత్రువుల నణఁచువాఁడవు. బలరామునికిఁ దమ్ముఁడవు. నరకాసురుని వధించినవాఁడవు. పరిపూర్ణమైనయానందము గలవాఁడవు. హరిభక్తుఁడగుశివనారాయణతీర్థులనియెడుయతీశ్వరుని గాపాడుస్వామీ! నన్ను రక్షింపుము.

-※ బ్రహ్మాదులు భగవంతుని స్తుతించుట. ※-

శ్లో. ఇతి వివిధవచోభిఃప్రార్థయంతాంస్తదాన్యా
మఖిలభువనమిత్రం శత్రుహంతారమీశమ్,
విధిముఖసురవర్యాస్తుష్టువుర్హృష్టరూపా
నిఖిలనిగమవేద్యం సార్వకార్యసంసిద్ధిహేతుమ్. 25

ఇట్లు భూదేవి సర్వలోకరక్షకుఁడయి దుష్టసంహారకుఁడగుభగవంతుని స్తుతించుచుండఁగా బ్రహ్మాదిదేవతలు సర్వలోకకారణభూతుఁడై సర్వవేదవేద్యుఁడై సర్వాభీష్టముల నొసంగునట్టి శ్రీమన్నారాయణునిస్తుతించుచున్నారు.

శ్లో. క్షీరాబ్ధిమధ్యభుజగేంద్రమహాసనాయ
దేవాయ నాభికమలోదితపద్మజాయ,
యోగీంద్రభాన్యగగనామలనిత్యబోధ
భూమాభిధాయ పురుషాయ నమఃపరస్మై. 26

క్షీరసముద్రమధ్యమున శేషపర్యంకమునందు శయనించి నాభికమలమునందు బ్రహ్మను గని సనకాదియోగులకు నుపాసింపఁదగిననిత్యజ్ఞానానంద స్వరూపుఁడగుపరమపురుషునకు వందనముల నాచరించుచున్నారము.

౧౫. శంకరాభరణము. (ఆనందభైరవి). త్రిపుటతాళము.

ప. నారాయణాయ నమో మాధవాయ

అ. నాగేంద్రశయనాయ నందితాఖిలలోకాయ

1. నాభికమలజనితవిధిముఖాయ-నూతనజలధరాభాయ
నానాచరాచరనారీనరరూపాయ
నారదాదిమునివర్యవందితఘునమాయాయ

2. అగణితగుణగణాయ ఆగమగేయాయ-విగళితభయశోకాయ
గగనసదృశబోధగంభీరభావాయ
భగవద్భక్తహృదయపద్మభానురూపాయ

3. కరధృతరథచరణకంబుపంకజ-కౌమోదకీశార్ఙ్గాయ
నిరవద్యగళశోభినిజకౌస్తుభభూషాయ
పరిహృతపరపక్షపక్షిరాజవాహాయ

4. జగదేకనాథాయ జాతమదనాయ-జితవైరిమండలాయ
నిగమనిశ్వాసాయ నిత్యానందరూపాయ
నిరుపమగోకులనీతనవనీతాయ

5. ఆమయాదివిరహితాయాఖిలమాయాయ- కామకోటిసుంద
రామరూపరహితాయ భూమస్వరూపాయ [రాయ
సోమసూర్యనయనాయ సామగానగేయాయ

6. వారిజలోచనాయ వాసుదేవాయ-వరమునిపారిజాతాయ
కరుణాకరభక్తకారుణ్యసారాయ
నారాయణతీర్థనతచరణాబ్జాయ

ప-అ. 1-6. నారాయణుఁడు (ప్రపంచమునకు లోపలను వెలుపలను నుండువాఁడు). మాధవుఁడు, (లక్ష్మీపతి,) నాగేంద్రశయనుఁడు (శేషునిమీఁద శయనించువాఁడు) అయినభగవంతునికి నందనములు. మఱియు నాభికమలము

నందు బ్రహ్మాదిసకల చేతనులను గనినవాఁడు, సకల స్త్రీపురుషరూపముల ధరించినవాఁడు, క్రొక్కారుమేఘముకాంతి గలవాఁడు, నారదాదులచే స్తుతింపఁబడిన మాయగలవాఁడు, ఎన్నఁరాని యనంతకల్యాణగుణములు గలవాఁడు, వేదములఁ గీర్తింపఁబడినవాఁడు, భయశోకాదిదోషము లించుకైనను లేనివాఁడు, ఆకాశమువలె నిర్మలమయిన సత్యజ్ఞానస్వరూపుఁడు, భాగవతులహృదయసములయిడుపద్మములకు సూర్యుఁడు, హస్తములందు శంఖ, చక్ర, గదా, పద్మ శార్ఙ్గముల ధరించినవాఁడు, దివ్యకాంతిశోభిత మైనకౌస్తుభరత్నమును కంఠమున ధరించినవాఁడు, శత్రుసంహారకుఁ డయినగరుడుఁడు వాహనముగాఁ గలవాఁడు, సర్వలోకములకుఁ దానొక్కఁడే నాథుఁడు, మన్మథుని కన్నవాఁడు, శత్రువులజయించినవాఁడు, వేదములే నిశ్వాసముగాఁ గలవాఁడు, నిత్యానందస్వరూపుఁడు, గోపులమనందు దివ్యనవనీతము నారగించువాఁడు, రోగాది శరీరవికారములు లేనివాఁడు, కోటిమన్మథులఁ బోలిన చక్కఁదనముగలవాఁడు, లౌకికము లయిననామరూపములు లేనివాఁడు, సర్వవ్యాపకస్వరూపుఁడు, చంద్రసూర్యులు నేత్రములుగాఁ గలవాఁడు, సామవేదముచేఁ బాడఁబడువాఁడు, పద్మములవంటికన్నులుగలవాఁడు, వాసుదేవుఁడు, సర్వాంతర్యామి (అనఁగా అంతట నుండువాఁడు.) మునీంద్రులకు గల్పవృక్షమువంటివాఁడు, (కోరినవరములనిచ్చువాఁడు) భక్తులయెడ కరుణగలవాఁడు, నారాయణతీర్థునిచే సేవింపఁబడినవాఁడగు భగవంతునికి వందనములు.

శ్లో. ఇతి స్తుత్వా జగన్నాథం కృతాంజలిపుటా సురాః,
ముహుర్ముహుర్నమంత స్తమూచు శ్చాత్మహితం వచః.

ఇట్లు దేవతలు శిరంబులయంజలి చేసి స్తోత్రము చేసినవారై మాటి మాటికి నమస్కారములు చేయుచు తమకు హితమైనవాక్యమును విన్నవించుకొనిరి.

శ్లో. భగవా నపి తా నాహ భక్తినమ్రా నసౌ సురాన్,
అవతీర్య యదో ర్వంశే కరిష్యామి హితం తు వః. 28

ఇట్లు భక్తిచే నమ్ర లయినదేవతలఁ గటాక్షించి భగవంతుఁడు దేవతలారా! భయపడకుండుఁడు! నేను యదువంశమునం దవతరించి మీకు హితము చేసెదను. అని ఆనతిచ్చెను.

గ. ఇత్యేవం భగవతో వాసుదేవస్య వదనసుధానిధిగళితాం
స్ఫుటతరపదరసమనోహరాం వచనసుధాధారాం సురభూ
సురబలాధారాం శ్రవణాంజలిపుటైఃపాయంపాయం-శనైఃశనైఃస్వస్వభవనాభిముఖాఃతచ్చరణస్మరణచంద్రికాసనో
దితశోకమోహనలాంధకారాఃచతురాననాదయస్సర్వే
గీర్వాణాఃకరతలకలితనిఖిలోపమం స్వకార్యం మన్వానా
స్సంపూర్ణమనోరథాఃస్వస్వభవనమావివిశుఃం. 29

ఇట్లు శ్రీయఃపతియొక్కపవిత్రమునెడుచంద్రబింబమునుండి వచ్చిన స్పష్టము లయి గంభీరమధురము లయిన శ్రీసూక్తులనెడు సమృతధారలను, దేవబ్రాహ్మణాదిసాధుజనబలాధారలను వీను లనెడుదోసిళ్లఁ తనివి దీఱఁ గ్రోలి భగవత్పాదస్మరణమనెడువెన్నెలచే శోకమోహాము లనెడుచీఁకట్లు దొలఁగ పరమానందపరిపూర్ణ లయినబ్రహ్మాదిసురమునిగణములు తమమనోరథము కరతలామలకముపలె సిద్ధముగ నున్న దని నిశ్చయించుకొన్నవారై తమతమ లోకములకుం జనిరి.

శ్లో. పదా కంసాయ దేవక్యా శిశుం ప్రథమజం నృపఃఅష్టమం సరిపుం మత్వా పదా కంసఃపునశ్శిశుం. 30

అంత వసుదేవుఁడు తొలుత తనకుఁ గలిగినశిశువును కంసునియొద్దకుఁ దెచ్చి యిచ్చెను. కంసుఁడును వీఁడు నాకు శత్రువు గాఁడు. ఎనిమిదవవాఁడు గదా శత్రువు! వాని వధించెద, వీనిం దీసికొని పొమ్మనెను.

శ్లో.తద్వృత్తం నారదో జ్ఞాత్వా త్వరయా కంసమందిరం,
సమాగతో నిమిత్తజ్ఞ శిశూనాం నిధనం ప్రతి. 31

ఆవృత్తాంతమును నారదమునికి దెలిసికొన్నవాఁడై వీరిని జంపించినఁ గాని లోకములకు హితము గలుగ దని శీఘ్రముగఁ గంసునియొద్దకు వచ్చెను.

అథ నారదాగమనమ్.——

౧౬. దరువు - పంతువరాళిరాగము - ప్రూపకతాళము.

నారాయణ నారాయణ నారాయణేతి సతతం
వారంవారం గాయఁభక్త్యా నారదో ఽయం విరాజతే

"నారాయణ" అనెడు దివ్యనామమును భక్తితో పలుమరు పాడుచు వచ్చెను.

అథ కంసంప్రతి నారదవచనమ్.——

శ్లో. అష్టానా మష్టమస్త్వే తు నవిశేషోఽస్తి కశ్చన,
ఉపేక్షసే కథం మూఢ యత్కర్తవ్యం కురుష్వ తత్. 32
ఏవ ముక్తో నారదేన షట్సుతా నవధీస్థలీ,
సంకర్షణస్తు రోహిణ్యా మానేత్రో యోగమాయయా. 33

కంసుఁడా! నీ నవిషేకముచేత ఈశిశువులఁ జంపకపోతివి గాని వీరిని యుపేక్షింపరాదు. ఎనిమిదవవాఁడుగదా! నాకు శత్రువందు వేమో ఎనిమిదవవానికి వీరు సహాయులై వీరందఱు నీకు శత్రువులగుదురు గనుక వీరిని వధింపు మనెను. అంత కంసుఁడు దేవకికిబిడ్డల నార్గురిని వధించెను. తర్వాత దేవకి యేడవగర్భమునఁ బ్రవేశించినశిశువును భగవంతునియాజ్ఞచే యోగమాయ వసుదేవుని సుతీయొకభార్య యగురోహిణీదేవిగర్భమునం దుంచెను. యోగమాయ తానుగోకులమున నందపత్నీ యగు యశోదగర్భముఁ బ్రవేశించెను.

శ్రీ కృష్ణావతారఘట్టము.

అథ భగవదావిర్భావః.——

౧౭. దరువు - మధ్యమావతీరాగము - ఆదితాళము.

శంఖ చక్రీ గదీ పద్మీ శార్ఙ్గీ కిరీటకుండలీ

శ్రీవత్సకౌస్తుభీ దివ్య పీతాంబరో విరాజతే

శ్రీయఃపతి శంఖచక్రగదాపద్మముల ధరించి శార్ఙ్గమును గరంబునఁ గీలించి గిరీటధారియై కర్ణముల మకరకుండలములు శోభిల్ల నురంబున శ్రీవత్స లాంఛనము భాసిల్ల కౌస్తుభరత్నము మెఱయు చుండ దివ్యపీతాంబరవనమాలా విభూషితుఁడై యొప్పి యుండె.

శ్లో. హరి రథ నిజశక్త్యా మూర్తి మాస్థాయ దేవః
ప్రకటితనిజరూపః ప్రాదురాసీ న్ముకుంఁదఃఁ,
యదుకులవరగేహే దేవకీగర్భవాసా
దుదిత మురభృంఁదం దేవ మస్తౌ దనంతమ్. 34

అంతి నాదేవదేవుఁడు కారాగృహంబున నున్న దేవకీగర్భంబున నున్న దివ్యనుంగ్రవిగ్రహముతో నుదయించి దేదీప్యమానముగఁ బ్రకాశించుచుండ బ్రహ్మాదిదేవతలు స్తుతించిరి.

బ్రహ్మాదులు కృష్ణు నుతించుట.

శ్లో. కల్యాణం వితనోతు కౌస్తుభమణిం కంఠే దధాన శ్శిశుఃఁ
కల్యాణీ మపి మే కరోతు శుభదాంవాణీం ప్రవీణాంధియం,
దేవక్యా వసుదేవయూనవపతే శ్శంఖీ రథాంగీ గదీ
పద్మీ సంచకశార్ఙ్గచాపమకుటీ పీతాంబరఃఁ కుండలీ. 35

స్వామీ! శ్రీపతీ! యిట్లు దివ్యాభరణభూషితుఁడవై శంఖచక్రాది దివ్యాయుధధారివై యీదేవకీగర్భమున నుదయించి మాకు ప్రత్యక్షమైతివి. మేముకృతార్థుల మయితిమి. మానసమున నీస్మరణయే, మావాక్కున నీకీర్తనయె, మాశరీరమున నీకు వందనములే కలుగు నట్లు మమ్మనుగ్రహింపుము. రక్షింపుము.

ఇఁ. కల్యాణిరాగము - ఆదితాళము.

ప. జయ జయ శ్రీనివాస జయ భీమూతాభ-జయ జయ
అ. భయకారణవినాశ భక్తమానసనివాస

1. కమలదళనయన కనకమయవసన
రమణీయచంద్రానన రంజితభువన
కమలావల్లభ దీన కామితఫలనిదాన
కామకోటిసమ మోహన
మంజులకంజవదన మహామోహమథన
మంగళఫలదాన మౌనీంద్రబృందాధీన
2. సుందరచరణార విందమణినూపుర
మంజుళముక్తాహార మందరధర
కుందరదన సుర సందిత మనోహర
చంద్రికాసమస్మేర బాల
నీరదఘుననీల సారా వారవిహార పరి
పాతిత భూరావి లోకనికర
3. విపులపుండరీకాక్ష విశ్వసంత్రాణదక్ష
అపహృతాసురపక్ష ఆర్తసంరక్ష
తాపసజనరక్ష తారణాధ్వరదీక్ష
ఆపదుద్ధార కటాక్ష
అశేషదుష్టశిక్ష నానానిగమలక్ష
నారాయణతీర్థపక్ష శ్రీగోకులసంరక్ష

ప-ఆ. శ్రీనివాసా! (లక్ష్మికి ఉనికిపట్టు-అనఁగా సర్వకల్యాణపరిపూర్ణతయే లక్ష్మీశబ్దార్థము. 'అట్టిలక్ష్మికిని భగవంతునికిని సెడఁబా లెప్పుడును లేదు. భగవంతుఁ డనఁగా సర్వకల్యాణగుణపరిపూర్ణత గలవాఁడనియు, సర్వకల్యాణ గుణపరిపూర్ణత భగవంతునియందె తప్ప మఱి యెచ్చటను లేదనియును, శ్రీ శ్రీయఃపతులకు నిరూప్యనిరూపకభావసంబంధము రత్నకాంతిన్యాయముగను పుష్పపరిమళన్యాయముగను నభియుక్తులు గనినపరమార్థము.) జీమూతాభ! (మేఘమువంటికాంతిగలవాఁడు. అనఁగా దేహసౌందర్యము సదానుభవయోగ్యమైనది. మఱియు మేఘసామ్యముచే మేఘమువలె (సంసార) తాపము హరించు

వాఁడును, ఆశ్రితమనోరథసస్యముల ఫలింపఁ జేయువాఁడు నని యు నర్థము). జయమునొందుమా! (సర్వోత్కృష్టుఁడవై యుండుము. అనఁగా నీకు నమస్కారము ఆని అర్థము.)

1. తామరలఁబోలుకన్నులు, చంద్రునిబోలుమోమును గలిగి కోటి మన్మథసుందరుఁ డై శ్రీలక్ష్మీదేవికిఁ బ్రియుఁ డై సకలలోకములఁ బాలింపుచు మునీంద్రమానసములఁ బ్రకాశించుచు నాశ్రితులు గోరినవరంబు లిచ్చు శ్రీనివాసా! జయ జయ.

2. తామరలం బోలినయందము లగుపాదంబుల దండెలు ఘల్లు మని మెఱయ, నురఁబున ముత్యాలహారము మురువుఁ జూప, మొల్ల మొగ్గలఁ బోలినపలువరుస భాసిల్ల బాలచంద్రికలంబోలుచిఱునగవు మోమునఁ జిందులాడ, తొలకరిమేఘంబుభాతి నీలసుందర మనుదివ్యనాంగశోభవిగ్రహ మొప్పుచుండ, క్షీరసాగరమున నెలకొని యెల్లలోకములను నేలునట్టి శ్రీనివాసా! జయ జయ.

3. సర్వలోకములను సంరక్షింపఁగలవాఁడ వై దుష్టు లగుననురులను నధించి యాపన్ను లగుసజ్జనులఁ గాచి మునిజనముల రక్షణముఁ జేసి శరణాగతుల రక్షించువ్రతము వహించి తెల్లఁదామరలంబోలినకన్నులఁ గటాక్షించి లీలావిభూతి నెరిపుచు సకలవేదవేద్యుఁడ వై గోకులమునం దవతరించి రక్షించుచు నారాయణతీర్థునివాఁడ వగు శ్రీనివాసా! జయ జయ.

శ్లో. దేవక్యా శ్శిశుభావ మేత్య భగవాన్ నారాయణః శ్రీసతిః
సర్వేష్టనమహావిభూతిసహిత స్సత్వాద్యర్థనై ఃసర్వదిభిః,
ఆదిత్యేందుసహస్రకోటిసదృశో భాసా గృహం భాసయన్
పిత్రో స్సన్నిహసుధామహోదధిశశాంకో ఽయంహరిర్జ్ఞాయతే.

సత్యజ్ఞానానందనస్వరూపుఁ డగుపరమపురుషుఁడు, ఆశేషచిదచిదంతర్యామి యగుశ్రీమన్నారాయణుఁడు, సమస్తకల్యాణగుణైకనిధి యగుశ్రీయఃపతి, దేవకీవసుదేవులు పూర్వతరజన్మంబున జేసినతపోవిశేషంబునం జేసి వారికి పుత్రుఁ డై కోటిసూర్యచంద్రుల ప్రకాశముతో నవతరించి యాకారాగృహం

మును దేదీప్యమానంబుగఁ బ్రకాశింపఁ జేయుచుఁ దనతల్లిదండ్రులసంతోష మునెడమనుప్రమునకుఁ జంద్రుఁడై (అనఁగా నపార మైన సంతోషమును మతిమతింత వృద్ధినొందించుచు) కటాక్షింపుచుండెను.

దేవకీవసుదేవులు కృష్ణు స్తుతించుట.

౧౯. కేదారగౌళరాగము. ఆదితాళము.

ప. మంగళాలయ మా మన దేవ పంకజాసనభావితభావ

1. దేవకీవసుదేవనుతనూజ దివ్యకిరీట దళితభవబీజ
సర్వయోగివిచింత్యపదాబ్జ సంగతాఖిలసాధుసమాజ

2. అపరిమితానందబోధస్వరూప అతికరుణాకరధృతచాప
కపటదైత్యహర ఖండితపాప కనకాంబరధర కలితకలాప

3. మకరకుండల కేయూరవిభూష మనసిజశతకోటిమంజులవేష
వికచకమలసన్నిభవిపులాక్ష నిమలహృదయగోపాలకరక్ష

4. కలితశ్రీకాస్తుభకమనీయకంఠ కరుణారసభరమిళిత వైకుంఠ
పరిపాలయభువి భాగ్యవితరణ గురుభక్తినారాయణతీర్థశరణ

అన. దేవకీవసుదేవులు పరమానందసాగరమగ్నులయి వినుతించుచున్నారు.

ప. 1-4. మంగళస్వరూపా! శ్రీపతీ! నీవు అపరిమితజ్ఞానానందస్వరూపుఁడవు. సనకాదియోగులు బ్రహ్మాదిదేవతలును నీమహిమను గనలేరు. అట్టివాఁడవు మాగర్భమున నీచీఁకటింట నుదయించుట యేమి? ఈదివ్యకిరీటరత్నప్రకాశమేమి? యీపీతాంబరసుందరదివ్యమంగళవిగ్రహ మేమి, ఈకాస్తుభననమాలాలంకృతవక్ష మేమి, ఈమకరకుండలప్రభావిభాసితకపోలమేమి, ఈకనుదామరల విలాసములేమి, సకలదుస్తుతిమంబులఁ బారదోలునీదివ్యతేజఃపుంజ మేమి, ఆశ్చర్యముగ నున్నది దినుల మగుమమ్ము గావుము. భూమియందు గురుభక్తి విశేషముగల నారాయణతీర్థమునికి సఖుఁడవు కమ్ము.

శ్లో. అలౌకిక మిదం రూప మాలోక్యానకదుందుభిః,
హరే స్సభార్యః ప్రోవాచ కంసా ద్భీత స్త్వనన్యధీః. 37

శ్లో. సర్వాధార రమాపతేఽథ భవతా తచ్చింతనీయం విభో
యత్కర్తవ్య మశేష శేషవిభునా బ్రహ్మణ్యరక్షావిధౌ,
ఏవం రూప మమానుషం మునివరధ్యేయం సమాచ్ఛాదయ
స్వామిన్మానుష బాలభావన మధునాసందర్శయాస్మాక్ప్రతి.

అవ. ఇట్లు బ్రహ్మదేవుఁడు తదేకచిత్తముతో భగవంతునిదివ్యమంగళ విగ్రహమును సేవించి కంసునివలన భయము నొందినవాఁడు గావున విన్న వించుకొనుచున్నాఁడు.

శ్రీయఃపతీ ! సర్వాంతర్యామి వగు నీవెఱుంగరానిది గలదే ? సర్వేశ్వరుఁడవగునీవు దేవబ్రాహ్మణరక్షయొటులఁ జేయుదువనుచో ! అయ్యది యూనతిమ్ము. మఱియు మహాతపస్సంపన్నులగు మునీంద్రులకుగమ్యమైన నీదివ్యరూపమును దర్శింప శక్తులముగాని మాకు మనుష్యబాలరూపమును జూపుము.

త్రం. ముఖారిరాగము - ఆటతాళము.

ప. రక్ష రక్షాసురశిక్ష రాజీవదళాయతాక్ష
అ. అక్షీణకృపాకటాక్ష ఆశ్రితపక్షసంరక్ష
1. సర్వమనోరథాధ్యక్ష సర్వలోకాపనయక్ష
సర్వవేదాంతైకలక్ష సర్వయోగీంద్రసంరక్ష
2. అప్రమేయబలవీర్య అనుపమమహౌదార్య
అపరిమితగాంభీర్య అవ్యయ మఖండితైశ్వర్య
3. అచ్యుత తానంత గోవింద అత్యంతనిర్మలానంద
విచ్యుతసంసారకంద విశ్వమంగళ ముకుంద
4. పతితజనపావన పంకజసుందరానన
పతగపతివాహన పండితపరిపాలన
5. తావకరూప ముదారం ధారయ శాంతసంసారం
దర్శయ మానుషాకారం దేవ బాలకశరీరం

6. చింత యాథ యద్విధేయం చేతసా చిర మనుభావ్య
అంతరాయో మాభూ దద్య ఆగమబృందసంవేద్య

7. అద్య మే జన్మసాఫల్యం అద్య మే వంశైనైర్మల్యం
సద్య ఏవ సమజని సంభూతే త్వయి భూమని

8. కలికల్మషనాశనం కామితఫలనిదానం
నారాయణీయచరితం నారాయణతీర్థగీతం

ఆవ. మఱియు స్తుతించుచున్నారు.—

ప-ఆ. ఓపుండరీకాక్షా! ఈకంసాదిదుష్టరాక్షసులఁ బరిమార్చి రక్షింపుమా!

1. * సర్వవేదాంతములును నిన్నే ప్రతిపాదించుచున్నవి. † సకలయోగీశ్వరులమనంబుల నెలకొని యనుగ్రహించువాఁడవు. ‡ సమస్తలోకములఁ గాచువాఁడవు. § సమస్తఫలములఁ నిచ్చువాఁడవు నీవే.

2. స్వామీ! జ్ఞాన, శక్తి, బల, ఐశ్వర్య, వీర్య, తేజస్సు లనెడుషడ్గుణపరిపూర్ణుఁడు భగవంతుఁడని చెప్పఁబడినవిచనప్రకారము ఈయాఱుగుణములును నీయందే పరిపూర్ణముగ నుండుటంజేసి నీవే భగవంతుఁడవు.(ఇతరులయందుఁ దీగుణములు లేకయుండుటంజేసి భగవచ్ఛబ్దమూపచారికము).

3. అచ్యుతా! అనంతా! గోవిందా! నిత్యనిర్మల మయినయానందముగలవాఁడవు. సంసారమునకు మూల మయిన కర్మలేశము లేనివాఁడవు, సర్వవ్యాపకుఁడవయిన నందలిదోషము లంటనిమంగళమూర్తివి.

4. గరుడవాహనారూఢుఁడవై దివ్యసుందరమంగళవిగ్రహముతో వేంచేయుచున్న సేవించినవారు జ్ఞానులైనను జ్ఞానహీనులైనను పవిత్రులగుదురు.

5. స్వామీ! యీదివ్యస్ఫుటితరూప ముజ్జగింపుము. లోకసామాన్యమగు మనుష్యబాలుఁడవై కనఁబడుము.

---

* సర్వే వేదా యత్పదమామనంతి. † సదా పశ్యంతి సూరయః. ‡ ఏష సర్వేశ్వరః. § ఫలమతి ఉపపత్తేః.

6. తరువాతఁ జేయవలసిన కార్యమును జక్కఁగ యోచించి చెప్పుము. కాలహరణంబము గారాదు. (కంసుఁడు కాచియున్నాఁడు) వేదవేద్యుఁడ వగు నీకుఁ దెలియకుండనిది లేదు.

7. స్వామీ! ఇఁక నాజన్మము సఫలమైనది. నావంశము పవిత్రమైనది. ఇపుడు నీ నివతిరింపఁగనె లోకముల కెల్ల నుంగళము గలిగినది.

8. ఇట్లు కలికోపములు నశింపఁ జేయునది యును, ఇష్టకార్యసిద్ధి గలిగించునది యును నగు శ్రీమన్నారాయణచరిత్రమును శ్రీనారాయణముని గానము చేసెను.

వసుదేవుఁడు భగవత్ప్రేరణచేఁ గృష్ణుని గోకులమునకుఁ జేర్చుట.

శ్లో. ఇతి నిగదతి తస్మిన్ యాదవేంద్రే సభార్యే
భవభయతిమిరారి ర్దేవకీభాగధేయం,
సకలనిగమగుహ్యం దర్శయన్ స్వీయభావం
పరమకరుణాయా తౌ సాంత్వయన్నేత దాహ. 39

ఇట్లు మహానుభావులగు దేవకీవసుదేవులు విస్మయంబుఁ బొందఁగా సంసార భయములఁ దీర్చునాఁడును, దేవకీదేవి చేసినపుణ్యరాశి యగు శ్రీయఃపతివారి యెడ మిగులఁ గరుణించి సర్వవేదరహస్యమయిన తనమహిమను దల్పుమ వారి నాదరింపుమ నిట్లని యానతిచ్చె.

౨౧. పూరికల్యాణీరాగము (సావేరి) - ఆదితాళము.

ప. అవధారయ మా మీశ్వరం దేవాదిదేవం - అవధా

అ. తవ తాత తపసా సంతోషితోఽహం
తావకతనయోఽస్మ్యహం వనౌ సమవతీర్ణోఽఖిలసారం

1. ఆగమాంతైకమానక మనన్యభావం
అగణితలోకనాయకం
విగళితమోహ మేకం విమలయోగితారకం
గగనాకారక మేకం గతాగతనివారకం

2. మధురాపురం సమానయ మామకయోగ
మాయా మిహా నిధాపయ
అథ గోకులే సయ మాఽనవద్యనందాలయం
విధినా కృతనిలయం వివిధయోగినుగేయం

3. సంకర్షణాఖ్య మవ్యయం సాధువిధేయం
సంభూత మాశ్రితాభయం
శృంగారాదినిలయం శ్రీరామనామధేయం
సంగతం మత్సహాయం సర్వలోకాభ్యుదయం

4. సురనైరిభూరిసంకులం ధరణీతల మివ మ
సురహారణోద్యమం
సరిభాసయ మా మితి సరమాగ్నగీత నిహా
నరనారాయణతీర్థవిరచిత మేత దితి

ప. అయ్యా ! వసుదేవా! నేను బ్రహ్మాదిదేవతలకును దేవుఁడను, సర్వేశ్వరుఁడును.

ఆ పూర్వము మీరుచేసినతపంబునకు మెచ్చి (పూర్వము మీరు నావంటి పుత్రుఁడు కావలయునని కోరఁగా నావంటివాఁడు మఱియొకఁడు లేనందున నీయాజ్ఞను బట్టి యింతకుముందు మీరు రెండుజన్మములఁ బృశ్నిగర్భుఁడను నామమునఁ బుత్రుఁడ నై యిప్పుడు (మూఁడవజన్మమున) పరిపూర్ణమైన యవతారముతో) మీకుఁ బుత్రుఁడ నైతిని.

1. నన్ను (నామహిమను) వేశాంతము (ఉపనిషత్తు)లయందె ఎఱుఁగ నేరుతురు. ప్రపంచమున నాకన్న వేఱు లేరు. నేనె సర్వలోకములకు స్వాభావికనాయకుఁడను. మఱియు అవిద్యాదిదోషములు నన్నంటవు. ననొక్కనినె యుపాసించి యోగీశ్వరులు తరించుచున్నారు. నే నన్నిటియందున్నను వానిదోషము లెవ్వియు ఆకాశమున కంటనట్లు నాకంటవు. నేనే మోక్షప్రదుఁడను.

2. నన్నుఁ దీసికొని పోయి నందగోకులమునందు నందునియిల్లాలగు

యశోదపాదిగిట నునిచి ఆయమ్మగనిన యాఁడుబిడ్డను నాయోగమాయను దెచ్చి యిట నుంపుము.

3. అట గోకులమున నందునియింటనున్ననీసతి రోహిణియందు నాయం శచేతను శేషాంశచేతను పుత్రుఁ డుదయించినాఁడు, ఆతండు ఆశ్రితులభయ ముఁ దీర్చువాఁడు, సజ్జనులకు విధేయుఁడు. శృంగారరసప్రధానుఁడు, "రా మ" అనురమణీయనామము గలవాఁడు, సర్వలోకశుభం బొనరించుటకై నాకు సహాయముగ నుదయించినవాఁడు.

4. ఈభూమియందు దుష్టరాక్షసులు రాజులుగఁ బుట్టి ప్రజల బాధిం పవారిం బరిమార్చుటకు నవతరించినవాఁడను. ఈగీతము నారాయణతీర్థులు (ఇప్పుడు) పాడినది.

శ్లో. సుప్తేషు కంసదూతేషు ద్వారే ష్వూద్ఘాటితేషుచ,
మదాజ్ఞయా యమునయా దత్తమార్గేణ మాం వయ. 40

వసుదేవా! కంసునిభటులు గాఢముగ నిద్రఁబోవుచున్నవారు, ద్వార ములు తెరువఁబడును. నాయాజ్ఞచే యమునానదిమార్గ మిచ్చును, నన్నుఁ గొనిపొమ్ము.

శ్లో.ఇతి కథితవతీశ్వరే తథైవ
ప్రణయవశా దకరో ద్వసుప్రవీరః,
సుఖ మధివసతిస్మ గోకులాఖ్యం
హరి రఖిలాంతరచిత్ప్రభోఽపి మాయ్యా. 41

ఇట్లు భగవంతుఁ డానతీయఁగా వసుదేవుఁడు భగవదాజ్ఞాప్రకారము చేసెను. శ్రీహరియు, సర్వాంతర్యామి యైనను లీలామానుషవేషముఁ దాల్చి గోకులమునందు సుఖముగ నివసించి యుండెను.

❀ దుర్గావిలాసము. ❀

అథ మథురాయాం యద్వృత్తం తదుపవర్ణ్యతే.—

గ. సఖలు నరపతే రుగ్రసేన స్యాగ్రిమసూనుఃసమధిగతాను
రప్రకృతికఃకంసాసురనామా- అవినయదుర్విభావ్యగర్వమ
దాంధకారపరిభూతవివేకదర్శనఃపరిహృతకాలనేమికళేబ
రోఽస్యపరిహృతతద్వాసనాజాలపరివేష్టితఃనిజపరిజనైస్స
త్వర మవబోధిత స్సన్ - అతిమంచగతి రప్యమంచగతిఃదేవకాస్త్వష్టమో గర్భఃకంసమృత్యు రిత్యశరీరవాక్యం
శ్రుత మనుసందధానో - వేపనో నసుదేనమందిరి మిందిరా
సుందర మాజగామ. 42

ఇట మధురానగరమునం దుగ్రసేనరాజున్గ్రపుత్రుఁడు కంసుఁడు రాక్షసస్వభావము గలవాఁడై గడుసుఁదనము గర్వము మదము అవివేకము మొదలగు గుర్గుణములు మెండుగాఁగలవాఁడై ఆకాలనేమిజన్మము పోయినను మరిల నాచేష్టలు నాస్వభావము విడువనివాఁడై గోపులమునుండి తెచ్చిన స్త్రీశిశువేష్యఁగానే మేలుకొనినకాపలివారలు విన్నసంగతి చెప్పఁగా నదరిపడి లేచి కాళ్లు తొట్రుపడి గుండె జల్లుమన దేహము కంపింప తొలుత నాకాశవాణి చెప్పినవాక్యమునుఁ దలపోసుచు దేవకీవసుదేవు లుండినయింటికిఁ బోయెను.

శ్లో. భాగినేయీ మమా దృష్ట్వా దుష్టాత్మా తత్ర మందిరే,
గృహీత్వా పాద మేతస్యాఃక్షేప్తుం భూమా మనో దధే.

ఆదుష్టాత్ముఁ డాయింటనున్న మేనగోడలిని గాళ్లుపట్టుకొని లాగి భూమిమీఁది కొట్టఁదలఁచెను.

శ్లో. పదా సంతాడ్య కంసం సా యోగమాయా సుదుర్జయం,
అంతరిక్షం గతా విష్ణో స్సహా భూత్వా స్తుతా ఽమరైఃం. 44

ఆయోగమాయ వానిచేతినుండి తప్పించుకొని వాని గాలఁదన్ని దివికెగిరి యట నష్టభుజమహోదగ్రయై దేదీప్యమాన యై విలసిల్లుచుండె. సురమునిగణంబులు వచ్చి నానావిధంబుల స్తుతియించుచుండిరి.

శ్లో. దుర్గే దుర్గతహారిణి త్రిజగతాం సర్గాదిసిద్ధార్థినే
స్వర్గాదీష్టఫలప్రదాననిపుణే త్రాయస్వ నశ్శంకరి,
సా త్వం సర్వజనాంతరాంతరచిదంశానన్యసిద్ధాత్మికా
సారాసారవివేకసృష్టివిధితా స్సర్వైకసాక్ష్యాత్మనా. 45

ఆశ్రయించినవారి కష్టములఁ బాపుదువు. ముల్లోకముల సృష్టిస్థితిసంహారములఁ జేయుదువు. సర్వఫలముల నిత్తువు. సర్వజనాంతరాత్మలయందు నుందువు. సర్వకార్యసిద్ధి నీవలనఁ గలుగుచున్నది. సర్వజ్ఞముగల్గి సర్వసాక్షివై నెఱింతువు. ఇట్టినిన్ను మేము శరణుఁ బొందినాము. కావుము.

ఆది. ఆహిరీరాగము (కాంభోది) - చాపు (ఆట)తాళము.

ప. జయ జయ దుర్గే ఖతనైరివర్గే
అ. వియదనిలాదివిచిత్రసర్గే
1. సుందరతరచరణారవిందే
సుఖసరిపాలితలోకబృందే
నందసునందాదియోగివంద్యే
నారాయణసోదరి పరానందే
2. సరసమణినూపురసంగతపాదే
సమధిగతాఖిలనాంగవేదే
సరకిన్నరనరసురబహుగీతే
నందసుతే నిఖిలానందభరితే
3. కనకపటావృతఘనతరజఘనే
కల్యాణదాయిని కమనీయవదనే
ఇనకోటిసంకాశదివ్యాభరణే
ఇష్టజనాభీష్టదాననిపుణే
4. అనుదయలయసచ్చిదానందలతికే
ఆలోలమణిమయతాటంకధనికే

నానాసూపాదికార్యసాధనికే
నారాయణతీర్థభావితఫణికే

ప-ఆ. 1-4. శత్రుగణముల నణఁచి లోకములను సుఖముగఁబరిపాలించునట్టిదుర్గా! ఆకాశవాయ్వాదివిచిత్రసృష్టి యొనర్చునట్టియోదేవీ! సుందరపాదారవిందములుగల తల్లీ! శ్రీమన్నారాయణునికిఁ జెలియలివై నందాసునందాదియోగులచే మ్రొక్కఁబడినదేవీ! పాపముల యుండెలయింగు సామవేదమును బల్కించుచు గిన్నరికింపురుషులచేఁ గొనియాడఁబడు తల్లీ! దివ్యనస్త్రములను దివ్యాభరణములను దివ్యగంధపుష్పములను ధరించి వెలుంగుచుండు జనసీ! పరమానందజ్ఞానస్వరూప యగుభాగ్యవతీ! నారాయణతీర్థముని వినుతి యగుపుణ్యమూర్తీ! నీకు జయము గలుగును గావుత!.

శ్లో.ఇత్యాదిగీర్భి ర్గిరాణగణై ర్గీతా ప్రనాద్య తాన్,
నా వైష్ణ వీతి విఖ్యాతా త్రిషు లోకేషు పూజ్య తే. 46

ఇత్యాపవాక్యములచేతి దేవతిలా దేవిని స్తుతించుచుండఁగా. దేవి యు వైష్ణవియనునామముతో ముజ్జగములఁ బూజింపఁబడుచుండెను.

శ్లో.దురంతచింతా గ్రహేణ గ్రస్తోఽయం కంసకుంజరః,
అలబ్ధశరణోఽస్వస్థ స్సదనం స్వీయ మాగతః. 47

ఇతి శివరామాసందతీర్థపాదసేవక శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరంగిణ్యాం - శ్రీకృష్ణప్రాదుర్భావ వర్ణనం నామ ప్రథమతరఙ్గ స్సమాప్తః.

ఇట్లాదేవిమహిమం గాంచి యాకంసుఁడు నిశ్చలేనిచింత నొందినవాఁడై దిక్కు దోఁపక మనసు పదురుక దిగులొంది చేయునది లేక యింటికిఁ బోయెను.

ఇది ప్రథమతరఙ్గము.

శ్రీ ర స్తు.

శ్రీ కృష్ణలీలా తరఙ్గిణి

ద్వి తీ య త ర ఙ్గ ము.

→※ బాలలీలా కథాసంగ్రహము. ※←

శ్లో.నందగోప శ్చ గోప్య శ్చ యశోదాగోహిణీసుతౌ,
రామకృష్ణౌ తయో స్సమ్య గ్లాలనం రామకృష్ణయోఃు. 1
గర్గాచార్యాభిగమనం తయో ర్నామకృతి స్తతః,
పూతనాశకటాదీనాం మర్దనం తదనంతరమ్. 2
నవనీతాదిచౌర్యం చ యశోదాయై నివేదనం,
యశోదయా కృతం కృష్ణ స్యాహ్వానం ప్రణయా న్మహుఃు 3
ఉలూఖలే దామబంధో యమళార్జునభంజనం,
యక్షాభ్యాం చ కృతం స్తోత్రం విశ్వరూపప్రదర్శనం, 4
యశోదయా కృతం స్తోత్రం బాలభావప్రదర్శనం,
ఇత్యేవం బాలలీలాయాఃు కథాసంగ్రహ ఈరితఃు. 5

ఆవ. ప్రథ మనతారతరంగము వర్ణింపఁబడినది. ఇఁక ద్వితీయము బాలలీలాతరంగము వర్ణింపఁబడుచున్నది.—

ఇందు యశోదానందులును, రోహిణియు, గోపికలును రామకృష్ణుల లాలించుటయు, గర్గాచార్యుఁడు వచ్చినామకరణముసేయుటయు, పూతనాశకటాసురుల వధించుటయు, నవనీతచౌర్యమును, ఆసృత్తాంతమును గోపికలు యశోదపఁజెప్పుటయు, యశోద కృష్ణుని ప్రీతితో మాటిమాటికి పిలుచుటయు, కృష్ణుఁడు లూఖలముపఁ గట్టుటయు, యమళార్జునవృక్షముల విఱుచుటయు, యక్షులు స్తోత్రముచేయుటయు, విశ్వరూపప్రదర్శనము, యశోదస్తోత్రము చేయుట, బాల్యప్రదర్శనము, ఇట్లు క్రమముగా నీతరంగమున కథాసంగ్రహము వర్ణింపఁబడును.

నందయశోదాదులు రామకృష్ణులలాలించుట.

నందస్యాగమనమ్.—

౧. దరువు - భైరవిరాగము - ఆదితాళము.

గోపై రనుగతో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహాన్ విరాజతే

నందుఁడు గోకులమునందుండు గోపకులకందఱికిని రాజై యపరిమితము లైన గోగణంబులు గల్గి సకలసద్గుణశోభితుఁ డై రాజిల్లుచుండెను. (ఆనందుని సతీమణి యగుయశోద తాను స్త్రీశిశువును గనుటయు దాని వసుదేవుఁడు తీసి కొని పోయి యతనికొడుకును దనపొదిగిలనుంచిపోవుటయు నెఱుఁగదు. మఱి యెవ్వరు నెఱిఁగినవారు లేరు. వసుదేవుఁ డొరిగినతరువాతఁ దనసుఁ గలిగినవాఁ డాపురుషశిశువే యని యనుకొనెను.)

౨. దరువు - సుస్వరసతీరాగము - ఆదితాళము.

వల్లవయువతికదంబం ఆయాతి వర మధురాధరబింబం
శృంగారవిలసితపృథులనితంబం విఖ్యాతవివిధవిలాసవిదంబం
కరధృతదధిదుగ్ధ కమనీయఫలజాత
నిరుపమ సంతోష నీలకుంతలమిహ

అంత యశోద మగశిశువుం గనిన దను శుభవార్త యెల్ల అసుం చెలియ వచ్చె. గోపికలందఱు సంతోషమున్ను లై నందగృహంబునకు వచ్చుచుండిరి. ఆగోపికలు భగవత్పరిచర్యార్థ మవతరించిన దేవస్త్రీలుగావున వారియందమును వారివిలాసగమనమును వర్ణింప నలవి గాకుండెను. మంగళోపహారములుగ పాలు పెరుఁగు వెన్న నేయి నిండినకుంభములును నానావిధఫలములును నైకొని వచ్చుచుండిరి.

శ్లో. పరం పరస్మా దపిపాఙ్కర్మ
క్రమేణ వేద్యం కరణై రవేద్యమ్,

నిజేచ్ఛయా ప్రాప్తమనుష్యవేషం
సుతం యశోదా సుఖ మాప దృష్ట్వా. 6

ఎప్పుడైనను నేజన్మముందైనను నెన్నిజన్మములకు ముందైనను వాఁడు వాఁడు చేసినసత్కర్మ గాని యసత్కర్మ గాని మనకుఁ దెలియదుగాని దాని దానికాలము వచ్చినప్పుడు ఫలప్రదము కాకపోదు. అప్పు డాకర్మ మోహిం పవలయును. అట్లే ఈయశోదానందు లెప్పుడో జన్మమున నేమితపంబు చేసిరో తెలియగు గాని వాఙ్మానసగోచరమహిమ గలసచ్చిన్మయుఁడు వీరికి పుత్రుఁడై యవతరించి యింతసులభుఁ డగుటకు వారొందినయానందము వర్ణింపశక్యము గాకుండెను.

శ్లో. ప్రభాతే గోకులే నందగేహే గోకులవాసినః,
ఆవిర్బభూవ హరే శ్శ్రీత్వా వివిధ ర్నందమందిరమ్. 7

మఱు నొఁడు పెల్లవారఁగ నీ యాశుభవార్తను విన్న యాయాపారివానంద మును పరిమాత్సుక్యముతో నానందనిగ్రహంబునను విచ్చేసిరి.

గ. అవతీర్ణే భగవతి గోకులభూమిభాగే తత్రత్యచందనమందార
నాగపున్నాగచంపకాశోకపనసరసాలప్రముఖాః కుసుమఫల
సందోహస్యసౌగంధగంధితదిఙ్మండలాః విగళితమాధ్వీఝరీ
సంచరత్పత్రమధుప్రతర్షుంకాశాలంకారరమణీయ కుసుమప
లభారానతశాఖాభిః అనమీగతాభిః అత్యంతభక్తినమ్రా ఇన
భగవతో వాసుదేవస్య నాస్తాంగలక్షణం ప్రణామంకుర్వా
ణాః తత్రత్యమాధవీజాజిమల్లికాదిలతాసంతతమందపవన
స్పందనవిగళితకుసుమభారైః అవతీర్ణస్య శ్రీభగవతో నారా
యణస్య పరమప్రేమలక్షణంభక్తిమాతన్వంత్యః పుష్పాం
జలింసమర్పయంత్యఇన స్వకీయప్రార్థనయా సురభూసురకా
ర్యార్థం క్షీరమహోదధేః గోకుల మవతీర్ణస్య శ్రీనివాసస్య
సంతోషా యాంతరానీతక్షీరసాగరసమోధరాధరేయం

అసంఖ్యాతగోకులపథ రేతి సాధుభి రుత్పేత్రిరే తా గావః ఖగ మృగనారీనరాదయ: సర్వే చ జనాఃసంప్రాప్తసర్వసంపదో బభూవుఃి. 8

జగన్మంగళ మగుభగవదవతారంబున భూమిభాగమున నెనసముఁజూచి నను సకలవిధపృత్కుంబులను చిగిర్చి పుష్పించిరుండె. పుష్పపరిమళంబులు దిగంతరంబులు నిండమురందపానను త్తిములగుతుమ్మెదల మొత్తములు ఝంకారి నినాదంబులు నేయుచుండె. ఫలభారమున ధరణికి వంగిపవృక్షములు భగవం తునికి సాష్టాంగనమస్కారములు గావించుచున్నట్లుండెను. జాలీమల్లికాది పుష్పలతలు మందమారుతమునఁ జేసిచుఁ బుష్పంబుల నొల్చుచుఁ భగవం తుని భక్తితోఁ బూజ నేయుచున్నట్లుండెను. సురభూసురకార్యార్థము భగవం తుఁ డవతరింపఁగా భగవన్నివాసయోగ్యాభిమధ్యభూమియేవచ్చి నానావిధ ములుగ నవతరించినదో యనునట్లు గోవులు సకలసంపదలవిలసిల్లు చుండెను. సకలజనంబులును, మృగపక్ష్యాది నానావిధజంతునికాయంబులును సకలశుభంబుల నొండి పరమానందభరితు లై విలసిల్లు చుండిరి.

శ్లో.అన్యోన్యం ప్రజనార్యో నందస్యాంతఃపురే శిశుం దృష్ట్వా, ఇతి జగు రాపిబ్భతం లక్షణత స్సద్ధి వైష్ణవం తేజఃి. 9

గోపికలు యశోదానందనుం గాంచి సాక్షాత్ శ్రీమన్నారాయణుఁ డని భావించి యొండొరులు నుడికొని యీవిధంబుగఁ గానంబులు సేసిరి.

3. కాంభోదీరాగము - ఆదితాళము.

ప. శ్రీపతి మిహనందగోపగృహే పర
అ. మాగత మాకలయే - అయే సఖి - ఆగత మాకలయే
1. పరమపురుషచిహ్నం భద్రద మనధారయ
పద్మాంకుశాది రేఖం - అయే సఖి - పద్మాంకుశాది రేఖం

పరిపూర్ణభావం ప్రకటీకరోతి దివ్య
పాణిసదాబ్జగతం భజదార్తిహర మమోఘం

2. పశ్య పశ్యాధునా పాదపబృందాని
విశ్వస్య మే వచనం - అయే సఖి - విశ్వస్య మే వచనం
భృశ మివ భూమా దిశిదిశి సఫలాని
భవ్యసుగంధికుసుమై రతినిబిడాని జాయంతే

3. అరవిందలోచనే ఆవిర్భవతి జగ
దతితరా మిహ రమతే - అయే సఖి - అతితరా మిహ రమతే
నిరుపమానందనిత్యబోధస్వరూపం
పర మనుగీత మిదం నారాయణతీర్థయతినా.

ప-అ.-1. ఓసఖీ! యీనందునియింట ననుయించిన యీబాలుఁడు సామాన్యమనుష్యబాలుఁడుగాడు సుమా! ఏమనుకొంటివో ఇతఁడు శ్రీమన్నారాయణుఁడు. ఈయశోదానందులభాగ్యమువలన నిట నవతరించినవాఁడు. ఇటు చూడుము. ఇతనిహస్తపాదముల దివ్యమునఁగశ్మములుపద్మరేఖలును శంఖచక్రాదిరేఖలు నెలకొనుచున్నవి. ఇతనిపాదసేవ నేయువారికి కష్టము లన్నియుఁ బాసిపోవును. సకలసుఖములును గలుగును.

2. మఱియు నీతనియుదయమున వృక్షములు మొదలగునవి యెంతపెంపునొందియున్నవి. చిగిరించి పుష్పించి ఫలించి యున్నవి. యీశుభలక్షణములచేతనే యీశిశువు లోకము ననుగ్రహింపనచ్చినపరమపురుషుఁడని నిశ్చయింపవలయును.

3. ఇతఁడు పుండరీకాక్షుఁడు, కావునసే లోకమంతయు శాంతమై నిరుపమానందమై నిత్యమునఁగశ్మమై నెలకొనుచున్నది. ఇట్లు సత్యజ్ఞానానందస్వరూప మగుభగవన్మహిమను శ్రీనారాయణతీర్థమునిగానము చేసెను.

శ్లో. కరిష్యామ శిశోో రస్య మంగళాచరణం వయం,
స్మరిష్యామః పరం దైవం లక్ష్మీనారాయణం ముదా. 10

సఖులారా ! మన మీశిశువునకు మంగళాశాసనముఁ జేయుదము. ఇతని శ్రీలక్ష్మీనారాయణుని పరమపురుషుని సంతోషముతోఁ దలంచిపాడుదము.

ర. కేదారగౌళరాగము - ఆదితాళము.

ప. కలయ కల్యాణాని నారాయణ
అ. బలభద్రావరజాయ నారాయణ
1. సరసిజయనాయ సకలలోకహితాయ
నరలోకసంభవాయ నారాయణ
శరదిందువదనాయ శతమన్మథసమాయ
నిరవధికరుణాయ నారాయణ
2. నందగోపసుతాయ నగరాజధీరాయ
సుందరచరణాయ నారాయణ
ఇందిరామందిరాయ ఈప్సితఫలదాయ
చందనాదిగంధితాయ నారాయణ
3. గురుతరకరుణాయ గోకులభూషణాయ
పరిజనపాలనాయ నారాయణ
నిరుపమసుందరాయ నీలమేఘనిభాయ
పరపురుషలక్షణాయ నారాయణ
4. నవపల్లవకరాయ నవమణిభూషితాయ
కవిజననాయకాయ నారాయణ
అవనీవల్లభాయ ఆశ్రితవత్సలాయ
శివనారాయణతీర్థ సంసేవితాయ

ప-అ. శ్రీమన్నారాయణా ! స్వామీ ! నీకు శుభం బగుగాక. బలరామునికిఁ దమ్ముఁడ వైనభాగ్యశాలీ ! నీకు మంగళము.

1. తానురలఁబోలఁకన్నులచే సకలజగంబులఁ గటాక్షించుమ లీలామానుషరూపము ధరించినతండ్రీ! నీకుఁ గల్యాణము నూర్ణగురుచంద్రులకాంతియు నూర్ధ్వరుగున్నాభులచక్కదనమును గల్గి మామీఁదికరుణతో నిట నవతరించిన బాలగోపాలా! నీకు భద్రములు.

2. నందగోపకుమారుఁడవై నగరాజధీరుఁడవై సుందరిము లగుపాదారవిందములుగలవాఁడవై సురమునిగణసేవితుఁడవై చంపనాలంకృతి నక్షత్రములను నిందిరాదేవి నెలకొని యుండఁగ ఆశ్రయించినవాఁడ లడిగిన వరములనిచ్చుచుండుపుదా! నీకు శోభనంబులు.

3. అపారికరుణగలవాఁడవై యీగోపాలకులము నలంకరింపఁగా సర్వలోకాతీత సౌందర్యముతో నీలమేఘశ్యామలవిగ్రహముతో నీపరమపురుషదివ్యలక్షణములతో నవతరించిన శ్రీనివాసా! నీకు శ్రేయంబులు.

4. చిగురుటాకులంబోలు నీచేతులయందంబునకుఁ దగినబుల నీరత్న భూషణములు నీకే తగును. విద్వాంసులు నిన్నాశ్రయించియే ప్రకాశింతురు. భూదేవి నినుగ్రహింపను ఆశ్రితులసంరక్షింపను నవతరించి శినివాసాయణ తీర్థునిచే నేవింపఁబడు మహానుభావా! నీకు జయమగు గావుత.

గ. ఇత్యేవం గోకులపురవరనార్యః వాసుదేన మశేషజగతా
మాదికర్తారం నారాయణ మవతీర్ణ మజాసంత్యః విష్ణుమా
యావిమోహితాః మానుషశిశు మిన మత్వా తస్యాయు
రారోగ్యైశ్వర్యాభివృద్ధయే కృతస్వస్త్యయనాః తత్రోస్య
మిన నారాయణం ప్రార్థయామాసుః. ప్రాగేవ వాసుదేవ
సంకర్షణాఖ్యో రోహిణీయో గోపీభి స్సంవర్ధిత స్తత్ర విహా
రతిస్మ. 11

ఇట్లు గోపికలు భగవన్మాయామోహితలై ఆభూదేవిని సకలజగత్కర్తయగు శ్రీమన్నారాయణుఁ డనుకొని అతనికి నాయురారోగ్యైశ్వరంబులు గలుగవలయు నని భగవంతుని ప్రార్థించుచుండిరి. అంతకు ముందే రోహిణీదేవియం దుగయించిన బలరాముఁడును నచట విహరించుచుండెఁ.

→ గర్గాచార్యుఁడు బాలురకు నామకరణముసేయుట. ←

అథ గర్గాచార్యాగమనమ్.—

౫. దరువు-మధ్యమానతీరాగము-ఆదితాళము.

నిర్గతమోహతిమిరో నిర్మలమానసో నిత్యం
స్వర్గాపవర్గాధికారీ గర్గాచార్యో విరాజతే

గ. గర్గో పి నిర్గతమోహతిమిరపటలో దివ్యదృష్టి స్తయో ర్బల
భద్రకృష్ణనామనీ నందేన కిల కారయామాస. 12

అజ్ఞానాంధకారమును దప్పించుకొన్నవాఁడును, పరిశుద్ధమైన మనస్సు గలవాఁడును, స్వర్గమును మోక్షమునుఁ జెందఁగలవాఁడును, దివ్యజ్ఞానసంపన్నుఁడు నగుగర్గమహర్షి నందునియింటికి వచ్చి బలరామకృష్ణులమహిమను దెలిసికొని వారికి జాతకర్మనామకరణాదిసంస్కారంబులఁ జేయించెను.

శ్లో. కంసేన ప్రేరితా కాచి త్పూతనా శిశుఘాతినీ,
కృష్ణం స్తనంధయం మత్వా తస్మై స్తన్యవిషం దదౌ. 13
తద్భానం సర్వవిద్ జ్ఞాత్వా స్తన్యపానమిషేణ తామ్,
జఘాన సా పత ద్భూమౌ చర్మ్యయం త్యాసురీం తనుమ్. 14
తతో దృష్ట్వా జగన్నాథం గోపబాల మివ స్థితమ్,
చక్రు స్సర్వే స్తుతిం తస్య గోపగోప్యో ఽపి తం జగుః.

కంసుఁడు పంపినపూతన మానవురాలుసి స్తనములయందు విషము నిడుకొని సుందరమైనకామరూపమున సంచరించుచు చూచినబిడ్డలకు స్తన్యము నొసంగి యాబిడ్డల నల్లఁ జంపుచున్నదై నందగృహంబునకు వచ్చె. ఆసంగతి వాకపటబాలుం డెఱిఁగి దాని స్తన్యముఁ ద్రాగఁ బోయి ప్రాణములఁ బీల్చెను. అంత నారక్కసినిజరూపముతో నృత్తినొంది వేలంరూలైను. దానిఁ జూచి గోపకులును గోపికలును భయపడినవారై, బాలునికి మంగళములు గలుగుటకై భగవంతుని ప్రార్థించుచుండిరి.

౬. నాదనామక్రియారాగము-జంపెతాళము.

ప. మంగళాని తనోతు మధుసూదన స్సదా
గంగాధరోఽపి తన సాపి గంగా

అ. శృంగారవారిధే శ్రీవత్సకౌస్తుభా
లంకార శిశుభావ భయవిభంగ

1. అస్తు తే భద్ర మిహ దుస్తరభవాంభోధి
విస్తరభయాపహార వస్తుసుఖద
కస్తూరికాతిలకవిస్ఫీర్ణఫాల జగ
దస్తితాపాదక సదాస్తరహిత

2. అక్షీణసంపదిహ రక్షతు ధరేయ మథ
శిక్షతు హరిస్తన విపక్షనిచయం
దక్షిణామూర్తి రపి దాక్షిణ్య మానహతు
వీక్షతాం త్వాం సకలసాక్షీ సవయం

3. దుర్గాణి వారయతు దుర్గా సరస్వతీ తే
భర్గోఽపి భర్జయతు పాపవర్గం
సర్గాదిసకలసంసర్గసాధక మిహ
మార్గ స్సదాఽవతు త వాపవర్గం

4. పరిపూర్ణబోధరస పరిపంథిహర సరస
నిరవధికసంపదం దిశతు భూమా
విరచిత మిదంతు శివనారాయణానంద
తీర్థేనపరమపురుషార్థ ఫలినా

ప-అ. మధు వనురాక్షసుని సంహరించి లోకహితము చేసిననారాయణుఁడు నీకు మంగళంబుల నొసంగుఁగాత. మఱియు సర్వలోకపావనియైన గంగయు, ఆగంగను ధరించినశివుఁడును. నీకు శివంబు లొసంగుదురుగావుత.

సౌందర్యమునకు సముద్రుఁడ వై శ్రీవత్సకౌస్తుభాలంకారుఁడ వై భయము నొందక ధైర్యమున విర్ధిల్లుదువు గాత.

1. దాటరానిసంసారసాగరమువలనిభయమును దీర్చునట్టిపరమపురుషుఁడు నీకు సుఖమునిచ్చును గాత! నిగనిగలాడు కస్తూరిబొట్టు నెమ్మోమున నందము వహింప జగంబులకు సుఖంబు గలుగఁజేయుచు నెల్లకాలమును పుడమి నేలుచుండుమా!

2. ఈభూమి సకలసంపదలుగలిగి నినుఁ గాపాడుఁ గాత! శ్రీహరి యెప్పుడును నీశత్రుల నడుచుఁగాత! దక్షిణామూర్తి నీయెడ కృపఁ జూచుఁ గాత! సర్వలోకసాక్షి యగుసూర్యుఁడు దయతోనినుఁ గాచుఁగాత.

3. దుర్గాదేవియు సరస్వతీదేవియు ఆసాధ్యకార్యముల సాధింత్రు గాత! శివుఁడు నీపాపమును భంజించుగాత! ధర్మము నిన్ను సకలకార్యముల రక్షించుఁగాత!

4. సర్వవ్యాపకుఁ డైనభగవంతుఁడు నీకుఁ బరిపూర్ణజ్ఞానము నొసంగు గాత! సకలవిఘ్నముల నివారించుగాత! ఇట్లిది శివనారాయణానందతీర్థుఁడు పరమపురుషార్థమును నుతియించెను.

గ. సా ఖలు నందగోపసుహృదీ యశోదాఖ్యా సకలలోకాధార మనాధార మపరిమితమహిమాన మప్యాత్తమహిమాన మవకల్ప్య స్వాంక మారోప్య విద్యుత్పుంజమధ్యాభివ్యక్త నూతనజలధరవద్విద్యోతమానం శ్రీకృష్ణం కరకమలాభ్యాం ముఖాభిమర్శనం కృత్వా భూతితిలకకరణాదినా ప్యాశీర్భి స్సంవర్ధయామాస. 16

నందగోపునిసతీమణి యగు నాయశోద సకలలోకాధారుఁ డయినను నాధారములేనివానిగను, అపరిమితమహిమగలవాఁ డైనను మహిమలేనివాని గను బాలునిఁ దలంచుకొనినదై తొడమీఁద నిడుకొని మెఱుపుఁదీఁగెల వెల యు నూతనమేఘంబుభాతి నానావిధరత్నాభరణంబుల భూషితుఁ డగునా

బాలకునికిఁ బూర్వోక్తములయిన మంత్రంబుల నుడువుచుఁ గరంబున నభిమం త్రించుచు నిక్కంబు రక్ష యిడి మంగళాశాసనంబుఁ జేసెను.

శ్లో. నిహతే శకటే పదాభ్యం తృణావర్తే చ మర్దితే,
కృష్ణేన విష్ణునా సోఽయం స్వస్థః క్రీడతి బాలవత్. 17

గ. అథ జానుచరాభ్యాం రామకృష్ణాభ్యాం సహ యశోదాయా
ఆగమనం గీయతే.— 18

అంతి నొకప్పుడొకరాక్షసుఁడునచ్చి నందునియింటఁ బెట్టియున్న బండి యందుఁ జేరి యటశయనించి యున్నబాలగోపాలునిమీఁదికిఁ దొర్లగా దానా మేటిబాలకుండు బండిం గూలఁదన్ని. వేలొకసమయమున సుడిగాలిరూపము తోవచ్చి తృణావర్తం డనునొకరక్కసుండు తి న్నాకసంబునకుఁ గొనిపోవఁ గా వానికంఠం బిగియబట్టి నేలపయిం బడఁద్రోచి సంహరించెను. ఇట్లు శత్రుసంహారం బొనర్చి యానందనందనుండు తానునారాయణుం డయ్యును సామాన్యబాలకునివలె బహువిధము లగునాటల నాడుకొనుచు సుఖముగఁ గాలముఁ గడపుచుండెను.

ఒ. ద్విజానంతీగాగము - ఆదితాళము.

సందగేహినీ మందగామినీ
సుందరాసనా యశోదా సురమోహినీ
నందితామరీ నీలకబరీ మంచం
మంద మాయాతి మధురభాషిణీ
లోకనాయకం యోగితారకం
బాలక మథ యాతి భగవంతం కృష్ణం
అంబుజాసనం అబ్జలోచనం
కంబువర్ణమపి శ్రీ రామనామకం

తర్వాత గొంతకాలమువకు లోకేశ్వరుఁడును, భక్తులగువారల నుద్ధరించునాఁడును, భగవంతుఁడగుశ్రీకృష్ణుఁడు వ్రేపల్లెనారంభించెను. కమలముల వంటి విశాలములగునేత్రములతో పద్మసన్నిభ మగుముఖముతో శంఖమువలె నతిశుభ్ర మగుశరీరకాంతితో సర్వజనులకు నానందమును గలిఁగింపుచు, బల భద్రుఁడు మాడ తనతమ్మునితోఁ జేరి విహరింపుచుండెను. అతిసుందరమగు ముఖమును, నల్లనితలవెండ్రుకలను గల్గి తనసౌందర్యముచే దేవతలను సహితము మోహింపఁజేయుఁగలయశోదానందపత్ని, యగుయశోదయొను, మధురము లగువాక్యములతో నీక్రిందివిధముగా నుపలాలనముఁ జేయుచు తనపుత్రుల మంద గమనముతోననుసరింపుచుండెను.

అథ యశోదా సూనో స్సూహా.—

ద్వి. సకలలోకాధార సచ్చిదాకార
ప్రకటితాగమజాల సద్భావిలోల
అగణితగుణగ్రామ ఆత్మాభిరామ
మృగమదాంకితఫాల మిత్రానుకూల
ఖగరాజవాహని స్థితభవమోహ
నగరాజవరధీర నానావిహార
వికచవారిజనేత్ర విస్ఫురద్ధాత్ర
శకలితాసురజాల శాంత్యేకమూల
భగవన స్సభయాపహార భక్తమందార
నిగమశీర్షారామ నిత్యాప్తకామ
సకలసన్నుతగుణ సాధుసంత్రాణ
మకరధ్వజాకార మంజుళహార
కలితకాస్తుభశోభ కాలమేఘాభ
బలభద్రకృతఖేల బాలగోపాల
మదనగోపాల సఖ మానితశీల

ముద మేహి దేహి సుత	మునిబృందవంద్య
సారసాక్ష ముకుంద	సచ్చిదానంద
ధీరనారాయణ	తీర్థ సుగీత

సకలలోకములకు నాధారభూతుఁడ వై, సత్యము, జ్ఞానము, ఆనందము అనునవియే స్వరూపముగాఁ గలవాఁడవై, నిశ్వాసములనుండి వేదములనుఁ బుట్టించినవాఁడవై, సకల కల్యాణగుణములకు నాశ్రయుఁడవై, సచ్చిదానందమూర్తి యనుపదార్థ ములకంటె నధికముగ నందమొందించెదను ప్రేమింపఁబడువాఁడవై, భక్తజనులకు రక్షకుఁడవై, సంసారముతోడను, రాగద్వేషములతోడను, సంబంధ మేమి యును లేనివాఁడవై, రాక్షసులను శిక్షించి సకలలోకములకును శాంతినిఁ గల్గించుమహాత్ముండ వై, వేదాంతవేద్యుండ వై, సుస్థనిజనామచేతను, స్తోత్రము చేయఁబడుచు వశిష్ఠులమునందు గౌస్తుభమణి ప్రకాశించుచుండ లక్ష్మీ దేవితోఁ గూడి వైకుంఠమున విహరించుచుండియుండును, సజ్జనుల రక్షించి దుష్టులవలన జనించినభయములను నివారించుటకై యీలోకమున గోపాల బాలుండ వై జనించితివి. ఓ భగవంతుడా! మేఘమువలె నీలవర్ణ మై ప్రకా శించుదేహముతోను, సుస్మితముఖమించు సౌందర్యముతోను, కస్తూరితిలకముచే నొప్పు ముద్దుమొగముతోను, సకలలోకములకు నానందమును గలిగించుచు న్నావు. నీదివ్యగుణముల నెల్లరును గొనియాడుచున్నారు. బలరామా! బలభద్రు నితోఁ గూడి యొక్కమా టీటు రమ్ము. నాకు సంతసమును గలిగింపుము. గరుడవాహనుండ వగు శ్రీమన్నారాయణుండ వనియు, హిమవత్సన్నిభమువలె నితరులచేఁ దిరస్కరింపరాని ధైర్యముగలవాఁడ వనియుఁ, బుండరీకాక్షుండ వనియు నారాయణతీర్థుం డనుభక్తుఁడు నిన్ను వినుతించుచున్నాఁడు.

శ్లో. జానుభ్యాం పాణిపద్మాభ్యాం వ్రజంతం నందనందనం,
ఆనందయంతీ మబలా స్సబలం పరమం జగుః. 19

ఇట్లు పరమాత్ముఁడగు శ్రీకృష్ణుఁడు బలభద్రసహితుఁడై యెల్లఱకు నానందమును గలిగింపుచు దోగాడుచుండుటం జూచి గోపిక లందఱు నిట్లు పాడిరి.

ఆ. మోహన (నటనోద్ధత) రాగము - చాపుతాళము.

ప. మాధవ మాధవ కృష్ణ మంగళాలయ శ్రీకృష్ణ
అ. సాధకఫలద కృష్ణ సబల శ్రీకృష్ణ
1 సంవసంవన ముకుంద సుందరముఖారవింద
నందితగోపికాబృంద నతజనానంద
ఇందిరాహృదయానంద ఇందువదన గోవింద
మందరధర సునంద వంద్య సానంద
2. దివ్యకస్తూరితిలక దీనజన పరిపాలక
భవ్యయోగిభయవారక భక్తోద్ధారక
అవ్యయభూతిదాయక అగణితలోకనాయక
సవ్యనవనీతకసిక నందబాలక
3. చారుమంజీరపుర కోమల చరణ బాలచాపల
సరససద్గుణజాల సంగీతలోల
నీరదనీల నిర్మల నిత్యశుద్ధాగమమూల
నారాయణతీర్థపాల నతజనాలోల

ప. ఓ శ్రీకృష్ణా! నీవే నారాయణుండవు. జగములకు సకలశుభములను గలిగించువాఁడవు.

అ. సర్వకాలములయందును బలభద్రునిగోరూపి ధ్యానించువారలకుఁ గోరికలను ములు నొసంగువాఁడవు.

1. లక్ష్మీదేవికి నానందమును గలిగించుపురుషుండవయ్యును, ఉప నిషత్తులచే నుతింపఁబడుచున్నవాఁడవయ్యును విలాసముగా నందునికిఁ బుత్రుఁడవై భూమియందు జన్మించి పూర్ణచంద్రునివంటి సుందరమగుముఖ

ముచే నునోహరుండవై గోపికల కానందమును గల్గింపు చున్నావనియు, నిన్ను సేవించుభక్తులకు దుర్లభ మెన్నటికిని లేదనియు, సనకసనందనాదులు నినుం గొనియాడుచున్నారు.

2. భక్తియోగముచేతఁగాని, జ్ఞానయోగముచేతఁగాని నిన్ను సేవించు వారల నుద్ధరించువాఁడవు, దీను లై శరణుఁజొచ్చినవారిని భయముఁ దీర్చి యపరిమిత మగునైశ్వర్యమును నిచ్చి రక్షించువాడవు. ఓసర్వలోకేశ్వరా! యిట్టి వాఁడ వయ్యును మాభాగ్యవశమున నందునను తనయుండవై కస్తూరీతిలక మొదలగు నలంకారములచే మిగుల మనోహరుండ వై మాచేతినుండి వెన్నము ద్దల నందికొని భిక్షింపుచు నీగోకులమునందు క్రీడింపుచున్నాఁడు.

3. నారాయణతీర్థసంకీర్తనా! పురుషోత్తమా ! నీవు వేదాంతవేద్యము నిత్యశుద్ధమునగు పరబ్రహ్మంబయ్యును. భక్తపరాధీనుఁడ వగుటచే మనుష్యబాల భావము నంగీకరించి కాలియంచెలు గల్లుగల్లుమనుచుండ మాసంగీతములవినుటకై యిటునటు దిరుగుచు మమ్మానందింపఁ జేయుచున్నాఁడవు.

శ్లో. ఇత స్తత స్సంచరంతం జగన్మోహనవిగ్రహం,
కరాభ్యా మథ జానుభ్యాం లాలయంతి వ్రజాంగనాః. 20

ఇట్లు జగన్మోహనాకారుఁడగుశ్రీకృష్ణుఁడు దోఁగాడుచు గోకులమునం దంతటను సంచరించుచుండ గోపాంగన లబ్బాలు సకేసరిగ్ధముల లాలించుచుండిరి.

ఁ. యదుకులకాంభోదీరాగము - ఆదితాళము.

ప. ఏహి ముదం	దేహి శ్రీ	కృష్ణ కృష్ణ
పాహి గో	పాల బాల	కృష్ణ కృష్ణ
1. నందగోప	నందన శ్రీ	కృష్ణ కృష్ణ-యదు
నందన	భక్తచందన	కృష్ణ కృష్ణ

2. కలభగతిం	దర్శయ శ్రీ	కృష్ణ కృష్ణ - తవ
కర్ణా	చలయ శ్రీ	కృష్ణ కృష్ణ
3. ధావ ధావ	మాధవ శ్రీ	కృష్ణ కృష్ణ - నవ్య
నవనీత	మాహర శ్రీ	కృష్ణ కృష్ణ
4. విక్రమబలం	దర్శయ శ్రీ	కృష్ణ కృష్ణ - విధి
శక్రాది	సన్నుత శ్రీ	కృష్ణ కృష్ణ
5. భవ్యనట	నం కురు శ్రీ	కృష్ణ కృష్ణ - బల
భద్రస	హోదర శ్రీ	కృష్ణ కృష్ణ
6. చంచలమణి	కుండలశ్రీ	కృష్ణ కృష్ణ - చారు
చంపకనాసా	మౌక్తిక శ్రీ	కృష్ణ కృష్ణ
7. కుంకుమపం	కిలదేహశ్రీ	కృష్ణ కృష్ణ - భక్త
శంకర	చరణశ్రీ	కృష్ణ కృష్ణ
8. సాధు సాధు	కృత మిహా	కృష్ణ కృష్ణ - లోక
నాధక	హితాయశ్రీ	కృష్ణ కృష్ణ
9. నారదాది	మునిగేయ	కృష్ణకృష్ణ - శివ
నారాయణ	తీర్థవరద	కృష్ణ కృష్ణ

ప. శ్రీకృష్ణా! ఇటు రమ్ము. ఓగోపాలబాల! నాకానందమును గల్గించి సనుఁ జీఁపుము.

1. నీవు భక్తుల కానందము గల్గించుటకై యదువంశమునఁ బుట్టియు నందునిభాగ్యమున నిటకు వచ్చితివి. (ఇది యథార్థము నూహించిన గోపిక యొక్కవాక్య మని చెప్పవలసియున్నది.)

2. ఓకృష్ణా! యేనుఁగునున్న నడచినట్లు మతియొకమాఱు నడచి చూపుము. నీచెవుల నింకొకమాఱు కదలింపుము.

3. ఇదిగో! నాతోఁగూడఁ బరుగిడుము. ఆచ్చట నెన్నముద్దయున్నది.

చానిం దీసికొనుము. (దాని నిటకు దెమ్ము అని చెప్పుట అంత యుక్తముగా నుండదు.)

4. దేవతలందఱును నిన్ను స్తోత్రము చేయుచున్నారు. నాపై నీబలమును జూపుము.

5. బలభద్రునితో గూడి యొక్కమాఱు నృత్యము సేయుము.

6. నీవాఁడు నప్పుడు రత్నకుండలములును, ముక్కుననుండుముత్యమును కదలుచుండుటచే వానికాంతికి ముఖ మెల్లను మిగులఁ బ్రకాశించుచున్నది.

7. కుంకుమపువ్వు గలపినచందనముతోనతిమనోహరమైయొప్పునీమూర్తిని ధ్యానించుచు, నీపాదముల నాశ్రయించువారికి దుర్గతి యెన్నఁడును లేదు.

8. శ్రీకృష్ణా! నీవు చేసినపని మిగుల బాగుగ నున్నది. సజ్జనుల కానందము (హితము) గల్గించుటయే కదా! నీపని.

9. నీవు నారాయణతీర్థుని మిగుల కరుణతో జూచుచుందువు. నారదాదిమహామునులందఱు నెల్లప్పుడును నినుఁ గూర్చియే గానముఁ జేయుచుందురు.

శ్లో. విన్యస్యైకం భువి భుజనభృత్పాద మేకం చ హస్తం
మాత్రా చానుప్రణిహిత మథ స్వాదు హైయఙ్గవీనం,
హస్తే గృహ్ణన్ సకలజగతాం సారభోక్తా ఽహ మాత్మే
త్యాచష్టాణో విహరతి జగన్మోహనోనందసూనుః. 21

సకలజగంబులను బోషించు నారాయణుండ య్యును, జగన్మోహనాకార ముతో నందపుత్రుఁడై యవతరించియున్న యాశ్రీకృష్ణుఁడు బహువిధము లగుబాలక్రీడలచే సర్వజనులకు నానందమును గలిగింపుచు సంచరింపుచుండెను. తనతల్లి యగుయశోద ఆప్పుడే చెన్నను దీసి దాని నొకపాత్రమునం దుంచి క్రిందఁ బెట్టఁగానె యాకృష్ణుఁడు దూరమునందున్నను నతి వేగముగాఁదోఁగాడుచు వచ్చి యొకపాదమును నొకచేతిని భూమిపై నూది రెండవచేతితో నా

పాత్రమును దీసికొని దానిలోనివెన్నను భక్షింపుచుండును. దీనిం జూడ నేను పరమాత్మస్వరూపుఁడను. సకలలోకములలోని సారాంశముల ననుభవించువాఁడను అని యుంచటికిని బ్రకటించుచున్న ట్లుండెను.

గ. తథావిధ మిహగోపరమణీచి త్తము త్తమాతంగమహానీయూలా
నభూతం శ్రీకృష్ణం నందగోపమహిషీ స్వసుతమివలాలయం
తీద మాహా. 22

ఇట్లు బహువిధములఁ గ్రీడింపుచు గోపికాహృదయంబు లనియెడు మదగజంబులకుఁ గట్టుకంబ మై యున్నయన్నారాయణుని దనపుత్రుండ కా భావించి యుపలాలనంబు సేయుము సయ్యోద యి ట్లనియె.

౧౦. ఆనందభైరవీ (తోడీ) రాగము - చాపు (ఆది) తాళము.

ప. ఏహి ముదం మమ దేహి-జగ న్మోహనకృష్ణ మాం పాహి
అ. ఏహి సమాహితదీనజనావన మోహరహితమునిముక్తివితరణ

1. కమనీయకౌస్తుభ శోభ-కర కలితననీత ఘనాభ
సముదితగోకులకలభ-సర్వ సహామానయతివర్యసులభ
అమరేంద్రవల్లభఅసురసుదుర్లభ-విమతమదవిభఙ్జవీరపద్మనాభ
2. చరణజానుకరైరలం తే-బహు సంచరణేన గోపాల
కరధృతనవనీతకబళం-తవ కర్దమంమాకురువిమలం[రణ
పరిపూర్ణనిజకామపాతకగణభీమవరనూపురాభరణ వసుధాభ
3. కంకణకేయూరభూష-కనక కింకిణీకృతబహుఘోష
కుంకుమపంకిలవేష-కుటిల కుంతళగోకులభూష [ష
కింకరహితకరకీర్తిసుధాకర మంగళకరనారాయణతీర్థతో

ప. ఓజగన్మోహనాకారా! కృష్ణా! రమ్ము. సంతోషమును గల్గించి నన్నురక్షింపుము.

అ. శరణాగతు లగుదీనుల గాపాడువాఁడవును అజ్ఞానముమొపల గు

వికారములతో సంబంధము లేనివాఁడవును ధ్యానపరు లగువారిహృదయాబ్జములు నీడేర్చువాఁడవు నగు నారాయణా ! యిటు రమ్ము.

1. శీతోష్ణాదులను సహించుస్థిరచిత్తము గలయోగులకును, సాత్వికులలో నత్యుత్తము లగుదేవతలకును గాక నితరులకు నగోచరుండ వయ్యును, కౌస్తుభరత్నముతో నొప్పు విశాలనక్షస్థలముతోఁ బ్రకాశించుమేఘశ్యామలవర్ణుఁడు నగుపద్మనాభుండవయ్యును, దుష్టుల మర్దింప గోపకుంజరుం డవై యిట జన్మించి నవనీతకబళమును హస్తమునందు ధరించి క్రీడింపుచున్నావు.

2. ఓగోపాలా ! చాలనేపు దోఁగాడితివి తప్పటడుగులం బెట్టుచుఁ జాలకాలము సంచరించితివి.ఇఁకఁ జాలును. నీచేత నుండు పెన్నమద్ద మిక్కడ శుభ్రముగా నున్నది. దానిని బురద చేయకుము. భూలోకమున కెల్ల నలంకారమగు నీయాకారము అందఱు మెచ్చ లగుసామ్ములచే మిగులఁ బ్రకాశించుచున్నది. ఆటలమీఁది యాశ వీఁడి లేదా.

3. కంకణములును, భుజకీర్తులును మొద లగుభూషణములు గలవాఁడవై, కుంకుమపువ్వుతోఁ గూడినచందనముపూఁది నక్రమ లగుముంగురులు ముఖముపైవ్రేలుచుండ బంగరు గజ్జలుగల్లు, గల్లు, మని గోకులమున కలంకారభూతుఁడవై యింతనేపు విహరించితివి. భక్తరక్షకుండవును, మిగుల గీర్తింతుండవును, లోకములకు సుస్థశుభముల నిచ్చువాఁడవును, నారాయణతీర్థుల గాఁచువాఁడవు నగు నోముహాత్మా ! యిటు రమ్ము.

శ్లో. లాలయంతీ యశోదా సా నందస్య మహిషీ సుతం,
చరంతం కర్దమభువి త్వరయా జగృహే హరిమ్. 23

ఇట్లానందునిభార్య యగు యశోద తనపుత్రుఁడగు శ్రీకృష్ణుఁడు బురద నేలలయందు సంచరింపుచుండఁగా లాలనాపూర్వకము లగుమృదువాక్యములతో కట్టకడకు తానే యతిత్వరతో సమీపమునకుఁ జని పట్టుకొనెను.

గ. అయం హి పరమాత్మా పరమప్రేమాస్పదతయా పరమానంద ఘనః-స్వభక్తానుగ్రహచికీర్షయా స్వేచ్ఛయా ప్రాప్తగోపబాలకవిగ్రహః - శనైశ్శనైః గోపబాలై స్సహ పదాభ్యా మేవ సంచరన్ - అనంతకల్యాణగుణరత్నలీలాకల్లోలాస్పదతయా అత్యంతసౌందర్యరసజలనిధి రపారకరుణాసుధానిధి రిహ జయతి భగవాన్ నందకుమారః.తస్య నవనీతచౌర్యాదిలీలా సక్తస్యసబలస్య చోరశిఖామణేః ఆగమనం గీయతే. 24

లోకమునందుండు సమస్త పదార్థములయందలి ప్రేమకంటె నత్యధిక మగుప్రేమకు నాధారభూతుడగుటచే పరమానందఘనుడని చెప్పబడు. ఈపరమాత్ముం డగుశ్రీహరి తనభక్తులం గరుణించుటకై స్వేచ్ఛచే గోపాలరూపమును దాల్చియుండెను గదా. ఆభగవంతుడు సమస్తకల్యాణగుణములకు నాశ్రయుం డగుటచే నీమనుష్య బాలరూపమునందుగూడ పరిపూర్ణ మగుసౌందర్యముతోడను, లోకోత్తర మగువయసుతోడను బ్రకాశించుచు నర్థిల్లుచుండెను. ఆబాలుడు క్రమక్రముగా దోగాడుట మాని, సవయస్కు లగుగోపబాలురతోడ గూడి నడుచు నారంభించెను. కొంచెము నడుచుటకు నేర్చినది మొదలు పెద్ద మొదలగువానిని దొంగలించుటకుఁ గూడ నారంభించెను.

✓ ౧౧. ముఖారిరాగము - ఆదితాళము.

ప. కృష్ణం కలయ సఖి	సుందరం - బాల
అ. కృష్ణం గతవిషయ	తృష్ణం జగత్ప్రభ-
విష్ణుం సురారిగణ	జిష్ణుం సదా - బాల
1. నృత్యంత మిహ ముహు	రత్యం మపరిమిత
భృత్యానుకూల మఖిల	సత్యం సదా - బాల
2. ధీరంభవజలధి	పారం సకలవేద
సారం సమస్తయోగి	తారం సదా - బాల

3. శృంగారరసభర సంగీతసాహిత్య
గంగాలహరీఖేల సంగం సదా - బాల
4. రామేణ జగదభి రామేణ బలభద్ర
రామేణ సహావాప్త కామేన సదా - బాల
5. రాధాపణాధర సుధాపం సచ్చిదానంద
రూపం జగత్త్రయ భూపం సదా-బాల
6. దామోదర - మఖిల కామాకరం ఘన
శ్యామాకృతి మసుర భీమం సదా - బాల
7. అర్థం శిథిలీకృతా సర్థం శ్రీనారాయణ
తీర్థపరమపురు పార్థం సదా బాల

ప. ఓచెలీ ! సుందరాకారుఁడగు నాబాలకృష్ణుని జూడుము.

ఆ. సకలలోకమునకును గారణభూతుఁ డైనను భక్తులకు శత్రు నగు శ్రీనున్నారాయణుఁ డయ్యును, విషయములం దిచ్ఛ లేనివాఁ డయ్యును, బాలునివలె నటింపుచున్నాఁడు.

1. ఈ యనిత్యము లగుపదార్థములకంటె నానిల సత్యస్వరూపుఁ డై యుండువాఁ డయ్యును. భక్తులయందలి పరమానుగ్రహముచే నిచ్చట బాలుఁ డై బహువిధములుగా నృత్యము చేయుచున్నాఁడు.

2. ఈతఁడే సంసారసముద్రమున కానలిగట్టు సర్వవేదములకును సార భూతుఁడు, సకలయోగులను సంరక్షించువాఁడు, మిగుల ధైర్యవంతుఁడు.

3. సర్వకాలములయందును శృంగారరసపరిపూర్ణము లగుగానములును, కావ్యములును, పవిత్రము లగు గంగానదీతరంగములవలె నాకృష్ణుని కానంద మును గలిగించుచుండును.

4. మూఁడులోకములకును సునోహరుం డై బలముచం చంటికంటె నధికుండై ప్రకాశించు బలరామునితోఁ గూడి యాగోపాలుఁ డీదెసకే వచ్చు చున్నాఁడు.

5. మూఁడులోకములకును రక్షకుఁడయ్యును, సత్యజ్ఞానానందస్వరూపుడయ్యును. ఆశ్రీకృష్ణుఁడు నేఁడు రాధాలోలుఁడై యున్నవాఁడు.

6. భక్తులకు సమస్తకామముల నిచ్చువాఁడును, దనుజుల మర్దించువాఁడును, నీలమేఘశ్యామలవర్ణము గలిగినవాఁడు సగుదామోదరుఁడే యీ బాలకృష్ణుఁడు.

7. ఈ శ్రీకృష్ణుఁడే సర్వపురుషార్థములలో నుత్తమపురుషార్థము. ఈ తనియును గ్రహమువలనఁ దా నిష్టము లన్నియును క్షణమాత్రమున దొలఁగిపోవును. ఈబాలకృష్ణుఁడే నారాయణతీర్థులనుఁ బ్రోచువాఁడు.

గ. సఖలు మహానుభావో లీలయా పరికలితాఖిలాండకోటి
బ్రహ్మాండనాయకో మధుసూదననామా వ్రజపురవరసుందరీ
పరివేష్టితో వశీకృతమహామాయోపిమాయాపరవశో బాలక
ఇవ లీలావినోదం దర్శయన్ - కలభగమనకలభాషణకమలే
క్షణమృదుమందహాసాదివిలాసైః నిజపరిజనానానందయన్ -
సకలలోకసంరక్షణే జాగరూక స్సన్ స్వీకీయపరబ్రహ్మభావ
మనుసందధానో నందగోపమందిరే నంద సూను రివ
విహరతి స్మ. 25

విలాసమాత్రముగా నసేకకోటి లగు బ్రహ్మాండముల నిర్మించి వాని కీశ్వరుఁడై పాలించుచుండు నామహానుభావుండగు నారాయణుఁడిట్లు గోపబాలుఁడై గోపాంగనలు తన్నుఁ బరివేష్టించియుండ విహరింపుచు మాయను జయించినవాఁడయ్యును, దానికి లోఁబడినవాఁడునుంబోలెఁ గపట బాలభావంబుఁ బ్రకటించుచు నుండె. మఱియుఁ దనమందగమనములచేతను, మధురము లగుసంభాషణములచేతను, కపులమాలికలఁ దిరస్కరించు చూపుల చేతను, మనోహరము లగుమందహాసములచేతను, మఱియు నసేకవిధము లగు వినోదములచేతను, దనపరిజనుల కానందముఁ గల్గించుచుఁ గొంచెమైన నేమరు పాటు లేక లోకరక్షణమును గూర్చి చింతించుచుఁ దనకు స్వభావసిద్ధ మగు

పర బ్రహ్మత్వమును సర్వకాలములందు ననుసంధానముజేసికొనుము నందుని యింట సామాన్యబాలుననినలె విహరింపుమండెను.

శ్లో. న్నజభువినందకుమారేన్నజ బాలకబృందకుముదపూర్ణేన్దో,
విహరతి తస్యచరిత్రం న్నజపురనార్యో జగుర్యశోదాయై. 26

పూర్ణచంద్రునిలె గోపబాలకుల కానందముఁ గల్గింపుచు నానందనుఁడు వ్రేపల్లెయందు విహరింపుచుండ నాబాలునిదుండగములం గూర్చి గోపికలం దలు యశోదతో నిట్లనిరి.

రాగం. కేదారగౌళరాగము - అటతాళము.

ప. కలయ యశోదే తవ బాలం ఖలబాలకఖేలనలోలం

1. అపహృతబహుతరనవనీతం అనుపమలీలానటనకృతం
కపటమానుషబాలకచరితం కనకకందుకఖేలననిరతం

2. పథిపథిలుంఠితదధిభాండం సాహసమిహశతమార్తాండం
అధికబలోద్ధృతజగదండం ఆనందబోధరస మఖండం

3. మల్లబాలకఖేలనచతురం మనసిజకోటిలావణ్యధరం
కల్యాణగుణనవమణినికరం కమనీయకౌస్తుభమణిశేఖరం

4. నవనీతచోరబాలక చరితం నందాదిన్నజపుణ్యతరుఫలితం
ధ్రువపదఫలమేత దతిలలితం భువినారాయణతీర్థయతిఫణితం

ప. ఓ యశోదా! నీపుత్రుని జూడుము. దుర్మార్గ లగుబాలురతోఁ గూడి యీడుకొనుచున్నాఁడు.

1. వెన్న సపరిమితముగా దొంగలించుచున్నాఁడు. వీనివిలాసములను, వీనియద్భుతము లగుకార్యములను జూచిన సామాన్య మనుష్యబాలకుని కార్యము లుగాఁ దోఁచుట లేదు. ఎప్పుడు చూచినను బంగరుబంతితో నాడుచుండును.

2. జ్ఞానానందస్వరూపుఁడును, సర్వపరిపూర్ణుఁడును, పాపమును సంహరించుసూర్యునివంటివాఁడును, పరాహరూపమునఁ దనబలముచే సీప్ర

పంచము నుద్ధరించినవాఁడును, నగు నాశ్రీమన్నారాయణుఁడే యీబాలుఁడని తోఁచుచున్నది. అయినను వీనిదుర్వార్తలను సహింప లేకున్నాము. ఏ వీథియందుఁ గానవచ్చిన పెరుఁగుకుండల నావీథియందే పగులఁగొట్టి యందలి పెరుఁగును ద్రాగుచుండును.

3. మనోహరంబు లగుసద్గుణములతోఁబాటు కౌస్తుభమణికూడ తనకండ మును గల్గింపుచుండ మన్మథుని యట్లు మిగులసుందర మగుతనశరీరము నొచ్చు నని యైనను దలంపక సర్వకాలములయందును జెట్టీలతో కలహముఁ జేయు చుండును.

4. ఈబాలుఁడు జనింపుట మనపూర్వపుణ్యపరిపాకమునలన నసుటకు సందేహము లేదు. అయిననుఁ బీఁడిస్వాడు నెన్నఁడొంగయైనాఁడు. చక్కనిపద ములు గల (లేక ధ్రువపదమను పేరుగల) యీమనోహర మగుగీతను నారా యణతీర్థయతిచే రచియింపఁబడియున్నది.

గ. అయి సఖి యశోదే - తవ తు యశోదాత్వ మన్వర్థయ - భగవాన్ గోపబాలపరివేష్టితో - భలభద్రసహాయః-తత్రత త్రాశక్యసంస్పర్శోన్నతగృహానిబద్ధేషు శిక్యేషు సంచితగోరస గ్రహణోపాయానభిజ్ఞాన్ గోపబాలాన్ ప్రతి - తదుపాయ నిచయమాచారత శ్శిక్షయ - ఆరురుక్షూ ని వారూఢ యోగీ - తత్రత్యదధిదుగ్ధనవనీతాదిక మాకంఠ మాపీయా న్యా నపి పాయయన్-తత్రత్యగోపబాలబిడాలాదిభ్యో నిక్షి పన్ - క్వాపి క్వాపి కరపల్లవకలితవేత్రాదినా విరచితశిక్య భాండవివరా న్నిస్సరంతీ ర్దుగ్ధదధిధారాః-స్వయంపిబ న్నన్యా నపి పాయయన్ - భాండాని చా స్ఫోటయన్ - విశ్వాత్మా నిత్యసిద్ధవిపులతరపరానందరసతృప్తోపి స్వేచ్ఛయా పరిగృహీ తమూర్తిమత్తయా గోరసపరితృప్తః స్వయ మన్యాంశ్చ తర్ప యన్ - ముఖ్యప్రాణ ఇవ వాగాదీ నశ్రాంతో విశ్రాంతిస్థాన

మితరేషాం నిజానుచరై స్సహా సానంద మిహా విహరతి నంద
నూనుఃు. 27

సఖీ! యశోదా! నీపుత్రుఁడు నీపేరును బాగుగ సార్థకము సేయు
మన్నాఁడు. (యశోద యనఁగా కీర్తి నిచ్చునది పైవాక్యము విపరీతలక్షణచే
జెప్పఁబడినవాక్య మని తెలిసికొనునది. అనఁగా "నీపేరు చెరుపుచున్నాఁడు"
అని తాత్పర్యము) గోపబాలకులు తనవెంట నిచ్చుచుండ బలభద్రుని తనకు
సహాయునిగాఁ గొని యిల్లు యిల్లు దూరుచు నచట నున్నపెరుఁగు పాలు
మొదలగువానిని దొంగలించుచున్నాఁడు. యోగసిద్ధుఁడగుయోగి తనశిష్యు
లకు యోగసాధనోపాయంబులం బోధించునట్లు, నీపుత్రుఁడు పెరుఁగుకుం
డలు మొదలగువానితో నిండియున్నయిట్లు చేతి కందక యున్నతముగానుండి
నేని వానిని సాధించుటకుఁ దగినయుపాయములఁ బ్రక్క నున్నబాలురకు
నేర్పుచుండును. వారును మొట్టమొదట నాయుపాయములను దెలియనివా
రయ్యు నీకృష్ణునియుపదేశములవలనఁ దెలిసికొని యాపెరుఁగుమొద లగువానిని
దొంగలించుచుందురు. ఆకృష్ణుఁడును అచ్చటనున్న పెరుఁగు మొదలగువానిని
గంపమువఱకుఁ ద్రావి కూడ నున్నబాలురకు నట్లే ద్రాగ నిచ్చి కొంచెము మిగిలి
యున్న నచ్చటనుండుపిల్లలకు వేయును. కొన్నికొన్నిచోట్లఁ దనచేత నుండు
కట్టెతో నుట్టిపైనుండు కుండకు రంధ్రము వైచి దానినుండి కారుపెరుఁగు,
పాలు మొదలగువానిధారను దోయిళ్లితో బట్టికడుపు నిండ ద్రావి, పరుల
చేతఁ ద్రాగించిపోవునప్పు డాకుండల సంపూర్ణముగ పగులఁగొట్టి పోవును.
ఇట్లు నీపుత్రుఁడు స్వయముగా నారాయణుండే యైనను, జగన్నాయఁడై
పరమానందరసముచేఁ దృప్తి నొందియున్న ఋద్ధస్వరూపుఁడే యైనను స్వేచ్ఛ
చే మనుష్యరూపమును ధరించెను. గావున పాలు, పెరుఁగు మొదలగువాని
తోనే తృప్తిఁ జెందుచున్నాఁడు. ప్రాణము సర్వేంద్రియములకును దనతో
కూడ తృప్తిని గల్గించునట్లు తనయనుచరు లనుగోపబాలకుల కందరకును తన
తో సమానముగాఁ దృప్తిఁ గలిగించుచున్నాఁడు. సర్వజనులకును విశ్రామ
స్థాన మగునాభగవంతుఁడు పైన నిర్ణించినవిధముగాఁ గొంతసే పైనను విశ్రమ

తిం దీసికొనక తన యనుచరులతోఁ గూడి యీగోకులమునందు విహరింపు చున్నాఁడు.

శ్లో. వీథ్యాంవీథ్యాం వ్రజభువి సుఖం సంచరంతం ముకుందం
మధ్యేమధ్యే ఘృతదధిపయఃపాయయంతం పిబంతమ్,
బుద్ధాబుద్ధా వహమహ మితి స్వాంత మాభాసయంతం
భూయోభూయఃసుత మనునయం త్యాహచేదం యశోదా.

ఆనారాయణుం డిట్లు గోపబాలురతోఁ గూడి గోకులమునందలివీథుల యందు యథేష్టముగ సంచరింపుచు నడుమ నడుమ నెన్న, పెరుఁగు, పాలు మొదలగువానిని తాను భక్షింపుచు తనచుట్టు నున్నబాలురచే భక్షింపఁ జేయు చుఁ గ్రీడించుచుండెను. ప్రతిసంకల్పమునందును "నేను, నేను" అని స్ఫురించుచుండు జ్ఞానస్వరూపుఁ డగునాసర్వసాక్షిని దనపుత్రునిఁ గా భావింపుచు నశోద యిట్లనియె.

౧౩. కాంభోదీరాగము - చాపుతాళము.

ప. ఆయాహి మాధవ మాధవ-హే కృష్ణ - ఆయాహి

1. సంగవసమయేఽతీతే సవితరి మధ్య మాగతే
మంగళాచారోచితే త్వయి
అంగజసలిలావృతే అధికశ్రమసంయుతే
అంగజ ఖేలనై రలం తే

2. చంద్రమండలసమానచారుదధిఖండఫేన
సాంద్రనవనీతాద్యాహారం
మందిరే మమ గృహాణ మంజునూపురాభరణ
సుందర సుఖయ సాదరం

3. పల్లవా దతికోమలపాదపంకజయుగళ
మల్లికాజాజిసుగంధిత
ఫుల్లపంకేరుహదళభూరినేత్ర సుకపోల
వల్లవీమానసాలంకార

4. ఆలోలమణికుండల అనవద్యమూ క్తికజాల
బాలభావ - ఖేలనలోల
నళినసుందరనాభ నవనీతాహారవిలోభ
నారాయణతీర్థసులభ

ప. శ్రీమన్నారాయణా ! కృష్ణా ! ఇటు రమ్ము.

1. ఓసుందరాకారా ! ప్రాతఃకాలము గడచిపోయినది. సూర్యుడు డాకాశమధ్యమునకు వచ్చియున్నాడు. స్నానముజేసి అలంకారముల ధరించి వచ్చినవాడవయ్యా నిష్పాడు నీశరీరమంతయును చెమ్మట గ్రమ్మి యున్నది. మిగుల నలసియున్నావు. ఇంక నాటజాలింపుము.

2. చంద్రబింబమువలె తెల్లనిపెరుగు, మంచివెన్న మొదలగునాహారములను దీసికొందువు గాని యింటికి రమ్ము. ఓసుందరాకారా ! సమస్తభూషణములచే నలంకృతుండవై ప్రీతితో నన్నానందింపజేయుము.

3. చిగురుటాకులకంటె మృదువు లగుపాదములు గలవాడవును, మల్లె; జాజి మొదలగుపుష్పములచే నలంకరింపబడినవాడవును, తామరతీగలవలె విశాలములగు నేత్రములతోను, సుందరము లగుచెక్కుటద్దములతోను, మనోహరమగు నాకారముతో గోపాంగనలచిత్తములహరించు నో బాలకృష్ణా ! యిటురమ్ము.

4. శ్రేష్ఠము లగుముత్యాలహారములు మొదలగుభూషణములను ధరించి కుండలములు చలించుచుండ, పీఠులయం దాడుకొనుచున్నావు. వెన్నను తినుటకై యందరియిండ్లకునుం బోవుచున్నావు. ఓసుందరాకారా ! పద్మనాభా ! నారాయణతీర్థసరణా ! యిటు రమ్ము.

శ్లో. ఇ త్యేవంప్రార్థయంతీ సా గోవిందం నందనందనం,
యశసా పూరయం త్యేపా యశోదా సా నయ స్గృహామ్.

అధిక మగుకీ ర్తి గలయూయశోదపై నర్పించిన విధముగా పుత్రుడగు నాకృష్ణుని బ్రతిమాలి యింటికిఁ దీసికొనిపోయెను.

శ్లో. ఆనీయ స్వగృహం బాలం సబలం బాలవత్సలా,
నీలమేఘనిభాకారం యశోదా సమతోషయత్. 30

ఇట్లు బలరాముని తోఁగూడ నీలమేఘశ్యాముఁ డగునాకృష్ణునియింటికిఁ గొని వచ్చి యాహీరాగులచేఁ బ్రపూజ్యి నొందించెను.

యమళార్జున భంజనము.

శ్లో. కదాచిదాద్యత్యమనంతవీ ర్యే
హరౌవిలోక్యాస్మితమంయశోదా,
బబంధదామ్నాతమ శేషబంధు
ములూఖలేబాలవిలాసలోలమ్. 31

ఒకానొకప్పుఁడా శ్రీకృష్ణుఁడనన్నత మగుసామర్థ్యముఁ గలవాఁడు గావున, బాలక్రీడలనశేషుని, నత్యధికముగనుండఁగమునుజేసెను. దానిఁ జూచి యాయశోద సకలలోకములకుఁబంధువగుయానారాయణుని తోటికిఁ గట్టెను.

శ్లో. ఆకృ ష్యోలూఖలం తస్మా ద్యమళార్జునమధ్యగః,
బభంజ బలవాఁ ల్ కృష్ణ స్తా వద్ఘనతరూ హరిః. 32

ఇట్లు కట్టఁబడినపిదప నాశ్రీకృష్ణుఁ డాతోటి నీడ్చుచు పార్శ్వమున జంటగా నున్ననుద్దులనడుమకుఁ జేరి తనబలముచే వానిఁ గూలఁద్రోచెను.

శ్లో. నారదమునివరశాపా ద్యమళార్జునవృక్షభావమాపన్నౌ,
యక్షసుతౌసవిచిత్రందామ్నాబద్ధోఽప్యమోచయ ద్బంధాత్.

ఇట్లు తాను కట్టఁబడియే యున్నను నారదశాపముచే నంతనఱుకు మఱ్ఱి

చెల్లుగా నున్ననలకూబరమణిగ్రీవు లనుయత్నకుమారుల విముక్తులం జేసెను. తాను బద్ధుఁ డయ్యును పరులకు ముక్తిఁ గల్గించె ననుట యెంతియాశ్చర్యము.

అథ శాపవిముక్తయో ర్యక్షసుతయో రాగమసం గీయతే.—

౧౪. కాంభోదీరాగము - ఆటతాళము.

వృక్షభావబంధముక్తౌ కృష్ణేన యక్షసుతౌ వనురక్తౌ
లక్ష్మీతవిషయవిరక్తౌ సతతం లక్ష్మీపతిపాదభక్తౌ
ప్రక్షీణకల్మషభారతయా హరి భక్తిసుధారసగరి ముద్గిరంతౌ

ఇట్లా యత్నకుమారులు కృష్ణునియనుగ్రహమువలన వృక్షరూప మను బంధమునుండి విముక్తులై శ్రీకృష్ణునిపాదములయందు మిగుల భక్తి గలవారై తదితరము లగుశబ్దాదివిషయములఁ గోరక చక్కని వైరాగ్యము గలవారైరి. (విషయానురాగమే పీరలకు శాపము గలుగుటకు కారణము) పాపములన్నియు ను నశించి పోవుటచే భక్తిరసపూరితములగువాక్యములఁ బల్కుచు శ్రీకృష్ణుని సమ్ముఖమునకు వచ్చిరి.

శ్లో. తం తుష్టువతు రత్యంతసంతుష్టౌ దివ్యసుందరౌ,
కుబేరతనయౌ యక్షౌ దామోదర మరిందమమ్. 34

కుబేరునిపుత్రు లగునాయక్షులు తమశాపమోక్షమువలన మిగుల సంతసించి శత్రుసంహారకుఁ డగు (దాత్రులఁజంపువాఁడు. దీనతలను రక్షించువాఁ డనుట) శ్రీకృష్ణుని నిట్లని నుతించిరి.

౧౫. కల్యాణీరాగము - ఆదితాళము.

ప: దామోదర తావక పర భావ మహం సదా జానే
అ. శ్యామధామమ్ భూమమ్ సామాదిసర్వనిగమగానసంజానే

1. పుండరీకపురమధ్య పురుషభావేనసిద్ధం
చండభానుకోటిప్రకాశం చిద్ఘనాకాశం
పండితపరిభావితం పాపసంఘవివర్జితం
ఖండితమాయావిలాసం కారణమఖండరసం
2. సత్యకామాదిగుణకం సర్వహృదయాభాసకం
నిత్యమంగళనివహం నిర్గతమోహం
ప్రత్యయబోధితశోకం ప్రతిభాతసర్వలోకం
మృత్యుజన్మాదివిరహం సత్యలోకాదిసర్వదేహం
3. కమలాసనాదిగీతం కామయానాదిఫలితం
శ్రీమదశేషవిభవం ధీరానుభావ్యం
సమరసతయా నిత్యం విమలయోగివిదితం
అమరరమ్యశ్రీగోకుల కమనీయగోపాలశరీరం
4. నరకభయవారకం నామరూపనిర్వాహకం
పరిపూర్ణానందదాయకం భక్తతారకం
సురగురుగీతమేకం సూదితాసురనాయకం
వరనారాయణతీర్థ వందితపాపపన్నకం

ప. ఓశ్రీకృష్ణా! నీవు పరమాత్మరూపుడవగుట నే నిట్లుంటిని.

అ. ఓనీలవర్ణుడా! ఋక్సామయజుర్వేదములచేఁ జెప్పఁబడు సర్వవ్యాపకుఁడవు నీవే యని యెట్లుంటిని.

1. మహారాకాశసుధ్యానప్రకాశరూపముతో నున్నవాఁడవు గాను, కోటిసూర్యసమానకాంతి గలవాఁడవు గాను, చిన్మయాకాశము గాను, ఏకోపాధులతోను సంబంధములేనివాఁడవుగాను, మాయాశక్తిని జయించినవాఁడవు గాను, సమస్తప్రపంచమునకు కారణభూతుఁడవు గాను, సర్వపరిపూర్ణుఁడవు గాను, ఆత్మజ్ఞానము కలవారలు నిను భావింపుదురుగదా.

2. నీవు సత్యకామత్వము (కోరినకోర్కి తక్షణమే ఫలించుట) మొదలగు కల్యాణగుణములు కలవాఁడవు, బ్రహ్మాండమే శరీరముగాఁ గలవాఁడవు,

సర్వజనులచిత్తములను బ్రకాశింపఁ జేయుసాక్షివి. సర్వజ్ఞుఁడవు. అజ్ఞానము, జననమరణములు మొద లగువికారములు లేనివాఁడవు, సమస్తమంగళములకును ఆశ్రయభూతుఁడవు, నీస్వరూపమును యథార్థముగఁ దెలిసికొనినయెడల సంసారదుఃఖము సంపూర్ణముగ విడిచిపోవును.

3. సర్వసంపదలు గలవాఁడనై ధ్యాన మొనర్చుభక్తులకు కామగమనము మొదలగునష్టైశ్వర్యముల నొసంగువాఁడ నయ్యు, సర్వపరిపూర్ణుఁడ వగుటచే జ్ఞానులకు సర్వప్రదేశములయందును ప్రత్యక్ష మగుచున్న సర్వవ్యాపకుండ నయ్యును, దేవతలకు బ్రియము నొనర్చుటకై యీగోకులమునందు మనోహర మగు గోపబాలశరీరముతో జనించినవాఁడవనియు, బ్రహ్మగురు నిన్ను నుతిం చుచుందురు.

4. నరకమువలనిభయమును నివారించువాఁడవనియు, నామరూపాత్మక మగు నీప్రపంచమునంతయు నడపువాఁడ వనియు, లేక యే నేమిను జెప్పినను యేరూపమును జూచినను, అంతర్యామి నగు నిన్నే చెప్పినట్లును, చూచి నట్లును సేవాదు నవియు, భక్తులగువారికి సంపూర్ణ మగునానందము నొసంగి కాపాడువాఁడ నవియు, నేకస్వరూపుఁడ వనియు, రక్కసులఁ ద్రుంచి లోక మునకు మేలు సేయువాఁడ నవియు, నారాయణతీర్థులచే సేవింపఁబడినపాద పద్మములు గలవాఁడ నవియు, దేవగురు వగుబృహస్పతి నిన్నుఁ గీర్తింపు చుండును.

శ్లో. దేవం బ్రహ్మపురాంతస్థం పుండరీకాంతరస్థితం,
చిదాకాశం జగద్బీజం వాసుదేవం త మాశ్రయే. 35

స్వప్రకాశుఁడును, జ్ఞానస్వరూపుఁడును, హృదయకమలమునం దుండువాఁడును, ప్రపంచమునకు కారణభూతుఁడును, సకలప్రపంచ ములును దనయందుఁ గలవాఁడు నగునన్ను నారాయణు నాశ్రయించెదను.

శ్లో. భగవతియమళార్జునసన్నిభంగం
కృతవతిగోకులేవాసిభిర్యశోదా,

సపదినిజకృపావిముక్తబంధం
హృదిపరిరభ్యచకారమంగళాని. 36

ఇట్లాభగవంతుఁడు జంలగా నున్నమద్దిచెట్ల భగ్నములం జేసినపిదప వాపల్లియయం దుండువార లాబాలుని బంధమునుండి విడచి పుచ్చిరి. ఆయశోదయు దనపుత్రునిఁ గౌఁగిలించుకొని ప్రేమతో మంగళముల నాచరించెను.

గ. అథ కదాచి దరవిందలోచనే భగవతి వాసుదేవే సబలే-గోపబాలబృందపరానంద సుధామహోదధిపూర్ణ శశాంకబింబే-స్వకుక్షిపరిరక్షితానేకకోటిబ్రహ్మాండనాయకేకృత్రిమమానుషబాలచాపలేన సందర్శితమృద్భక్షణాదిచరితే సుచరితే విహరతి-తదీయలీలావిలసితతచ్చరితం - బలభద్రముఖాదాకర్ణ్య స్వకీయబాలహితైషిణీ దండోద్యతకరా సంతాడయం తీవ తత్సవిధ మాగతా యశోదా భయాదివ ముఖవిదారణం కుర్వతి తస్మిన్ - సకల మపి జగదండ మాత్మానం సవిస్మయ మాలోకయామాస. 37

మతియొకప్పుడు సకలప్రపంచమును దనగర్భమునందే యుంచుకొని రక్షించుశ్రీమన్నారాయణుం డగుచున్ను, కపటబాలకవేషముతో విహరించుచుండు నాశ్రీకృష్ణుఁడు బలరాముని తోఁడను, గోపబాలకులతోఁడనుఁగూడి క్రీడింపుచు మంటిం దినెను. దానిని బలరాముఁడు మొదలగువారలు చెప్పఁగా విని తనపుత్రునకు మేలు చేయువలయు ననుతలంపున బెత్తము నొకదానిని బట్టుకొని దండించువానివలె యశోద కృష్ణునియొద్దకుఁ బోయెను. ఆప్పు డబ్బాలుండును భయముఁ జెందినవానివలె బెదరిచూచుచుఁ దననోటిం జెరుపఁగానందు సకలబ్రహ్మాండములును ఆయశోదకుఁ గాననచ్చెను. తనరూపముకూడ మతియొకటి యబ్బాలునియుదరమునఁ గాన నయ్యెను.

శ్లో. కర్తారం సర్వలోకానాం మాయామానుషబాలకం,
కుక్షౌ సంలక్షితాశేష ముచ్చైఃస్తౌతీతి సాదరం. 38

ఇట్లు చూచి సకలలోకమునకును కారణభూతుఁడును, తనగర్భమునందే సమస్తలోకములను నిలుపుకొని రక్షించువాఁడు నగునారాయణుఁడే గోప బాలవేషమున నున్నాఁడని యెఱింగి యిట్లు స్తోత్రముఁజేయుచున్నది.

౧౬. శంకరాభరణరాగము - త్రిపుటతాళము.

ప. హరి మీఁడే శ్రీహరి మీఁడే-దేవం-హరి మీఁడే
అ. గురుతరాసురభారహర మహా మీఁడే

1. అఖిలాండకోటిబ్రహ్మాండ నాయక మిహ నిఖిలభువనకర్తారం
ప్రకటితనిజవిశ్వరూప మనామయ మఘటితఘటనాకారం

2. స్వర్ధామమస్తకసూర్యచంద్రనయనవిధ్వస్తమోహా మహం
వర్ధితాఖిలవేదవాచ మాశాశ్రుతి మనిలాసు మఖిలదేహం

3. విశ్వహృదయదేశవిపులమహీచరణశాశ్వతానందఘనం
నిశ్వసితాగమనిర్మలవిజ్ఞాననిత్యకల్యాణనిదానం

4. భక్తజనసమూహభద్రదంభవభయముక్తమయురమృదుగీతం
ముక్తసంగమునీంద్రముక్తిదాననిపుణనూలమాగమబోధితం

5. తరణిశశిమండలకోటికోటిభాస్వరమరవిందభవకారణం
హరిభక్తినారాయణతీర్థకృత మిద మఖిలపాతకహరణం

ప. స్వప్రకాశుఁడగు శ్రీమన్నారాయణుని స్తోత్రముఁజేయుమన్నాను.

ఆ. భూమికి భారముగా నున్నరక్కసుల నధించు శ్రీమన్నారాయణుని నుతించుచున్నాను.

1. వికారము లేవియు లేనివాఁడును, సృష్టికర్తయును, బొత్తుగా సంబంధమే లేనివానికిఁ గూడ సంబంధమును గలిగింప సమర్థుఁడును, అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండును అగునారాయణుఁ డిప్పుడు స్వయముగనే తనవిశ్వరూపమునుఁ బ్రకటించెను.

2. స్వర్గము శిరముగాను, సూర్యచంద్రులు నేత్రములుగాను, వేదములు వాక్కులుగాను, దిక్కులు శ్రోత్రములుగాను, వాయువు ప్రాణముగాను, బ్రహ్మాండమయమగుశరీరమును దాల్చియు, మోహాదివికారములఁ జెందని యా నారాయణుని నుతించెదను.

3. భూమియే పాదములు గాఁ గలవాఁడ వనియు, ఆనందమయుఁడ వనియు, సకలవేదములను నిశ్వాసప్రాయములను గా నుచ్చరించినవాఁడ వనియు, జ్ఞానస్వరూపుఁడ వనియు, మంగళకరుఁడ వనియు, సర్వజనులును నిను భావింపుచుందురు.

4. భక్తులగువారలకు నిహపరసౌఖ్యముల నొసంగుచు సర్వకాలముల యందును దేవతిలచే మనోహరముగురీతిఁ గీర్తింపఁబడుచుందువు. వేదాంతవేద్యుఁడ వై, మూలకారణంబ వై సంసారవికారములతో సంబంధము లేని వాఁడవై సంపూర్ణవైరాగ్యసంతు లై నినుఁ దెలిసికొనుయోగులకు మోక్షము నిచ్చువాఁడ వై యున్నావు.

5. నీవు అనేకకోట్లసూర్యచంద్రబింబములకాంతి గలవాఁడవు, బ్రహ్మదేవునకు జనకుండవు. సకలపాపములం బోఁగొట్టఁజాలు నీపవిత్ర మగుగీతము నారాయణతీర్థునిచే రచియింపఁబడినది.

శ్లో. గోవింద ఘట యానందం పర మామ్నాయగోచర,
శ్రీనందతనయాశేషయోగిధ్యేయపదాంబుజ. 39

ఓవేదవేద్యా! సమస్తయోగులచేతను ధ్యానింపఁబడుచున్నయోనారాయణా! నీవు సందుగుఁ బుత్రుండవైతివి. నా కానందమునుఁ గలిగింపుము.

౧౭. కాంభోదీరాగము - జంపెతాళము.

ప. గోవింద ఘటయ పర మానంద మమృత మిహ

అ. శ్రీనందతనయ బవాబ్ధి యోగీంద్రసురవినుత

1. అగణితగుణగ్రామ అపరిమితనిజకామ
నిగమపరమారామ నిఖిలమోహవిరామ
నగధర ఘనశ్యామ నతజనకుముదసోమ
అఘహరణ సర్వసమ అసురమండలభీమ
2. పరమపురుషాశేష పాల పరిజనతోష
పరిహృతాఖిలదోష పతగవాహన శేష
పర్యంక మృదుభాష పరమమంగళవేష
నిరవద్యగోపపురి నియత నరమణిభూష
3. నవముక్తికాహార నందగోపకుమార
భవబంధనవిదూర భద్రద సుఖాకార
అవనతజనాధార అపరిమితశుభచార
నవనీతచోరనర నారాయణానతార
4. శరదిందుసమవదన శతమన్మథసమాన
గురుతరానందఘన కుందసుందరరదన
పరిపంథిగణదళన పాలితాఖిల భువన
సరసనారాయణతీర్థ సత్యఫలదాన

ప. ఓ వేదవేద్యుఁడ నగునారాయణా! నాకు పరమానందరూప మగు మోక్షమును గల్గింపుము.

అ. అనేకు లగుయోగులచేతను, దేవతలచేతను నుతింపఁబడుచుండు నోమహాత్మా! నీవు నందునకుఁ బుత్రుఁడ వైతివి.

1. సమస్తకల్యాణగుణములకు నాశ్రయుం డవును, సర్వసమృద్ధులును గలవాఁడవును, [ఇచ్చటకానుపదమునకు 'కోరబడుపదార్థము' అని యర్థము.] వేదమే విషారస్థానముగా గలవాఁడవును, అజ్ఞానమునుఁబోఁగొట్టువాఁ డవును, మందరపర్వతమును ధరించినవాఁ డవును, నీలమేఘశ్యాముండవును, భక్తు లనియెడుకలువలకు చంద్రునివంటివాఁడవును, పాపములఁ బోఁగొట్టువాఁ డవును

అగు నో మాధవా ! నీవందఱియెడను సమానుండ వయ్యును దుష్టు లగుటచే రాక్షసుల దండించుచుందువు.

2. దోషరహితుఁడ వగునోగరుడవాహనా! శేషశయనా! నీవు పరమాత్ముండ వయ్యును, సకలలోకరక్షకుండ వగుటచే భృత్యుల మగుము మ్మానందిం పఁ జేయ నీవ్రేపల్లెయందు మనోహరాకారుండ వై జనించి మే మొసంగిన రత్నభూషణాదుల గ్రహించి ముద్దుపట్టుకాలఁ బల్కుచు విహరింపుచున్నావు.

3. ఓమాధవా ! నీవు నరనారాయణరూపముతో భూమికి మేలు సేయ నందపుత్రుండ వై యవతరించితివి. పరమానందస్వరూపుండ వయ్యును, అతి నిర్మలము లగుచరిత్రలు గలవాఁడ వయ్యును, సంసారసంబంధము లేనివాఁడ వయ్యును, భక్తులను సంతోషింపఁ జేయుటకై ముక్తాలహారములు మొదలగు భూషణములతోను, (ముక్త అనుపదమే ముక్తిక అని యుపయోగింపఁబడి యున్నది.) వెన్నను దొంగలించుట మొద లగులీలలతోడను సంచరింపు చున్నాఁడవు.

4. శరత్కాలచంద్రునితో సమానమగుముఖముతోఁడను, మొల్లమొగ్గల నిలె సుందరము లగుదంతములతోడను, మనోహరమై మన్మథుని మించుసౌంద ర్యముతో సకలజనులకు నానందమును గల్గింపుచు శత్రు లగువారిని సంహరించి లోకము నుద్ధరింపుచు, నారాయణతీర్థుని యభీష్టము నీడేర్పుచు నున్నావు.

శ్లో. ఇ త్యేవం ప్రార్థయంతీం తాం యశోదాం నందనందనః,
భూయ స్సందర్శయామాస బాలభావం స్వలీలయా. 40

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
బాలలీలావర్ణనంనామ ద్వితీయతరఙ్గః.

ఈవిధముగా నాయశోద ప్రార్థింపుచుండఁగనే ఆనందకుమారుఁడు తన లీలచే సామాన్య మగుబాలరూపమును మరలఁ జూపెను.

ఇది ద్వితీయతరఙ్గము.

శ్రీ రస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

తృతీయతరఙ్గము.

కథానుక్రమణిక.

వత్సపాలనావర్ణనము.

శ్లో. అథాభినీయతే కృష్ణకృతం గోవత్సపాలనం,
అదౌ నందసుతో గోప్యో బలభద్రసుతో హరిః. 1
బలేన సహ కృష్ణేన వత్సానాం పాలనం కృతం,
కృతే వత్సాపహారే చ బ్రహ్మణా కృతసంస్తుతిః,
యజ్ఞపత్నీస్తుతి శ్చాత్ర సంగ్రహస్తు తృతీయకే. 2
నందాద్యాగమనం పూర్వం గోపబాలైర్బలేన చ,
సహైవా గమనం బాలకృష్ణస్యాథానుగీయతే. 3

వత్సపాలనావర్ణనమను నీయూఁడవతరంగమున కృష్ణుఁడు లేగలను బరిపాలించుట నిర్ణయింపఁబడును. అందు మొదట నందుఁడును, గోపికలును, బలరాముఁడును, శ్రీకృష్ణుఁడును వచ్చుటయు, బలరామునితోఁ గూడి శ్రీకృష్ణుఁడు గోవత్సములనుఁ బరిపాలించుటయు, అట్లు పరిపాలింపుచుండఁగా బ్రహ్మదేవుఁడాలేగల నపహరించి, కృష్ణునిప్రభావమున కాశ్చర్యపడి యాయనను వినుతించుటయు, యజ్ఞము చేయుచున్న బ్రాహ్మణులయొక్క పత్నులాహారినిఁ గీర్తించుటయు వనునవి యీతరంగమునందలి కథాసంగ్రహము. మొట్టమొదట నందాదులు వచ్చుటను గూర్చియు, తర్వాత గోపబాలకులతోడను, బలరాముతోడనుం గూడి శ్రీకృష్ణుఁడు గోవత్సములతో వచ్చుటను గూర్చియుఁ గాన ము సేయఁబడును.

-:- రామకృష్ణులు గోపులఁ గూడుట. -:-

నందగోప స్యాగమనమ్.—

౧. మధ్యమావతీరాగము - ఆదితాళము.

గోపై రనుగతో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహా న్విరాజతే

సకలసద్గుణసంపన్నుండును, గోకులమునకుఁ బ్రభువును అగు నంద గోపుఁడు తనయనుచరులతోఁ గూడి గోవులనుమేఁపుచుండును.

అథ గోపీనా మాగమనమ్.—

౨. మధ్యమావతీరాగము - ఆదితాళము.

వల్లవయువతికదంబం ఆయాతి వర మరుణాధరబింబం
శృంగారవిలసితపృథులనితంబం విఖ్యాతవివిధవిలాసవిడంబం
కరధృతదధిదుగ్ధకమనీయఫలజాతం నిరుపమసంతోషనీలకుంతల
[మిహమ్.

ఆగోకులమునందుండుగోపికలును మిగుల సౌందర్యవతులు ఎఱ్ఱని పెదవులతోఁడను, విస్తారము లగుపిఱుఁదులతోఁడను, బహువిధము లగువిలాసములతోఁడను, నల్లని తలవెండ్రుకలతోఁడను వారియాకారములు మిగుల రమణీయము లై యుండును. పెరుఁగును, పాలును బహువిధము లగుఫలంబులును, వారిహస్తముల నెప్పుడు నలంకరించి యుండును. మిగుల సమృద్ధిగలవారగుటచే వారలకు దుర్గతి మనునదియే లేదు.

అథ బలరామ స్యాగమనమ్.—

3. నాదనామక్రియారాగము - ఆదితాళము.

హలీ బలీ చ ముసలీ లలితాంగదకుండలీ
నీలాంబరీ శ్వేతరూపీ బలభద్రో విరాజతే

తెల్లనివర్ణము గలనాబలరాముఁడును, నల్లనిస్వ్రములధరింపుచు భుజ కీర్తులు కుండలములు మొదలగు నానేకభూషణములచే నలంకృతుఁ డై నాగలి యొకటియు, ముసల మొక్కటియు నాయుధములుగా ధరించి సంచరింపు చుండును.

అథ శ్రీకృష్ణ స్యాగమనం దేహాంగనాభి ర్గీయతే.—

ర. హంసినీరాగము - ఆదితాళము.

ప. ఆలోకయే శ్రీ	బాలకృష్ణం - సఖి
ఆనందసుందర	తాండవకృష్ణం
1. నవనీతఖండ	నధిచోరకృష్ణం - భక్త
భవపాశబంధ	మోచనకృష్ణం
2. నీలమేఘశ్యామ	సుందరకృష్ణం - నిత్య
నిర్మలానందబోధ	లక్షణకృష్ణం
3. చరణనిక్వణిత	నూపురకృష్ణం - కర
సంగతకనక	కంకణకృష్ణం
4. కింకిణీజాల	ఘణఘణితకృష్ణం - లోక
శంకితతారావళి	మూక్తికకృష్ణం
5. సుందరనాసామౌక్తిక	శోభితకృష్ణం - నంద
నందన మఖండవి	భూతికృష్ణం
6. కంఠోపకంఠశోభి	కౌస్తుభకృష్ణం - కలి
కల్మషతిమిర	భాస్కరకృష్ణం
7. వంశనాదవినోద	సుందరకృష్ణం - పరమ
హంసకులశంసిత	చరితకృష్ణం

8. గోవత్స బృంద పాలకకృష్ణం - కృత
గోపికాజాల ఖేలనకృష్ణం
9. నందసునందాది వందితకృష్ణం - శ్రీ
నారాయణతీర్థ వరదకృష్ణం

అన ఆగోకులప్రాంతములయందు శ్రీకృష్ణుడు సంచరించుచుండు నప్పుడుదేవాంగనలు సహిత మాకసమునుండి చూచి యీయన నిట్లని వర్ణింపుచుందురు.—

ప. ఓచెలీ! వాడుగో కృష్ణుడు, తాండవము సేయుచు నచ్చుచున్నాడు.

1. భక్తుల, సంసారబంధముక్తులఁ జేయు నారాయణుడు నెన్నడొంగయై గోకులమునఁ గానవచ్చుచున్నాడు.

2. సచ్చిదానందస్వరూపుఁ డగునాపరమాత్ముడు నీలమేఘశ్యామల మగుసుందరరూపముతో కృష్ణుఁ డై యున్నాఁడు.

3. గలు, గలు మనునందియలతోను, బంగరుచేతికడియములతోను అలం కరింపఁబడియున్నాఁడు.

4. మొలకు గట్టినమువ్వగజ్జలు ఘణ, ఘణ యని మ్రోగుచున్నవి. మెడ నున్న ముత్యాలహారమునుజూడ నాఘనుని సేవింపనచ్చిన నక్షత్రమాలికయో యనునట్లున్నది.

5. ఒకముత్యము (బులాకి) నాసికము నలంకరించుచున్నది. ఈసుంద రకుమారుఁడు సర్వపరిపూర్ణుఁ డగు శ్రీమన్నారాయణుఁడే.

6. అదిగో! కరముసుందుఁ గొస్తుభరత్నము బ్రకాశించుచున్నది. ఈకృష్ణుఁడే కలికల్మషము లనియెడుగాఢాంధకారమునకు ప్రచండమార్తాండుఁడు.

7. పరమహంస లగు (వీరు సన్యాసులలో నుత్తమ మగుతెగలోని వారు) మహాత్ములచే సర్వకాలములయందును వర్ణింపఁబడుచుండునామహాత్ముండు వేణుగానముఁ జేయుచు నచ్చుచున్నాఁడు.

8. గోపకన్యలతో నాడుకొనుచు గోవత్సములవెంబడి నచ్చుచున్నాఁడు.

9. నారాయణతీర్థయతికి వరము లిచ్చువాఁడని నందుఁడు, సనందుఁడు మొద లగువా రెప్పుడు నీయనను వినుతించుచుందురు.

శ్లో. నందసూను రథ గోపసూనుభి
ర్మండితేందునదన శ్శనైశ్శనైఃి,
ఖ్యాపయ న్నఖిలదీనబంధుతాం
వత్సపాలనవిధౌ స దీక్షితఃి. 4

ఇట్లు అతిబాల్యము గడచినసెదప గ్రమక్రముగా నతిసుందరుఁ డగు నానందకుమారుఁడు గోపబాలకులతోఁ గూడి లేగలను బరిపాలింప నారంభించెను. దీనివలన నాయుర్హత్తుని దయాహృత్వము వెల్లడి యగుచుండెను.

గ. అసౌ ఖలు భగవాన్-అపరిమితకరుణారసాలవాలోభూమా ఖ్యో నిజజనసంతాపహరణప్రవీణఃి - పరిగృహీతగోపకుమార భావో వేణువిషాణనినాదవిశేషైఃి - ఉపవనపరిమిళితా ఆగ మభాగవచోవిలాసై రివ పరతత్త్వపరిమిళితా నశేషయోగి చిత్తవృత్తివిశేషానివాశేషగోవత్సాన్ - నిజకరకలితవేత్రసం చారవిలాసై ర్నియమేన సంచారయన్ - సముదితమహో త్సాహసహాసానలోకన భాషణాదిభిఃి-అఖిలానపి గోపబాలా నానందయన్ - వైమానికబృందనయనమహోత్సవో మో హాతీతవిశుద్ధబోధమూర్తి రపి-విహరతి హరి రిహ దీనబంధుఃి.

సర్వవ్యాపకుఁ డగునాభగవంతుఁడే, అపరిమితదయామయుఁడు కావు న భక్తజనులపరితాపములఁ దొలఁగింపఁగోపబాలుఁ డై జన్మించెను. ఆమహా త్ముండు లేగలకాపరితనమునకు వలసినంతవయసు రాఁగానే వనమున కేగుచు, వేదమునందలి యుపదేశవాక్యములచే యోగిజనులచిత్తములన్నియుఁ బరమాత్మ యాపుఁ డగుతనయందుఁ జేరుభంగిఁ దా నొనర్చినపిల్లనగ్రోవిధ్వనులను, కొమ్ము

బూరలచప్పుడులను విని లేఁగ లన్నియుఁ దా నున్ననమునకు రాఁగా వానిని భాగుగ మేఁపుచు, తనచేత నున్నబెత్తముతో నదలించి వానిం దొలంగి పోనీకఁ గాచుచు, అధిక మగునుత్సాహముతోడను, మందహాసముతోఁ గూడి నచూపుతోడను, మనోహరమగుసంభాషణములతోడను, సహచరులగు గోప బాలురకు సంతసము నొనర్చుచు, దేవతలకుఁ గూడఁ గనులపండుపు గా విహరింపు చుండెను. అజ్ఞానాదివికారములు లేక శుద్ధజ్ఞానస్వరూపుఁ డై యుండు నారాయణుం డైనను, సామాన్య మనుష్యబాలుని విధమున సంచరింపు చుండెను.

శ్లో. నైమానికాః పరం తత్త్వం మత్వాగోపాలనందనం,
పరస్పరం జగు ర్భక్త్యా గోవత్సానుచరం హరిం. 6

అప్పుడు విమానములపై నాకసమున సంచరించుదేవతలు శ్రీకృష్ణుని పరమాత్ముని గా నెఱింగి, అమ్మహాత్ముఁ డొనర్చుగోవత్సపాలనమునుఁ గూర్చి తమలో నిట్లని గానముచేసిరి.

౫. సంతుసవాళిరాగము - రూపకతాళము.

ప. కలయత గోపికా కారుణ్యరసపూర కాళమేఘాభిరామం
అ. చలదధరాంచిత చారుమురళీనాద కలితకైవల్య కామం
1. కుత్సితాసురతిమిరకోటిసూర్యమమరకుముదకుముదబాంధవం
మత్స్యకూర్మాదిశ్రీమహనీయావిర్భావంమాయోల్లసితవైభవం
సత్సుఖామృతజలధి సతతఖేలననిరతం సాధుజనాత్మదేవం
వత్ససంరక్షణం వాత్సల్యపరిపూర్ణం వల్లవబాలభావం
2. అక్షీణసంపదా మాశ్రయ మఖిలసం రక్షణదీక్షాధరం
పక్షీశవాహనం పంకజభవభవ భావితభద్రాకారం
కుక్షిస్థబ్రహ్మాండ కోటివిరాజితం కుటిలకుంతలసుందరం
వీక్షణసముదిత వివిధవిశ్వాకారం విమలవిజ్ఞానసారం

3. కరసరోరుహగత కనకనిర్మితవలయ కమనీయతరవిగ్రహం
గురుతరభూక్తిక గుణమణిగణభారం గోపీసంతాపాపహం
సురరాజరిపువత్సాసురసూదనచరిత సులలితమతిసుగ్రహం
వరనారాయణతీర్థవరణీయపరమార్థావరణమోహవినిగ్రహం

ప. గోపికలయందు మిక్కిలి దయగలిగినవాడును మేఘమువంటివర్ణము గలిగి, మనోహరుఁ డైనవాడునగు నా శ్రీకృష్ణునిఁ జూడుఁడు.

అ. కదలుచున్నతనపెదవిపై వేణువు నిడి మనోహరముగఁ బాడుచున్నాఁడు. దానిని వినిన మోక్షసామ్రాజ్యమునుఁ బొందినట్లున్నది.

1. దుష్టరాక్షసు లనుచీఁకటులకు గోటిసూర్యులనంటివాఁడును, దేవత లనుకలువలకు సంపూర్ణచంద్రుండును, తనమాయచే మత్స్యము, కూర్మము మొదలగు ననేకాకారముల ధరించినవాఁడును, నిత్యమగు పరమానందసముద్ర మున నోలలాడువాఁడును, సత్పురుషులచే వాత్మగా ధ్యానింపఁబడువాఁడును, అగునారాయణుఁడు గోపాలబాలుఁ డై లేఁగలఁ గాపాడుచున్నాఁడు.

2. సంకల్పమాత్రముచేతనే సర్వలోకములను సృష్టించివానిని తనగర్భ మునందే యుంచుకొని సకలసంపదల నొసంగి రక్షింపుచుండువాఁడును, బ్రహ్మ రుద్రాదులచే నెల్లప్పుడును ధ్యానముచేయఁబడుచుండువాఁడును, జ్ఞానస్వరూపుఁడు నగు నాగరుడవాహనుఁడే లోకములను రక్షింప సుందరాకారుఁ డై యిట్లవతరించి యున్నాఁడు.

3. బంగరుచేతికడియములును, ముత్యాలహారములును, ఆమహాత్ముని శరీరమునకు సందముఁ గలిఁగించుచున్నవి. ఆయన మనోహర మగునాకారముతో గోపికలసంతాపమును హరించుచున్నాఁడు. దేవేంద్రునిసహితము జయించిన వత్సాసురుని సంహరించి దేవతలయెడ కరుణఁజూపినాఁడు. (వత్సాసురుఁ డను రాక్షసుఁడు లేఁగయై సమయమైనప్పుడు కృష్ణునిఁ జంపవచ్చు నని, దూడల మందలలో గలసిదిరుగుచుండ వాని నెఱిఁగి శ్రీకృష్ణుఁడు వధించెను.) నారాయణతీర్థుని చిత్తమును నిర్మలముఁ జేసినాఁడు.

శ్లో. యజ్ఞం యజ్ఞభుజం విష్ణుం గోపబాలై స్సమన్వితం,
దధ్యన్నపూర్ణశిక్యాఢ్యం జగు ర్వైమానికా వనే. 7

యజ్ఞస్వరూపుఁడును, యజ్ఞములయందలి హవిస్సుల భుజించువాఁడు నయ్యు నాశ్రీకృష్ణుఁడు గోపాలబాలురతోఁ గూడి పెరుఁగన్నపు టుట్లు చేఁ బూని, వనమునందు దిరుగుటఁ జూచి విమానములయందుండు దేవతలిట్లని వినుతించిరి.

ఒ. భైరవిరాగము - త్రిపుటతాళము.

ప. పశ్యత పశ్యత భగవంతం - గోప
బాలకశిక్య మపహారంతం

అ. రస్యధవళదధిమిశ్రితాన్నపూరిత
రమణీయకలశవిశేషాశ్రితం

1. శరమాపతమానససమనేగవంతం
శతకోటిగోపబాల మపి లాళయంతం
సుచిరపరిహాససుధా ముద్గిరంతం
సురలోకనతాగణ మాకర్షయంతం

2. శాఖామృగలంఘనానుకరణచతురం
శ్యామసుందరాకార మతులవిహారం
అఖిలలోకాధార మిహ వత్సానుచరం
అధికసాహసోత్సాహవీర్య ముదారం

3. ప్రణయకలహకోలాహల మతిసరసం
ప్రకటితనిజపరమానందవిలాసం
క్వణితకింకిణీఘణంఘణలలితలాస్యం
క్వాపి క్వాపి మధుమధురగీతరసాస్యం

4. సరసమసృణకబళ మిహ తు భుంజానం
సబలసకలగోప మఖిలనిదానం

తరళకుండలహార మతినర్మహాసం
వరనారాయణతీర్థహృదయవిలాసం

ప. ఆభగవంతునిఁ జూడుఁడు. గోపబాలకుల యన్నపుట్టుల నప హరించుచున్నాఁడు.

ఆ. రుచి గలపు భ్రమగు పెరుఁగుతోఁ గలిపిన యన్నముతో నిండిన పాత్రమొక్కఁటి యాయనయొద్ద నున్నది.

1. బాణముకంటెను, వాయువుకంటెను,మనసుకంటెను, వేగముగఁ బరుఁగిడుచున్నాఁడు. అసంఖ్యాకులగు నాగోపబాలకులఁ దన పరిహాసవాక్య ములచే లాలింపుచున్నాఁడు. అపరిమిత మగు తనసౌందర్యముచే దేవతాస్త్రీ లనుఁ గూడ నాకర్షించుచున్నాఁడు.

2. అత్యద్భుత మగుసాహసము, విడువనిపట్టుదల మొదలగునవి గలిగి గంభీరుఁ డై నీలమేఘశ్యామల మగు సుందరశరీరము గలిగి యున్నసర్వలోకా ధారుఁ డగు నీశ్రీకృష్ణుఁడు యథేష్టముగ విహరింపుచు, నొక్కొకచోటఁ గోఁతి గుమికినట్లు గుమికుచు, లేఁగలం బరిపాలించుచున్నాఁడు.

3. తనపరమానందస్వరూపమునుఁ బ్రకటించువాఁడునుంబోలె మిక్కిలి రసికుఁ డై కొన్ని కొన్నిచోట్ల వినోదకలహాముల సధికముగఁ జేయుచు, మఱి కొన్నిచోట్ల గజ్జెలు మ్రోయునట్లు నృత్యము సేయుచు, వేఱొకకొన్నిచోట్ల మనోహరముగా వేణుగానము సేయుచు విహరింపు చున్నాఁడు.

4. కుండలములు, హారములునుఁ గదలుచుండఁ బ్రక్కనున్నవారినిఁ బరిహాసముఁ జేసి నవ్వుచు గోపాలబాలకులతోడను,బలరామునితోడనుఁ గూడి యాజగత్కారణుండిచట దధ్యన్నమును భుఁజింపుచున్నాఁడు. నారాయణ తీర్థుని హృదయమునం దీయన యెప్పుడును నివసింపుచుండును.

శ్లో.ఆనీతం శిక్యభాండస్థం దధ్యన్నం గోపబాలకైఃI
భుక్త్వా వనేచరఁ కృష్ణ స్త్వహాసురముఖం యయౌ. 8

ఇట్లు ఉట్టియుండలి పాత్రములో నున్నదధ్యన్నమును గోపబాలురతోఁ గూడి భుజించి శ్రీకృష్ణుఁడు వనమున నిటునటు సంచరించుచు నచ్చట కొండచిలువరూపమునఁ బడియున్నయఘాసురునికడకుఁ జేరెను.

శ్లో. అఘాసురముఖావిష్టా స్సవత్సా గోపబాలకాఃా,
ప్రాప్తమోహాపనుత్త్యర్థం ప్రార్థయంతో జగుర్హరిమ్. 9

ఆరాత్రసునినోరు పెద్దకొండగుహవలెఁ తెరుచుఁబడి యుండుటచే దాని నిది యని గుఱుతింప లేక లేఁగలుగును, గోపబాలకులును ఆనోటిలోఁ బ్రవేశించిరి. కొంతసేపటి కది పర్వతగుహ కా దని నిశ్చయించుకొని తమకుగలయజ్ఞానమునఁ దొలఁగించి తమ్ము రక్షించుటకు శ్రీకృష్ణుని వినుతించిరి.

శ్లో. పరమకరుణయా మాం పాలయ త్వాం ప్రపన్నం
నిజపరిజనకామం పూరయాచింత్యకీర్తే,
నిరవధికకృపాబ్ధే నిర్వ్యలానందమూర్తే
భయజలనిధిమగ్నం దీన ముత్తార యేశ. 10

ఓ యపరిమిత మగు కీర్తిగలపరమేశ్వరుఁడా ! దయాసముద్రుఁడా! పరమానందరూపా ! సంసార (అజ్ఞాన) సముద్రమునందు మునిఁగి దీనుఁడ నైనినుశరణుఁ జొచ్చితిని. దయతో రక్షింపుము. ఈయాపదనుండి యుద్ధరింపుము.

2. సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

1. పరమకరుణయా మాం పాలయ భక్తమనోరథం పూరయ
పరిపంథిగణ మిహ వారయ భయసాగరపతితం తారయ
2. మధుకైటభాదివిజయావర మత్స్యకూర్మాదిరూప సాదర
అధికదయావలోకసుందర అపరిమితానందసాగర
3. అఖిలాండకోటిపరిపాలక అనవద్యగోకులనాయక
అఘహారణ దుష్టనివారక ఆశ్రితజనసముద్ధారక
4. తరళమణిమకరకుండల తాండవనటనకృతమండల
సరస పరిపాలితాఖండల సాధుగోకులవరస్థండిల

5. అవనిమండలభారఖండన ఆశ్రితజనహృదయ మండన
ధ్రువవిభూతిదానవిచక్షణ శివనారాయణతీర్థరక్షణ

1. మిగులఁ కరుణతో నను రక్షింపుము. భక్తుని కోర్కె నీడేర్పుము, నాశత్రువులఁ బోఁగొట్టుము. సంసారసముద్రమునుండి న న్నుద్ధరింపుము.

2. నీవు మధుకైటభాదిరాక్షసులను వధించి, మత్స్యము, కూర్మము మొదలగు నవతారముల ధరించి యనేకకష్టములఁదీర్చి పరిపూర్ణ మగుకరుణచే లోకము నుద్ధరించుచున్నపరమానందస్వరూపుఁడవు.

3. గోకులమునకుఁ బ్రభువు నగునోకృష్ణా ! నీవు దుష్టుల సంహరించుచు సకలలోకముల రక్షించువాఁడవు, ఆశ్రితులగువారు దోషయుక్తు లైనను వారి దోషములఁ బోఁగొట్టి యుద్ధరింతువు.

4. మణిఖచితము లగుకుండలము లల్లలనాడుచుండ విచిత్రగతుల సంచరించినృత్యము నేయుచు నానందమును గల్గించుచున్నావు. నీవు దేవేంద్రునకుఁ గూడ రక్షకుఁడవు, ఈగోకులమునకు నీకంటె నితర మగు నాధార మేదియును లేదు. (కుండిలము=భూమి; అనఁగా ఆధారము.)

5. నీవు భూభారమును హరించుటకును, ఆశ్రితులను రక్షించుటకును అవతరించి యున్నాఁడవు. నీ విచ్చుసంచలఁ స్థిరము లైనవి. నారాయణ తీర్థుని రక్షించునో కృష్ణా ! మమ్ముఁ బ్రోవుము.

శ్లో. ఏవం స్తుత స్స గోవిందః ప్రవృద్ధ స్తత మఘాసురం,
ఆస్ఫాట్య బాలై ర్గోవత్సై స్సహ గోకుల మాయయౌ.11

ఇట్లు గోపబాలకులు తన్ను స్తుతింపఁగా శ్రీకృష్ణుఁడుకూడ యా రాక్షసుని నోటిని బ్రవేశించి వానిశరీరము పగిలిపోవునంత యధికముగా నభివృద్ధిఁ జెంది వాని సంహరించి గోవత్సములతోడను, గోపబాలకులతోడను గోకులమునకుఁ జేరెను.

శ్లో. కదాచి ద్గోవిందే కలితమురళీనాదలలితే
సరామే గోవత్సా న్వనభువి సుఖం చారయతి వై,
విధి స్తత్సౌభాగ్యం నిరవధిక మాలోక్య కుతుకాన్
ముహు ర్వత్సాన్ బాలా నహర దజమాయాపరవశః. 12

ఒకప్పుడు శ్రీకృష్ణుఁడు బలరాముని తోఁ గూడి మనోహరముగా వేణుగానము సేయుచు గోవత్సములఁ బరిపాలించుచుండెను. అపరిమిత మగు నమ్మహాత్ముని ప్రభావము నెఱింగినవాఁ డయ్యును, బ్రహ్మదేవుఁడు విష్ణుమా యాపరవశుఁ డై "మతియొకమారు యీకృష్ణుని ప్రభావమును చూడవ లయును." అను వేడుకచే గోవత్సములను, గోపజాలకులను గూడ నపహరించెను.

శ్లో. హృత్వేషు వత్సబాలేషు జ్ఞాత్వా విధివిచేష్టితం,
తన్మాత్రా స్తోషయామాస స్వయం వత్సాదిదేహభాక్. 13

ఇట్లు బ్రహ్మదేవుఁడు చేసినపని నెఱింగి యా భగవంతుఁడు తా నొక్కఁడే గోపబాలకులస్వరూపములను, గోవత్సస్వరూపములను గూడ నై కొని విహరింపుచు, గోపికలకును, గోవులకును గూడ సంతోషమును గల్గించు చుండెను. ఆ చతుర్ముఖుఁడు చేసిన కార్యములలన కొఱంత యేమియును గలుఁగ లేదు.

అథ బ్రహ్మాగమనం.—

ఆ. నాదినామక్రియారాగము - ఆదితాళము.

ఆయాతి చతురాస్యో బ్రహ్మా సదసి
గాయ న్గాయక్ ధ్యాయ న్ధ్యాయక్ విష్ణుం చేతసి
దండకమండలుధారీ దానవవైరీ
అండబ్రహ్మాండవిధా తాఽఖిలజనయితా

రాక్షసులకు శత్రువును, సకలలోకములకును సృష్టికర్తయు నాల్గుమో

ములు గలవాఁడును సగునా బ్రహ్మ దండకమండలముల ధరించి శ్రీకృష్ణుని మనమున భావింపుచుఁ దానొనర్చినపనికిఁ గృష్ణుఁ డేమి చేయుచున్నాఁడో యని చూడ వచ్చెను.

శ్లో. ఇత్థం భూతం హరిం దృష్ట్వా వత్సరాంతే విధిః స్వయం,
సందర్శితజగత్కోటిశరీరం స్తౌతి సాదరమ్. 14

ఇట్లు నురలి వచ్చినప్పటికి మనుష్యమానమున నొక్క సంవత్సరము గడచె. అప్పటివఱకును యీ శ్రీకృష్ణుఁడు గోపాలబాల, గోవత్సరూపములఁ దానే ధరించి విహరించుచుండుటఁ జూచి మిగుల నాశ్చర్యపడెను. మఱియు నాచతుర్ముఖుఁడు వచ్చి చూచునప్పటికిని, గోపాలబాలకులును, గోవత్సము లును శ్రీకృష్ణరూపములే కావున సర్వప్రపంచనుయము లగునాకారములతోఁ గానవచ్చెను. ఇట్టి మహాద్భుతమునుఁ జూచి యాచతురాననుఁ డిట్లని గృష్ణుని నుతించె.

౯. కురంజీ (భైరవీ) రాగము - ఆదితాళము.

ప. జయజయ గోకులబాల జయసకలాగమమూల
దయయా మాం గోపాల దీనం పాలయ బాల

1. దేవ మయా చరిత మిదం దీనధియా అపరాధం
శ్రీవసుధాధవ కృపయా కేవల మిహ ధునీహి
2. ఈశే తావక దేహే ఈశ జగంతి నిగీహే
వీక్షాశిక్షితమోహే వేదాంతాగమగేహే
3. జగదండకోటితనో జగదుదరాంతరసుతనో
అగణితసంజాతమనో అపరిమితాశ్రితధేనో
4. వితర మయి శ్వర కరుణాం విఘటయ మోహాపసరణం
సతత మ్మే భవ శరణం సాధయ సంసృతితరణం
5. ఇతి విధినా పరిగీతం శ్రుతివచసా హరిచరితం
యతినారాయణకథితం యదుకులభూషణ ముదితం

ప. గోకులమునందు విహరించునోయాదవబాలకా ! సకల వేదములకును సారభూతుఁడా ! నీకు నమస్కారము. (జయశబ్దము ఆధిక్యమునుఁ జెప్పును గావునను సమశ్శబ్దమునకు గూడ నదియే యర్థము కావునను ఇట్లుచెప్పఁబడినది.) ఓగోపాలబాలా ! దీనుఁడ నగుసన్ను దయతోరక్షింపుము.

1. భూదేవికి భర్త వగు నోనారాయణా ! నేను లెలివిమాలినవాఁడ నై నీ యెడ యీమహాపరాధము నొసర్చితిని. నీవు దయామయుఁడ వై సర్వమును క్షమింపసలయును.

2. వేదాంతశాస్త్రమున కాధారమై, కామము మొదలగుదోషములులేని ద్వైయుండు నీ శరీరమున సర్వప్రపంచమునుఁ జూచితిని. ఓపరమేశ్వరా! నీదర్శనము కలిగినతోడనే నాయజ్ఞానము తొలఁగి పోయెను.

3. అనేక బ్రహ్మాండములు శరీరముగాఁగలిగియు, నుసువుల కసేసులకు.(నుసువులనఁగా ప్రపంచసృష్టి కర్తలలో నొకలెగవారు) సృష్టికర్త వయ్యు నీ ప్రపంచమధ్యమున మనోహరాకారమును దాల్చి సంచరించుచున్నయోకృష్ణా!నీవు గోపాలుఁడవు.ని న్నాశ్రయించినవార మగుటచే మేమందరమును గోవులము.

4. ఓపరమేశ్వరా ! నాపైఁ గరుణఁ జూపి సర్వకాలములందును నాకు శరణంబ వగుము. అజ్ఞానావరణమును దొలఁగించి సంసారమునుండి యుద్ధరింపుము.

5. ఈవిధముగా వేదవాక్యములచే శ్రీకృష్ణునిచరిత్రమును బ్రహ్మదేవుఁడు వినుతించెను.దీనిని శ్రీకృష్ణునికి సంతసముగా నారాయణతీర్థుండను యతివరుఁడు రచించెను.

శ్లో. లీలామానుషదేహం లక్ష్మీశం త్వాం ప్రసాదయే దేవం,
సంసారార్ణవపతితం కంసరిపో మాం త్వ ముద్ధర త్వరయా.

ఓలక్ష్మీనాథా ! నీవు స్వప్రకాశుఁడ వయ్యును మాయామనుష్యుఁడ వై సంచరింపుచున్నాఁడవు. నిన్ను వేడుకొనుచున్నాను. సంసారసముద్రంబునఁ బడియున్న నన్నుద్ధరింపుము.

౧౦. మోహనం (కేగు ప్తి) రాగము - ఆదితాళము.

ప. దేవదేవ ప్రసీద మే - దేవకీవరబాల - దీనజనపరిపాల - దే

1. లీలావినోదవిగ్రహా లక్ష్మీప తే
బాల మోహవినిగ్రహా బాలోన్న తే
కలితసేవకానుగ్రహా కామాకృ తే
అలఘువీర్యపరిగ్రహా అఖిలాండప తే
ఖలమునిబృందానుగ్రహా గోపాలకృష
బాల ఘననీ లాతినుశీలహేమచేలా - నంత
లీ లాగమమూల శ్రీలో లాతివిశాలఫాల-బాలగోపాలకృష్ణ

2. శ్రీవత్సలక్ష్మాంచిత శ్రీభావిత
దేవగంధర్వసేవిత దివ్యాయుధ
గోవత్సగణసంవృత గోపాల్పవృత
అవ్యయ మునివందిత అచింతిత
భవ్యగోకులసిరత గోపాలకృష్ణ
పీతాంబరవీత విధుశీ తాఖిలతాతా - ఘవి
ఘూతాగ్రజనసూతామరగీతాగమజాతభాత-బాల గోపాలకృష్ణ

3. పూర్ణేందుమండలానన పురాతస
పూర్ణ సుపర్ణవాహన వరానన
తీర్ణసంసార మోహన ధీరాయస
కర్ణకుండలశోభన కంజాసన
వర్ణితవీర్య వామన గోపాలకృష్ణ
నారాయణ ధీ రాగమసా రాఘవిదూ రాసమ
హా రారివిదా రామరవీ రాసంసారాపార-బాలగోపాలకృష్ణ

ప. ఓ దేవకీపుత్రా! దీనరక్షకా! నను గరుణింపుము.

1. సర్వలోకమునకు ప్రభువగు నో నారాయణా! నీవిష్ణుడు మన్మథుని

లో సమాన మగునాకారముతో మాయావిలాసముచే నొకమనుష్యశరీరమును దాల్చియున్నావు. సకలమానులను రక్షింపుచున్నావు. నేనకు లగువారియెడల నధికమగుకరుణఁజూపి వారలకు మిగుల నభివృద్ధి నొసంగుచున్నావు. నీలమేఘ మువలె నల్లనిశరీరము గలవాఁడవును, విశాలమగు ముఖముగలవాఁడవును, పీతాం బరుండవు నగునోగోపాలకృష్ణా ! అజ్ఞానమును హరించుటలో నీకంటె నధికులు లేరు. వీర్యము జ్ఞానము మొదలగుసర్వసద్గుణములను నీయందే కలవు.

2. ఓ స్వయంప్రకాశా! పార్థసారథీ! శ్రీవత్స మనియెడు చిహ్నముల తోడను, శంఖము, చక్రము మొద లగుదివ్యాయుధములతోడను బ్రకాశించుచు వేదాంతవేద్యుఁడవై, దేవగంధర్వాదులచేఁ గీర్తింపఁబడుచు వైకుంఠ మునసుండు నోనారాయణా ! నీవు పీతాంబరమును విడచి యెట్టియోగుల కైనను మనసును భావించుటకుఁ గూడ శక్యము గాని యాకారమును విడచి, చంద్రునివలె నతిప్రసన్న మగుగోపాలరూపమును దాల్చి యీ గోకులము నివా సముగా నిలచియున్నావు. గోవత్సములతోడను, గోపాలకులతోడను విహరిం పుచు చూచినవారల పాపముల హరింపుచున్నావు.

3. ఓ అనాదిపురుషుఁడ వగు గరుడవాహనా ! పూర్ణచంద్రుని బింబ ముతో సరియగుసుందరముఖముతోడను, మనోహరములగుకుండలములతోడను, హారములతోడను, జగన్మోహనాకారుఁడవై, సంసారదూరుఁడవై, అద్భుత మగు పరాక్రమము గలవాఁడవై, వేదాంతవేద్యుఁడవై, గోపాలకృష్ణరూపమున నాశ్రయించినవారల సంసారములఁ దొలఁగఁ ద్రోయుచు, జ్ఞానులకు నాశ్రయ మొసంగుచు నున్నావు, దేవరల నెసమిగుల కరుణగలవాఁడవనియు, వేదాంత వేద్యుఁడ వనియు, శత్రువుల సంహరించువాఁడ వనియు, నారాయణతీర్థులు నిను నుతింపుచున్నాఁడను.

శ్లో. కర్పూరాభౌకువలయదళశ్యామలౌ చాభిరామౌ
కల్యాణానాం సకలజగతాం మాశ్రయౌ గోపబాలౌ,
భక్తత్రాణాధ్వరవరవిధౌ దీక్షితౌ మోక్షహేతూ
మాయాశక్త్యా విరచితతనూ రామకృష్ణౌ స్మరామి. 16

కర్పూరమునలెను, నల్లకలువనలెను, తెలుపు, నలుపు వర్ణములచే మనో హరులగువారును, సను స్తుతోకములయొక్క సుఖములకును నాధారిభూతులును (అనఁగా సుఖమునిచ్చువారనుట) 'భక్తరక్షణ' మనియెడు యజ్ఞమునందు దీక్షను బూనినవారును, మాయచేమున గోపబాలకశరీరమును దాల్చియున్న వారు నగు నాబలరామకృష్ణులమోక్షము గల్గుటకై ధ్యానించుచున్నాను.

శ్లో. భగవంత మితి స్తుత్వా విధిః స్వం ధామ సత్వరం,
హరిణా గురుణా జ్ఞాతో యయౌ కృష్ణోఽపి గోకులమ్. 17

ఇట్లా బ్రహ్మదేవుఁడు భగవంతుఁడగు శ్రీకృష్ణునిస్తుతించి లోకగురు వగునమ్మహాత్మునిచేత నాజ్ఞ గైకొని శీఘ్రముగా తెనివాస మనుసత్యలోకము నకుఁ బోయెను. ఆహరియు వ్రేపల్లెకుఁ జనియెను.

అథ యాజ్ఞికానా మాగమనమ్.—

౧౧. పౌరాస్పిరాగము - ఆదితాళము.

అరణిపాత్రపాలాశకుశ భారం వహంతో
ధరణితలే సతతం ధావంతో యాజ్ఞికా ఆయాంతి
పవిత్రపాణయో నిత్యం పశులక్షణవిదో
సవిత్రమండలాంతస్థం ధ్యాయంతో యాజ్ఞికా ఆయాంతి
అహం పూర్వ మహం పూర్వ మితి యజ్ఞకుశలా
గహనకర్మసామాదీని గాయంతో యాజ్ఞికా ఆయాంతి

లక్షణయుక్తము లగుసరణులను, పశువులను సంపాదించి సమిధలు, దర్భలు, యజ్ఞపాత్రములు వీనిని సమకూర్చి చేతులయందు పవిత్రములను ధరించి సామగానము సేయుచు యీకార్యము నేను ముందు సేయుదునని మహోత్సాహముతో పరుగిడుచు సూర్యమండలమునం దున్ననారాయణుని మనస్సునందు ధ్యానింపుచు గొందఱు బ్రాహ్మణులాకసోయజ్ఞముచేయుచుండిరి.

అథ యజ్ఞపత్నీనా మాగమనమ్.—

౧౨. యదుకులకాంభోదీరాగము - ఆదితాళము.

యజ్ఞపత్నీబృందమధునాయాతియాగశాలామనింద్యకర్మవిధినా
విజ్ఞానపూరిత శుద్ధమనసాసహా విశ్వాసపూర్వకనస్రశిరసా
దివ్యసుందరంభవ్యకంధరం ధృతనవ్యపీతాంబరమద్భుతహారం
చారుకబరీభారభరితందివ్య చామీకరాభరణగణభాసితం

ఆప్పుడు వారిభార్యలును, మనోహరము లగుపీతాంబరములఁగట్టి సువర్ణ మయము లగుభూషణముల నలంకరించుకొని కంఠమునందు ముత్యాలహార ములు మొదలగుభూషణము లొప్పుచుండఁ దలవెండ్రుకలను మనోహరముగ ముడిచి మిగుల నమ్రతతో వారిభర్తలచెంత యజ్ఞశాలయం దుండిరి. దేనతా స్త్రీలనలె నతిసుందరు లగువారిలచిత్తములు మిగులజ్ఞానవంతములై యుండెను. (సౌందర్యము గలచోట సద్గుణములు కూడ నుండునని పెద్దలు చెప్పుదురు.)

గ. ఏవరియజ్ఞపత్నీసహితయజమానయాజ్ఞికప్రవర్తితేయజ్ఞకర్మణి
సాహోదర్యజ్ఞస్వరూపీభగవాఁకందర్పదర్పమహాసర్పగరుడాయ
మానదివ్యమూర్తిధరోగోపబాలై స్సహశైనైశ్శనైస్సంచరన్
చారయన్గసి గోవత్సాన్ తదుపవనదేశ మాజగామ, తత్ర
కదాచి ద్వత్సపాలనసమయే బాలా ఊచుఃు. 18

ఇట్లు వారు యజ్ఞసేయుచుండఁగా మన్మథుని ధిక్కరించు సౌందర్యము గలిగి యజ్ఞస్వరూపుఁ డైనశ్రీకృష్ణభగవానుఁడు గోపబాలకులతోఁగూడి విహరింపుచు, గోవత్సముల మేఁపుకొనుచు, నాస్థలమునకు సమీపమునం దున్న దొకవనమునుఁ జేరెను. ఇట్లావనమున వత్సములను మేఁపుచుండ నొకప్పుడు గోపబాలకులు కృష్ణునితో ని ట్లనిరి.

శ్లో. వయ మిహ విచరామో హ్యన్న మాకాంక్షమాణాః
కథ మిహ భగవ న్నో బాలకానా మి హాస్నమ్,

ఇతి వనభువి పృష్టో బాలకైర్బాలకృష్ణో
వ్యవద దిహ చ భూయాదన్న మత్యంతమృష్టమ్. 19

ఓభగవంతుడా! మేమిపుడడుగగలిగి యున్నాము. మా కిట నన్నము దొరకుట యెట్లని యాగోపాలబాలురు శ్రీకృష్ణుని యడిగిరి. ఆనుమాత్తుడును మీరు సందేహింప వలదు. ఇచట నే మృష్టాన్నము దొరుకగలదు. అని సమాధానముచెప్పి యొకగోపబాలకునిఁ బిలిచి యిట్లనియె.

శ్లో. యజ్ఞశాలా లేయ మస్మాభి ర్యత్రై వా న్నం హి లభ్యతే,
గచ్ఛ పృచ్ఛేద్యజ్ఞశాలాయాం యజమానం చ యాజ్ఞికాన్.

ఇదిగో యజ్ఞశాల గనుపడుచున్నది. అచటికిఁ బోయి యజమానుని. ఋత్విజులను జూచి యన్నము నడిగినయెడల నదిక్షణము వారి లోసంగుదురు,

శ్లో. యది తేన ప్రయచ్ఛంతి యాచ స్వాన్న మశంకితః,
తత్పత్న్యః ప్రతిజానంతో దాస్యం త్యన్నాని తాః స్త్రియః.

ఆపురుషులు అన్నము నొసంగరేని వారిభార్యలను యాచింపుఁడు. వారు విజ్ఞానవతులు నిస్సంశయముగ నన్నము నిచ్చెదరు.

శ్లో. యాజ్ఞికై ర్యజమానేన ప్రత్యాఖ్యాతా శ్చ తై ర్ద్విజైః,
యయాచే యజ్ఞపత్నీ స్తాః కృష్ణాశ్రే గోపబాలకః. 22

ఇట్లు కృష్ణునిచే నాజ్ఞాపింపఁబడి గోపబాలకుఁడు యజ్ఞశాలకుఁ జని, కృష్ణునకై యన్నమును యాచించెను. దానికి ఋత్విజులును, యజమానుండును దిరస్కరించిరి. అంత నాబాలకుఁడు వారిభార్యలకడకుఁ బోయి యడిగెను.

శ్లో. సకృ చ్ఛ్రవణమాత్రేణ స్వా దన్నాని బహూ న్యపి,
ఆదాయ తాః పరం కృష్ణం ముక్తసంగాః ప్రదుద్రువుః. 23

ఆస్త్రీలును "కృష్ణునకు" అనుమాట వినిన తక్షణమే రుచ్యము లగు నన్నముల నధికముగఁ గైకొని యెవ్వ రాటంకముఁ జేసినను నిలుపక యాశ్రీకృష్ణునికడకుఁ బరుఁగిడి వచ్చిరి.

శ్లో. తత్ర గత్వా తు గోపాలం గోపీజనమనోహరం,
భోజయిత్వాఽథ సంతుష్టం విహితాఞ్జలయో స్తువన్. 24

ఇట్లచటికిఁ జని గోపికామనోహరుఁ డగునాగోపాలకృష్ణునకు భోజనము వెట్టి తృప్తిఁ జెందించి పిదప బద్ధాంజలు లై యిట్లని వినుతించిరి.

౧౩. మోహనరాగము - ఆదితాళము.

ప. బాలగోపాలకృష్ణ పాహి పాహి
అ. నీలమేఘశరీర నిత్యానందం దేహి

1. కలభసుందరగమన కస్తూరిశోభితానన
నళినదళాయతనయన నందనందన
మిళితగోపవధూజన మీనాంకకోటిమోహన
దళితసంసారబంధన దానవైరినాశన

2. యజ్ఞ యజ్ఞసంరక్షణ యాదవవంశాభరణ
యజ్ఞఫలవితరణ యతిజనశరణ
అజ్ఞానఘనసమీరణ అఖిలలోకకారణ
విజ్ఞానదళితావరణ వేదాంతవాక్యప్రమాణ

3. నత్యస్తపాదారవింద విశ్వవందితముకుంద
సత్యాఖండబోధానంద సద్గుణబృంద
ప్రత్యస్తమితభేదకంద పాలితనందసునంద
నిత్యద నారాయణతీర్థ నిర్మలానంద గోవింద

ప. ఓగోపాలకృష్ణా ! మమ్ము రక్షింపుము.

అ. నీలమేఘశ్యామలవర్ణా ! పరమానందరూప మగుమోక్షము నిమ్ము.

1. మందగమనముతోడను, గోపాంగనల నాకర్షించు మన్మథకోటికిసమాన మగుసౌందర్యముతోడను, కమలములనలె విశాలము లగునేత్రములతోడను,

కస్తూరీతిలకముచేఁ బ్రకాశించు సుందరముఖారవిందముతోడను, భయంకరులగుశత్రువుల వర్ధించి లోకోపకారమునేయుచు, ఆశ్రితుల సంసారబంధములఁ దొలఁగించుచు నుండువాఁడ వగుటచే కరుణామయ మగుమనస్సుతోడను నందకుమారుఁడ వై విహరింపుచున్నావు.

2. ఓ యదుకులాలంకారా ! నీవే యజ్ఞస్వరూపుఁడవు. యజ్ఞములను సంరక్షించువాఁడవు. యజ్ఞఫలముల నొసంగువాఁడవు. సర్వము నుసస్యసించినవిరక్తులకుఁగూడ గమ్యస్థాన మనియు, ఆజ్ఞాన మనుమేఘమునకు జంఝూమారుతము వంటివాఁడవనియు, సర్వలోకమునను సృష్టికర్త వనియు, జ్ఞానస్వరూపుఁడ వగుటచే అవిద్య మొదలగు నాపరణములు లేనివాఁడవనియు వేదాంతవాక్యములు నిన్నుఁ గూర్చి చెప్పును.

3. సత్యజ్ఞానానందస్వరూపుఁడ వనియు, సమస్త కల్యాణగుణములకు నాధారభూతుఁడ వనియు, అద్వితీయుఁడ వనియు, ఆశ్రితులగువారికి మోక్ష మునిచ్చువాఁడ వనియు, ఉపనిషత్తులచే వర్ణింపఁబడుచుండువాఁడ వనియు, ప్రపంచము నిన్ను వినుతించుచుండును. సనకసనందనాదులకును, నారాయణతీర్థునకును పరమానందము నొసంగిన యోనారాయణా ! నీవు పాదములను వ్యర్థోస్తములుగా నుంచుకొనుట మొదలగు లీలలచే బాలభావము సభినయించుచున్నావు.

శ్లో. యజ్ఞపత్న్యస్త మిశానం లీలాగోపాలవిగ్రహం,
ప్రసాదయంతి యం వేదా స్తాత్పర్యే ణామనంతి తే. 25

లీలచే గోపాలబాలరూపమును ధరించి యున్న యాపరమేశ్వరు నా బ్రాహ్మణభార్యలు మతిమతి వేఁడుకొనుచున్నారు. ప్రమాణములలో నుత్తమము లగువేదములు కూడ నా గోపాలకృష్ణునఁ గూర్చి యే కదా చెప్పుచున్నవి.

౧౪. మోహన (రేగుప్తీ) రాగము - ఆటతాళము.

ప. బాలగోపాల మా ముద్దర-కృష్ణ పరమకల్యాణ గుణాకర
అ. నీరదనీలక కేబర-కృష్ణ నిరుపమకౌస్తుభకంధర

1. నందనందన భక్తచందన-సుర బృందరచితబహువందన
మందస్మితసుందరానన-కోటి మదనసుందర జగన్మోహన
ఇందిరామందిర-భక్త సుందరహృదయారవింద
భృంగ భక్తిమకరంద నందితగోపికాబృంద

తాంతాహతధ్వెద త్తతాం - తక్కతోధిమ్మిణాంగిణతోధిమ్మి రే-తక్కతోధిమ్మిధిమికిటతోధిమ్మి రే- తక్కతోదిగిణాంగంగిణతోం గధిగ్గడుదధిగ్గడుదత్తుంగ- తోదిగిణంగ త్తిరుతోంగ - దిగ్గడు దధికితకిటదధిగిణతోం - బాలగో

2. యజ్ఞాదికర్మఫలప్రద-కృష్ణ యదుకులజాతసుఖప్రద
యజ్ఞసంరక్షణదీక్షిత-కృష్ణ యతిజనముక్తిదసువ్రత

తాధ్వెయ్యధ్వెధ త్తథా - కిటతకతత్కిణ్ణంకిణ్ణం - తరికిటతరికిటధిమి ధింధింధిమికిట - తోంగిటకిటతోంగతోంగిణ - కిణకిణధరిధరి కుంతకతక- దిగ్గడుతకతకదిగ్గడుతక - గణపతిగురుశ్రీపతిషణ్ముఖ - జయజయజయ - ఝుంతరికిటతకతతోంగిటతోంగ - తకగిణదినహాతధిమితాతాధాం - తకదిగ్గడుతకదధిగిణతోం-దినహాతధిమితాతాధాం - తకధిగ్గడుతకదధిగిణతోం

చింతితజనచింతామణిగణ సంతతసుఖసంతానప్రద
మందరధరమంజుళమూక్తిక నందితజన నందాత్మజ వర
బృందావనబృందారకగణ వందితపద వసుదేవాత్మజ

జయజయజయ-ఝుంతరికిటతకతతోంగిటతోంగ-తొకగిణదినహా తధిమితాతాధాం - తకధిగ్గడుతకధధిగిణతోం - బాలగో

3. అన్నమయాదిషుపంచసు త్వా - మంతర మానందవిగ్రహం
ఉన్నతఫల మామనంతి తే జగ - దుదయలచూదిషు లక్షితం
తద్ధిత్వమేవాసితద్ధిత్వమేవాసి - తత్సర్వమేతత్త్వమేవాసినూనం

దుత్తుఙ్గముక్తామణిప్రస్ఫురద్దివ్య - మత్తేభవద్యోగిచిత్తేస్ఫురంతం
నృత్యంతమత్యంతమానందమీడే - హితంత్వామహంత్వామ
హంత్వామహం- తధితకుకుదకుకుతత్తకుకుధికుకు - తత్తత్తోంగుత
క్కిటకిటకుధరికిటతతోంగ - కిట్టకితకిటదధిగణతోం - బాలగో

4. సంతత మంత రవస్థితం - హృది సత్యవిజ్ఞానసుఖాకృతిం
అంతర్యామితయోదితం-యోగి చింతిత మాకలయామి తం

త్తధిస్తుడుధత్తాం-తత్తధిస్తుడుధత్తాం - కిడతకతత్తరికితత్తరికిదోగుడు
దోగుడుతకధోంధోం - కుందకిటకిటధరికికుంద త్తకుకుధరికి-ధే
కుధేకుకుధరికిధిక్కప్ర భేదమిహ- ధేకుధేకుజఘణజయశీల
నటనమిహ - సకలజగదాదిం సకలమునిగీతం

సకలనిగమాంతజనితాంతమతివిదితం
తంపరమయోగిగణచింతిత మఖండసుఖ
సంపద మపారమహిమాన మణిమాన మిహా
రంగత్తురంగమాతంగవరహంసగతి
మంజీరమంజురటనట మఖిలరంజనం

తధింతతధింతతకిటధిమిధిమిధిమితధీతకిట- ధిమితకిటధిమితకిటహం
తధీం - తాహత్తధీంతాహత్తధిన్నాం - తాహత్తధీం - ధిన్నాధి
న్నాహత్తతాంధిన్నాధిన్నధీం- తాతాధిన్నధీం-తద్ధిన్నతకధిన్న
తాహత్తధిన్నాం- కత్తరిడికత్తరిడికాహురేకాహురే - కంజరిడి
కంజరిడిదేహురేరాహురే

సంగీతసాహిత్యవిద్యావినోదపర గోవిందగోపాల
గోపీమనోహరే-మతిరస్తు రతి రస్తు మంగళం భవతు మమ

తద్ధింతతద్ధింతతకిటధిమిధిమిధిమిత - ధీతకిటధిమితకిటకిడ్డకతకిటదధి
గణధోం - బాలగో

5. తారకసమముక్తహారకం భక్త - కారుణ్యరసపూరధారకం
నారదమునిహృమకారకం - ధీర - నారాయణతీర్థతారకం
తాంతాహతధణతాంధణాంధణతాం - ధణ్ణాంధణ్ణతాం
తద్ధిమ్మితద్ధిమ్మితాణ్ణవాలోలం-రింఝిరింఝిరింఝణరాథాలోలం
కుందకిటకిటధరికిగోపికాజారం-నగధరంతోధిత్తనవతీతచోరం
తావ్వమహం కలయామి ధీర-మనామయంసకలకామదం భువి
సంతతమానన్దతాణ్ణవాలోలం- సద్గుణమణిగణభూషణజాలం
సుందరగోకులబాలగోపాలం - సత్యప్రతిజ్ఞసంతానగోపాలం
విఖ్యాతసతీక్ర్తివిజయగోపాలం-మందస్మితానన్దమదనగోపాలం
కందర్పకోటికల్యాణగోపాలం - భక్తజనబృందప్రసన్నగోపాలం
సిద్ధజనసిద్ధాంతసిద్ధగోపాలం - మత్వాన్యవతారాదిమహిమగోపా
తం తావ్వమహం తావ్వమహం [లం
తద్ధితకుకుధికుకుతత్తత్తకుకుధికుకుతత్త-తోంగుతక్కిటకిటకుధరికిటత
ధోంగ - కిట్టకిటతకిటదధిగణధోం - బాలగో

6. ధ్ధెధరికిటతాహంధిత్తా-జేజేఝుంతరిదిగిధిగిదిత్తా-దిత్తరిదిగిదిర్ర
డుదిగిదిగ్గుడుదిత్తా-తదిమితోదిమితోంగిటదిత్తాతత్తోంతత్తోం
గక్కిటతక్కిట - ధణధణతదిమిహిణ్ణం-ధళంగుతకతకదదిగిణ
స్వామినంవిచిత్రవనమాలినం-పతత్రిరాజగామినం [ధోం
పరిపాలితగోధనం-భుజగపతిశాయినం - సదానందదాయినం
సమస్తవేదసాధనం - సనాతనం-బాలగోపాలకం-భజామి
రేహురేహురేరింఖణరింఖణ-కాహుకాహు రేకంజరికంజరి-ఝు
కుఝుకురోఝుణతజ్జగగిణ - ఝేకుఝేకురేఝింకుకుఝింకుకు - రుంఝు
రుంఝురిహారిటకుమురింఖణ - తక్కిటకిటతకదిక్కిటకిటతక - తోం
గిటకిటతకనంగిటకిటతకతహతతహతదిమిత - ధణేకుదధిగిణతోం.

॥బాల॥

ప. సమస్త కల్యాణగుణములకు నాధారభూతుఁడవగు నోగోపాలబాలుఁడా ! నన్నుద్ధరింపుము.

అ. మేఘమువలె నల్ల నగుశరీరము గలవాఁడవును, కౌస్తుభముచేఁ బ్రకాశించువాఁడవు నగు నోకృష్ణా !

1. భక్తుల హృదయములనియెడు కమలమునకుఁ దుమ్మెదవై యందలి భక్తిరసమనియెడు మకరందము నాని సంతసించు నోనందనుమారా ! నీవు లక్ష్మీనారాయణుండవు. భక్తుల రక్షించుటకై దేవతలు నినుఁ బ్రార్థింప మన్మథునిమించు జగన్మోహనాకారముతో నిట్లు జన్మించి, చిఱునగవులతోఁ గూడిన ప్రసన్నముఖముచే గోపికలకు నానందమును గల్గించుచున్నావు.

2. యజ్ఞాదిపుణ్యకర్మములను రక్షించుటయందు దీక్షగల్గి వానికి ఫలంబులను నొసంగుచు, సేవించువారలకిహలోకమున సుఖమును బిదప ముక్తియు నొసంగుచు రుద్ర, విష్ణు, షణ్ముఖాది నానాదేవరూపములతోఁ బ్రకాశించుచుండు నోయదురత్నమా ! పవిత్రచరిత్రా ! నీకు నమస్కారము. (ఇచ్చట విష్ణురూపుఁడగు శ్రీకృష్ణునిఁ గూర్చి "నీవు విష్ణురూపుఁడవు" అని చెప్పఁబడియున్నది. దీనివలన "బ్రహ్మ విష్ణు రుద్రులకంటె నధికుఁ డగునపరిచ్ఛిన్నపురుషుఁడే యిచ్చట కృష్ణరూపుఁడుగా జెప్పఁబడెను." అనియు త్రిమూర్తులలోని విష్ణువు ఆపురుషుని లోనిభాగమే యగుటచేత "నీవే విష్ణువు" అని చెప్పఁబడెననియుఁ దెలిసికొనవలయును.) ఓ నందకుమారా! వాసుదేవా ! నీవు చింతామణియునుబోలె కోరినకోర్కులనెల్ల నొసంగుచు సకలసుఖముల నొడఁగూర్చుచు సాధుజనుల రక్షింపుచుందువు. దేవతలచేతఁగూడ వినుతింపఁబడు నోకూర్మావతారా ! నీకు నమస్కారము.

3. ఈ ప్రపంచము పుట్టుట, నశించుట అనువానివలన నూహింపవలయు ననియు (ఈసృష్ట్యాదులకు కారణముగా నూహింపవలయుననుట.) అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము ననుపైదుకోశములలోను, వ్యాపించి ఆనందస్వరూపుండై యున్నాఁడనియు (స్థూలశరీరము, అన్నమయకోశము, పంచప్రాణములను కర్మేంద్రియములనుగలసి ప్రాణమయ

ములు సంకల్పరూప మగుమనస్సుతోఁ జేరినప్పుడు మనోమయకోశము ; నిశ్చ యరూప మగుబుద్ధితోఁ జేరినప్పుడు విజ్ఞానమయకోశము; సుషుప్త్యవస్థలో ననుభవించునానందము ఆనందమయకోశ మనితెలిసికొనవలయును.) ఆపురుషుఁ డే మోక్షస్వరూపుఁడనియు, పూర్వ లెవ్వరినిగూర్చి చెప్పుచున్నారో, సత్పు రుషులు జాతిమత్యములవలె మిగుల నిర్మలమైయున్న తమహృదయములుండె వ్వని యెల్లపుడును భావింపుచున్నారో అట్టిపరమాత్ముఁడవు నీవే. ఈసర్వప్ర పంచమును నీవే. పరమానందస్వరూపుఁడ వగునిన్ను ధ్యానించెదను.

4. సర్వజనులకు నంతర్యామిస్వరూపుఁ డై యుండువాఁడవును, సచ్చిదా నందస్వరూపుఁడవును, యోగులచే నెల్లప్పుడును ధ్యానింపబడుచుండువాఁడవు ను, సర్వజనులచిత్తములఁ ప్రేరేపించువాఁడవును, ఆపరతత్త్వమే స్వరూపముగా గలవాఁడవును నగు నిను ధ్యానించెదను. సకలజగత్తులకును సృష్టిస్థితిసంహార కర్తవనియు, పరమానందస్వరూపుఁడ వనియు, అద్భుత మగుప్రభావముగల వాఁడవనియు, సుప్రసిద్ధుఁడ వయ్యును, మిక్కిలి సూక్ష్మరూపుడ వగుటచే నీస్వరూపము నెఱుంగుటకు వేదాంతవాక్యములు తప్ప నితరసహాయములులే వనియును జనులు చెప్పుచుందురు. ఇట్టివాఁడవయ్యును ఈమనుష్యలోకమున నందఱి నానందింపఁజేయుచు, గజ్జెలు గలుగలుమనుచుండ నేనుఁగువలెను, గుఱ్ఱ ములవలెను, మఱియు నసేకవిధములుగానడుచుచు నృత్యముఁ చేయుచున్నావు. ఓగోపనాయకా ! గోపాలా ! సంగీతసాహిత్యాదివినోదములయం దిచ్ఛ గల యోనారాయణా! నా (మా)చిత్తమెల్లప్పుడును నీయందే (నిన్ను ధ్యానించుట యందే) ప్రీతిగలది యై యేకాగ్రత నొందుఁగాత. నాకును (మాకును) సర్వ శుభములుఁ గలుఁగుగాత.

5. నక్తత్రహారమునలెనుండు ముక్తాహారము ధరించి, రత్నఖచితము లగు బహువిధభూషణములచే బ్రకాశించుచు నారదుఁడు, నారాయణతీర్థుఁడు మొదలగుభక్తులయెడఁ గరుణఁ జూపి వారినుద్ధరించు మనోహరములగు నృత్య ముల తోడను, వెన్నను దొంగలించుట మొదలగులీలలచేత గోపికలయొక్కయు ముఖ్యముగా రాధయొక్కయు మనస్సును హరింపజాలురూపవై భవముతోడను,

గోపాలబాలకుండవై చరించుచుండు నిను ధ్యానించెదను (ము). మత్స్యము, కూర్మము మొదలగుననేకరూపములు ధరించి, భక్తుల నుద్ధరించిన మందరధరా! యోగులందలును నిన్నే పరమపురుషునిగా సిద్ధాంతముఁ జేసి నీసంకల్పమున కెందును భంగము లేదని, శేషుఁడే పాన్పు గాఁ గలవాఁడవును, విచిత్రమగు తులసీమాలలచే నలంకరింపఁబడియుండువాఁడవును, పరమానందము నొసంగు వాఁడవును, వేదము లన్నియును ప్రవర్తించుటకు నాధారమైనవాఁడవును అగు గోపాలకృష్ణా! నిన్ను సేవించెదను (ము).

శ్లో. స్తుత్వా తం యజ్ఞపురుషం యజ్ఞపత్న్యస్తదాజ్ఞయా,
పునఃప్రవివిశుర్యజ్ఞశాలాం తద్గతమానసాః. 26

అట్లాబ్రాహ్మణస్త్రీలు యజ్ఞరూపుఁడగునాభగవంతుని నుతియించి యాయనయందుఁ జెందియున్నచిత్తంబుల మఱల్పలేక యున్నను, లోకగురువగు నమ్మహాత్మునియాజ్ఞచే మఱల నెల్లెట్లో యజ్ఞశాలఁ బ్రవేశించిరి.

శ్లో. యాజ్ఞికాస్తేఽపి తాఃపత్నీఃప్రశస్య నపునఃపునఃఁ,
అంగీచక్రుర్భగవతో మాహాత్మ్యం ద్గతకల్మషాః. 27

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరంగిణ్యాం -
శ్రీకృష్ణగోవత్సపాలనవర్ణనంనామ తృతీయతరఙ్గఃఁ.

అచ్చటియాజ్ఞికులును తమభార్యలను మిగులఁ బ్రశంసించుచు నాదరించిరి. భగవంతునియనుగ్రహముసంపాదించి దానివలన సమస్తపాపములను నశింపఁ జేసి జన్మల్లువారలఁ దిరస్కరించువారలుఁ గలరే.

ఇది తృతీయతరఙ్గము.

శ్రీ రస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

చతుర్థతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. గీయతే రామకృష్ణాభ్యాం కృతం గోపాలనం తతః,
నందాద్యాగమనం పూర్వం తత శ్చ బలకృష్ణయోః. 1
కాళీయమర్దనం నాగపత్నీస్తోత్రం తతః పరం,
ఖరాసురవధ శ్చాథ ప్రలంబస్య చ మర్దనం,
దావాగ్నిభక్షణం బాలస్తుతి రత్ర నిగద్యతే. 2

గోపాలన వర్ణన మనునీ నాల్గవతరంగమున శ్రీకృష్ణ, బలరాములు గోవుల పాలించిన క్రమము నిర్ణింపబడును. ఇందు నందాదులు నమ్మటయు, రామకృష్ణులు గోవులఁ బాలించుటయుఁ, శ్రీకృష్ణుఁడు కాళియుని మర్దించుటయు, నాగేంద్రుని భార్యలమ్మహాత్ము నుతించుటయు, ఖరప్రలంబాసురవధయు, దావాగ్నిని భక్షించుటయు, నపుడు బాలకులు నుతించుటయు ననువిషయములు క్రమము న వర్ణింపఁబడుచున్నవి.

అథ నంద స్యాగమనమ్.—

౧. సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

గోపైరనుగతో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహా న్విరాజతే.

గోకులమునకు ప్రభు వగునందుఁడు తనయనుచరులతోఁగూడి గోవులఁ బాలింపుచుండెను.

అథ బలభద్ర స్యాగమనమ్.—

౨. సౌరాష్ట్రిరాగము - ఆదితాళము.

హాలీ బలీ చ ముసలీ లలితాంగదకుండలీ
నీలాంబరీ శ్వేతరూపీ బలభద్రో విరాజతే.

తెల్లనినర్ణము గలిగి నల్లనివస్త్రమును ధరించుచు బహువిధము లగుభూషణములచే నలంకరించికొని, నాగలి నొకదానిని రోకలి నొకదానిని యాయుధములఁ గా గైకొని బలరాముఁడును ఆయనను పెంబడించుచుండెను.

అథ శ్రీకృష్ణాగమనమ్.—

3. నాదనామక్రియారాగము - ఆదితాళము.

శంఖీ సచక్రీ గదీ పద్మీ శార్ఙ్గీ కిరీటకుండలీ
శ్రీవత్సకౌస్తుభీ దివ్య పీతాంబరో విరాజతే.

శ్రీకృష్ణుఁడు కూడ శంఖము, చక్రము, గదస్సు మొదలగునాయుధముల ధరించి కిరీటమును, కుండలములఁను, కౌస్తుభరత్నంబును ధరించే నలంకృతుఁడై శ్రీవత్సమునుపుట్టుమచ్చనక్షస్థలమున రాజిలుచుండ మనోహరాకారుఁడై పీతాంబరధారి యై తనతండ్రిని పెంబడించుచుండెను.

౪. నాదనామక్రియారాగము - చాపుతాళము.

ప. పాహి పాహి జగన్మోహన కృష్ణ పరమానంద శ్రీకృష్ణ
1. దేవకీవసుదేవనందన కృష్ణ దివ్యసుందర శ్రీకృష్ణ
2. నందయశోదానందన కృష్ణ ఇందువదన శ్రీకృష్ణ
3. కుందరదనకుటిలాలక కృష్ణ మందస్మిత శ్రీకృష్ణ
4. కింకిణీరచితఘణంఘణ కృష్ణ క్రీడాలోల శ్రీకృష్ణ
5. కుంకుమపంకవిపంకిల కృష్ణ గూఢమహిమ శ్రీకృష్ణ
6. చంచలఝళఝళనూపుర కృష్ణ మంజుళవేష శ్రీకృష్ణ

7. తరళితకుండలమండిత కృష్ణ తాండవలోల శ్రీకృష్ణ
8. ధిక్కృతసురరిపుమండల కృష్ణ దీనపాలక శ్రీకృష్ణ
9. సాధు సాధు నటవేష శ్రీ కృష్ణ సత్యసంధ శ్రీకృష్ణ
10. పాలితనారాయణతీర్థ కృష్ణ పరమపావన శ్రీకృష్ణ

ప. జగన్మోహనాకారా!పరమానందస్వరూపా!కృష్ణా! నన్నురక్షింపుము.

1. దేవకీసుదేవులకుఁ బుత్రుఁడవును, మనోహరాకారుండవు నగునో కృష్ణా! నన్నుఁగావుము.

2. చంద్రునిఁబోలుముద్దుమొగముతో నందయశోదలకు నానందము గల్గించుకృష్ణా! నన్నుఁగావుము.

3. చిరునగవుతోను, మొల్లమొగ్గలనంటి పలువరుసలతోను, వక్రులగు ముంగురులతోను, రాజిల్లునోకృష్ణా! నన్నుఁగావుము.

4. చిరుగంటలు గలు గలుమను చుండ యెప్పుడును గ్రీడించుచుండునో బాలకృష్ణా! నన్నుఁగావుము.

5. కుంకుమపువ్వుతోఁగలసినగంధమునుఁబూసికొని నీసామర్థ్యము నేమి యు బయల్పడనీయక విహరించునోకృష్ణా! నన్నుఁగావుము.

6. మనోహర మగువేషముతో నందెలు గలు గలు మన సంచరించుచుండు నోకృష్ణా! నన్నుఁగావుము.

7.కుండలము లల్లలనాడ నృత్యముసేయుచుండునోకృష్ణా!నన్నుఁగావుము.

8. రాక్షసజనులను దుష్టులను మర్దించిదీనులగువారిం బరిపాలించుప్రతిమ గల యోకృష్ణా! నన్నుఁగావుము.

9. నీప్రతిమునకు భంగము గలిగించునది యేదియును లేదు. నీనృత్యము నామనస్సును నీవంకకుఁ ద్రిప్పినది. ఓకృష్ణా! నన్నుఁగావుము.

10. ఓపరమపావనా! నీవునారాయణతీర్థునిఁ గాచియున్నావు. అట్లే నన్నుఁగూడ రక్షింపుము.

బలరామకృష్ణులు గోవులం బాలించుట.

౫. అథ కదాచి దేతౌ నందకుమారౌ-నిర్మలనిరుపమరజతాంజన
శిఖరిశిఖరసముత్తుంగదివ్యమంగళసుందరాంగౌ - దుర్వినయ
దుర్వీర్యగర్వపర్వతవిషయవిపినసంచారిమహాసురమత్తమా
తంగమహోదారకేసరిణౌ - సంతతసమ్ముల్లసితకమలకుశేశయ
కుముదకల్హారాదికుసుమసౌరభ్యసౌభాగ్యభోగసమున్మిష
దానందానుభవదివ్యదర్శనైః హంసకారండవసారసచక్రవా
కాదివివిధవిహంగమై రనుదిన ముదితమహోత్సాహసాహ
ససమృద్ధసముచ్ఛలంఖిలకలరవావబోధితనిజానందావధీరిత
బ్రహ్మలోకాదిసుఖై ర్నిజతటసమాగతసురవిటపిబృందై శ్చ
సంతతపరిశోభమానాయాః కాళిందాస్తటభువి పర్యటం
తౌ-కరతలకలితవేణువిషాణవేత్రౌ - నిరవధికకృపావలోకన
హాసపరిహాసవిలాసై ర్నిజపరిజనానానందయంతౌ-సకలలోక
పాలకావిహ గోపాలౌ బభూవతుః. తేచ గోపబాలాః తదీ
యవిలాసాపన్నసుధారస మాకంఠ మాపీ యాత్యంతతృప్త
తయా సముద్గిరంత ఇవ భగవదనుగ్రహప్రతిబోధితసకల
కలాస్తదీయకల్యాణగుణగణా నిశ్శం గాయంతో వనభువి
సుఖం చేరుః. 3

ఆసమయమున నందనందనుడు ప్రసన్నుండయ్యెను. ఆనదియందు తెల్లదామరలు, యెఱ్ఱదామరలు, కలువలు మొదలగుజలపుష్పము లెప్పుడును వికసించియే యుండును. ఆపసుమసుగంధముల నాఘ్రాణించుచు నచ్చటితామర తూండ్లు మొదలగువానినిభక్షింపుచు, చక్రవాకములు, హంసలు మొదలగుజల పక్షులు తమయత్యానందమును తమయుత్సాహమును ప్రకటించునట్లియుంబోలె చెవులబండువుగ కలకలములు సేయుచుండును. బ్రహ్మలోకమునకంటె నిచ్చట సౌఖ్యము అధికమనుట లోకోత్తర మగువాని (జలపక్షుల) శరీరకాంతిచేతనే ప్రకటింపబడుచుండెను. ఇట్టిప్రభావము నెఱింగి కల్పవృక్షము మొదలగుదేవతా

వృక్షములుకూడ నానదీతీరము నాశ్రయించి యుండెను. కాఠిన్యము, బలము నన్యాయముగ నుపయోగించుట, గర్వము అను మూఁడుపర్వతములు గల్గిన విషయారణ్యమునందు (శబ్దము, స్పర్శాదులను విషయములే అరణ్యము) సంచరించురాక్షసు లసమదపుటేనుగులకు సింగంబులై (రాక్షసులను సంహరించిన వారలయజ్ఞానము తొలంగిపోవునని భావము.) వెండికొండయు నంజనశైలంబును బలె, మనోహరంబు లగుశ్వేత నీలవర్ణంబులతో నొప్పునారామకృష్ణులు గోవులను మేఁపునప్పుడు తమచెలికాండ్రతోఁ గూడి వారిని పరిహాసవాక్యములచే సవ్వించుచు, వేణుగానము సేయుచు నాయమునానదీతీరమునందే విహరింపుచుందురు. గోపబాలకులును నారామకృష్ణులలీల లనియెడుసమృతిమును ద్రావి దృప్తులై భగవంతునికరుణాకటాక్షమున నప్రయత్నముగనే సర్వవిద్యలయందును బ్రవీణులైయద్దేవునిగుణముల నిట్లనివినుతింతురు.

౫. మధ్యమావతీరాగము - ఆదితాళము.

ప. కలయత వనభువి కామగతిం - కలభగమన మఖిలాత్మరతిం

1. రజతశైలశిఖరోపమకాయం-రమణీయమిహరామనామధేయం
సజలజలదరుచిరం గతమాయం-సకలవల్లవీజనభాగధేయం

2. లలితతరమురళీనాదవినోదం - లావణ్యరసపూరసరిదాస్పదం
అళికులమిళితతుళసీబృందమోదం-ఆనందనటనసుందరపాదం

3. దివ్యత్రిభంగిలలితతరగాత్రం - దేవాదివిరచితనుతిపాత్రం
భవ్యకరకమలకమనీయనేత్రం-భాస్కరకోటిప్రభంజనమిత్రం

4. సకృదవలోకనకృతజగదండం-సరసకుండలశోభిమృదుగండం
ప్రకటితబ్రహ్మణశతకోటితుణ్డం-ప్రాకృతాసురతిమిరమార్తాణ్డం

5. రవితనయాతటసుఘటితఖేలం - రక్షితసకలగోకులబాలం
ననరసపరిపూర్ణగానవిలోలం - నారాయణతీర్థగీతనులీలం.

ప. జీవులకందఱకును విశ్రాంతిస్థానమైనట్టియు, మందగమనముతో నీయరణ్యమునస్వేచ్ఛముగసంచరించుచున్నట్టియు, నాశ్రీకృష్ణునిఁ జూడుఁడు.

2. బాలచాపలతయా త వానఘ - లీలయాల మిహా
కాళియవిష మాశు వినాశయ
కలయ గోకులకల్యాణ మథ భో

3. నందగోపమహిషీ త వేయ మ-నిందినీ జననీ
నంద మేన మానందయ తా మపి
నందనందన సుందర శ్రీకృష్ణ

4. కృష్ణత త్త్వవిదాగీత మతి - వృష్ణిజనము దే
విష్ణుభ క్తశినారాయణతీర్థ
విరచితం విపులానంద ముదితం

ప-అ. ఓకృష్ణా ! కాళీయుఁడు నిన్నుబంధించియున్నాఁడు. దానినివిడి పించుకొనుము. అపరిమితశుగు నీసామర్థ్యమును దలఁపుము.

1. ఓకృష్ణా! నీవు సమస్తప్రపంచమును సృజించినవాడవు. పాపములను పోగొట్టువాడవు. దుష్టులను సంహరించి భూభారమునుఁ దీర్చుటకై మనుష్య రూపమున నవతరించితివి.

2. బాల్యముచలన చపలస్వభావమును నభినయించుచున్నావు. ఈవిలాసము నికఁ జాలింపుము. కాళీయునివిషమును శీఘ్రముగ నశింపఁజేయుము. గోకుల మును రక్షింపుము.

3. ఇదిగో ! మనతల్లినండ్రులగు నందయశోదలు నీకై దుఃఖించుచు న్నారు. పుణ్యాత్ములగువారల ననుగ్రహింపుము. శీఘ్రమున వారికానందమును గల్గింపుము.

4. ఇట్లు యాదవులకు సంతసము గల్గుటకై కృష్ణనియథార్థస్వరూపము నెఱింగిన బలభద్రుఁడుచెప్పెను. భక్తులకు సంతసముగల్గుటకై విష్ణుభక్తుఁడగు నారాయణతీర్థుఁడు దీనిరచించెను.

శ్లో. రాహిణేయకృతం గీతం శ్రుత్వా స్ఫాట్య చ కాళియం,
పాతయిత్వా జలే నృత్య మకరో త్తస్యమూర్ధని. 8

ఇట్లు బలభద్రుఁడు చెప్పినదానిని విని శ్రీకృష్ణుఁడు తత్క్షణమే కాళీయుని విపులించి నీటిలోవైచి వానిశిరముపై నృత్యముఁజేసెను.

అథ నాగపత్నీనా మాగమనమ్.—

౭. నాదనామక్రియారాగము-ఆదితాళము.

ఆయాతి నాగదారకదంబం ప్రతి
మాయాకలితలోకకదంబం
నందాదియోగిబృందచింత్యపాదం పరమా
నందైకకంద మాశ్రితవేదం
ఫణిఫణాసమర్పితపాదారవిందం నిత్య
మణిమాదిభూతిద మఖండితానందం
కమనీయకాళమేఘాభిరామం గోప
కామినీబృందకలితకామం
నానావిచిత్రలీలావినోదం శ్రీ
నారాయణతీర్థాభయవరదం

తనమాయావిలాసముచే ప్రపంచమును నిర్మించునట్టియు, సనకసనందనాదులచే సేవింపబడుచున్నట్టియు, వేదములచే నుపదేశింపఁబడు దివ్యస్వరూపము గలిఁగినట్టియు, అణిమమొదలగు నష్టైశ్వర్యముల నొసంగునట్టియూ, పరమానందస్వరూపుఁడైనట్టియు, శ్రీమన్నారాయణుఁడు నీలమేఘశ్యామలమగు దివ్యసుందరవిగ్రహముతో జన్మించి బహువిధములగు విలాసములసల్పుచు నారాయణతీర్థునిఁబ్రోచుచు గోపికలచిత్తముల నాకర్షించుచునుండి దుష్టనిగ్రహార్థమై తమభర్తయగు కాళీయుని పడగలపై పాదములనిడి నృత్యముసేయుచుండుటఁ జూచి యానాగేంద్రునిభార్యలు దీనులైయద్దేవునికడకు వచ్చిరి.

శ్లో. ఫణేషు తస్య నృత్యంతం క్షీణశక్తే ర్మహా ర్మహుఃr,
భర్తృభిక్షాం ప్రార్థయంత్యో నాగపత్న్యో జగుర్హరిమ్. 9

ఆకాళియుఁడు శక్తిలేనివాఁడై పడియున్నను, మరలమరలం నాతనిశిర
ములపై కృష్ణుఁడు నృత్యముసేయుచునే యుండెను. దానింజూచి యాగా
పత్నులు పతిభిక్షఁబెట్టుమని ప్రార్థింపుచు యామహాత్ముని వినుతించిరి,

ఠా. ముఖారిరాగము - ఆదితాళము.

ప. దేవ కురు శిక్షాం దేహి పతిభిక్షాం

అ. దీనపరిపాలనాయ స్వీకురు దీక్షాం

1. ఆగమైకశరణ మశేషలోకకారణం
ఆహు రాగమేన తత్త్వా మానంద మఖండితం

2. యోగిమతిభూషణా ఘౌఘపరిశోషణ
భోగిశయన భువన భూ పాహి పతితం

3. జాతికులశరణ మ శేషజంతుతరణం
జాతం భవతాకృత మిత్యాగమవిదితం

4. సర్వజంతుసమతా సాధు తవ విదితా
సర్వబుద్ధిషు ప్రహితా సా చ వేదవిదితా

5. అజ్ఞాతవస్తు కి మస్తి విజ్ఞానస్య తే
ఆజ్ఞాపయ యదుచిత మన్మాకం జగత్ప్రభో

6. నాగపత్నీగీత మిదం నారాయణచరితం
యోగివరనాథాయణ తీర్థయతిఫణితం

ప. ఓమహాత్ముఁడా! దుష్టులను శిక్షించుటయుచితమే, అయినను మా
యందుఁగరుణించి మాకుఁ బతిభిక్షనిమ్ము.

అ. దీనులను మమ్మురక్షించుటయందు దీక్షనుగైకొనుము.

1. నీవు వేదమేనివాసముగా గలవాఁడవనియు, సృష్టికర్తవనియు, పర
మానందస్వరూపుఁడవనియు వేదవేత్తలు చెప్పుదురు.

2. నీవు పాపములనుబోఁగొట్టువాఁడవు. యోగులందఱును తమమనసులు నిర్మలములగుటకై త్రిభువనాలంకృతుండవగు నిను ధ్యానించుచుందురు. ఓశేష శయనా! పాపాత్ముఁడగుమాభర్తను పవిత్రునిఁజేసి రక్షింపుము.

3. నీవు సకలజాతులకు రక్షకుఁడవనియు, కారణభూతుఁడవనియు, సర్వ జంతువులను ఉద్ధరించువాఁడవనియు వేదములు చెప్పుచున్నవి.

4. నీవు సర్వజంతువులయందును సమానుఁడవని ప్రతివారికిని తెలి యును. వేదముకూడ నట్లే చెప్పుచున్నది.

5. ఓసర్వజ్ఞా! నీవు జ్ఞానస్వరూపుఁడవు. నీకు తెలియని దేదికలదు? కావున నో జగన్నాయకా! మేమిఁకపై నాచరింపవలసిన దేదియో యాజ్ఞాపింపుము.

6. ఈగీతము నాగపత్నులు కృష్ణునిస్తోత్రముచేసిన విధమును దెల్పును. ఇది నారాయణతీర్థుఁడనుయోగిచే రచియింపఁబడినది.

శ్లో. ఏవం స్తుతే జగన్నాథే నాగపత్నీభి రాదరాత్,
నమ స్తే దేవదే వేతి ఫణీ ప్రాహా శనై ర్హ్యనైః. 10

ఇట్లు తనభార్యలు శ్రీకృష్ణునిస్తుతించుట విని యాకాళీయుఁడును "ఓ దేవ దేవా! నీకు నమస్కారము" అని మెల్లఁగఁ బల్కెను.

శ్రీకృష్ణుఁడు కాళీయుని రక్షించుట.

శ్లో. శ్రీకృష్ణ స్తం పరిత్యజ్య సాగరం గచ్ఛ నిర్భయః,
మత్పాదచిహ్నితఫణై ర్నిత్యక్తో గోకులం యయౌ. 11

అంత నాశ్రీకృష్ణుఁడు కాళీయునిపలి "నీవిఁకసముద్రమునందున్న రమ ణకద్వీపమునకుఁ బొమ్ము. నాపాదచిహ్నములు నీశిరమునందున్నవి. నీకిఁకభయ ములేదు." అని ఆజ్ఞాపించి తానును గోకులమునకుఁ బోయెను. (ఈకాళీయుఁడు మొదట రమణకద్వీపమునందెయుండియు, గరుడునకు నొకఅపరాధముచేసి నందున నాతనికి భయపడి యీమడుగునకుఁ జేరెను. ఒకమునిశాపమువలన నిచటికి గరుడుఁడురాఁడు. ఆనునది యిచ్చట పూర్వకథ.)

శ్రీరామకృష్ణులు ఖరాదిరాక్షసులం జంపుట.

శ్లో. పరంగోపబాలై ర్మహాత్తాళబృందం
క్రమేణ ప్రవిష్టౌ ఖలాఽ సంహరంతౌ,
ముదా రామకృష్ణౌ సఖేలం చరంతౌ
ఫలై స్తోషయామాసతు ర్గోపబాలాఽ. 12

మఱియొకప్పుడు లెక్కకు మిక్కిలియగు తాటిచెట్లతోనిండిన యొకవన మును సహచరులతోఁగూడ బ్రవేశించి యచ్చటిపుండ్లంగోసి బాలురకిచ్చుచు నారామకృష్ణులు యథేష్టముగ సంచరించుచుండిరి. అప్పుడు వాగివిహారమునకు విఘ్నముగా రాక్షసు లనేకులువచ్చిన వారల నందఱను దునుమాడిరి.

శ్లో. ఖరాసురవధం కృత్వా ఖగాధిపతివాహనః,
నిరాయాసః పరానందో రమతే నందనందనః. 13

వారిలో ఖరరూపమును ధరించియున్నధేనుకాసురుఁడు ముఖ్యుఁడు. గరుడవాహనుం డగు నాశ్రీకృష్ణుఁడు వాని ననాయాసమునఁ జంపెను.

గ. తమేన మసురకులకదళీవనోన్మూలనకేళికలాకుశలకలభమూ
ర్తిధరం నందకుమారం సర్వే చ గోపబాలాః సంపూర్ణమనో
రథా ఇత్థం ప్రార్థయామాసుః. 14

ఇట్లు రాక్షసులనియెడునరటిచెట్లను మదగజంబై యావనంబున విహరించుచున్న కృష్ణునిఁ జూచి గోపబాలకులిట్లని ప్రార్థించిరి.

ఁ. కాంభోజీరాగము - త్రిపుటతాళము

ప. రామ సఖే కృష్ణ సఖే రమణీయ గోకులమథయామో.

1. కమలబంధురిహకమలమనుపతతి కమలినీ మలి నేవ విభాతి
కుముదబంధురపికుముదమనుసరతికుముదినీచ పరంపరిహసతి.

2. శశధరం శనకై రనుపశ్యతి శర్వరీ వనితా నిజకాంతం
వశముపైతివనితారుషబృందం వామమన్యథదాశస్యమందం.

3. అళికులం కమలోదరమిళితం అలఘుగీతరసామృతభరితం
కలయ గోధన మిహ సముదితం లలిత వేణురవేణ త్వరితం.

4. రక్తచందనలేపనలోలా రాగిణీ పశ్చిమాభాతి బాలా
ముక్తలజ్జేవ ముహు రతిచపలా ముంచతి వీటికారస మబలా.
5. చక్రవాకయుగళంచ విగళితం చారునీరనిరంతరమిళితం[తం.
వక్రకంఠవిగళితరవలలితం వనజబృందమధునైవముకుళి
6. వారుణీసేవనా దబ్జమిత్రం వారుణో నీతవాన్నిజగాత్రం
తారకామలనిజదంతకాంత్యా తామసీ హస తీతి విచిత్రం.
7. శృణ్వితా గోపబాలకగీతం శ్రీధరేణ గోకులమాయాతం
తృణచరానుసరేణ సముదితం ధీరనారాయణతీర్థసుఫణితం.

ప. ఓమిత్రుడగు బలరామా! శ్రీకృష్ణా! మనము గోకులమునకుఁ బోవుదము.

1. సూర్యుఁడుపశ్చిమసముద్రజలముంబ్రవేశించుచున్నాఁడు. కమలము ముకుళించుకొనుచుండుటచే తేఁటిహాసమగుచున్నది. చంద్రుఁడును కలువల వికసింపఁజేయుచున్నాఁడు.

2. రాత్రియనుకాంత తనప్రియుఁడగు చంద్రునిరాకను నిరీక్షించుచున్నది. స్త్రీ లనుమత్స్యములు మన్మథుండనుజాలరిచేఁ బట్టుబడుచున్నవి.

3. తుమ్మెదలన్నియు కమలములగర్భములందుఁజేరి యచటనుండి వెడలిపోవం దలంచుచు జుమ్మని రొదఁజేయుచున్నవి. నీవేణుగానమును విని గోవుల న్నియు నూరికిఁ బోవఁ ద్వరపడుచు గుమిఁగూడుచున్నవిచూడుము.

4. రక్తచందనము నొడలెల్లఁ బూసికొని తనపోటునున్న తాంబూల రసము నములుచు, సిగ్గువిడచి సంచరించుచుండునురాగవతియగు కామిని పశ్చిమదిఙ్మరాగవతియై (ఎఱుపుగలదియై) రాజిలుచున్నది.

5. ప్రాతర్గకాలమునుండియు ఒకదానికొకటి విడువకయున్న చక్రవాక పక్షుల జంట వియోగమును జెందినది. ఇంతవఱకు ధ్వనిచేయుచుండిన తుమ్మెదలన్నియు వెడలిపోవుటచే నిశ్శబ్దమై తమయుగ్రములు కొంచెము వక్రములగు చుండ కమలములన్నియు నిప్పుడే ముకుళించినవి.

6. సూర్యుఁడు వారుణిని (పశ్చిమదిక్కు-ను మద్యమును అని రెండర్థములు). సేవించుటవలన తనశరీరమును మఱింత యొత్తినిదానినిఁగాఁ జేసెను. అయినను తామసియగు(తమోగుణముగల)యీరాత్రి నక్షత్రములనియెడు దంతముల కాంతిచే నాయననుజూచి నవ్వుచున్నది. ఇదియెంత ఆశ్చర్యమోజూచితివా! (ఎఱుపు రజోగుణమువలనఁ బుట్టునది. నలుపు తమోగుణమువలనఁ బుట్టునది. కావున తమోగుణమయమగు రాత్రి తనకంటె నుత్తమమగు రజోగుణముగల సూర్యునిఁజూచి నగుట యాశ్చర్యకరమని భావము.)

7. ఇట్లు గోపాలకులుచేసిన ప్రార్థనను విని శ్రీకృష్ణుఁడు గోవులతోఁ గూడ పల్లియకు వచ్చెను. ఇది నారాయణతీర్థునిచే చెప్పఁబడినది.

శ్లో. ఉషిత్వా గోకులే రాత్రౌ బలేన సహితఃసుఖీ,
ఉష స్యుత్థాయ గోవింద శ్చోదయామాస గా వనమ్. 15

ఇట్లు పల్లియనుఁ బ్రవేశించి యచ్చట నారాత్రియంతయు బలభద్ర సహితుఁడై సుఖముగ గడపి ప్రాతఃకాలమునఁనే ఆశ్రీహరి గోవుల వనమునకుఁ దోలెను.

భాణ్డీరకవనవర్ణనము.

శ్లో. అద్య భాండీరకం నామ వనం యామో వయం ముదా,
ఇ త్యాహ భగవా న్బాలాన్ బలం చ బలినాం వరమ్. 16

ఆప్పుడు తనసహచరులగు గోపబాలకులతోను, బలరామునితోను, ఆ శ్రీకృష్ణుఁ డిట్లనియె. ఇప్పుడు మనము భాండీరకమను నరణ్యమునకుఁ బోవుదము.

౧౦. సావేరీరాగము - ఆదితాళము.

ప. రామ రామ విచరామో వయం-రమ్యభాండీరకవన మధునా
అ. రామ రవికిరణదూరం - రమణీయసరోవరబహుళం
1. చంద్రకాంతోపలమణివాలుక - చారుతరఝరీసుందరసలిలం
చన్దనచంపకతరుమన్దార-ఛాయాతిమిరసూర్యమణిజాలం[గాఁ
2. ఉన్నతతరుషసమున్నతబలవ - త్పన్నగరిపుముఖనిహ్నుతవిహ

ఉన్మత్తాఇవసన్నద్ధాయుధి-మన్యన్తేముహురిహఖలుయోద్ధుం.

3. నందనం వన మేత దుపమితం-నానారసఫలైరపిమధుసుధయా
మందమారుతస్పన్దనవిగళిత- మందారాదిశ్రీచందనకుసుమైఃః.

4. ముక్తాఫలసమముద్రితవల్లీ - సక్తమధువ్రతళంసితవిభవం
త్యక్తాళంసద్విపవనమేతత్ - చేతస్సృహయతిదివ్యవధూనాం.

5. స్వర్గారోహణసోపానప జ్క్తిరివ- సురలోకావధిసుందరవిటపం
నిర్గళితోపమ మతిరమణీయం - నిహ్నుతసకలసంతాపవిభూతి.

6. బంధుప్రియఇవబంధూనయమిహ-సంధత్తేఖలునాదరమస్మాన్
మందస్మేరసుధామధుసేచన- మంగళపూర్వ మహోవనదేశః.

7. నారాయణఫణితం రమణీయం - ధీరోదాత్తగిరా బలభద్రం
ఘోరాఘూఘునివారణ మేత-న్నారాయణతీర్థార్యసుఘటితం.

ప. ఓ బలభద్రా! మనము రమ్యమగు నీభాండీరకవనమునందు సంచరింతము.

అ. ఈయరణ్యమునందు సూర్యకిరణములు గూడ ప్రసరించుటలేదు, మనోహరములగు తటాకము లనేకము లిందున్నవి.

1. ఈయరణ్యమునందలి ప్రవాహములలోని యిసుక మణిమయమైనది. అందలి శిలలు చంద్రకాంతములు. మఱియు నిచటనుండు చందనము, సంపెగ, మందారము, మొదలగువృక్షములనీడలు చీకట్లుగాను, అచ్చటచ్చటనుండు రత్నములు సూర్యబింబములుగాను ప్రకాశించుచున్నవి.

2. ఇచటి మహోన్నతతరువులపై నివసించుచు వానిజొంపములయందు లీనములై యున్నపక్షులుదిగ్భ్రమఁ జెంది సర్వకాలములయందును దినితోనైనను పోరాడవలయునని తలంచుచుండును.

3. నానారుచులుగలపండ్లనుండి యమృతమును బోలురసము స్రవించుటచేతను, మెల్లనిగాలిచే చందనమందారాదివృక్షములనుండి సుగంధవంతములగు పుష్పములు సర్వకాలములందును వ్రాలుచుండుటచేతను, దేవేంద్రునివన

మను నందనమును దీనితోఁ బోల్పవచ్చును. (చందనము, మందారము అను వృక్షములు కల్పవృక్షము లైదింటిలోఁ గూడగలవు.)

4. ఈవనమునందు తుమ్మెదలు తెల్లనిపుష్పములలోనుండి తెలుపై మృత్యములో యననొప్పుచు దీనియైశ్వర్యమును సూచించుచున్నట్లున్నది. మఱియు దేవస్త్రీలుగూడ స్వర్గమునందలి యీవనమునందే హరింపఁగోరుచున్నారు.

5. స్వర్గలోకమునకుఁ బోవుటకై కట్టఁబడినసోపానములవరుసయో యనఁ క్రిందినుండియు కొమ్మలుగల మహావృక్షములుఁ గలదియు, సమస్తసంతాపముల హరించునదియు, మిగుల మనోహరమైనదియు నగునీభాండీరవనమునకు సాటిలేదు.

6. బంధువులయందు దాదరముగలపురుషునివలె నీవనము మనయెడ మిక్కిలియాదరమును జూపుచున్నది. కొంచెము వికసించినపుష్పములనుండి వెడలు మకరందములతోడను, ఫలరసములతోడను భూమిపైకలయంపిఁ జల్లుచున్నది.

7. ఇది గంభీరవాక్యములతో బలభద్రునిఁగూర్చి శ్రీకృష్ణుఁడు చెప్పినది. నారాయణతీర్థునిచే గీతరూపమున వ్రాయఁబడినది. దీనిని వినిన సకల పాపములును తొలంగును.

శ్లో. గాయఁ గాయఁ వనభువి శనై ర్గోపబాలై స్సమేతో
దేయం దేయం కరతల మితి ప్రీతిత స్తాడయం స్తత్,
పాయం పాయం సరసవచనామ్లోదపీయూషధారాం
సోయం మాయా విహరతి ముహు ర్నాదయ న్వేణు మీశః.

అంత మాయావియగు నప్పరమేశ్వరుఁడు గోపబాలకులతో విహరించుచు నొకొక్కచోమనోహరముగ వేణుగానము సేయుచుండెను. మఱియొకచో "నీయరచేతినిఁ జూపుము" అని బాలకుల నడుగుచు అది చూపినతోడనే తన చేతనున్న బెత్తముతోఁ గొట్టుచుఁ జమత్కారము సేయుచుండెను. వేఱొకచో మనోహరమగు తనవచనామృతముచే వారిబాలురకు నానందమును గల్గించుచుండెను.

ప్రలంబాఘబకాది వధ.

శ్లో. క్రీడా మారబ్ధవాఁ కృష్ణో జయశీలాఁ పరాజితాఃఁ,
స్కంధేవహంతి యస్యాంతాం బాలకైస్సహ సంభ్రమాత్.

అంతట నొకచో శ్రీకృష్ణుఁడు బాలురతోఁగూడి యొకయాట నారంభించెను. దానిలో నున్నబాలకులందఱు రెండుతెగలుగా నేర్పడుటయు, ఒకొక్కజతగాఁ బోరాడుటయు, అందోడినవాఁడు గెలిచినవానిని తనభుజముపై నెక్కించుకొని కొంతదూరము మోసికొనిపోవుటయు ననునియమము లేర్పఱుపఁబడెను.

శ్లో. ప్రలంబో నామ గోపాలవేషధారీ మహాసురఃఁ,
పరాజితో రోహిణేయం స్కంధే నోఢ్వా పలాయితఃఁ. 19

అప్పుడు ప్రలంబుఁడను నొక్కరాక్షసుఁడు గోపాలరూపమును దాల్చి గోపకులలోఁజేరి పైవర్ణించి యాటలో బలరామున కెదురై పోరాడి యోడిపోయి యాయన తనభుజములపై నెక్కఁగానె యతివేగముతో నెత్తికొని పోయెను.

శ్లో. సంకేతస్థాన ముల్లంఘ్య పలాయనపరో బలఃఁ,
మాం నయ త్యేష కిం కార్యం వద కృష్ణే త్యభాషత. 20

ఇట్లు హద్దు నతిక్రమించి తన్ను మోసికొని యాతఁడు పరుగెత్తుచుండుటచే బలభద్రుఁడు సంశయించి "ఓకృష్ణా! వీఁడు నన్నిట్లూరక యెత్తికొని పోవుచున్నాఁడు. నే నిపుడేమి సేయవలయును చెప్పుము" అని యడిగెను.

శ్లో. వీర్య మావేదయ కృష్ణో బలభద్రస్య ధీమతఃఁ,
ఇద మాహ మహావీర్య మార్యం బలసమున్నతం. 21

ఇట్లు తన్ను ప్రశ్నింపగానే శ్రీకృష్ణుఁడును బలభద్రునకుగల సహజ సామర్థ్యమును మరల జ్ఞప్తికిఁదెచ్చి "బుద్ధిమంతుఁడవుసు మిశుల బలముగలవాఁడవు నగు నోబలభద్రా! గర్వముచే నధికమైయున్న (ఒడలెఱుంగని) వాని శిక్షింపక నుపేక్షింపరాదు" అని మతియు నిట్లనియెను.

౧౧. కాపీరాగము - అటతాళము.

ప. తావకం పరభావ మనుస్మర - తారకం స్మరతాం
అ. సేవకసంకల్పసిద్ధతనో పర - దైవత నరభావభావన యాలం

1. స్మర తవాతులబల మతివీర్యంసాహా-
సంచబలభద్రగాంభీర్యం
నరవపుర్ధర మసుర మిమం జహి-
నగవరాధికధైర్య దుర్వీర్యం

2. ఖేలనే సమయో నాయ మిహ బల -
నీలాంబర తవ భో
తాలని కేతన తాడయకుటిలంతవ-
ఖేలనమిత్రమమరశత్రుభృత్యం

3. అఘటితంఘటయతితవమాయా-
అఖిలలోకజననీ
విఘటితభవబంధమూలమోహానిబద్ధ-
విపులబోధానందరసఘనజయభో

4. లోకబంధుఘణిత మేత దాశ్రిత -
శోకమూలహరణం
భక్తసంసిద్ధిసాధక శ్రీహరి -
భక్తనారాయణతీర్థాభరణం

ప. ధ్యానించువారల నుద్ధరింపఁగల నీపరతత్త్వస్వరూపమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము.

అ. భక్తులకోరికలను నిట్లవతరించిన పరదైవతంబవు. "నేను సామాన్య మనుష్యుఁడను" అని తలంపవలదు.

1. హిమవత్పర్వతమువలె మిగుల ధైర్యవంతుఁడవగునోబలభద్రా! నీ పరాక్రమము, నీగంభీరస్వభావము, నీయద్భుతమగు సాహసము జ్ఞప్తికిఁ

చెచ్చుకొనుము. వాఁడు దుష్టుఁడగు రాక్షసుఁడు. మనుష్యరూపమును దాల్చి మనలమోసపుచ్చవచ్చినాఁడు. వాని సంహరింపుము.

2. ఆ ఆటలో నీవంతు ఇప్పుడే తీరిపోయినదిగదా. మరల వచ్చినంత లో నారాక్షసుని సంహరించిరమ్ము. ఓతాళధ్వజా! బలరామా! నీతో నాడు కొనుటవలననే యీతఁడు మనమిత్రుఁడని తలంపనుము.

3. ఓజ్ఞానానందస్వరూపుఁడా! నీమాయ సకలలోకమును సృజించు నది గావున యెట్టి యద్భుతకార్యమునైనను ఆచరింపఁగలదు. నీవు సంసార బంధము లేనివాఁడవయ్యును ఇప్పుడు అజ్ఞానముగలవానివలె నటింపుచున్నావు. నీకు నమస్కారము.

4. ఇది సకలభక్తులకును మోక్షము నొసంగుటకై, సమస్తదుఃఖము లను నివారించుటకై, నారాయణతీర్థునిచే వర్ణింపఁబడిన శ్రీకృష్ణవాక్యము.

శ్లో. జఘాన బలభద్రస్థం శ్రీకృష్ణేన ప్రచోదితః,
ప్రలంబం ముష్టినా మూర్ధ్ని ప్రలంభోఽపి పపాత చ. 22

ఇట్లు శ్రీకృష్ణుఁడు ప్రేరేపింపఁగానే బలరాముఁడా ప్రలంబాసురుని తలపైఁ బిడికిటితోఁ బొడచెను. వాఁడును ఆప్రేటున మృతినొంది నేలపైఁ గూలెను.

శ్లో. అఘాసురబకాసురప్రముఖకంసదూతాసురాః
హతస్తు హరిణా గుణవ్యతికరప్రసూతాః ఖలాః,
వనే విచరతా ఘనే వకుళమంజరీపుంజకే
స్రవన్మధుఝరీచరద్భ్రమరకామవిద్యాగురౌ. 23

ఇట్లు శ్రీకృష్ణుఁడు మకరందప్రవాహములలో దిరుగుతుమ్మెదలకు కామవిద్యం గరపుచు, పొగడలు మొదలగు నానావిధవృక్షములతోడను, సుగంధవంతములగు పూలగుత్తులతోడను రాజిల్లుబృందావనమున సంచరింపుచు బాలుఁడైయుండియే కంసునిదూతలగు నఘాసురుఁడు, బకాసురుఁడు మొద

లను దుష్టులనెల్ల సంహరించెను. వారు శ్రేష్ఠములగు కులములందు బుట్టియు సద్గుణముల విడుచుటచే నిట్లైరి.

దావానలభక్షణము.

శ్లో. దృష్ట్వా దావానలం బాలాః కృష్ణ కృష్ణేతి చుక్రుశుః,
గృహీ త్వాంజలినా కృష్ణో దావానల మభక్షయత్. 24

అంత నొకప్పుడు కార్చిచ్చు వనమున గ్రమ్ముకొనఁగా దానిఁజూచి బాలకులు "ఓకృష్ణా ! మమ్ముఁ గావుము" అని యాక్రోశించిరి. తక్షణమే యాకృష్ణుఁడును ఆదావాహనలమును చేతిలోనికిఁ దీసికొని మ్రింగెను.

శ్లో. జీర్ణో దావానలో యస్య జాఠరేణ మహాత్మనః,
బాలా స్త మస్తువ న్కృష్ణం వేదాంతై ర్యస్తులక్ష్యతే. 25

ఆదావాగ్నియు నాకృష్ణునియుదరమున జీర్ణమయ్యెను. జఠరాగ్ని తిన యట్టి మఱియొకయగ్నిని జీర్ణముచేసెననుట యెంతవిచిత్రము. వేదాంతవాక్యములచే నపరిమితప్రభావము కలవాఁడని కీర్తింపఁబడు పరబ్రహ్మమున కశక్యమేమున్నది? అప్పుడా బాలకులందఱు నాపరమేశ్వరు నిట్లని వినుతించిరి.

శ్లో. శ్రీగోపాలక మేకమేవ పరమం దైవం సదా మానయే
శ్రీవత్సాంకితవక్షసం శ్రితజనాధారం సమారాధయే,
ఆమ్నాయాంతసరోజహంస మఖిలానందాత్మకం శాశ్వతం
కుక్షిస్థాఖిలలోకరక్షక మముం గీర్వాణగేయం ప్రభుమ్.26

ఈగోపాలకృష్ణుఁ డొక్కఁడే పరమదైవంబని సన్మానించెదను (ము). ఆశ్రితులగువారలకు నాధారభూతుఁడై, శ్రీవత్సమునియెడు చిహ్నముతో నొప్పు నీశ్రీకృష్ణునిఁ బూజించెదను (ము). వేదాంతములనియెడి కమలములకు హంసవంటివాఁడవును, పరమానందస్వరూపుఁడును, నిత్యుఁడునగు నీదేవదేవుఁడే తనగర్భమునందు సకలలోకములను నిలిపికొని పరిపాలింపుచున్నాఁడని దేవతలచేఁగూడఁ గొనియాడఁబడుచున్నాఁడు.

౧౨. కాంభోజీరాగము - ఆదితాళము.

ప. శ్రీగోపాలక మేక మేవ దైవతంహృదయే
అ. ఆగమారవిందబృందహంస మాకలయే

1. సర్వలోకైకశరణ్యచరణారవిందం
దుర్వినీతమదభంగదోర్దండబృందం
నిర్వికారనిరంతరనిర్మలానందం
గీర్వాణగంధర్వకోటిగీతగోవిందం

2. నిజజనస్వర్గాపవర్గనిత్యదాతారం
అజ మవ్యయ మాదిదేవ మనుపమాచారం
విజయసారథి మశేషవిదుషా మాధారం
భుజబలనిర్జితవైరిభూపాలశూరం

3. లక్ష్మీతసర్వభువనలక్షణ మేకం
పక్షిరాజవాహనం విపక్షశిక్షకం
కుక్షిగతజగదండకోటిధారకం
అక్షీణగోకులనివాసలక్ష్మీనాయకం

4. నారదాదిమునిగేయనామధేయకం
నామరూపనిర్వాహక మామ్నాయమానకం
వారిజాసనాదివినుతహరితశోకం
నారాయణానందతీర్థానందదాయకం

ప-అ. వేదాంతవేద్యుడగు నీ గోపాలకృష్ణు నే పరమదైవముగా మనసున భావించెదను.

1. సకలలోకములకును యీమహత్తుని పాదపద్మములే శరణములనియు, అపరిచ్ఛిన్నమగు పరమానందమే స్వరూపముగాఁ గలిగిన యీపరమేశ్వరుఁడే దుష్టులసంహరించి, శిష్టులఁ బ్రోచుననియు దేవతలును, గంధర్వులును గానములు నేయుచుందురు.

2. జన్మనాశములులేక ననాదియై బహువిధములగు విచిత్రములుఁజేయు చునుండు నీపార్థసారథియే తనభుజబలముచే లోకములకు శత్రువులగు దుష్టరా జులసంహరించి, తనవారలకు స్వర్గమోక్షములు నీగలఁడు. భక్తులకెల్లరకు నిమ్ముహా త్తుఁడే కదా యాధారము.

3. గరుడవాహనుండగు నీనారాయణుండే దుష్టులశిక్షించి (శ్రీకృష్ణు నకు శత్రువులు అధర్మపరు లగుచుట్టులే గావున నిట్లు చెప్పఁబడెను.) లోక ములఁ బ్రోచువాఁడు. ఈయఁ తనగర్భమునందే సర్వలోకముల నుంచుకొనియు న్నవాఁడైనను, గోకులమున సామాన్యబాలరూపముతో నివసించుచున్నాఁడు.

4. నారదాదులగు యోగులును, బ్రహ్మాదిదేవతలును, వేదములును, "యీదేవదేవునినామమును స్మరించుటయే సకలసుఖముల నొసంగును. ఈమహా త్మునిచేతనే ప్రపంచమునంతటి నామరూపములు నిర్వహింపఁబడుచున్నవి." అని చెప్పుచున్నవి. ఈభగవంతుఁడే నారాయణతీర్థునికి నానందము నొసం గుచున్నాఁడు.

శ్లో. ఇత్థం గోపాలకైర్గీతో భగవాన్ భక్తకామదః,
గోభిర్గోపాలకైః కృష్ణో గోకులం పున రాగతః. 27

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపాలనవర్ణనంనామ - చతుర్థతరఙ్గః.

ఇట్లు భక్తుల యభీష్టములనొసంగు నాహరిగోపబాలకులు తన్నుస్తుతించు చుండ గోవులతోఁగూడి మరల గోపులమునకువచ్చెను.

ఇది నాల్గనతరంగము.

శ్రీ రస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

పఞ్చమతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. గోపీవస్త్రాపహారాఖ్యం చరిత్ర మభినీయతే,
గోవర్ధనాద్రేరుద్ధార శ్చరితం హరిణా కృతమ్. 1
పాత్రప్రవేశ స్తు పున ర్నందో గోప్య స్తతః పరం,
బలకృష్ణౌ తతః కృష్ణకృతం వస్త్రాపహారణమ్. 2
ఉద్ధృత్య రుక్మిణీతే చాస్మిన్ గోకులేఽద్రిం కృతా స్తుతిః,
ఇంద్రేణ కామధేన్వా చ కృష్ణ స్యాభ్యైవ సంగ్రహః. 3

ఈఅయిదవతరంగమున గోపీవస్త్రములు నపహరించుటయు, గోవర్ధనపర్వతము నెత్తుటయు ననురెండుచరిత్రములు వర్ణింపఁబడును. ఇందు నందుఁడును, గోపికలును, బలరామకృష్ణులును, వనమునకుంబోవుటయు, అప్పుడు కృష్ణుఁడు గోపికలవస్త్రముల నపహరించుటయు, మఱియొకప్పుడు గోవర్ధనపర్వతము నెత్తి గోకులమునురక్షింపఁగా నాశ్చర్యపడి యింద్రుఁడును, కామధేనువును వచ్చి యాఘనుని వినుతించుటయు ననునది కథాసంగ్రహము.

గోపీవస్త్రాపహరణము.

శ్లో. నితంబినీగణం హ్రదే దిగంబరం విలోక్య తద్
వరాంబరం బహిఃస్థితం కరాంబుజే సముద్వహన్,
బహూన్న తే తటద్రుమే మహోన్నతో హరిఃస్థితో
వదన్ విచిత్రనర్మ తం హస న్నగాయ తేదృశమ్. 4

గోపికలందఱును తమవస్త్రముల గట్టుననుంచి మడుగులోనికి దిగంబరులై ప్రవేశించి స్నానముచేయుచుండిరి. అప్పుడు కృష్ణుఁడు వచ్చి గట్టుననున్నవస్త్ర

ముఁదీసికొని అత్యున్నతమగు నొకవృక్షము ప్రక్కనుండఁగా దానిపై నెక్కి నగుచు, నద్భుతములగు పరిహాసవాక్యములఁ బల్కుచుండెను. ఈవిషయము నొకరు గోపికలతోఁ జెప్పిరి.

శ్లో. బధ్వా దుకూలం శాఖాగ్రే కుతూహాలతయా హరిః,
పల్లవీవల్లభః కృష్ణో హాస న్నిద మువాచ తాః. 5

ఆ శ్రీకృష్ణుఁడును అట్లునృత్యముపై నెక్కి తనచేతనున్నవస్త్రముల నొక మూటఁగాఁగట్టి యొకకొమ్మకు వ్రేలవైచి నవ్వుచు నాగోపికలతో స్వయముగా నిట్లనియె. (వారల కీహారియందు మిగుల ననురాగముండుటచే నాయన చేసినకార్యము వారికి వేడుకగానుండెను.)

ఁ. కేదారగౌళరాగము - త్రిపుటతాళము.

ప. ఆయాహి వ్రజ యువతిబృంద త్వరయా
మా యాహి సలిలే దూరం

అ. ఆయాసో మా భవతు అల మధునా తవ
తోయక్రీడయా వరయా

1. పరిణామవిరసషలోదయకర్మణి-పాటవ మతివితథం
పరిణామవిరహితపరమపురుష మేవ-భజ జగదేకనాథం

2. పరిగృహాణ భువన బౌహ్యదృగావరణం-పరిహరసి వృథాకథం
పరమబాంధవ స్తవ ప్రకట మేన వదతి-పరిహర ఖేలసబంధం

3. ఆనందమయభవనే తవ జననీ-సానంద మనుసరతి [యసతి
మాయాతీతవపుషం మాధవమేవ జనకం-మానయమాన

4. హరివిరచితపరిహాసకథారసగౌరవసంస్మరణం
గురుభక్తశివనారాయణతీర్థకృతమిదం-గోవిందజనభూషణం.

ప. ఓగోపికలారా! త్వరగా నిటు రండు. నీటిలో దూరమునకుఁ బోవకుఁడు.

అ. శ్రమపడవలదు ఇంతపఱకు నొనర్చిన జలక్రీడచాలును.

1. ఏపనిఁజేసినను దానివలనఁగలుగుఫలము అంతమునకు నీరసమైపోవును. కావున నట్టికర్మలయందు సామర్థ్యమును సంపాదించుకొనుట మిగుల వ్యర్థము. ఇట్లగుటచే అంత మెన్నటికినిలేక యేమార్పును జెందకనుండుసకలలోకేశ్వరుఁడగు పరమపురుషుని (నన్ను) సేవింపుఁడు.

2. నీటియొడ్డునఁ బెట్టిపోయిననస్త్రములఁ గైకొనుఁడు. ఇచ్లేల నూరకున్నారు. నేను మీకుఁ ముఖ్యబంధుఁడను. నామాటవినుఁడు. ఇక నాటఁ జాలింపుఁడు.

3. ఆనందపరిపూర్ణములగు గృహములయందున్న మీతల్లులు వెనుకనే వచ్చుచున్నారు. సకలలోకములకును కారణభూతుఁడవై, మాయ నతిక్రమించినవాఁడనైయున్న నను శీఘ్రముగఁ బూజింపుఁడు.

4. భక్తులకు సంతసముగలుగునట్లుగా నారాయణతీర్థులు కృష్ణుఁడు గోపికలతో నాడిన పరిహాసవాక్యము లనియెడునమృతము నీగీతమునందుఁ బొందుపఱిచె.

శ్లో. గోవిందం గోపికానందం వదంతం నర్మశర్మదం,
పున్నాగవిటపాగ్రస్థం పుణ్యపుంజఫలోదయం. 6
భక్తానుగ్రహసువ్యగ్ర గృహీతాద్భుతవిగ్రహం,
ఇత్థం గోప్యో జగుః కృష్ణం కంఠదఘ్నజలే స్థితాః. 7

భక్తుల ననుగ్రహించుటకై, మనుష్యరూపమును ధరించి గోపికల పూర్వ పుణ్యఫలమున విహరింపుచుండు నామానవుఁడు పున్నాగవృక్షముపై నెక్కికూర్చుండి తమతోఁబరిహాసము లాడుట విని యాగోపికలు కంఠములోతు నీటియందు నిలిచి యిట్లని గానముచేసిరి.

అ. పున్నాగనరాళిరాగము - ఆదితాళము.

ప. శ్రీకృష్ణ తావకమహిమా కేన వర్ణ్యతే
అ. లోకాలోకనావరణం లోకేశ దేహి నౌమి తే

1. పున్నాగరాజాధిరూఢ పురుషోత్తమ
ఉన్నతవంశవిస్తార ఛిన్నపా పాఖండిత
2. శాఖాగ్రలత్క్యసద్విగ్రహ శం విధేహి భో
శోకసాగరా దుద్ధర మాం శుద్ధభావం సందర్శయ భో
3. నందయశోదానందన నళిననాభ
సుందరహాసవిలాస సూచితైరలం విమలాభ
4. సర్వకామాదిగుణాకర సర్వపాలక
శర్వరీనాయకానన శాతకుంభవర్ణవసన
5. గోవింద కిం కరవామ గోపబాలక
నవ్యగోపీగీతమిదం నారాయణతీర్థరచితం

ప. ఓకృష్ణా! నీప్రభావము నెవ్వఁడు వర్ణింపగలఁడు?

అ. లోకులకుఁ గానరాకుండ శరీరము నావరించియుండు వస్త్రములు మాకిమ్ము. నీకు నమస్కరించెదము.

1. ఓపున్నాగవృక్షముపైనున్న కృష్ణా! నీవు పురుషులలో నుత్తముఁడవు. సద్వంశమునందు జనించినవాఁడవు? దోషము లేవియును లేనివాఁడవు. ఇదివఱకెవ్వరిచేతను అక్షేపింపఁబడనివాఁడవు.

2. చెట్టుపై నేల దాఁగియుండెదవు. మాదుఃఖమును నివారించి సుఖముం గల్గింపుము. నీవు సద్గుణవంతుఁడగుటను నిదర్శనపూర్వకముగఁ జూపుము.

3. మనోహరములగు చిఱునగవులతోను, నిర్మలమగు దేహకాంతితోను బ్రకాశించు నోకృష్ణా! నీవు ఆదినారాయణుండవు. నందయశోదలకు బుత్రుఁడవైతివి. మమ్మిక్కఁ గష్టపెట్టకుము.

4. పీతాంబరముతోను, చంద్రునివంటిముఖముతోను, రాజిల్లు నోకృష్ణా! నీ కేకొఱఁతయులేదు. సకలజగత్తులను పరిపాలించుచుందువు.

5. ఓగోపాలకా! నారాయణా! మేమిప్పు డేమిసేయవలయును? ("ఏమిచేసిన మావస్త్రముల నిచ్చెదవు" అనుట) గోపికలు చెప్పిన వాక్యములను నారాయణతీర్థ యతిగీతముగా రచించెను.

శ్రీకృష్ణగోపీసంవాదము.

శ్లో. గోపీభిః ప్రార్థితః కృష్ణో గోవిందో భూ ర్యనుగ్రహం,
కుర్వాణ స్తాను సంవాదం భూయో వ్యకృత సాదరమ్. 8

ఇట్లు గోపికలు ప్రార్థింపఁగానే, ఆశ్రీకృష్ణుఁడును వారియెడల నధికానుగ్రహముఁ జూపువాఁడై, మఱియొకమా రాదరపూర్వకముగా వారలతోఁ నిట్లనియె.

3. ధన్యాసీరాగము - అటతాళము.

కృష్ణః. ఆవరణం మమ న హి తే దాతుం
భావయ గోపవధూజన బృంద
గోప్యః. దేన య దావరణం మమ నీతం
దేహి విభో భవతా త దనంత
కృష్ణః. నీతం నైవ మయా పరకీయం
నైవ మ మావరణం నిజదృష్ట్యా
గోప్యః. ఆహా గృహాణ భవా నితి పూర్వం
దేహి త దావరణం మమ బంధో
కృష్ణః. అక్షినిమీలన మేవ మయోక్తం
సాక్షా దిహ తు గృహా ణావరణం
గోప్యః. లోకాలోకనవిహీ తావరణం
లోకేశ్వర మమ దేహి సముదితం
కృష్ణః. లోక స్యావరణం న విధాతుం
లోకే కోఽపి సమర్థః పురుషః
గోప్యః. కశ్చన నాలోకయతి యథాఽస్మాకం
కలయ తథావిధ మే వావరణం
కృష్ణః. లోకో నాలోకయతి హి లోకే
లోకం కశ్చన క మపి విరోధాత్

గోప్యః.లోకాన్యా ఏవ వయం పరభోగ్యాః
లోకే శావరణం తు విదేహి
కృష్ణః. తర్హి తదావరణై రల మలై ర్వా
తస్య న కించి దలోక్య మి హాస్తి
గోప్యః.కి మిద మలౌకికసిద్ధావరణం.
కే వా వయ మిహా లజ్జాభరణాః
కృష్ణః. యుక్తిసహాం న హి భవదావరణం
యోగిభి రత్ర మామాంసిత మబలాః
గోప్యః.అస్మాభి ర్న విధేయం కి మపి
హ్యావగత మచ్యుత త ద్వాద భగవన్
శివనారాయణతీర్థసుగీతం
శ్రీహరిగోపీజనసంవాదం

కృష్ణః. ఓగోపికలారా! మీకిచ్చటకు నాయొద్ద నావరణమే (వస్త్రమే మాయావరణమే, అని రెండర్థములు. యీసంవాదమునం దంతయును యీఆవరణశబ్దమునకుఁ గలవు.) లేదు. బాగుగ నాలోచింపుఁడు.

గోప్యః. ఓ ఆనంతుఁడా! నీవిప్పుడు మాయావరణముఁ గొనిపోయి తివిగదా. దానిని మాకు మరల నిమ్ము.

కృ. నేను యితరుల యావరణము నెప్పుడునుఁ గొనిపోలేదు. బాగుగ విచారించిన లేక ఆత్మ నెఱింగియుండుటచే, నాకును ఆవరణములేదు.

గో. ఓయా ర్తశరణ్యా! మొట్టమొదట "యీయావరణములను దీసికొనుఁడు" అని నీవు చెప్పియుంటివిగదా. కావున నాయావరణముల మాకిమ్ము.

కృ. నేనిప్పుడు "కన్నులుమూసికొని నీటిలోనుండి వెలుపలికి రండు" అనిచెప్పితినిఁగాని వేరేమియునుఁ జెప్పలేదు. ఇప్పటికైనను అట్లుసేయుఁడు. దీనికంటె చక్కనియావరణము వేఱొకటిలేదు.

గో. ఓలోకనాయకా! అట్లుగాదు. లోపల పృష్ఠలనుఁ గప్పుఁజాలు (యిచట లోకశబ్దమునకు సాక్షియనియు ప్రబంచమనియు, రెండర్థములు.

ఇచ్చటనుండు సంవాదమునందంతయు నిశ్లేగ్రహింపవలయును.) నావరణ మును మాకొసంగుము.

కృ. లోకునికి (సాక్షిస్వరూపునకు) ఆవరణమును గల్గించుటయే పురు షునకును శక్యముగాదు. (లోకమున కావరణముగల్గించుట అని కూడఅర్థము)

గో. ఓస్వామీ ! మమ్మెవ్వరునుఁ జూడకుండునట్లుగా జేయగలయీవర ణమును దయచేయుము.

కృ. సాక్షిచే నెఱుంగబడు పదార్థమేదియును సాక్షినిఁ జూడనేరదు. అట్లుజూచుననిన ప్రత్యక్షమునకు విరోధము వచ్చునుగదా. (లోక్యమనగా దృ శ్యము). "గోపికలారా ! మీరు పరమాత్మస్వరూపులే గావునను, సాక్షియగు పరమాత్మ నేత్రియును జూడనేరదు గావునను) మిమ్ము జూచువారు లేరు. కావున మీకు నిస్త్రము లక్కఱలేదు." అని కృష్ణుఁడు చెప్పెను. ఈ యర్థము దెలుసుకొననేరక యాగోపిక లీవాక్యమునకు వేరొకయర్థము చేసు కొనిరి. "చూపబడువస్తువులు తమనుజూచునస్తువులను మరలి చూడనేరవు. ఇ ట్లగుటచే మీరు పరులను జూచుచున్నారు గావున మిముఁ బరులుజూడ నేరరు." అనునది గోపికలుచేసికొనిన యర్థము.

గో. ఓహృషీకేశ్వరా ! అట్లుగాదు. మేము పేరులచేఁ జూడబడుచున్నా ము. (ఇంద్రియములు చేయుపనులు; చూచుట, వినుట మొదలగునవి యను భవము లనఁబడును. కావున మాకుయీవరణము నొసంగుము. ఇచట 'పరభోగ్య' అనుశబ్దమునకు "పరమాత్మునిచేఁ యిడఁబడుచున్నాము." అని కృష్ణుఁడర్థముఁ జేసికొనియెను.

కృ. సరియే మీరాపరబ్రహ్మముచేఁ జూడఁబడువారే యైనచో నాత నికిఁ గానరాని పదార్థమేలేదు కావున నీయావరణముతోనే బనిలేదు.

గో. నీవు లోకములోలేని యావరణమునుగూర్చి మాటలాడుచున్నావు. మాకు సిగ్గుపోవుచున్నది.

కృ. ఓగోపికలారా ! మీకారణము గలదనుమాట వాదమున నిలుచదు.

(ఈవిషయమునుగూర్చి మాయాపరణముగలదా లేదాయనువిషయమునుగూర్చి) యోగులుగూడ విచారింపుచుందురు.

గో. ఓభగవంతుఁడా! నీవాక్యములవలన మాకేమియును తెలియలేదు. మేమేమిచేయవలయునో చెప్పుము. కృష్ణునకును, గోపికలకును జరిగిన యీసంవాదము నారాయణతీర్థునిచే వ్రాయఁబడినది.

శ్లో. ఆబాల్య మేత ద్యుష్మాక మబలాः కేవలం మతం,
ఉభాభ్యా మేన హస్తాభ్యాం గృహ్ణంతు వసనాని వः. 9

ఓగోపికలారా! మీరురెండుచేతులను పైకెత్తి మీవస్త్రముల నందికొనుడు. ఇది మీకు బాల్యమునుండియు తెలిసినవిషయమే కదా.

శ్లో. ఇత్యుక్త్వా వసనా న్యాసాం దత్వా గోపాలకై స్సహా,
అవరుహ్య తరోः కృష్ణः ప్రయయౌ స్వగృహం ముదా. 10

ఇట్లు పలికి వారివస్త్రములవారికందిచ్చి చెట్టుమీదినుండి దిగి యాకృష్ణుడు మిత్రులతోఁ గలసి గృహమునకుఁబోయెను.

గోవర్ధనోద్ధరణము.

శ్లో. ఇంద్రయాగసమారంభం నందాదీనాం విలోక్య సः,
ఐశ్వర్యం ఖ్యాపయన్ స్వీయం నంద మాహేద మచ్యుతः.

అంత నొకప్పుడు నందుఁడు మొదలగు గోపకులు యింద్రయాగమునకై (ఇది సంవత్సరమున కొకమారు యింద్రునుద్దేశించి చేయు నుత్సవము.) సంభారములఁ గూర్చుటఁ జూచి యా శ్రీకృష్ణుఁడు తనపరమేశ్వరత్వముఁ బ్రకటించుచు వారలతో నిట్లనియె.

ర. కాంభోజీరాగము - అటతాళము.

ప. ఇంద్రయాగసమారంభసంభ్రమ-మిహ తు ముధా మన్యే
అ. చంద్రరవిపావకముఖసురవర-పరిగణితవిభూతి రయంహి తాత
1. సకలలోకజనకం సకలాగమ-సంబోధితమహిమానమనింద్రం
ప్రకటితజగదండకోటివదనమిహ -సాక్షాదేవవిహాయమహేంద్రం

2.వనచరాహివయంవనపర్వత-వర్ధితభువి వన మేత దధునా[ధినా
అనుపమాన్నరసాదిభిరచలేంద్ర-మనుపమమారాధయామోవి
3.గిరివనసరిదమరనరఖగాదిషు-పరిపూర్ణబోధరస మాగమవిదితం
హరిమిహగోవర్ధనగిరివరయుత - మచ్యుతమేనభజామోనిరతం
4.నందనందనగీత మిదం భువి-నందగోపహితం ముహు రధునా
నందయోగివిచింతితమనుశివ - నారాయణతీర్థకృతమి తివిధినా

ప. 'ఓగోపకులారా ! ఇంద్రయాగముచేయుటకై మీరుత్వరపడుచుండుట యంతయు నిరర్థకమని పలంచెదను.

అ. ఓతండ్రీ ! చంద్రుఁడు, సూర్యుఁడు, అగ్ని మొదలగుదేవతలందరును యీపరమేశ్వరుడగు నారాయణుని రూపభేదములే గదా (ఇచట "అయం" అనుశబ్దమునకు యీగీతముయొక్క తాత్పర్యము.ననుసరించి యిట్లర్థము చెప్పఁబడినది.)

1. కావున యింద్రునివిడచి, సకలలోకములకు సృష్టికర్తయును,వేదాంతవేద్యుఁడును, తనపై మరియొకప్రభువులేని స్వతంత్రుఁడును, ప్రపంచమునంతయును నోటిలోనుండు జూపినవాఁడును, అగు నారాయణుని బూజింపుడు. (ఇచ్చట "ప్రకటితెజగదణ్డకోటివదనం" అనువిశేషణమునబలన తానే నారాయణుఁడని సూచించెను.

2. మనమరణ్యములందు సంచరించువారలముగదా. ఇప్పుడు మనము సంచరించుచున్న యరణ్యము విశేషతటాకములతోను, పర్వతములతోను నిండియున్న భూమియందున్నది. కావున శ్రేష్ఠములగు నన్నపానాదులతో, నిచటి పర్వతములలో నుత్తమమగు గోవర్ధనమును శాస్త్రోక్తవిధులఁ బూజింతము.

3. పర్వతములు, అరణ్యములు, నదులు, దేవతలు, మనుష్యులు, పశువులు మొదలగు సర్వప్రపంచమునందును, జ్ఞానానందస్వరూపుఁడై వ్యాపించియున్నాడని వేదవాక్యములబలన దెలియబడుచున్న యానారాయణుని గోవర్ధనపర్వతమునం దావాహనజేసి పూజింతము. ఇప్పటినుండియు నీవిష్ణువునందే భక్తినిలుపుదము.

4. ఇది నందాదిగోపకులకు మేలుసేయుటకై కృష్ణునిచే జెప్పఁబడిన వాక్యము. సనకసనందనాదులచే సదాభావింపఁబడుచుండునది. నారాయణతీర్థునిచే శాస్త్రోక్తమార్గము నవలంభించి వర్ణింపఁబడినది.

శ్లో. గోవర్ధనగిరేః పూజాం గోవిందవచనాదరాత్,
చక్రుర్నందాదయస్తూర్ణం సవనస్య గవాం తథా. 12

ఇట్లు కృష్ణుఁడు చెప్పినమాటల నాదరించి యాగోపకులు గోవర్ధనపర్వతమునకును, దాని సమీపమునను న్న యరణ్యమునకును, గోవులకును, పూజచేసి యింద్రయాగము సేయుటనుఁ దక్షిణమే మానుకొనిరి.

శ్లో. క్రుద్ధస్య తస్యా దింద్రస్య వవృషుస్సతతం ఘనాః,
గోకులం వ్యాకులం తస్యా ద్విలోక్య ధృతవా న్గిరిం. 13

దానికికోపించి యింద్రుఁడును మేఘంబులఁబంపి గోకులమంతయుఁ చీకాకగునట్లు ప్రబలమగు వర్షమునుఁ గురిపించెను. ఆవర్షమువలన గోకులమునకుఁ గల్గినభయమును నివారింప నాగోపాలకకృష్ణుఁడు గోవర్ధన పర్వతమును పైకెత్తి దానియడుగున నందరకును నిలచుసన్నివేశ మేర్పరచెను.

శ్లో. ఛత్రీకృతగిరిరాజే రక్షితగోపాలగోధనసమాజే,
గోవిందే త మనంతం భక్త్యా గోప్యో జగుః పరం తుష్టాః.

ఇట్లాకృష్ణుఁడు గొడుగువలె గోవర్ధనపర్వతము నెత్తిదాసిక్రింద గోకులమునందలి మనుష్యులను, గోవులను రక్షింపఁగాసే మిగులసంతసించి గోపికలమ్రహాత్మ నిట్లనివినుతించిరి.

౫. ముఖారీరాగము - అటతాళము.

ప. గోవర్ధనగిరిధర గోవింద
గోకులపాలక పర మానంద
అ. శ్రీవత్సాంకిత శ్రీకౌస్తుభధర
భావకభయహర పాహి ముకుంద

1. పురుహూతమఖవి ఘాతసుచతుర
పురుషోత్తమ పూరితజగదుదర
మేరుభూరిధై ర్యాఘవిదూర
మీనకేతుశత కోటిశరీర

2. అమితకల్యాణగుణ అగణితలీల
అపరిమి తానంద ఘన నందబాల
శమితదైత్యదంభ శాంత్యాదిమూల
విమలమానసవృత్తి విలసితశాల

3. వహతోజగదండ కోటీస్త వేదం
వరద కిమద్భుత మచలేంద్రవహనం
మహనీయకీర్తి మావహసి దేహి ముదం
మాఘవనం మద మపనయసి కథం

4. ఆనందామృత వారిధిఖేల
అలఘుపరాక్రమ అనుపమలీల
శ్రీనందాత్మజ శ్రితజనపాల
శ్రీకరకిసలయ లాలనలోల

5. పాటిసురంపు పాదపబృంద
పావనచరిత పగామృతకంద
నాట్యరసోత్కట నానాభరణ
నారాయణతీ ర్థార్చితచరణ

ప. ఓ శ్రీకృష్ణా! నీవుపరమానంద స్వరూపుడవు. గోవర్ధన పర్వతము నెత్తిగోకులమునుఁ బరిపాలించితివి.

అ. శ్రీవత్సముతోడను, కౌస్తుభరత్నముతోడను, అలంకరింపఁ బడియున్న నో నారాయణా! భక్తులభయమునుఁ దీర్చి రక్షింపుము.

1. అనఘా! నీవు ప్రపంచమునంతయును గర్భమునందుంచుకొని బ్రోము చుండు పురుషోత్తముఁడవగుటచే మాకు హితముఁగోరి - నిరర్థకమగు నింద్ర యాగమును నిలుపునట్లు జేసితివి. నిన్నే పూజించునట్లును బోధించితివి. పిదప మనోహరమగు నాకారము గలవాఁడవయ్యును, మేరువునకంటె నధికమగు ధైర్యముఁ జూపి మిగులఁ జమత్కారముతో మముఁబ్రోచితివి.

2. సమస్తకల్యాణగుణసంపూర్ణుఁడవగు నో పరమానందస్వరూపా ! నీవుశమదమాదుల కాధారభూతుఁడవయ్యును, నిర్మలమగు మనోవృత్తిగలిగియు ను, రాక్షసులసంహరించుచు గోపాలవేషమున సంచరించుచున్నావు. ప్రభువెట్టి వాఁడైనను క్రూరుల శిక్షింపకదిప్పదు. నీ కీది యంతయు నొక క్రీడ.

3. కోరినకోర్కుల నొసంగు నో భగవంతుఁడా ! వరాహరూపమున నీసకలప్రపంచమును మోసిన నీకు నీగోవర్ధనము నెత్తుట యు నెంత. మాకుసంత సముగలుగునట్లుఁగా యింద్రుని గర్వమునడఁచి గోకులమునకును, గోవర్ధనమున కునుఁ గీర్తినిఁ గల్గించితివి.

4. ఆశ్రితులరక్షించు నోనందకుమారా! నీవు యెట్టి యమానుషకృత్య ముల నాచరించినను,చేతనున్న చిగురాకైనను నాడకుండునట్లనలీలగ నాచరిం తువు. సర్వకాలములయందును ఆనందసముద్రమునం దోలలాడుచుందువు.

5. రాక్షసులనియెడు వృక్షములఁ బెకలించిన వాఁడవనియు, పరిశుద్ధ మగుదివ్యచారిత్రముఁ గలవాఁడవనియు,మోక్షమున కాధారభూతుఁడవనియు, నృత్యమునందు మిగుల నిచ్ఛగలవాఁడవనియు,నారాయణతీర్థుఁడు నీపాదముల పూజింపుచున్నాఁడు.

ఇంద్రకామధేనువులు శ్రీకృష్ణుని నుతించుట.

అథ దేవేంద్రాగమనం.—

ఉ. నాదనామక్రియారాగము - ఆదితాళము.

సహస్రామరసేవితస్ సహస్రాక్ష శ్శతక్రతుఃసహస్రగోత్రభి ద్వజ్రీ శచీనాథో విరాజతే

అంత వేయుగన్నులుగలవాఁడును, వజ్రాయుధమునుధరించి పర్వతముల రెక్కల ఖండించినవాఁడును, శచీపతియునగు నాయింద్రుఁడు ఆనేకులగు దేవతలతోఁగూడి కృష్ణునియొద్దకు వచ్చెను.

శ్లో. రక్షితే గోకులజనే హరిణా గిరిధారిణా,
లజ్జాభరా నతశిరా స్సురరాజో భవత్తదా. 15

అట్లు శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతమునెత్తి, గోకులమును రక్షింపగానే దేవేంద్రుఁడు లజ్జచేఁ దలవంచుకొనెను.

శ్లో. నివృత్తే మేఘసంఘాతే స్వస్థే గోకులవాసిని,
స్థాపితే చ గిరౌ కృష్ణ మింద్రః స్తౌతీతి సాదరం. 16

తానుపంపిన మేఘములు నిరర్థకములై తిరిగినమ్మటయు నర్షమెంతకురిసినను గోకులమునకేమియు నపాయము గలుగకుండుటయుఁజూచి యాయింద్రుఁడు మిగుల నాశ్చర్యపడెను. ఆకృష్ణుఁడు తానెత్తియున్న గోవర్ధనమును మరల దానిస్థలమునందు నిలిపినపిదప నాతఁడాహరిని సమీపించి యిట్లనివినుతించెను.

శ్లో. శ్రీగోపాల కృపానిధే కరుణయా స్వామిన్ మయానుష్ఠితం
క్షంతవ్యం భవతాపరాధశతకం యద్యత్క్షణే తత్తదా,
ఆదిత్యాదిసమస్తదేవనివహో యస్యాజ్ఞయా నర్తతే
స త్వం సాత్వతపుంగవః శ్రుతిశిరోవాగ్గోపికావల్లభః. 17

ఓస్వామీ! గోపికానల్లభుండగు శ్రీకృష్ణా! వేదాంతవాక్యములచే జెప్పఁబడునట్టియు, ఆజ్ఞామాత్రముచే సూర్యుఁడు మొదలగుసర్వదేవతలను నడపునట్టియు, పరమేశ్వరుఁడవు నీవే! ఓభక్తరక్షకా! నేనుచేసిన యపరాధమును దయతో క్షమింపనిలయును. ఒకయపరాధమనియేకాదు. యెన్నికోట్లయపరాధములు చేసియుండినను యప్పటిదాని నప్పుడేక్షమించి ననురక్షింపవలయును.

౭. తోడీ (శంకరాభరణ) రాగము - ఆదితాళము.

ప. మామకాపరాధశతం క్షమ్యతాం త్వయా

అ. మామకాపరాధశతం మాగణ యూథ వాయుతం
శ్యామవర్ణ శమాన్విత శాశ్వతానందసందోహ

1. అత్యంతకృపాసాగర ఆదిపురు షానాధార
నిత్యద జగదాధార నిహ్నుతాసుర
శ్రుత్యంతవనసంచార శోభనఫలదాచార
భృత్యదయాధృతాకార భ్రమకారణవిదార

2. కామశతకోటివేష ఖండితనిఖిలదోష
దామోదరోదారభాష దాసపోష
కమలాకృతాభిలాష కామనాకలితాశేష
సామగీతాశ్రితాశేష సాధుజన సంతోష

3. ఆదిత్యచంద్రమండలా భ్యంత రాధార నిర్మల
బోధరూపానం దాచల పోషితాఖిల
వేదపురాణాదిమూల వేణుగానక్రీడాలోల
సుందరతరగోకుల శ్రీధర నాథ గోపాల

4. ధారాధరాకార ధీర ఘోరారిసంహారశూర
నీరజనాభ నిరుపమ నిర్మలానంద
పారావార శ్రీవిహార పాపతిమిరభాస్కర
నారాతీర్థసంతార నానాగమాంతసంచార

ప. ఓకృష్ణా ! నేనుచేసిన యపరాధముల నన్నింటిని క్షమింపుము.

అ. నీలమేఘశ్యామలా ! పరమానందస్వరూపా ! శాంతస్వభావా ! నేనుచేసినయపరాధములు నూర్లకొలఁదిగనున్నను, వేలకొలఁదిగనున్నను వానిని సరసుచేయవలదు.

1. ఓఅనాదిపురుషా ! నీకు నాధారమగునస్తువు మరియొకటిలేదు. దయామయా ! వేదాంతవేద్యా ! మోక్షమునియెడు శుభఫలమునిచ్చు దైవ్యవైరీ నీవే ఆజ్ఞానమునడంచి యాశ్రితులకాపాడుచున్న యీప్రపంచమునకు వేరుది క్కెవ్వరున్నారు.

2. సంకల్పముచేతనే యీసమస్తప్రపంచమును నిర్మించి సాధువులగు వారిఁ బ్రోచుచుండునో దామోదరా! నీవు దోషరహితుండవు. మన్మథకోటి సమానరూపుండవై, లక్ష్మీనాయకుండవై, విహరించు నారాయణుండవు. ఓ సామగానలోలా! దాసునిరక్షింపుము.

3. నీవు సూర్యచంద్రమండలములలోనిలచి వారలకాధారమై యుండువాడవు. సచ్చిదానంద స్వరూపుఁడవు. సకలవేదములకును, పురాణములకును, మఱియు సర్వశాస్త్రములకును మూలమగువాడవు. (నిన్నుఁగూర్చియే వేదాదులు చెప్పుచున్ననుట) ఈసకలలోకములను రక్షించుటకై సుమోహరమగు నాకారముతో గోపాలబాలుఁడవై వేణుగానాదిక్రీడలచే గోకులమున విహరింపుచున్నావు.

4. నీలమేఘశ్యాములుండవగు నోపద్మనాభా! వేదాంతవేద్యా! పరమానందస్వరూపా! క్షీరసాగరశయనా! లక్ష్మీనివాసా! నారాయణతీర్థరక్షణా! నీవు గొప్పధైర్యముతో, సతిపరాక్రమముతో లోకశత్రువులగు దుష్టులసంహరించియు, పాపచింతలఁ దొలంగించియు లోకమును కాపాడెదవు.

గ. ఇంద్రసహాయార్థ మాగతా కామధేనుః స్వకీయ క్షీరాభి షేకపూర్వకం శ్రీకృష్ణ మిద మాహ. 18

ఇంద్రునికిసహాయముగా కామధేనుపుకూడ వచ్చియుండెను. ఆది తన క్షీరములతో కృష్ణు నభిషేకించి యిట్లని వినుతించె.

శ్లో. నందకుమారక మనఘునేమిసరానందఘనమఖిలవంద్యం,
సుందరసరసిజనేత్రం మందస్మితసాంద్రచంద్రికాచంద్రమ్.

కమలములవలె విశాలములగు నేత్రములు గలిగినట్టియు, చిరునగవులని యెడు వెన్నెలలఁ బ్రసరింపఁజేయుచు చంద్రునియట్లు లోకమున కాహ్లాదమునుఁ గల్గించునట్టియు, పరమానందస్వరూపుడైనట్టియు నానందకుమారుని నమస్కరించెదను. పాపవిదూరుఁడగు నామహత్తుఁ డిందరకును నమస్కారార్హుఁడే కదా.

౯. సావేరీరాగము - త్రిపుటతాళము.

ప. నందనందన గోవింద నామి తే పదం
అ. మందరభూధరోద్ధార మధురగోపాలకృష్ణ

1. సరససుందరహాస సముదితనిజభాస
నిరసితాంధతమస నిత్యానందరస

2. అపరిమితకరుణ అసురబృందనిర్హరణ
తపనీయాంబరభరణ దాసపోషణ

3. కలితకస్తూరీతిలక కమనీయఫాలఫలక
లలితత్రినళిపులక లక్ష్మీపాలక

4. కౌస్తుభశోభితకంఠ కలితశ్రీవైకుంఠ
విస్తీర్ణదయోత్కంఠ వినతశ్రీకంఠ

5. హరిహయమణినీల హాటకమణికుండల
నరనారాయణలీల నందితాఖిల

6. గోపరమణీనయన కుముదచంద్రవదన
తాపసమానసాయన తాపనాశన

7. శరణాగతహితార్థ శంసితనతపార్థ
వరనారాయణతీర్థ వర్యపురుషార్థ

ప. ఓనందకుమారా! నారాయణా! నీకు నమస్కారము.

అ. మందరపర్వతమును ధరించిన యానారాయణుండవే నీవు.

1. ఓపరమానందస్వరూపా! నీవు మనోహరములగు చిరునగవులతోడను, అద్భుతమగు శరీరకాంతితోడను, గాఢాంధకారమును తొలంగించుచున్నావు.

2. మనోహరమగు పీతాంబరమును ధరించిన యోమహాత్మా! నీవు రాక్షసుల సంహరించి మిగులదయచే దాసులరక్షింతువు.

3. ఓ లక్ష్మీనారాయణా! మనోహరమగు ముఖమునందు కస్తూరీతిలకము ఏంజిల్ల, పవిత్రయముచేఁ (పళులనగా కడుపుపైనుండు ముడతలు) బ్రకాశించు ఆనందాతిశయముపలన పులకాంకితశరీరముతో సంచరింపుచుందువు.

4. ఓకాస్తుభాలంకారా! నారాయణా! శంకరుఁడుగూడ నీదయను గోరుచుండును.

5. ఇంద్రనీల సమానమగు వర్ణముగల శరీరముతోను, రత్నకుండలములు మొదలగు భూషణములతోను, రాజిల్లు నోమహాత్మా! నీవు విలాసార్థముగా నరనారాయణ రూపమునుఁదాల్చి సకలలోకములను రక్షించుచుందువు.

6. ఋషులమనసులయందు నివసించుచు, లోకులపరితాపములు హరించు నోనారాయణా! నీవిప్పుడు గోపికల నేత్రములనియెడు కలువలకు చంద్రుని వలె నాహ్లాదముఁ గల్గించు మోముతో విహరింపుచున్నావు.

7. నారాయణతీర్థునకు మోక్షమునిచ్చును, భక్తుడగు సర్జునునకు సకల శుభముల గూర్చుసట్టియు నోకృష్ణా! నీవు శరణాగతులగు వారలకు నెప్పుడును మేలుసేయుచుందువుగాని వారలనిరాధారులఁగా విడుచువాఁడవుగాదు.

శ్లో. స్తుత్వా సురేంద్ర శ్రీకృష్ణం విజ్ఞాప్య జ్ఞాతకౌశలం,
ఆజ్ఞాతో లోకగురుణా ధేన్వా సహ దివం గతః. 20

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపీవస్త్రాపహారగోవర్ధనోద్ధారవర్ణనం నామ
పఞ్చమతరఙ్గః.

ఇట్లు దేవేంద్రుఁడు శ్రీకృష్ణుని ప్రభావమును బాగుగ గురుతెరిఁగిన వాఁడగుటచే నమ్మహాత్ముని పెక్కువిధముల వినుతించి యవ్విభునివలన నాజ్ఞఁ గైకొని కామధేనువుతోఁ గూడి సురలోకమునకుఁ జనియెను.

ఇది పఞ్చమతరఙ్గము.

శ్రీ రస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

షష్ఠతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. బృందావనేఽథ శ్రీకృష్ణగోపీసంగోఽభినీయతే,
ఆదౌ గోప్యస్తతః కృష్ణో గోపీనాం కృష్ణసంగమః. 1
గోపీశ్రీకృష్ణసంవాదస్తతో గోపీపరిగ్రహః,
షష్ఠేస్మిన్ సంగ్రహే ఽస్మైవం రాసారంభో నిగద్యతే. 2

శ్రీకృష్ణగోపీ సమాగమవర్ణనమును నీషష్ఠతరఙ్గమున బృందావనము నందు గోపికలకును, కృష్ణునకును గల్గిన సమాగమము వర్ణింపఁబడును. ఇందు మొదట గోపికలును పరమకృష్ణుఁడును బృందావనమునందుఁ బ్రవేశించుటయు, ఆచ్చటివారలు కలసికొనుటయు, ఒకరితోనొకరు సంభాషించుకొనుటయు కృష్ణుఁడు వారింబరిగ్రహించుటయు మనుసదికథాసంగ్రహము.

శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనమ్.

శ్లో. శారదేవ శరదాగతా స్వయంతారకోదయవిశేషభాసురా,
వారితేషు సలిలేషు ధీమతాం స్మారితార్థమవభాసయంత్యసౌ.

ఇట్లు కొంతకాలముగడచినపిదప సరస్వతియునుఁబోలె మతినిర్మలమైన శరదృతువువచ్చెను. వర్షములుకురిసి ముగియుటచేతి నాకాశమంతయును శుభ్రమై, నక్షత్రకాంతులను మిసుల నిర్మలములఁ జేయుచు నాబుతువునకు మన్నెఁ బెట్టుచుండెను. బుద్ధిమంతులగు వారు తాము వర్షబుతువునందు చేయుటకు వీలులేక నిలిపియుంచిన కార్యశేషముల స్మరణకుఁ దెచ్చుకొని పనిచేయుచుండిరి.

గ. తత్ర భగవతి శ్రీనివాసే పరిపాలితనిజదాసే సంతతానంత

కల్యాణగుణగణనవరత్నరత్నాకరే సరళమురళీనాదసముదం
చితపివిధగీత సముద్ఘోషమందగమనోల్లాసవివిధవిలాసబహు
తరకల్లోలజాలే భువననందరే శ్రీకృష్ణే విహరతి తస్మిన్ వ్రజ
యువతీమనోనద్యఃస్యందమానాఃసమభివ్యక్తశారదవిమలీకృ
తవృత్తివిశేషానుభవరనాధ్యాఃతదైకరస్యమభిలషంత్యస్తత్వ
రమావివిశుఃఇత్థం చతాసాం వచోవిలాసాఃప్రాదుర్బభూవుఃఁ.

ఆకాలమునందు భక్తరక్షకుండును, శ్రీనివాసుండును అగు నాభగవం తుఁడు బృందావనమున విహరింపుచుండెను. అప్పుడు తనకల్యాణగుణములు రత్నములుగా, నానావిధములగు విలాసములును, మందగమనంబును, మధురం బగు వేణుగానంబును తరఙ్గములుగా నమ్మహాత్ముఁడు మహాసముద్రముతో బోల్పఁ దనువై యుండెను. మరియు శరదృతువు విజృంభించుటచే జనించి యివి, యవి యనరాక ననిర్దేశ్యములై యనుభవమాత్ర గోచరములై యుండు నిర్మ లసంకల్పములే జలములుగాగలిగి, గోపికాచిత్తములు తత్క్షణమే శ్రీకృష్ణసము ద్రమున కభిముఖములై ప్రవహించి యందుగలసెను. జగన్మోహనుఁడగు నా కృష్ణునియం దెవ్వని కనురాగము జనింపదు. ఇట్లు కృష్ణునియం దనురక్తులై యాగోపికలు తమలో నిట్లని సంభాషించుకొనిరి.

౧. కేదారగౌళ(తోడీ)రాగము - ఆదితాళము.

ప. పరమపురుషమనుయామవయంసఖి-పరమపురుషమనుయామ
అ. సురుచిరహాసం సుందరనాసం తరుణారుణకిరణాధరసరసం
1. నందకుమారం నగవరధీరం బృందావనభువి వివిధవిహారం
బృందారకగణవందితచరణార విందమిళితమణిమధుకరనికరం
2. భూపుకచరణం భవసంతరణం భవ్యసేవకజనభాగ్యవితరణం
అవ్యయవిమలవిభూతివిజృంభిత దివ్యమణిరచితవివిధాభరణం
3. పరమోదారం పాపవిదూరం స్మరపాయకస్పర్ధరమతిచతురం
విరచితమురళీగీతరసామృత భరితఘనంఘనకౌస్తుభహారం

4. యువతీగీతనియోగిసులలితం కవిజనమానసకమలవిలసితం
శివనారాయణతీర్థవిరచితం శ్రీగోపాలదయారసమిళితం.

ప. ఓచెలీ! మనమాకృష్ణు ననుసరింతము.

అ. ఎఱ్ఱనిపెదవితోడను, చక్కనినాసికతోడను, నగుమొగముతోడనుఁ బ్రకాశించు నా సరసుని అనుసరింతము.

1. దేవతలందఱును తమకిరీటములయందున్న యింద్రనీలమణులు తుమ్మెదలంబోలె నెవ్వని పాదపద్మముల సోకునట్లు నమస్కరించుచున్నారో అట్టి నందకుమారుఁడు మిగులధైర్యముతో) నిపుడు బృందావనమున విహరింపుచున్నాడు. (ఇచట ధైర్యమనఁగా మన్మథునకు లోబడకుండుట)

2. నిర్మలమగు నీకృష్ణావతారమునుఁ బూని నానావిధరత్నభూషణములచే నలంకృతుఁడై విహరించు నయ్యనంతునిపాదము నాశ్రయించిన నన్నివిధములగు సౌఖ్యములనుఁ గల్గును. సంసారవృత్తియై మోక్షముకూడ దొరకును.

3. పాపరహితుఁడగు నామహాత్ముఁడు కాస్తుభరత్నంబును, నానావిధ పుష్పమాలికలనుఁ గంఠమునధరించి (ఇచట "స్మరసాయక=పువ్వు" అనుపదము ప్రయోగించుటవలన గోపికలకుగల మదనతాపము స్పష్టమగుచున్నది.) మిగుల చమత్కారముగా వేణుగానము నేయుచు వీనులయం దమృతరసమును వర్షింపుచున్నాఁడు.

4. యోగులకుఁగూడ మనోహరమై కవులమానసముల రంజింపఁజేయునదియై, శ్రీకృష్ణుని దయనుగల్గించునదియై యున్న యీగోపికావాక్యమును నారాయణతీర్థులు గీతముగా రచియించెను.

శ్లో. భోభో వ్రజపురనార్యఃశారదసమయం పరం శివం మత్వా,
కృపయాతస్యభజామోగోవిందం ప్రాహరితిసదానోన్యమ్.

ఓ వ్రేపల్లెలోని వనితలారా! యీశరత్కాలము ప్రత్యక్షముగా పరమశివుఁడు. దీనిని బాగుగతెలిసికొని మనమిపుడే శ్రీకృష్ణునియొద్దకుఁ బోవుదము.

ఆసర్వేశ్వరునిక్పప మన కిప్పుడు కలిగినది. ఆని యూగోపిక లాకరితో నాకరు చెప్పుకొనుచుండిరి.

* శరదృతువర్ణనమ్. *

౨. కల్యాణీ (సారంగ) రాగము - త్రిపుటతాళము.

ప. శంకే శంకరం శారదసమయం
పంకేరుహాపరాగవిభూతిధనళం

1. పాపపంకశోషణపటుదరరవికిరణం
పరిహృతాపరిమితఘనావరణం
కపటకేతకీకుసుమభారవిరహితం
కలితతారకగణస్ఫటికాభరణం

2. పరపురుషసురతిపతికామవిదూరం
పండితమండలపరమాహ్లాదకరం
వరహంసగతివిఘ్నపాటనచతురం
వాంఛితసముదితఫలవిధాతారం

3. నిర్మలరసపూరనిరుపమగంగం
నిఖిలమానినీజనమానవిభంగం
శర్మదశరవిధరసరసోత్తమాంగం
సముదితగోవిందకృతబహుసంగం

4. ఇతి గోపవధూగీత మిద మతిలలితం
ఈశోపమశారదసమయవిలసితం
యతివరశివనారాయణతీర్థఫణితం
యాదవాబ్ధిజరత్నసమ్మిళితం

ప. ఈశరత్కాలము ప్రత్యక్షముగ నీశ్వరుఁడే. ఈశ్వరునివలె నీయుతు వుకూడ కమలరజనును భస్మమునుధరించి తెల్లగనున్నది.

1. మతీయుఁ బాపము లనుబురద నెండింప సూర్యకిరణజాలముపలె నొప్పునదియు మేఘావరణము లేనిదియు కపటకేతకీకుసుమభారంబుల విరహిత మగునదియు నక్షత్రమువాల యనుస్ఫటికమాలను ధరించునదియు.

2. మన్మథవికారములకు విమారమయినదియు, పండితమండలిని సంతోష పఱచునదియు, శ్రేష్ఠము లగుహంసల (పరమహంసల) యొక్క విష్ణుము లుఁ బోగొట్టుమన్నదియుఁ గోరికకోరికల నెల్ల నొడగూర్చునదియు.

3. నిర్మల మగునీటిచేఁ బ్రకాశించు గంగానదిగలదియు, సకలయం ఏతుల యభిమానమును బోగొట్టునదియు, శుభకర మగుచంద్రకలను ధరించి నదియు, గోవిందునితో సంబంధముఁ జేసినదియు నగునీశర ద్రుతువు శివుని వలెఁ బ్రకాశించుచున్నది.

4. ఈశ్వరునకు శరత్కాలమునకుం బోల్పఁబడినదియు శ్రీకృష్ణరత్న ముచేఁ గూర్పఁబడినయీగోపగీతిము శినారాయణతీర్థునిచేఁ బాడఁ బడినది.

శ్లో. ఇతి ప్రలపతి వ్రజే శరది గోపికామండలే
సుధాకిరణమండలే పరిహృతాంధకారే నిశి,
పరాక్పవణమానసా స్స ఖలు కృష్ణ సారాఃస్ఫుటం
మురారిమురళీరవ స్సపది తా స్సమాకర్షతి. 6

ఇట్లు గోకులమునందు గోపికలు విలపించుచుండఁగా రాత్రియయ్యెను. చంద్రుఁడును తనయమృతములగు కిరణములచే చీఁకటిం బోగొట్టి ప్రకాశించు చుండెను. అసమయమున నీకృష్ణుఁడు చేయుచుండిన మధుర మగువేణుగాన ముచే నాకర్షింపఁబడి యాగోపికలందఱును తమకు నివారింప నలవిగాని చిత్త వికారములతో బృందావనమునకుఁ బోయిరి. అప్పుడు వారిదృష్టులు కామ వికారమువలనఁ జెదరుచు కనుగ్రుడ్డుయొక్క నీలకాంతిని వెదఁజల్లుచుండెను.

శ్లో. కాపి గోపీ పరం కాంతం కామచారఫలోదయం,
గంతుకా మేతరాం గోపీం త్వరయం తీద మాహ తామ్.

అప్పు డొకానొకగోపిక కామవిహారమునందు మిగుల నిపుణుఁడగు శ్రీకృష్ణునికడకుఁ ద్వరతోఁ బోవుచు రెండవదానింజూచి యిట్లనియె. ఓచెలీ! మనకు ప్రియుఁడగువాఁడు మిక్కిలి యుత్తముఁడు. (పరమాత్ముఁడనియు సర్థము).

→ గోపిక లన్యోన్యము సరససల్లాపంబు లాడుట. ←

3. ముఖారీ(పున్నాగవరాళీ)రాగము - త్రిపుటతాళము.

ప. బృందావన మధునా మన్యే సఖి
బృహదారణ్య మహం

అ. సుందరతరవంశనాదసంసూచితస్వా
నందబోధామృతమయపురుషం

1. ఉన్నతశాఖాగ్రపరానంద
నిర్ణయరసపూరఫలభారం
పుణ్యనతామతిరమణీయమమ రేంద్ర
వర్ణితభూమపదం భవపారం

2. మునివరపరిసేవితమోహవిరామ
మూల మశేషనిశేషాస్పదం
అనికేతనికేతనమఖిలశోకహర
మనుదయలయపరతరసిద్ధఫలదం

3. సకృ దిదమవలోకితంసమ్యగిహా
స్వనుతకళత్రాదిధనవిరసం
ప్రకటయతిపరమహంససమాకుల
మమలమానసవృత్తివిలసితసరసం

4. పరిహృతరిపువర్గం పరమయోగి
పరిపూర్ణభావవిశేషోదయం
హరిపరభావనయాగోపికాగీత
మితిఫణితంనారాయణతీర్థయతినా

ప. ఓచెలీ ! ఈబృందావనము బృహదారణ్యోపనిషత్తురూపమని తలంచుచున్నాను.

అ. ఆవనమునందు వేణుగానముచే సత్యజ్ఞానానందస్వరూపుఁడగు పరమపురుషుఁడు సూచింపఁబడుచున్నాడు. (ఉపనిషత్తునందు శ్రేష్ఠమగునంశముగల వారియొక్క యాజ్ఞవల్క్యుఁడు మొదలగు మహాపురుషులయొక్క వాక్యములచే పరబ్రహ్మము సూచింపఁబడెనని భావము.)

1. పరబ్రహ్మానుభవమువలన కలుగునానందములో సమానమగు రుచిగల పండ్లు ఆవనమునందలి వృక్షశాఖలలోఁ గలవు. (రెండవపత్రమునందు) బృహదారణ్యకోపనిషత్తు మిగుల నుత్తమమగు వాజసనేయశాఖాంతమున నిలిచి పరమానందస్వరూపుఁడగు బ్రహ్మమును నిర్ణయించుటయే ఫలముగ ప్రవర్తించుచు నానందమును గల్గించుచున్నది. దేవేంద్రుఁడుకూడ స్తోత్రముచేయునట్టి యీ పరమాత్మునకు (కృష్ణునకు) నివాసమగుటచే సంసారమును దరింపఁజేయుచు నీవనము పుణ్యాత్ములకు మిగుల మనోహరమైయున్నది. (రెండవపత్రమునందును యీ అర్థము సమానమే).

2. ఈవనము (ఉపనిషత్తు).యిది యీశ్రయమని లేక సర్వవ్యాపియగు పరమేశ్వరునకు (కృష్ణునకు లేక పరమాత్మునకు) నివాసస్థానమగుటచే శోక మోహములఁ బోగొట్టుననియు, తృప్తియును నాశనమును లేక అన్నిటిలోను నుత్తమమై స్వతసిద్ధమైయుండు (ఒకపని చేయుటవలనఁ గలుగక, సర్వకాలములందు నొకటేవిధముగ నుండునది) మోక్షము నొసంగుననియు, సకలవిధములగు విచిత్రములకును (సర్వప్రపంచమునకును)ఆశ్రయమనియు, మునీశ్వరులు దీనిని సేవించుచున్నారు. (ఉపనిషత్తు ప్రపంచవికారములఁగూర్చి చెప్పునుగావున "సకలప్రపంచములకాశ్రయము." అని చెప్పఁబడియున్నది.)

3. దీని నొక్కమారు చూచిన యీప్రపంచమునందలి పుత్రులు, మిత్రులు, ధనము మొదలగువానియందుండు విరసభావము పొగుగబయల్పడును. మఱియు శ్రేష్ఠములగు హంసలకు (పరమహంసలను సన్యాసులకు, లేక పరమాత్మ జీవులకు అని ఉపనిషత్పత్రమునం దర్థము.) నాశ్రయమగుటచే మానససర

స్సుతోగూడియున్నట్లు(పరిశుద్ధమగు చిత్తవృత్తిగలవారితో కూడియున్నదియు లేక పరిశుద్ధమగు మనస్సుగలవారికి) మిగుల నానందకరమై యున్నది.

4. ఇందు ప్రవేశించిన శత్రువుల (కామక్రోధాదుల) బాధయుండదు. కావున దీనిఁ జేరినవారందఱును పరమేశ్వరరూపులుగాఁగాని, లోకోత్తరులగు యోగులుగాఁగాని యయ్యెదరు. అని యిట్లు శ్రీకృష్ణుని పరమాత్మగా నెఱింగి యొకగోపిక చెప్పెనని నారాయణతీర్థయతివరుఁడు వ్రాసెను.

గ. ఇత్థమన్యోన్యస్నేహదయారసస్యందసద్రవీకృతచిత్తవృత్తివిలా
సోల్లాసితవాగ్విలాసవతోన్య గోకులపురవరయువతోన్య గోవిం
దంబృందావనసముదంచితవిపులతరలక్ష్మీవిలాసలాస్యరంగస్థల్లా
యమానరమ్యవక్షోవిశాలఫాలాదిసుందరసర్వాంగం స్వకాం
తమాలక్ష్య మదనమహీపతికార్ముకమహామేఘసముద్గళితశత
వర్ష ధారా ఇవ నిబిడతరబృందారణ్యనిగూఢం నవనీతముషం
సమాసాద్య సకలలోకాభీష్టఫలం ఫలయంతం విశ్వంభరా
ప్రదేశమివ వర్ష ధారా శ్శ్రీతయ ఇవ శ్రోత్రియం సమధిగతా
స్సత్వర మాజగ్ముః. నయనోత్పలాని చ తస్మిన్ శ్రీనివాసే
ప్రసారయామాసుః. 8

ఇట్లు గోపికలందఱును ఒకరిపై నొకరికిఁగల ప్రేమాతిశయముచేతను, దయచేతను మనసులు కరుగ బహువిధములగు వాక్యములచే నొండొరుల యుత్సాహము నభివృద్ధిఁ జేసికొనుచు బృందావనముననుండ బోయిరి. బృందావన లక్ష్మి నృత్యముసేయు రంగస్థలములోయన మిగుల విశాలములై యొప్పు వక్షస్థలము, నుదురు మొదలగు నవయవములతో నతిసుందరుఁడై యుపనిషత్తులచే ప్రతిపాదింపఁబడు పరమపురుషుఁడైయుండు నాశ్రీకృష్ణునే తమకు భర్తగా వారు మదిలో భావింపుచుండిరి. ఆశ్రీకృష్ణుఁడును దిట్ట మగునవ్వనమున నొక చోఁ డాఁగియుండఁగా వీరలందఱును మన్మథునిధనువునుండి వచ్చుబాణవర్ష ములవలె (మన్మథునిబాణములు గురితప్పనవికావు.) నతివేగముతో నాయనను

సమీపించిరి. మటియు కోరినఫలముల ఫలించుభూమిపై వర్షధారలుపడునట్లు వేదములు ధర్మాత్ముడగు శ్రోత్రియుని జెందునట్లు ఆహారినిఁ జుట్టుకొని తమ స్నేత్రము లనియెడికలువలచే నాయనను బూజించిరి.

శ్లో. జ్ఞాత్వా హరిః స్థిరం భావం పరస్మిన్ పుంసి యోషితాం,
ఆవిష్కరిష్యన్ గోవిందం స్తాసాం ప్రా హేద మాదరాత్.

ఆశ్రీహరియు వారలమనసు పరమాత్మునియందు (పరమాత్మరూపుడగు తనయందు) స్థిరమైయున్నదని యెఱిఁగి దానినిఁ బ్రకాశింపఁజేయుదలఁచి వారలతో నిట్లనియె.

→※ కృష్ణుఁడు గోపికలను నీతిమార్గ ముపదేశించుట. ※←

ర. శంకరాభరణరాగము - ఆటతాళము.

ప. పల్లవాంగనా మా కలయత ధర్మోల్లంఘనం

అ. పల్లవాంగనా నిజవల్లభపదయుగ
పల్లవసేవన మేవ పరో ధర్మో

1. కులశీలకర్మాదికుళీరాదిజాలం
కోపసంతాపాదినిబిడకల్లోలం
అల మిహ సంసారజలధి మాగమకృత
కులధర్మసేతు రథ తారయతి బహుళం

2. రహసి నిశి వనే కిం రమణీయచరణం
మహనీయగృహపతి మపహాయ శరణం
సహసా పరపురుషానుసరణే నాల మిహ
గృహపతి మిహ యాత గృహిణీశరణం

3. గురుబంధుజనావజ్ఞాకుత్సితాచారం
పరిహరత కురుత పరపరిహారం
త్వరయైవ గృహ మనుయాతపాతకబుద్ధి
మరివర్గ మపి పరిహరత నిస్సారం

4. పరిపూర్ణ బోధైకరస మఖిలసారం
పరమపురుష మనుసరత . బాలగోపాలం
గురువరకరుణాసుధాసముదంచిత
శివనారాయణతీర్థయతిగీత మతులం.

ప. ఓగోపికలారా! మీరు ధర్మము నతిక్రమింపఁబోకుడు.

ఆ. మీమీభర్తల పాదముల సేవించుటయే శ్రేష్ఠమగు ధర్మము.

1. సంసారమనునది యొకసముద్రము. దానియందు కులము, స్వభావము, కర్మలు మొదలగునవి పెద్దయలలు. ఈసముద్రమును దాఁటుటకు వేదోక్తమగు కులధర్మమే యొకనేతువు. ఇంతకంటె (నీసముద్రముదాట) వేఱొకయుపాయము లేదు.

2. మీభర్తలను విడలి రాత్రికాలమున వనమునకేకాంతముగా వచ్చుట సరియగుపనియా?. ఇట్లు సాహసించి పరపురుషు ననుసరింపఁదలంచుట యుక్తము గాదు. యౌవనవంతుడగుభర్త నాశ్రయింపుడు. భర్తకంటెమీకువేఱొక దిక్కులేదు.

3. పరపురుషునాశ్రయించుట దురాచారము. పెద్దలును, బంధువులును దీనిం దూషింతురు. కావున దీనిని విడువుఁడు. దీనియందు సారమేమియును లేదు. పాపబుద్ధినివలి కామక్రోధాదుల నిగ్రహించి శీఘ్రముగగృహమునకుఁ జనుఁడు.

4. పరమగురువునానుగ్రహముచే జ్ఞానసంపన్నుఁడైయున్న నారాయణతీర్థునిచే వినుతింపఁబడుచున్నట్టియు, సత్యజ్ఞానానంద స్వరూపుఁడైనట్టియు, సర్వలోకములలోను సారభూతుఁడైనట్టియు, నాపరమాత్ముని గోపాలు ననుసరింపుఁడు.

శ్లో. శ్రవణాంజలిభి ర్గోప్యో గోవిందవచనామృతం,
పీత్వాఽపి జాతిస్వభావా ల్లజ్జాభారభరైః స్థితాః. 10

ఆగోపికలను శ్రీకృష్ణనివాక్యామృతము నిట్లు వీనుదోయిర్లతోఁ బానముచేసియు, స్త్రీజాతిస్వభావమువలన లజ్జ గల్గి మాటలాడక యూరకుండిరి.

శ్లో. పునఃపున ర్బోధయంతం ధర్మ్యసారగిరా హరిం,
ఊచు ర్గోప్యో హరే స్తత్త్వం వ్యంజయంతో యథాగమాఃఁ.

అప్పుడు శ్రీకృష్ణుఁడును ధర్మ్యయుక్తములగు వాక్యముల మరలమరలఁ జెప్పుచుండెను. దానిని విని కొంతసేపటికి వారును వేదముల యట్లా హరితత్త్వమును వివరింపుచు నిట్లనిరి.

గోపికలు కృష్ణు నుతించుట.

౫. మంగళకాపీరాగము - ఆటతాళము.

ప. శరణం భవ కృష్ణ సంసరతాం భవ కృష్ణ

అ. కరుణా తవ సంసరణపయోధిసం ♦
తర ణీతి వరమునిఫణితి రస్మాకం

1. ఆరంభణ మథ జగతి ఫలావధి
ధీరమునిభి రిహ నిశ్చిత మఖిలం
భూరికృపాలయ ముహురి హాగమ -
సారం త్వా మఖిలాత్మక మమలం

2. నూనం త్రిభువనగృహిణీపతి రితి
గానం మహతా మనుసంవిదితం
శ్రీనందాత్మజ శ్రీవసుధాధవా -
నందం త్వా మనుయామో నిరతం

3. కామినీజనసకలకామదుహం పరమ -
కారుణికం ప్రాహు రేవ భవంతం
కోమలగిరా గోపికాగణగీతం
గోవింద మితి నారాయణతీర్థఫణితం

ప. ఓ శ్రీకృష్ణా ! సంసారమునందున్న మాకు శరణము నిమ్ము.

అ. మీదయ గల్గిన సంసారసముద్రమునుండి తరింపవచ్చునని మహర్షులు మాకుఁ జెప్పిరి.

1. ఫలము గల్గునంతవఱకు యీప్రపంచమును సృజింపుమాఁడవనియు, ప్రపంచస్వరూపుఁడవనియు, యీప్రపంచమున కంతరాత్మవనియు, వేదసార భూతుఁడవనియు, నిత్యశుద్ధుఁడవనియు, మహామునులు నీస్వరూపమును నిశ్చయించియున్నారు. నీవు కరుణాసముద్రుఁడ వనియుఁ జెప్పుచున్నారు.

2. ఓనందకుమారా! భూనాయకా! నీవు ముల్లోకములును కుటుంబముగా గల యాలక్ష్మీకిభర్తవని మహాత్ములు చెప్పుకొనుచున్నారు. ఇది మాకు బాగుగ తెలియును. ఇట్లు గావున మాకానందమునుగల్గించుటకై సర్వకాలముల యందును నిన్నాశ్రయించెదము.

3. నీవు దయాయుక్తుఁడవనియు, స్త్రీజనులకు సకలకామముల నొసంగువాఁడవనియుఁ బెద్దలుచెప్పుచున్నారు. ఈవిధముగా కృష్ణునిగూర్చి గోపికలు చెప్పిన మధురవాక్యములను నారాయణతీర్థుఁడు గీతముగా వ్రాసెను.

శ్లో. జన్మాంతరసహస్రేషు కృతపుణ్యఫలోదయా,
ఇద మా హాపరా కాంతం కుర్వంతీ ప్రణతీ ర్మహుఃు. 12

వారలలో నొకగోపిక అనేకజన్మములనుండి నేయుము వచ్చిన పుణ్యకర్మలుఁ బరిపాకమునకు వచ్చుటచే మిగుల విజ్ఞానవతియై యాకృష్ణునకుఁ బలుమారు నమస్కరింపుచు నిట్లనియె.

ఒ. వీలహరీ(మోహన)రాగము - ఆదితాళము.

ప. పూరయ మమ కామం గోపాల-పూరయ మమ కామం
అ. వారంవారం ఎందన మస్తు తే-వారిజదళనయన గోపాల

1. మన్యే త్వా మిహమాధవదైవం-
మాయాస్వీకృతమానుషభావం
ధన్యే రాదృతత్వస్వభావం-
ధాతారం జగతామతివిభవం

2. బృందావనచర బర్హావతంస-బద్ధకుంజవనబహులవిలా స
సాంద్రానందసముద్గీర్ణహాస-సంగత కేయూరసముదితదాస

3. మత్స్యకూర్మాదిదశమహి తావతార-
మదనుగ్రహా దవ మదనగోపాల
వాత్సల్యపాలితవరయోగిబృంద-
వరనారాయణతీర్థవర్ధితమోద

ప. ఓ శ్రీకృష్ణా ! నాయభీష్టమును నెరవేర్పుము.

ఆ. ఓకమలనేత్రా ! నీకుఁ బలుమారులు నమస్కారముఁ జేసెదను.

1. ఓమాధవా ! నీవు జగత్తులనుసృజించు మహాప్రభావముగలపరదేవత. నీమాయచే మనుష్యరూపమును దాల్చియున్నావు. ధన్యాత్ములగువారు మీ యథార్థస్వరూపము నెఱుఁగుదురు.

2. నీవు భక్తులను రక్షించుటకై బహువిధములగు భూషణములతోను నెమలిపింఛముతోను అలంకరించుకొని పొదరిండ్లయందును, నీటియందును, బహువిధములఁ గ్రీడించుచు ఆనందపూర్ణముగునవ్వుమొగముతో నొప్పుచు, నీబృందావనమున విహరింపుచున్నావు.

3. ఓమదనగోపాలా!మిగులఁబ్రీతితోఁ నారాయణతీర్థుఁడు మొదలగు సకలయోగులకును సంతసమును గల్గించు మహానుభావా ! నీవు మత్స్యము, కూర్మముమొదలగు పదియవతారములను ధరించి యాశ్రితుల రక్షించితివి.ఇప్పుడు నాపైఁ గరుణఁ జూపుము.

శ్లో.నృణాం బంధమతిం కుర్వన్ నృసింహోఽసి దయాఘన,
ఇతి సంబోధ్య గోవిందం సానందం ప్రాహ గోపికా. 13

ఓదయామయా ! శ్రీకృష్ణా ! మనుజులమగల సంసారబంధమును హరించుటచే, నీవే నృసింహుఁడవు, (నృసింహుఁడుమనుష్యులలో శ్రేష్ఠుఁడు అనఁగా పరమగురువు).అని చెప్పుచు పరమానందముతో నాగోపిక మగల నిట్లనియె.

౭. సావేరీరాగము - త్రిపుటతాళము.

ప. కరుణయాఽవలోకయ మాం శ్రీనృసింహా

అ. శూరాసురసంహార శోభనాద్రిశ్రీనృసింహా

1. పరిపూర్ణదయారస పాథోధిబృంహణ
ప్రహ్లాదచంద్రోదయ శ్రీనృసింహా
నిరసితతామస నిర్వ్యాజమానస
గురుతరవీర శ్రీ గూఢసుగుణాలయ

2. పాతకమహాటవీ పక్ష్మికోపానల
భక్తచందనశీతల శ్రీనృసింహా
ఉత్తుంగసుకిరీట ఉన్నతకేయూర
మత్తచిత్తమాతంగ మర్దనమహాబల

3. త్రైగుణ్యఫలాతీత తత్త్వఫలాత్మక
తాపజలధితారక శ్రీనృసింహా
శ్రీగురుకరుణయా శ్రితభక్తిసుధారస
శ్రీనారాయణతీర్థ శ్రేయోవిధాయక

ప. ఓనృసింహామూర్తీ! నను గరుణఁజూడుము.

అ. ఓపరాక్రమవంతుఁడా! శోభనాచలమునందుండు నృసింహా! రాక్షస సంహారా! నను గరుణఁజూడుము.

1. ఓపరాక్రమవంతుఁడవగు నృసింహా! నీవు సకలసద్గుణములకు నాశ్రయుండవు. తమోగుణమించుకైనను లేనివాఁడవు. ఓలక్ష్మీనాయకా! ప్రహ్లాదుఁడనుచంద్రుఁడు జనించుటచే భవద్దయారససముద్ర ముప్పొంగి తనయగాధత్వమును ప్రకటించినది.

2. సర్వాలంకారభూషితుఁడవును, మహాబలుఁడవును అగు నోనృసింహా! నీవు గర్వితులనియెడుగజంబుల మర్దింతువు. చందనమువలె భక్తుల నానందింపఁజేయుదువు. నీకోపము దుష్టులనునరణ్యములకు దావానలము.

3. గురుపరునిఁజేయు నుగ్రహమువలన విష్ణుభక్తిని సంపాదించిన నారాయణతీర్థయతికి మోక్షము నొసంగు నోసృసింహా! నీవు భక్తుల పాపసముద్రమునుండి యుద్ధరింతువు. సత్త్వరజస్తమోగుణములవలన జనించి నాశయుక్తములగు ఫలములనుగాక శాశ్వతమగు మోక్షఫలమునుగూడ వారికిత్తువు. ఆమోక్షముకూడ నీవే.

శ్లో. అన్యా ఽపి యువతీ కాచి దన్యాదృశగిరా హరిం,
ధన్యా సంబోధయం త్యుద్ధా సన్యాయం స్రహసాదరమ్. 14

ధన్యురాలగు మఱియొక గోపికయు, వెఱియొకవిధముగా నాకృష్ణునిఁ బిలుచుచు యుక్తియుక్తముగా ఆదరపూర్వకముగా నిట్లనియె.

ఠ. పున్నాగవరాళీరాగము - ఆటతాళము.

ప. భూయో భూయో యాచేఽంజలినా
భూమన్ త్వయి మే దాస్యం దేహి

1. నిమిషార్ధ మపి తవ దర్శనవిధురా
నిందామ్యహి తనురేషా
తామరసేక్షణ తవపాదకమలే
తనుతాం తనుతాం మమ తనో రతులాం

2. కాంతం కాంతార మపి తవ యోగే
కమలేక్షణ మన్యే
కాంతారం గృహ మపి తు వియోగే
కరుణా తరుణీ నుయి తవ భవతు

3. వరయామి గోపాలవల్లభ మధునా
త్వరయాఽహా మఖిలగురుం
సరసగిరా గోపయువతీకథిత మితి
గురుకృపయా నారాయణతీర్థఫణితం

ప-అ. ఓపరమానందస్వరూపా! నమస్కారపూర్వకముగా నినుఁ బలు మాఱు యాచించెదను. నాకు నీసేవ నొసంగుము.

1. ఓకమలలోచనా! ఒక యఱనిమిషమైనను నినుఁ జూడనేరకున్న మా శరీరము నిష్ప్రయోజకమగును. కావున నీపాదకమలములు నాశరీరమును సార్థకముగఁ జేయుఁగాత.

2.ఓకృష్ణా! నీతోసంబంధము గల్గెనేని యరణ్యమైనను నాకు మనోహరమగు రాజభవనము. అట్లుగాదేని సుందరగృహమైనను మహారణ్యము. కావున నోమహాత్మా! ననుఁ గరుణింపుము. నీదయ నాపై ఋణ ఋణమునకుఁ గొత్త యగుచుండును గాత.

3. ఓసకలలోకేశ్వరా ! గోపాలా ! నినుఁ ప్రియునిఁగా మిక్కిలి యాతురతతోఁ గోరుకున్నాను.ఇట్లు గోపాంగన మనోహరవాక్యములచేఁ బల్కెనని గురువరునిదయచేలేక పెద్దలయనుగ్రహముచే నారాయణతీర్థుఁడుచెప్పెను.

శ్లో. మురారివచ నావ్యగ్రా వల్లవీ కాపి తత్పరా,
సంబోధయితా స్వసఖీ మితి గాయతి సాదరం. 15

ఆశ్రీకృష్ణునియందధికానురాగముఁగల మఱియొక గోపికయమ్మహాత్ముఁడు చెప్పినవాక్యములనెల్ల కలతనొంది ప్రక్కనున్న తనచెలినిఁ బిలిచి మిక్కిలి యాతురయై యిట్లనియె.

ద. కల్యాణీరాగము - అటతాళము.

ప. వద కిం కరవాణి సఖి హే
వద కోకిలశుకవాణి

అ. బత వనభువి బర్హ్యా బర్హావతంసో
వదతి కి మపి కి మపి వక్రతయాఽలం

1. నిమిషార్ధ మపి యుగసహస్రసమతయా
నీతం మయ దిన మాసాయం
అమితకృపానిధి రయ మితి సహసా
అధునాఽఽగత మిహ త్యజతి కథమయం

2. గృహపతిపుత్రధనాదిషు మమతా -
గ్రహపరిగ్రహీతాంతరంగం
మహనీయమురళీసరళగీతమంతేణ
మోచిత మపి రచయతి గృహసంగం

3. తపసా కిల మహతా భువి కల్పక-
తరు ముపలభ్య కోపి కామితదం
సఫ లేయ మితి గోపికాగణగీతం
విపులం శిననారాయణతీర్థే నేదం

ప. ఓకోకిలవాణీ. చెలీ! ఇక నేనేమి సేయుదును. చెప్పుము.

అ. అబ్బా! అరణ్యమునకు నచ్చినను యీ శ్రీకృష్ణుఁడు వక్రముగా నేదేదో చెప్పుచు నన్ను పరిగ్రహింపకున్నాఁడు.

1. నేను పగలంతయు అనిమిషము నొకవేయు యుగములుగా గడపి రాత్రియగుటచే నీకృష్ణుఁడు దయాసముద్రుఁడు గదా యని యిచటికి నచ్చితిని. ఈయనయు నను పరిత్యజించుమన్నాఁడు. ఇక నాకేదిదిక్కు?

2. భర్త,పుత్రులు, ధనము మొదలగువానియందుండు మకారమనియెడు (ఇవినావియనుట మమకారము) భూతముచే నామనసు పీడింపబడుచుండెను. ఈకృష్ణుఁడొనర్చిన వేణుగానమనియెడు మహామంత్ర మాగ్రహామును తొలంగించెను. ఇట్లు గృహముపై ప్రీతి నడలి నచ్చినను యీగోపాలుఁడు మరల గృహసంబంధమును కలిగింపుచున్నాఁడు.

3. సకలకామముల నొసంగు నీభూలోకకల్పవృక్షము నేలఁ గల్గినకాంతయేకదా ధన్యురాలు. అది పూర్వజన్మములయందెంతయో తపస్సుఁజేసినవారికిగాని సంభవింపదు. అని గోపికాసమూహము పలికినవాక్యముల నారాయణతీర్థుఁడు మిగుల విస్తారముగా రచించెను.

శ్రీకృష్ణుఁడు గోపికలం బరిగ్రహించుట.

శ్లో. మధ్యే కృష్ణం మరకతమణిచ్ఛాయ మిచ్ఛావిహారం
కృత్వా గోప్యః కువలయదృశో నాయకం వేష్టయంత్యః,

గాయంత్య స్తం సరసవచసా దాస్యభావం భజంతో
బృందారణ్యే మణయ ఇవ తాః పద్మరాగా ఇవాసన్. 16

అంత శ్రీకృష్ణుఁడు వారిఁ బరిగ్రహించెను.అప్పుడు మరకతమణిపలెనీల వర్ణుఁ డైనతమనాయకునినడుమ నుంచుకొని యాగోపికలందఱు చుట్టునునిలచి యమ్మహాత్మునికీర్తిగానము చేయుచు నాయనయిచ్ఛకనుగుణముగా దాస్యము సల్పుచు మెలఁగుచుండిరి. మరకతమణి చుట్టును బద్మరాగరత్నంబులం బోదిగి యొనర్చిన యాభరణములను ధరించిన ట్లాబృందావనము రాజిల్లుచుండెను.

నిగమబృందసరోరుహసంగతం నిఖిలలోకమధుస్వసుఖాత్మకం,
మధురిపుం స్రతిలభ్యచవల్లవీమధుకరాస్సుకరంజగురిత్యలం.

ఇట్లు వేదంబులనియెడుకమలములయందుండి సర్వలోకముల నానందింపఁజేయు శ్రీకృష్ణరూపమగు బ్రహ్మానందమకరందము తమకు దొరుకఁగా నాగోపికాభ్రమరములు మిగుల యుత్సాహముతో గానముసేయ నారంభించినవి.

౧౦. కేదారగౌళ (కాంభోజీ)రాగము - ఆటతాళము.

ప. వనభువిగోపాల విహరంతం
అ. వల్లవయువతిజనవలయభాస్వంతం
1. నిగమసరోరుహనిత్యసంగతమధు
మధుహరాత్మత యేహ సముదితం
అగణితగోధన మపరిమితానందం
ఆనందకర మమరేశితు రపి తం
2. ఇనశశిపావకతారకాభాసక
మీక్షణసముదితజగదేకనాథం
మునిజనమానససారసవరహంస -
మహనీయదైవత మఖిలదేహరథం
3. లావణ్యసరిదేకనాయక మఖిలసం -
రక్షణ మమరసంరక్షణ మధునా

నేవకశివనారాయణతీర్థభావిత
శ్రేయోవిధాయక మిహ వేదవిధినా.

ప-ఆ. ఈగోపాలుఁడు గోపికలనుధ్య నిలచి యీబృందావనమున వివరింపుచుమిగులఁ బ్రకాశించుచున్నాఁడు.

1. వేదములనియెడు కమలములయందుండు బూదేనియ (సకలవేదసార మనుట) యీశ్రీకృష్ణరూపమున ననతరించి గోపులఁ బరిపాలించుచు తాను పరమానంద స్వరూపమే కావున దేవేంద్రాదులకుఁ గూడ నానందమునుఁ గల్గించు చున్నది.

2. సంకల్పము మాత్రమునలనే సకలలోకములను సృజించి దానినిఁ బరిపాలింపుచున్నాఁడనియు, తనప్రకాశముచేతనే సూర్య, చంద్ర, నక్షత్రాదులఁ బ్రకాశింపఁజేయుచున్నాఁడనియు, దేహములనియెడురథములయందురథికుఁడై ('ఆత్మానంరథినంవిద్ధి=పరమాత్మను రథినునిఁగా నెఱుంగవలయును' అనుశ్రుతిప్రకారము యిచట శ్రీకృష్ణుఁడంతర్యామియైయుండునని యేర్పడుచున్నది.) యున్నాఁడనియు, యోగులను వారు తెమ్మహృదయపద్మములం దీకృష్ణుని ధ్యానింపుచున్నారు.

3. దేవతల సంరక్షించు నామహాత్ముఁడు సకలలోకములను రక్షించుటకై లావణ్యసముద్రుఁడై యవతరించియున్నాఁడు. వేదోక్తప్రకారముగా (పరమాత్మస్వరూపునిగానెనుట) భక్తుఁడగునారాయణ తీర్థునిచే భావింపఁబడి యాయతివరునకు జీవన్ముక్తి నొసంగెను.

శ్లో. గాయంతోన్య నృతు శ్చేష్ఠం గాయంతం నందనందనం,
వేణునాదసుధాధారా ముద్గిరంతం ముహు స్ముహుఃి.

ఇతి నారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరంగిణ్యాం
శ్రీకృష్ణగోపికసమాగమవర్ణనంనామ షష్ఠతరఙ్గఃి.

ఆకృష్ణుఁడును వారిమధ్యనిలచి పలుమారు వేణుగానామృతమునువర్షించుచుండెను. ఈగోపికలు పైనిరూపించిన విధముగా గానమునేయుఁడు, సత్యమును కూడ నాచరించిరి.

ఇది షష్ఠతరఙ్గము.

శ్రీ రస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

సప్తమతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. అథా భినీయతే రాసక్రీడాఖ్యం చరితం హరేః,
గోపీకదంబసహితశ్రీకృష్ణాగమనం వనే. 1
తాసాం తత్త్వోపదేశశ్చ తాభి రానందతాండవం,
తత్కృతం హరిణా సర్వం పుష్పవృష్టి స్సురైః కృతా. 2
లాస్యతాండవసంగీతైః గోపీనాం చిత్తరంజనం,
సంగ్రహః కథిత స్త్వేవం సప్తమే స్మిన్ తరంగకే. 3

రాసక్రీడావర్ణనమును నీసప్తమతరఙ్గమునఁ జేయుచున్నాము. గోపికలతోఁ గూడి శ్రీకృష్ణుఁడు బృందావనమునఁ బ్రవేశించుటయు, నచ్చట నాహరిగోపికలకు తత్త్వమునుపదేశించుటయు, పిదప వారలతోఁగూడి నృత్యము సేయుటయు, గీతములతో వారిచిత్తముల సంతోషపెట్టుటయు, దేవతలు పుష్పవృష్టినిఁ గురియించుటయు నను నదియిందలికథాసంగ్రహము.

శ్రీకృష్ణుఁడు గోపికలకుతత్త్వోపదేశము సేయుట.

శ్లో. అనేకజన్మసాహస్రతపసా పరితోషితః,
ఆవిర్బభూవ స్స భగవాన్ రాసే గోపీషు జన్మని. 4

ఎన్నివేల జన్మములనుండియో ఘోరములగు తపములు చేయుచుండుట చే సంతసమునొంది యాశ్రీహరి యాగోపకులములో ననతరించెను.(లేక యీజన్మమునం దాగోపికలకు ప్రత్యక్షమయ్యెను.)

గ. తత్ర ఖలు బృందావనే మందారపారిజాతసంతానకల్పకహరి
చందనాదితరుబృందానందిత శుకపికశారికాదిబృందవినిందిత
నందనోద్యానే సముత్ఫుల్లశారదమల్లికాదిమకరందపరిమళ
లాలసతయాసంచర చ్చంచరీకఝుణఝుణాత్కార నూపుర
రవైఃవిచిత్రపత్త్రివక్త్రోద్గళితనానావిధవినోదనినాదతాళమృ
దంగసంగీతాదికలావిశేషైఃఆలక్ష్మీతానేకకోటినన దేవతా
నాట్యరసోత్కర్షే కళిందనందినీపుళిందసముల్లసితలసజ్జలతాది
వివిధలతాభవనే క్వాపి క్వాపి శారదసాంద్రచంద్రికాసంగ
విలసితమణివాలుకామూక్తికసితసికతాసుధారమణీయ
వేదికాజాలే దివ్యవిమానసమారూఢసురకిన్నరాడవరవనితా
గణేషు పశ్యత్సు వర్షత్సు చ ముహుర్ముహుఃపారిజాతాది
దివ్యసుగంధికుసుమాని భక్తసంకల్పసిద్ధిమాతన్వానో గోప
రమణీనయనోత్పలారాధితమవనగోపాలమూర్తి ర్వాసు
దేవో గోపీభి స్సహ రాసక్రీడామహోత్సవారంభసంభ్రమ
చేతాఃగోపీభిఃసార్ధ మాత్మతత్త్వ ముపదిశ న్నిద మూహ.

మఱియు నాబృందావనమునందార, పారిజాత, కల్పక, (అరణ్యపర్వ
మునందు తెల్లతుమ్మచెట్టు) హరిచందనాదివృక్షములచే రాజిల్లుచు, చిలుకలు,
కోయిలలు, గోరువంకలు మొదలగునానావిధపక్షులకు సంతసమును గల్గింపుచు
నందనవనమునుఁ దిరస్కరింపుచుండెను. (నందననమునందు మందారాది వృక్ష
ములుండుట సుప్రసిద్ధము. మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్ష
ము, హరిచందనము యీవైదును క్షీరసముద్రమునందుఁ బుట్టి నందనవనము
నందు స్థాపింపఁ బడినదేవతావృక్షములు) ఆది శరత్కాలమగుటచే వికసిం
చియున్నమల్లికాదిపుష్పములయందలి పూఁదేనియలుంద్రాగుటకై సత్వరంబు
నఁ బరుగిడుచుండు తుమ్మెదలొనర్చు ధ్వను లందియలచప్పుళ్లుగా, నసేకవిధము
లగు పక్షులొనర్చు నినాదములు తాళమృదంగాదిశబ్దములుగా, పెక్కండ్రు

ననదేవతలు నృత్యములఁజేయుచున్నారొకో యని తలంచునట్లుసేయుచు, చూచువారలకు నానందమునుఁ గల్గించుచుండె. యమునానదీతీరమున జనించి మిగుల సభివృద్ధిజెంది విశాలములగు పొదరిండ్లుగా నేర్పడియున్న, నానావిధలతలు ఆనవములకు సొంపు గూర్చుచుండెను. మఱియు నొక్కొక్కచో శరత్కాలపు వెన్నెలలు ప్రసరించుటచే మిగులఁ దెల్లనై మెరయుముత్తెపు టిసుకలును, రత్నమయమగు గండిసుకయును, యీరెంటినింగలిపి పాలగారచేయఁబడియున్న యరుఁగులును అన్వినసౌందర్యమునకు నన్నెఁదెట్టుచుండెను.

ఇట్లు మనోహరమగు నాబృందావనమునందు గోపికలతోఁగూడి వారలు తన్నతిప్రీతితోఁ జూచుచుండ నాశ్రీకృష్ణుఁడు రాసక్రీడామహోత్సవము నారంభింపఁదలంచి, తనయథార్థస్వరూపమునెఱిఁగించుచు వారలతో నిట్లని చెప్పనారంభించె. దేవతాస్త్రీలును సుగంధనంతములగు మందారపారిజాతాది పుష్పముల నాహారిపై వర్షించుచు విమానములపైనుండి యావిభుని వీక్షించుచుండిరి.

శ్లో. బ్రహ్మానుభూతిరసికాం శౌరే రాస్గ్లక్షణాం సుధాం,
గోప్యః పిబంత్యో మోదంతే కృష్ణబ్రహ్మణి తాః స్థితాః.6

ఆత్మానుభవ మునియెడు మాధుర్యమును జిలుకు శ్రీకృష్ణవాక్యామృతమును పానము చేసి యాగోపికలును పరమానందము నొంది, యాకృష్ణునితోనైక్యమైనట్లుండిరి.

శ్లో. నృత్యంత్యస్తేన తద్గీతం గాయంత్యో రాసమండలే,
తే నోపదిష్ట మద్వైత మనుకుర్వంతి మానతః. 7

తత్త్వము నుపదేశించుటకై యాహరియొసర్చిన గానమును మరలఁజేయుచు నవ్యహృత్తునితోఁగూడి నృత్యమును సల్పుచు, విహరించుచుండిరి. అవ్యాహృత్తునిచే నుపదేశింపఁబడిన యభేదమును (జీవబ్రహ్మలొక్కటియనుటను) ప్రత్యక్షముగ సభినయించుచున్నారో యన రాసక్రీడ ప్రవర్తిల్లుచుండెను.

౧. ముఖారీరాగము-ఆదితాళము.

1. అద్వయ మఖండిత మశేషజగదాదిం
యత్ర చ జగత్త్రితయ మాస్థిత మనంతే
యత్ర విలయం పున రుపైతి మృది కుంభో
యద్వ దవధారయత సత్య మితి మా మోం
2. యచ్చ నిజశక్తియుత మైక్షత పురస్తాత్
యత్పున రభూ ద్వికృత మైక్షత సుతేజః
య చ్చ క మభూ త్పున రుదైక్షత యదన్నం
జాత మవధారయత సత్య మితి మా మోం
3. యత్పున రభూ త్త్రివిధపూరుషశరీరం
యత్త దనువిశ్వ మఖిలం త్రివృత మాసీత్
జీవకలయా సకలసా క్ష్యవికృతం సత్
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
4. అన్నసలిలే అభవతా మసితపీతే
ప్రాణమానసపరిణదే పరమసూక్ష్మే
వా గభవ దవ్యసిత మల్పపరిణామి
జ్యోతి రవధారయత సత్య మితి మా మోం
5. షోడశకలః పురుష ఏష పరిశిష్టః
తాసు విలయం పరిగతాసు న చవేద
తాసు తు సమస్త మనుపశ్యతి తదిత్థం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
6. యేన పురుష స్సమరసత్వ ముపలభ్య
స్వాపసమయే స్వపితినామక ఇతి స్యాత్
యత్ర విలయం సమనుయాతి మన ఆది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

7. యత్రమధుపాహృతమధూపమితి మేతత్
చిత్రరస మేకరసతాం సమధిగమ్య
నైవ రసభేద మిహ వేద జగదాది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

8. యత్ర జలధౌ సమరసత్వ మనుయాతాః
తత్పృథ గశేషసరితో న విదు రేవం
బ్రహ్మణి జనా అనుదినం సమనుయాతాః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

9. యస్య కల యాయ మఖిలస్య స హి భోక్తా
తత్పరిహృతో మృత ఇతి ప్రతివదంతి
యచ్చ భవమృత్యురహితః సకలసాక్షీ
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

10. యత్ర చ విజృంభిత మిదం స్వగతశక్త్యా
స్యా త్పృథ గవస్థిత మశేషజడజాతం
యచ్చ వటబీజసదృశం పరమసూక్ష్మం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

11. సింధుజనితం సలిలమిశ్రిత మివాత్మా
సర్వగత ఏకరసతా మనుగతో యః
వేదశిరసాం పరిచయేన సువివిక్తః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

12. బద్ధవయనో వనభువి ప్రతివిముక్తః
ప్రశ్న ముపలభ్య నగరం పున రవాప
యద్గురుమతం పున రవాప నిజబుద్ధ్యా
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

13. యత్ర లయ మేతి మన ఆది పరమాత్మ
న్యన్య దనుపశ్యతి న బంధుజన ఏషః
సర్వవిలయే ఽప్యవిలయం యు దవశిష్టం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

14. అక్రియతయా సకలవిక్రియదృశిత్వా
న్నైవ హాననాదివిషయో య దవశిష్టం
తప్తపరశుస్పృ గివ సత్యపరిగు స్తం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

15. కిన్ను కథనీయ మబలా య దనుభూతం
సర్వ మనుభూతి మహహాయ న తు తత్త్వం
నిత్య మనుభూతిసుఖవి గ్రహా మచింత్యం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

16. స త్స దితి సర్వవిషయే ష్వనుగతం యద్
భాసకతయా ప్రియతయా చ పరిశిష్టం
మానమితిమేయమితిహీనమతిరిక్తం
విద్వ దనుభూత మవధారయత సత్యం

17. నిశ్చిత మశేషనిగమాంతవచనై ర్యత్
తత్త్వ మయ మి త్యఖిలసాల మనుభూతేః
తర్కశతనై రపి దృగేకరస మాద్యం
ధీరమతిగమ్య మవధారయత సత్యం

18. పర్యవసితం నిగమవాక్కృతక మిళే
లకృకత యాస్య విషయే పరిసమాప్తేః
సర్వవిషయస్య చ తదాత్మకతయా తం
శిష్ట మవధారయత సత్య మితి మా మోం

19. శ్రీమురరిపో ర్వదనపద్మమకరందం-
బ్రహ్మసుఖసారనచనం బహు పిబంతః
గోకులవధూమధుకరా స్తు పరితృప్తాః
రాసభువి మండలకృతో బహు రమంతే

20. సామనిగమాంతవచనార్థ ముపలభ్య
స్వానుభవ మేక మఖలైకరసభూతం
ఏత దమృతం భవభయాపహార మాద్యం
నారాయణానందతీర్థపరిగీతం

1. (ఈగీతము కృష్ణుఁడు గోపికలకుచేసిన యుపదేశమును దెల్పును.) నేను అద్వితీయుఁడను. సజాతీయ, విజాతీయ, స్వగతభేదములులేనివాఁడను. (ఒకరాతికి మఱియొకరాతితో గలభేదము-సజాతీయభేదము.ఒకజేజాతిలోనుండు రెండు వస్తువులకుఁగలభేదము; ఒకరాతికి ఒకచెట్టుతోఁగలభేదము; విజాతీయభేదము = వేఱు వేఱు జాతులలోనున్న రెండు వస్తువులకుఁగలభేదము ; ఒకచెట్టునందే దాని యవయవములగుకొమ్మ, ఆకు మొదలగువానికి పరస్పరముఁగలభేదము;స్వగతభేదము=తనయందే లేక తన అవయవములందే యున్నభేదము) నాశరహితుఁడను ఒకకుండ తనయుత్పత్తికి ముందును, పుట్టినపిదపను, నశించినప్పుడును తనకు కారణమగు మృత్తికయేయైనట్లు యీప్రపంచమంతయును, యుత్పత్తిస్థితిప్రళయకాలములయందు కూడ నాకంటెవేఱుకాదు. ఏలయనగా:—యీప్రపంచమునకు కారణభూతుఁడను నేనే. కావున నో గోపికలారా! సత్తామాత్రస్వరూపుఁడని (ఉనికియేస్వరూపముగాగలవాఁడని) చెప్పఁబడు పరమాత్ముఁడను నేనే యని యెఱుంగుఁడు. ఓంకారము నన్నుఁగూర్చియే చెప్పును.

2. ఆపరబ్రహ్మము తన మాయాశక్తితోఁగూడి సృష్టికై సంకల్పించి మొట్టమొదట నాకాశరూపముగాను పిదప వాయురూపముగాను యేర్పడియెను. ఆవాయురూపుఁడగు బ్రహ్మ తన సంకల్పముచే నగ్నిరూపుఁడయ్యెను. పిదప

మఱియొక సంకల్పముచే జలరూపుఁడయ్యెను. అంతనొక్క సంకల్పముచే పృథ్వీరూపుఁడయ్యెను. ఈవిధముగా సకల ప్రపంచరూపుఁడై, సత్తామాత్ర స్వరూపుఁడై ఓంకారముచే నిరూపింపఁబడుచు నున్నాఁడని చెప్పఁబడు పర బ్రహ్మమును నేనే (పరబ్రహ్మము ఆకాశాదిరూపుఁడయ్యె ననగా మట్టికుండ యయ్యెనట్లు యాయారూపములతో పరిణామమునుఁ జెందెదనని యర్థము గాదు. మఱియేమనిన నామరూపవిభాగములు లేక నాయనయందున్న ప్రపం చము క్రమక్రమముగా నామరూపాదివిభాగములతోఁ బ్రకాశించె ననియు ఆపరబ్రహ్మము సర్వనుయుఁడు గావున నాయారూపములఁ జెందినట్లు చెప్పు కొనుచుండెననియుఁ దాత్పర్యము.) అని తెలుసుకొనుఁడు.

3. సర్వమునకును సాక్షీయయ్యెను, వికారములేవియులేనిదయ్యెను, ఆపరబ్రహ్మమే ఆకాశాదిపంచభూతములు శరీరముగాగలై యాభూతములను పంచీకరణముచేసి సమస్తలోకములను నిర్మించెను. ఆలోకము లన్నియును తానేయైయుండియును, మఱల జీవస్వరూపముతో వానియందుఁ బ్రవేశించి నామరూపాదుల న్యనహరించుచుండుచును. అట్టి సత్తాస్వరూపమగు ఓంకార వాక్యమును పరబ్రహ్మము నేనే యని తెలిసికొనుఁడు. (ఛాందోగ్యోపనిషత్తు నందు అగ్నిమొదలు మూఁడుభూతములను మాత్రమేసృష్టించినట్లును, వాని త్రివృత్కరణముచే అనఁగా ఒక్కొక భూతమును మొదట రెండు భాగములు గాఁజేసి దానిలోని రెండవభాగమును మఱిరెండు భాగములుగాఁజేసి మిగిలిన భూతములలోఁ జేర్చులచే లోకములు జనించెననియుఁ జెప్పఁబడియున్నది. ఆట్లైనను భాష్యకర్త మతానుసారముగా నిచట వివరింపఁబడెనని తెలిసికొనవల యును. మఱియు పరబ్రహ్మము లోకములయందు జీవరూపముతో ప్రవేశిం చుట యనఁగా స్వాభావికమగు సర్వవ్యాపకత్వముచే నుండుటయనిగాని, బుద్ధి లో ప్రతిబింబించుట యని గాని యర్థము.)

4. యోగులు భక్షింపుచుండు బహువిధములగుపదార్థములుభూసంబంధ ములైనవి. కావున వానికిని భూమికిని భేదములేదు. (అన్నమనుశబ్దమునకు నా యుపనిషత్తునందు భూమియనికూడ ప్రత్యక్షముగానే యర్థము చెప్పబడి

యున్నది.) ఇట్లగుటచే నాహారపదార్థములద్వారా పృథివి శరీరమునఁ బ్రవేశించి మనస్సగును. ఇట్లే జలములును ప్రాణస్వరూపముగాఁ బరిణమించును. తైలము మొదలగు పదార్థములు తేజోభూతమయములు. కావున వానిద్వారా తేజోభూతములోనికిఁ బ్రవేశించి వాగింద్రియముగాఁ బరిణామమును జెందును. ఈభూతములన్నియును పరబ్రహ్మమే గావున నాయనయే యీస్వరూపములతో నున్నాఁడని చెప్పనలసియున్నది. ఇట్టి పరమాత్ముఁడను, ఓంకారవాచ్యుఁడను నేనేయని తెలుసుకొనుఁడు.

5. ఈమనోమయపురుషుఁడు(మనస్సు) పరబ్రహ్మముకాఁడు. ఏలయనగా యీతనికి పదియాఱుభాగములు గలవు. ఆభాగములు అన్నమునలన యభివృద్ధి నొందును. ఆవి క్షీణించినచో నీతఁడేమియును తెలుసుకొన నేరఁడు. బాగుగ భుజింపుచు నాపదియాఱు అవయవములును బాగుగ నుండినచో సర్వమును తెలుసుకొనఁగలఁడు. ఈకారణమువలన నామనస్సు అన్నమువలన జనించినదియే యని స్పష్టమగుచున్నది గదా. దీనివలన నామనస్సు పరబ్రహ్మకాఁడనియు, సత్తామాత్రస్వరూపుఁడనగు నేనే పరమాత్ముఁడననియు నిశ్చయించుకొనుఁడు. (ఈమనస్సుగాక శరీరమునందెన్నియో యింద్రియములున్నను జ్ఞానశక్తిగలది యగుటచే నీమనస్సునకును, ఆత్మకును భేదము గ్రహించుట కష్టసాధ్యమై యుండు నని దీనినిగూర్చి వివరించియున్నారు).

6. మఱియు పురుషుఁడునిదిరించునపుడు మనసు మొదలగునవి యెచ్చట లీనములగునో నిదురించువాని కప్పుడు గలుగు నానంద మెవ్వని సంసర్గమువలన జనించునో అట్టి పరబ్రహ్మస్వరూపుఁడను, ఓంకారవాచ్యుఁడను నేనేయని తెలిసికొనుఁడు. నిదురించువారలు పరబ్రహ్మమునందు జేరుదురనుటకు లోకమునందలి వ్యవహారమే ఆధారము. "స్వపితి" అని నిదురించువానినిగూర్చి పల్కుదుము. స్వపితి యనగా తనను జెందుచున్నాఁడని యర్థము. తాననఁగా పరబ్రహ్మమే గదా.

7. మఱియు తేనెటీగలు అనేకవిధములగు పుష్పములనుండి యనేకవిధములగు రుచులుగల రసములనుదెచ్చి యొక్కచోఁగూర్చినవియున్నియుంగలసి

పిదప నేర్పఱుపరానట్లు యీసకలలోకములను సుషుప్తికాలమున పరబ్రహ్మము నందు లీనములై యేర్పరుచుటకు వీలులేక యుండును.ఆపరబ్రహ్మమును,ఓంకారవాచ్యుఁడను సత్తామాత్రస్వరూపుఁడను నేనేయని తెలిసికొనుఁడు. (సుషుప్తికాలమునందు జీవుని యుపాధియగు బుద్ధి తనకారణమగు నవిద్యయందు లీనమగుటచే నాజీవుఁడును, పరబ్రహ్మయు నొక్కటియగుదురు. ఈయైక్యము వారికి స్వభావసిద్ధమేకాని వైకల్పికముగాదు. మఱియు బుద్ధిగతమగు నజ్ఞానమును నశింపలేదు గావున మరల జాగ్రదవస్థయందు జీవుఁడు దానితోఁగలసి వ్యవహారములఁ జేయుచుండును. అని తెలుసుకొనవలయును.)

8. సముద్రమునందు నదులన్నియు ప్రవేశించునన్నను అందుగలసిన పిదప యిది గంగ, యిది గోదావరియను నామరూపభేదముల తెలిసికొనలేనట్లు యీజీవులును మొదటనానేకభేదములతో నున్నవారైనను సుషుప్త్యనవస్థయందు పరబ్రహ్మమునుఁ జెందినప్పుడు తమభేదముల తెలిసికొనజాలరు. అట్టి పరబ్రహ్మము నేనేయని తెలిసికొనుఁడు.

9. సకలప్రపంచమునకు సాక్షియై, ఉత్పత్తినాశములు లేనివాడైయుండు పరబ్రహ్మమొక్కఁ డంశమే యీజీవుఁడు. (ఆయాత్మకు అవయవములు లేవు గావున "జీవుడాయన యొక్కఁడంశము." అని చెప్పుట శిష్యులకు బాగుగఁ దెలియుటకై ఆకాశములో భాగముల నేర్పఱిచినట్లని తెలుసుకొనవలయును). అనఁగా ఆపరబ్రహ్మమునకును ఇతనికిని భేదములేదు. అట్టి పరబ్రహ్మము నేనేయని తెలిసికొనుఁడు.

10. మిక్కిలి సూక్ష్మమగు మట్టివిత్తనమునందు మొదట సూక్ష్మస్వరూపముతోనుండి పిదప మిగుల విస్తారమునుఁ జెందునటనసూక్ష్మమనఁ దేపరబ్రహ్మమునందు యీప్రపంచమంతయును నామరూపవిభాగములులేని సూక్ష్మావస్థతోనుండి యందున్నమాయాశక్తిచే విజృంభించునో అట్టి.....
(ఈప్రపంచమంతయు అనేకభేదములతోనున్నను ఆపరబ్రహ్మమునకంటె వేఱుకాదని తెలుసుకొనవలయును.)

11. లవణమును నీటిలో గలపిన నది యానీటియందంతయు వ్యాపించి యొకటేవిధముగా (హెచ్చుతక్కువలులేకుండా) నుండునో అట్లే యాపరబ్రహ్మముకూడ సర్వప్రపంచమునందును వ్యాపించి యొకటేవిధముగానున్నాడు. ఆయనను వేదాంతవాక్యములయాధారముచే బాగుగ వివేచనఁజేసి తెలిసికొనవచ్చును. అట్టి పరబ్రహ్మమును..... (జడరూపమును, చేతనరూపమునగు ప్రపంచమంతయును పరమాత్మయేయైనను, లోకమునందు దృక్ దృశ్యములు=చూచువాఁడు చూడబడునది. అనుభేదముండుటచే దీనినాధారముచేసికొని శిష్యులకు సుఖముగ తెలియుటకై వేదము జ్ఞానస్వరూపమును గూర్చియే, లేక జీవస్వరూపమునుగూర్చియే బోధించుచున్నది.)

12. కన్నులఁగట్టి యరణ్యమున విడచినను "ఆయూరెక్కడ" యని యడుగుచు తనయూరికి జేరుటట్లు ఆవిద్యవలన భ్రాంతుడై యెంతకాల మజ్ఞానముతోనున్నను గురూపదేశములవలన క్రమక్రమముగా స్వానుభవము కలవాఁడుగా వచ్చును. ఏపరబ్రహ్మమును తెలిసికొనిన నట్లుముక్తుఁడగునో యట్టిపరబ్రహ్మమును (తనయూరికిపోవు పురుషుఁడు నడుమ నేదినచ్చినను "యిది నాయూరుకాదు" అని విడిచిపెట్టుచు తనయూరురాగానే అచటికిఁ బోవునట్లు పరబ్రహ్మమునిరుంగఁవలఁచిన పురుషుండును గురూపదేశములవలన నాబ్రహ్మయొక్క లక్షణములఁ దెలిసికొని నడుమ నెన్నినచ్చినను నిరాకరించుచు ధ్యానబలమువలన అపరోక్షజ్ఞానము=ప్రత్యక్షముగా నానును బ్రహ్మయును యొక్కటియేయను తెలివినిఁ జెందవలయును). నేనే నీయని తెలిసికొనుఁడు.

13. మఱియు పురుషుఁడు మృతిచెందినప్పుడు సమస్తేంద్రియములును, మనసును, ఎచ్చట లీనములగునో వానిచుట్టునుండు బంధువులు ఇంద్రియముల కంటె పరుఁడగు నెవ్వని గనుగొనఁజేరరో సమస్తము లయమునొందినను యెవ్వఁడు రచింపఁడో అట్టి..... (పురుషుడు జ్ఞానియైనచో వాఁడు మరణముఁజెందినపుడు వానిమనసు మొదలగునవి సంపూర్ణముగ నశించి పరబ్రహ్మతో నైక్యముఁజెందును. అజ్ఞానియైనచో మరల జన్మమునిత్తును. ఎట్లై

నను ఆమరణానన్తరమందు యింద్రియములు లీనములగుటకు స్థానమగునదియే పరబ్రహ్మతత్త్వమని భావము.)

14. ఆబ్రహ్మము ఏకార్యమును జేయుటకాదు. (అవయవములు లేని దనుట. అవయవము లుండినగాని కార్యముచేయుట సంభవింపదనుటకు ఆకాశము దృష్టాన్తము.) సమస్తవికారములకును సాక్షి. ఇట్లనుటచే నాపరతత్త్వము స్వయముగా సశింపక, పరులచే నశింపచేయుబడక మఱియు నేవికారములను జెందక సర్వలోకములకు నావల నేకరూపముతోనున్నది. నిర్దోషియగువాడు తనపై నారోపింపబడినదోషమును తొలగించుకొనుటకై ప్రమాణముచేయ వలసియుండి కాలినయుక్కగుండును చేతబట్టుకొనినను, తనసత్యప్రభావ ముచే బాధనొందడుకదా. అట్లే యీపరబ్రహ్మముకూడ ప్రపంచముతో సంబంధపడియున్నను తనప్రభావమునను దీనియందలి వికారముల నొందడు. ఆట్టి.....(ఈపాదమున పరబ్రహ్మమును నిర్ణయించుట ముక్తుడగు జీవుని నిర్ణయించుటయే యని తెలుసుకొనునది. మరణమును సమస్తజ్ఞానికిని, అజ్ఞానికిని సమానమేయైనను అజ్ఞాని జీవుడు బద్ధుడగుటచేనా [మరణరూప] వికారమునకు లోబడును. కావున జనసరూపవికారమునకుగూడ లోబడును. అనగా రెండవసారియు జనించుననుట. ఇక జ్ఞానిజీవుడన్నచో ముక్తుడగుటచే నేవికారమునకుగూడ లోబడడు అని తాత్పర్యము.)

15. ఓగోపికలారా! ఇంతకంటె నధికముగా మీకుఁ జెప్పవలయునని దేమున్నది. లోకమున నేత్రముమొదలగు నింద్రియముల ద్వారా ప్రత్యక్షమునఁ గాని కేవల మనోమూలముగానూహచేఁగాని (యిదియేయనుమాన ప్రమాణము) మఱియేవిధముగాఁగాని మనమనుభవించుచుండువిషయములన్నియును యథార్థములుగావు. (ఈవిషయములయందు మనముచూచుచుండు బాహ్యరూపము యథార్థముకాదనుట. సర్వప్రపంచమును పరబ్రహ్మసృష్టితో జూడవలయునని యు, అదియే యథార్థమనియు భావము.) ఆవిషయముల నన్నిటిని నేను మూలముస గ్రహింపుచున్నామో లేక యనుభవింపుచున్నామో ఆసాక్షి స్వరూప

మొక్కటియే సత్యమైనది. ఆనందస్వరూపమైనది. మనసుచే ధ్యానించుటకశక్యమైనది. అట్టి.....

"ఆకాశమున్నది. భూమియున్నది." అని ప్రతిపత్తువునందును వ్యవహరింపఁబడుచుండు భావమే=ఉనికియే స్వరూపముగాగలది యగుటచే నా బ్రహ్మమును "సత్" అను శబ్దముతోఁజెప్పుదురు. జ్ఞానస్వరూపమగుటచే సర్వమును బ్రకాశింపఁజేయును గావున "చిత్" అనుశబ్దముతోఁజెప్పుదురు. లోకమునందలి సర్వవిషయములకంటె నధికముగఁబ్రేమింపఁబడుచది గావున ఆనందము అని చెప్పుదురు. (పురుషుఁడు యేనస్తువును గోరినను అది తన కానందమునుఁ గల్గించుననియే కదా ప్రతివాఁడును సమస్తపదార్థములనుఁ దన కొఱకే [ఆత్మకొరకే] కోరుచున్నాఁడుగాని, ఆయాపదార్థముల కొఱకేగాదు. దీనివలన సకల ప్రపంచములకంటె నాత్మయందే [తనయందే] ప్రతివాని కినిఁ బ్రేమయధికమని స్పష్టమగుచున్నది. కావున మొదటచూపిన ప్రకారము ఆనందకరముగాని పదార్థమునై ప్రేమయుండదు కావునను, తానుప్రేమించుచున్నదానికంటె నధికమగు [ఆనందకర] పదార్థముఁగానవచ్చినచో, మొదటిదానిపైనుండు ప్రేమనశించును. కావునను, ఆత్మవిషయమున నిట్టిమార్పు కనఁబడుటలేదు కావునను, ఆయాత్మయే పరమానందస్వరూపుఁడని తాత్పర్యము) అట్టి సచ్చిదానందస్వరూపుఁడును, సర్వప్రపంచమునకంటె నధికుఁడును, ప్రమాణమును, (ప్రత్యక్షమొదలగు జ్ఞానములు) ప్రమేయమును, (ఆజ్ఞానముచే నెఱుంగఁబడు విషయములు.) హీనమును, అధికమును అను సర్వభేదములును తన స్వరూపముగా గలవాఁడు నగుచు, జ్ఞానుల యనుభవములోనున్న తత్త్వస్వరూపుఁడును, నేనే యని తెలిసికొనుఁడు.

17. సకల శాస్త్రములచేతను, నానేకయుక్తులచేతను, ఎయ్యదితత్త్వస్వరూపముగా సిద్ధాంతము నేయబడియున్నదో, ఆనాదియై, సాక్షిరూపమై, సకలవిధములగు ననుభవములలో నుత్తమమై, (ఇంద్రియాదిమూలమున గల్గువిషయానుభవములు అశాశ్వితములు, అల్పసుఖకరములు, కావున బ్రహ్మ [నందా]ను

భనము సర్వోత్తమ మని భావము.) జ్ఞానులగు వారలకు సులభమై యెయ్యది వనరారుచున్నదో యట్టి సత్యస్వరూపుఁడను నేనే యని తెలిసి కొనుఁడు.

18. వేదము లక్షణాన్వృత్తిచే (ఒకదాని నాధారముచేసికొని సూచించుట) నీపరబ్రహ్మమును నిరూపించుచుండును. కావున నాశ్రుతి ఏ యే విషయములఁ జెప్పినను దానికి పర్యవసానమీపరబ్రహ్మమే యగును. [మేళః=చేరిక, అనగా సంబంధము, నిరూపణమని భావము. నిగమ.....మేళ=వేదము సంబంధము గల్గించుకొనిన ప్రతివిషయమునకును ఈపరబ్రహ్మమే పర్యవసానము.] "ఏ యేవిషయములు" అని విషయము లనేకములన్నట్లు చెప్పనేటికి? సర్వ విషయములను పరబ్రహ్మమునుఁగూర్చియే కదా (లోకమునందు పరతత్త్వ ముకంటె వేఱొకవస్తువులేక పోవుటచేఁ దేనినిఁగూర్చి చెప్పినను, ఆబ్రహ్మమును గూర్చి చెప్పినట్లే యగునని భావము) అట్టి పరబ్రహ్మమును, ఓంకారస్వరూపుఁడను నేనే యని తెలిసికొనుఁడు.

19. ఇట్లు బ్రహ్మసందమునుఁ బ్రకటించు వాక్యము లనుకరించుచు శ్రీకృష్ణునిముఖపద్మమునుండి యనర్గళముగ స్రవించుచుండెను. దానిని యథేచ్ఛముగఁ బానముచేసి లబ్ధి నొంది గోపికాస్త్రీపురుషులు మిగుల సంతసించుచు రాసక్రీడార్థమై నిర్ణయింపఁ బడియున్నవిశాలరమణీప్రదేశమున మండలాకారముగా నిలచియుండిరి.

20. సామవేదము సంపలిఘాందోగ్యోపనిషత్తులయొక్క యర్థమును సంగ్రహించి స్వానుభవస్వరూపుఁడును, అద్వితీయుఁడును, అఖండానందమయుఁడును, అనాదియు, మోక్షస్వరూపుఁడును, సంసారబంధము నశింపఁ జేయువాఁడునగు పరమాత్మునిఁ గూర్చి నారాయణతీర్థుఁడు గానముచేసెను.

రాసక్రీడావర్ణనము.

శ్లో. సంసారరోగసంతప్తాః కృష్ణబ్రహ్మరసాయనం,
గోప్యః పిబంత్య స్తన్ముక్తా రమంతే హ్యభయం గతాః. 8

ఇట్లు గోపికలు సంసారరోగముచే బాధింప బడుచున్నవారై శ్రీకృష్ణునిఁ జేరియాఘునుని తప్పెము నెఱుంగుటయును మహౌషధమును సేవించి యారోగ్యవంతులై, నిర్భయముగఁ గ్రీడింపుచుండిరి.

ఆత్మారామాఃపరానందనిత్యతృప్తాఃపునఃపునఃఆత్మానుభూతిం గాయంత్యఃకృష్ణైకరసతాం గతాః

6. స్వజనదయాధృతదేహమదేహతయా-విహరంతమిహాభూతలే
వనభువిరాససమయరసపండితం గోపవధూకృతమండలే

7. అతనుమశేషతనుం జగతా మభయంభయకారణతారణం
నిజకలయా పరిబృంహితసర్వ జనాత్మతయాఽఘనివారణం

8. సకృదవలోకనికృతగోప వధూజనతాప మరిందమం
నవజలదాభతనుం తటిదాభ పటం నటవేషధరం సమం

9. మారిచరణస్మరణైకపరాయణ జనసుఖదం పరదైవతం
మునినారాయణతీర్థసువిరచిత గీత మిదం నిగమాన్వితం

ప. (ఇవిగోపికలవాక్యములు) మాయామనుష్యుఁడైన యీపరమపురుషుని జూడుఁడు.

1. ఈకృష్ణుఁడు నాశరహితుఁడు. అద్వితీయుఁడు(తాననియు నితరుఁడనియుభేదము లేనివాడు. దీనికి నద్వితీయుఁడగుట యేకారణము.) సంకల్పమాత్రముచేతనే సకల ప్రపంచమును సృష్టించు సర్వశక్తుఁడు. సత్యజ్ఞానానందస్వరూపముతో యీసర్వప్రపంచమును వ్యాపించియున్నాఁడని యుపనిషత్తులచే భోదింపఁబడిన పరబ్రహ్మము.

2. సకలపదార్థములయందును "ఇది, యిది" యని చెప్పంబడు చుండువాఁడును, వేదాంతములయందుఁ బ్రత్యేకముగా నిరూపింపఁబడువాఁడును, సత్యజ్ఞానాద్వితీయస్వరూపుఁడును అగునీభగవంతుఁడు భక్తివలనంగానిదొరకఁడు.

3. ఆకాశాది పంచభూతములవలనఁ బుట్టినసకల ప్రపంచమును బ్రకాశింపఁజేయుచు, పరిపూర్ణానందస్వరూపుఁడై యున్నను ఆప్రపంచమునందున్నస్థూలశరీరములు మొదలగుసకల భేదములును తానేయైయున్నాఁడు.

4. పుట్టుకమొదలగువికారములేని, నిర్మలుఁడనియు ఆనంద స్వరూపుఁడనియు, సర్వాంతరుఁడనియు (అన్నిటికిని లోపలనుండునాఁడు) ధ్యానించుచు యోగులగువా రీశ్రీకృష్ణుని అన్నమయాదిపంచకోశములం గాంచనేర్తురు.

5. బహిర్ముఖత్వమునువదలి వేదాంతవాక్యముల సహాయముచే మహాత్ములే సర్వవ్యాపకునిఁ దెలిసికొనుచున్నారో ఆయన యీశ్రీకృష్ణుఁడే; సంబంధించుట కళిక్యములగు విషయముల సంబంధింపఁజేయుచు బహువిధములగు భూషణములచే నలంకరించుకొని మనయొద్దుటనున్నాఁడు.

6. స్వయముగశరీరము లేనివాఁడైనను, భక్తుల రక్షించుటకై యొకసుంద రశరీరమునుఁదాల్చి భూమిపై విహరించుచు నిప్పుడీ యరణ్యమున మనము (గోపికలు) ఏర్పరచిన మండలమున నిలచి పరమానందకరముగ రాసక్రీడ సల్పుచున్నాఁడు.

7. ఈభగవంతుఁడు స్వయముగ శరీరము లేనివాఁడయ్యును, తనయంశ ముచే సకలజనులఁ గల్పించినవాఁడు గావున ననంతశరీరములు గలవాఁడనఁ బడును. పాపములను దొలఁగించి భయములఁబాపి యీప్రపంచమునకు నిష్ణుహాత్ముఁడే యభయము నొసంగుచున్నాఁడు.

8. శత్రువుల సంహరించువాఁడును, సర్వసముఁడునగు నిష్ణుహాత్ముఁడు నీల మేఘశ్యామలమగు తనశరీరమునకు వింతచెలువ ఘటింప పీతాంబరమును ధరించి నృత్యమున కనుకూలమగు వేషముతోనున్నాఁడు. ఈభగవంతుని దృష్టి మనపై (గోపికలపై) ప్రసరింపఁగనే సర్వసంతాపములును తొలంగిపోయినవి.

9. ఈపరదైవతము తనపాదముల నాశ్రయించినవారికి సకలసుఖముల నొసంగును. ఈగీతము ఈపనిషదర్థసహితముగా (త్రైత్తిరీయోపనిషత్తుయొక్క అర్థము నిందుఁగ లదు) నారాయణతీర్థునిచే రచియింపఁబడియె.

శ్లో. జగదుదయలయాదే స్సాదరం సాధకైర్య
చ్ఛ్రుతిగురుదృఢభక్త్యా లబ్ధమద్వైతతత్త్వం,
శ్రుతిశిరసి వివిక్తం పంచకోశాన్తరస్థం
నరభువి విహరన్తం తం తు పశ్యంతి గోప్యః. 11

వేదములయందును, గురువులయందును మిగుల భక్తిగల్గి ముముక్షువులు వారల యుపదేశవాక్యముల ననుసరించి "ఈప్రపంచ మెటనుండివుట్టును? స్థితి

సమయమున దీనికాధారము ఏది? లయమైనపిదప నిది యెందుఁబోవును.'' అను మొదలగు విషయముల మిగుల శ్రద్ధతోఁ జింతింపఁగాఁ జింతింపఁగా నెంతకాలమునకో కాని యాపరబ్రహ్మతత్త్వము గోచరముకాదు. పంచకోశముల మధ్యమునందుండి మిగుల సూక్ష్మమై వేదాంతవాక్యములకుఁదక్క నితరప్రమాణములకుఁ గోచరముకానిదియై యుండుటచే నీపరబ్రహ్మస్వరూపమును ధ్యానించుటగూడ మిగులఁ గష్టసాధ్యము. ప్రకృత మీగోపికలు తమభాగ్యమువలన నప్పరమాత్మునిఁ గన్నులారఁ జూచుచున్నారు. ఆయనతోఁగూడి వనమున విహరించుచున్నారు.

శ్లో. ఏవం కృష్ణాత్మతత్త్వజ్ఞాః కృష్ణబ్రహ్మాత్మనా స్థితాః,
సరోఽపనిషదాం సారం గాయంత్యః కృష్ణ మాసతే. 12

ఇట్లాగోపికలు కృష్ణునిపరమార్థస్వరూపము నెఱింగి, తమయథార్థస్వరూపమును గూడఁదెలిసికొని యాహరికిని, తమకునుభేదములేదని నిశ్చయించి తత్పరులై యుపనిషదర్థసారమును గానము సేయుచుండిరి.

శ్లో. హృదయనిహితం కాంతం కాచి త్కలిందసుతాతటే
ప్రియతమ మథాలింగ త్యుద్ధా నిరంకుశతృప్తితః,
నిజపరభిదాతీతం ధైర్యా చ్చుచ్యుతే శ్చిరసాం బలాత్
ముహు రపి భృశం గాయం త్యేనం చిరం బహు మోదతే.

అంతనొకానొకగోపిక తానుచిరకాలమునుండియు ధ్యానించుచుండినప్రియుఁడుతన కిప్పటికియమునాతీరమునఁదటస్థమయ్యెననిమిగులసంతసముతోఁగాఢాలింగనముఁ జేసికొని మిగులతృప్తినొందెను. ఆశ్రీకృష్ణుఁడు తాననియు, పరుఁడనియు భేదములేని వాఁడగుటయు, అట్లేవేదములు కూడవేనోళ్ల వచించుచుండుటయు, నీగోపికకుఁ గల్గినయానందమునకును, ధైర్యమునకును ముఖ్యకారణములు. ఇట్లాలింగనముఁ జేసికొని యమ్మహాత్ముని కల్యాణగుణముల నిట్లని కొనియాడెను.

3: కాంభోజీ (ఫున్నాగవరాళీ)రాగము - ఆదితాళము.

ప. కలయే దేవ మిహా సుఖకందం కలయే దేవం

అ. నిగమనిగూఢ మఖిలదృశే మేకరసం ప్రజానందముకుందం

1. య దశనయాదివికారవిహీన ముశేష మజరదురంతం
ఇహామున యోమృగయంతిశమాదిభి-రాంతర మేన మనంతం

2. ఇహ పరభోగ మమరపదవీ మపి యదధిగమేన భజం తే
విష మివ ధీరధియోఽమరమృగ్య పరైకసుఖే విహరం తే

3. నిఖిలతపశ్చ్యుతయోఽనుపతంతి య మవధితయా పరదేవం
అభిలషితం మునిభి స్సుతపోభి రశేషభవాంబుధినావం

4. సకలసుధర్మవిధర్మకృతాకృత భూతభవిష్యదతీతం
నిజపరిబృంహితజగదనుకూల తయా సతతం సువిభావితం

5. ప్రణవతురీయసులక్షిత మక్షర మాత్మతయా యదనన్యం
యదయమనుస్మరతిస్వయమవ్యయ-మాశు స విందతి ధన్యం

6. యదధిగమాదిహజన్మమృతీహాన నాదిభయాని తరంతి
పునరిహమోహావిజృంభిత మేత దతో మునయో న భజంతి

7. విరతిశమాదివిహీనదురాప మబోధసుబోధసమానం
యదనగతిప్రతిషిద్ధ మబోధ విజృంభిత మాహు రిహైనం

8. విభు మశరీర మశేషశరీర గుహాను నివిష్టచిదంశం
వ్రజయువతీజనవల్లభ మాత్మతయా పరిశిష్ట మధీశం

9. ఫణిత మనంతపరాయణశివ నాదాయణతీర్థే నేదం
నిగమశిరోరసభావనయా గతమత్సరహృదయవినోదం

ప-అ. ఉపనిషత్తులయందంతరహస్యముగనున్నవాఁడును, (పరబ్రహ్మతత్త్వ మందఱకునుస్పష్టముకాదు గావునసనట్లు చెప్పబడినది.) ఆనందస్వరూపుఁడును, స్వప్రకాశుఁడును అగునారాయణుండయ్యును, మనభాగ్యమువలన సామాన్య

మనుష్యరూపముతో నీగోకులమునఁజన్మించి కృష్ణుఁడనుపేరుతోఁ బరగుచున్న నిపరమేశ్వరునిఁ జూచుచున్నాను. (లేక ధ్యానింపుచున్నాను.)

1. ఆఁకలి దప్పి మొదలగువికారములు లేకస్వయముగా నాశనముగాక, పరులచే నశింపఁజేయ శక్యముగాక సర్వవ్యాపకముగాక సర్వవ్యాపకమైయుండు పరబ్రహ్మమే యీ శ్రీకృష్ణుఁడు ధ్యానయోగనిరతులైన మునులుశమదమాది సాధనముల నధికముగ నార్జించియుననరత పరిశ్రమఁజేయుచు నిష్పరమేశ్వరునే వెదకుచుందురు. (ప్రత్యక్షమును జేసికొనఁ దలంచుచుందురనుట) ఈయనంతుఁడు మిగుల సూక్ష్మరూపుఁడగుటచే వారలశ్రమ బహుకాలమునకుఁ గాని ఫలింపదు. (ఇచట పరబ్రహ్మము అంతరుఁడు అన్నింటికిని లోపలనుండువాఁడు, అని చెప్పఁబడియున్నను ''మృగయంతి'' అని చెప్పఁబడియుండుటచే ''సూక్ష్ముఁడు గ్రహించుట కశక్యమైనది'' అని యర్థము వ్రాయబడియున్నది).

2. జ్ఞానులగువారు అపరబ్రహ్మమును దెలిసికొందురేని యిహపరలోక సౌఖ్యములను విషముంబోలెఁ బరిత్యజింతురు. బ్రహ్మానందసుఖము నొక్కఁడానినే కోరుచుందురు. అది దేవతలకుఁగూడ దొరకునది కాదుకదా!

3. సంసారసముద్రమునకు నావయై, స్వప్రకాశుఁడైయున్న యీ శ్రీకృష్ణుని (బ్రహ్మమును) మహాతపస్వులగు మునులు పరమానందమును గూర్చి ప్రార్థింపుచుందురు. సకలవిధములగు జ్ఞానములకును, శ్రుతివాక్యములకును యీయనయే తుది.

4. ధర్మమునకంటెను, అధర్మమునకంటెను, కార్యకారణములకంటెను, భూతకాలమునందున్న పదార్థములకంటెను, భవిష్యత్కాలమునందు గలుగఁబోవువానికంటెను, అతిరిక్తుఁడై, తనచే విస్తరింపఁబడిన ప్రపంచమునందు వ్యాపించి దానిం బ్రకాశింపఁజేయుచున్నాఁడు.

5. ఈ శ్రీకృష్ణుఁ డోంకారముచేతను, తురీయావస్థచేతను, (సుషుప్త్యవస్థకంటె నావల కేవల బ్రహ్మానందాత్మకమైయుండు ననస్థ తురీయావస్థయన బడును) తెలియ చేయఁబడుచున్నాఁడు. జీవాభిన్నుఁడగు నాజగత్ప్రాజ్ఞుని నెవ్వఁడు ధ్యానించునో వాఁడాయనను జెందును. (జీవుఁడు పరబ్రహ్మమును

జెందుట యనఁగా వాని యజ్ఞానమును బోగొట్టుకొని స్వాభావికమగు సైక్య మును దెలసికొనుటయే. ఈయైక్యము అజ్ఞానదశయందు లేనిదిగనుండెను. గావున 'జ్ఞానదశయందు గల్గినది' అని చెప్పఁబడుచున్నది.)

6. ఆపరమేశ్వరుని దెలసికొనినవారు జన్మమరణముల నొందరు. "వాఁడునన్నుహింసించును." అని భయమునుజెందరు. ("ద్వితీయాద్వైభయం= రెండవ వస్తువుండినచే కదా భయముఁగల్గును." అను శ్రుతిననుసరించి చూచిన నీబ్రహ్మజ్ఞానులకు భయముగల్గదు. వారు పరబ్రహ్మరూపులే కదా యని భావము.) ధ్యానప్రభావముచే నవిద్యానిర్మితమగు నీసంసారమును మరల నాశ్రయింపరు.

7. ఈపరమాత్ముఁడు తెలిసినను, తెలియకున్నను ఒకటేవిధముగానున్నాఁడు. అయినను వైరాగ్యము, ఇంద్రియనిగ్రహము మొదలగునవి గల యధికారికి, నివ్వికల్పనిస్వరూపముగాన నగును. అట్లుగాక సజ్ఞానులగువారు యీయన నెఱుంగుటకే గాక, యీఘనుని స్వరూపమునుగూర్చి యుపదేశించుటకు గూడ సర్వులై యుండిరి. (తగిన యధికారములేనప్పుడు చేయఁబడినయుపదేశము విషతుల్యమై నానావిధములగు ననర్థములగల్గించు ననుట సర్వానుభవ సిద్ధము.)

8. సకలేశ్వరుఁడును, సర్వవ్యాపియు, తనకుశరీరములేకున్నను సర్వశరీర గుహలయందును జీవస్వరూపముతోనిలిచి "నేతి, నేతి = ఇదియాత్మకాదు, ఇది యాత్మకాదు (ఈతి = ఇది, న=కాదు)" అను వాక్యములవలన సర్వ పదార్థములను నిషేధింపఁగా జ్ఞానస్వరూపముతో మిగులువాఁడును అగు నవ్వి భుఁడు మనకుఁ బ్రియుఁడైయున్నవాఁడు.

9. మాత్సర్యరహితులగు మహాత్ముల కానందము గలుఁగునట్లుగా హరిభక్తాగ్రేసరుఁడగు నారాయణతీర్థుఁడు సకల వేదాంతసారభూతమగు నీగీతమును రచించెను.

శ్లో. నిర్విశేషచిదానంద మావిర్భూతం నిజేచ్ఛయా,
కృష్ణభావేన బుద్ధ్యాదితత్త్వభూషం జగు శ్చ తాఃఽ. 14

మతియుఙ్ఞానానందస్వరూపుఁడై, యనయనములు లేనివాఁడైయున్నను అపరబ్రహ్మము తనమాయచే మనసు, బుద్ధి, ఇంద్రియములు మొదలగు తత్త్వముల (అవయవముల) ధరించి శ్రీకృష్ణరూపమున సగుణుఁడై యవతరించియున్నాఁడు. కావున నాగోపికలా (కృష్ణుని) సగుణభావమునుగూర్చి యిట్లని గానము సేయుచున్నారు.

శ్లో. బుద్ధ్యాదితత్త్వపరిచిహ్నితగోపవేషం
సిద్ధానుభానిత మశేషజగన్నిదానం,
నాసాగ్రలగ్ననవమౌక్తికచంద్రబింబం
బింబాధరం భవభయప్రశమం నమామి. 15

సకలలోకములకుఁ గారణభూతుండవగు నోనారాయణా! నీకీగోపాలరూపము స్వాభావికముగాదు. ఒక పురుషుఁడు కొన్నికొన్ని చిహ్నముల ధరించి వేలోక యాకారమునుఁదాల్చునట్లు నిర్విశేషుండవగు నీవును మాయచే బుద్ధిమొదలగు తత్త్వముల స్వీకరించి యీవేషమునుదాల్చితివి. సంసారభయమును నశింపఁజేయునట్టి యోమహాత్మా! దొండపండువలె నెఱ్ఱనగు పెదవితోడను, నాసికయందు వ్రేలుచున్న చంద్రబింబమువంటి క్రొత్తముత్యముతోడను, మతియు సర్వాభరణములతోడనుఁ బ్రకాశించుచు సౌందర్యమునకు నాకరమై నీయాకార మొప్పుచున్నది. నీకు నమస్కారము.

౪. కేదారగౌళ (నీలాంబరీ) రాగము - ఆటతాళము.

ప. మాధవ మామవ దేవ యాదవకృష్ణ యదుకులకృష్ణ
అ. సాధుజనాధార సర్వభావ మాధవ మామవ దేవ

1. అంబుజలోచన కంబుశుభగ్రీవ బింబాధర చంద్రబింబానన
చాంపేయనాసాగ్రలగ్ననవమౌక్తికశారదచంద్ర జనితమదన

2. కపటమానుషదేహకల్పితజగదణ్డకోటిమోహితభారతీరమణ
అపగతమోహతదుద్భవనిజజనకరుణయాధృతదేహసులక్షణ

3. తరళకుండలరవిమండలవికసిత నిజజనమానసపంకేరుహా
కరుణాహాససుధానిధికిరణ శమితభవతాపసజనమోహా

4. మురళీగానరసామృతపూరిత వ్రజయువతీమానసార్ణవభో
సరసగుణార్ణవతీర్ణభవార్ణవ సతతగీతకీర్తిమండల భో

5. శంఖచక్రపద్మశార్ఙ్గగదాఖడ్గ వైజయంతీకౌస్తుభాదిభూష
స్వీకృతబుద్ధ్యాదితత్త్వసమన్వితదివ్యమంగళగోపబాలకవేష

6. ఆగమగిరిశిఖరోదితసత్యచి దద్వయలక్షణసుఖభానో
భోగికులోత్తమభోగశయనదుగ్ధసాగరజాలక్షణాఢ్యతనో

7. ఇందిరయా సహ సుందరకృష్ణ పురంతరాదివంత్యపదకమల
నందనందనయోగివర్యధురంధరనారాయణతీర్థమతివిహార

ప. యదువంశభూషణుండవగు నోకృష్ణా ! నారాయణా ! ననురక్షింపుము.

అ. సాధువులగువారిచే ధ్యానింపఁబడుచు, వారల రక్షించు నో యదుకులా.....

1. కమలములవంటి విశాలనేత్రములతోను, శంఖమువలె రేఖాత్రయముతో నొప్పుచు గంభీరధ్వని గలిగియుండు కంఠముతోను, దొండపండువలె నెఱ్ఱనగు కెమ్మోవితోను, సంపెగపువ్వువలె నొప్పారుచు చక్కనిముత్యముతో నలంకరింపఁబడియున్న నాసికతోడను, చంద్రబింబమువలె ప్రసన్నమగు ముఖముతోను నీశరీరము మిగుల మనోహరమై యున్నది. ఇది శరత్కాలమగుట చేతను, ఇప్పటినిర్మల చంద్రోదయముచేతను నినుఁజూచినంతనకామబాధ యధిక మగుచున్నది.

2. మహాపురుషలక్షణములతో నీవు భక్తులను బ్రోచునుద్దేశమున మాయామానుష శరీరమును దాల్చితివి. అజ్ఞానరహితా ! యొకలక్షణమాత్రమున ననేకకోట్లు బ్రహ్మాండములఁ గల్పించి నాఁడు చతుర్ముఖుని భ్రమింపఁ జేసితివి.

3. చలించుచున్న నీరత్నకుండలములం జూచిన (నీవు నృత్యముఁజేయు చున్నపుడు మూచినయెడల; అనుట) భక్తజనులమనఃపద్మములు సూర్యుని జూ చినయట్లు వికాసమును జెందును. దయాసహితమగు నీచిఱునగవు పూర్ణచంద్రుని యట్లు తనసంచారముచే మునులయజ్ఞానాంధకారమును బారదోలి వారికి మోక్షము నొసంగును.

4. సంసారదూరుఁడవనియు, కల్యాణగుణ సముద్రుండవనియు నీకీర్తి సర్వకాలములందును గానముసేయఁబడుచునే యున్నది. నేఁడు వేణుగానమని యెడు నమృతధారలచే మామనములనిండించి, తృప్తిపఱచి నీగుణసంపదను బ్రకటించితివి.

5. శంఖము, చక్రము, పద్మము, ధనస్సు, గద, ఖడ్గము, వైజయంతీమాల, కౌస్తుభము వీనిచేనలంకరింపఁబడియున్నావు. బుద్ధిమొదలగు తత్త్వముల స్వీకరించి దివ్యమంగళమగు నీగోపాలరూపమునఁ దాల్చియున్నావు.

6. వేదము లనియెడుపర్వతములశిఖరములపై నుదయించి సత్యజ్ఞా నానందరూపములతోఁ బ్రకాశించు సూర్యుండవు. (వేదాంతములయందు బో ధింపఁబడు పరబ్రహ్మమనుట) వక్షస్థలమున లక్ష్మీదేవి శోభిల్లుచుండ శేషశయన ముపై యోగనిద్రం జెందుచు నధికసుఖము ననుభవించు నారాయణుండవు.

7. సకలయోగులయోగక్షేమముల నిర్వహించు వాఁడవును, (యోగియు నఁగా నిశ్చలచిత్తముతో భగవంతునాశ్రయించువాఁడు.) యింద్రాదిదేవతలచే నమస్కరింపఁబడువాఁడవును అగునోనందకుమారా! సుందరాకారా! శ్రీకృష్ణా! నీవు లక్ష్మితోఁగూడి నారాయణతీర్థనిహృదయకమలమున నెప్పుడును విహరిం పుచుందువు.

శ్లో. సానందనందసూనుంసకలజనిమతాంసారమారాదుపాస్యం
దాస్యోలాస్యంరసాఢ్యాఃకరతలకలితైస్తాళవాద్యైస్సుగీతైఃకుర్వంతోనిర్విశంకాఃకువలయసుదృశోదివ్యతాటంకవత్యఃబృందారణ్యేభజంతేసురవరవనితాస్తంజగుస్సుందరస్థాఃం.

ఇట్లాపద్మనేత్రలగు గోపికలు, సకలప్రాణులకును పూజనీయుఁడై, సర్వలోకసారభూతుఁడైయున్న యాకృష్ణునకు పరమానందముతో దాస్యము సల్పుచుండిరి. చేతులలో తాళములధరించి వాగించుచు, తమపాత్నతాటంకములు కదలుచుండ మహానురాగముతో నృత్యమునొనర్చిరి. సంశయ మొక్కింతైనను లేక నిశ్చల భక్తితో వారిట్లు గోవిందు ననుసరించుటం జూచి విమానస్థితలగు దేవాంగనలు ఆభగవంతుని ఇట్లని నుతించిరి.

౫. సంధ్యామానీ (భైరవీ) రాగము - ఆది (జంపె) తాళము.

ప. గోవింద మిహ గోపికానందకందం
సానంద మవలోక యామో ముకుందం

1. గోపికాగణనయనకుముదపూర్ణేందుం
గోపాలకులతిలక మఖిలజనబంధుం
శ్రీపతి మనింద్యహరిచందనసుగంధిం
శ్రేయోవిధాయికరుణారససింధుం

2. సంగీతరసరసికసరససల్లాపం
సరళమురళీగళితసాధుసంతాపం
శృంగారరసపూరశ్రీమదనగోపం
శ్రితజనానంద మఖిలానందరూపం

3. అంగనాముఖపద్మసంగిభృంగాక్షం
ఆలోల మకరకుండలనటనదక్షం
మంగళాకర మఖిలలోకసంరక్షం
మాధవ మశేషసురరిపుగణవిపక్షం

4. వల్లవీమాణిక్యమణియుగళఖేలం
మరకతమణిచ్ఛాయమదనగోపాలం
మల్లికాజాజిచంపకాదిసుమభారం
మహనీయలావణ్యలలితతరపూరం

5. స్ఫురదధకలితమురళీనాదసుధయా
సురసుందరీగణం కర్షయతి కృపయా
గురుకరుణయారచిత మేత దతిలలితం
నారాయణానందదీర్ఘసముదితం

ప. ఓచెలులారా! గోపికలకానందమునుగలిగింపుచు బృందావనమున విహరించు సీగోపాలకృష్ణునిఁజూచుచున్నాము. మిగుల నానందము గల్గుచున్నది.

1. దయాసముద్రుఁడై సకల జనములకు నత్యంత ఘనముల నొడఁగూర్చు నానారాయణుఁడు గోపాలకులభూషణుఁడై చక్కని సువాసనగల చందనము నొడలెల్లనలఁదికొని గోపికల కానందమును గల్గింపుచు నిటఁ జరింపుచున్నాఁడు.

2. ఈపరమానంద స్వరూపుఁడు మనోహరమగు తనవేణుగానముచే ఆశ్రితులగు సజ్జనులతాపమునుహరించి వారికానందమును గల్గింపుచు,శృంగార రసప్రవాహమగు తనమనోహరాకారముతోడను, సంభాషణచమత్కారముతోడను, మన్మథుని యట్లు సకల (స్త్రీ) జనుల మోహింపఁజేయుచు సంచరింపుచున్నాఁడు.

3. సమస్తమంగళములకు నాధారభూతుఁడును, దైత్యులమర్దించి సకలలోకముల గాచువాఁడునగు నీనారాయణుఁడు, తుమ్మెదలంబోలె తనచూపుల గోపాంగనాముఖపద్మములయంద నిలిపియున్నాఁడు. కర్ణకుండలములు చలించునట్లు మిగులఁ జనుత్కారముగ వారితోఁగూడి నృత్యము సల్పుచున్నాఁడు.

4. తనయపరిమితలావణ్యమునకు మెఱుఁగుపెట్టునట్లు మల్లెలు,జాజులు మొదలగు పుష్పముల ధరించి రెండుపార్శ్వములం దిరువురు గోపికలుండ,నడుమఁ దాను నిలచి నృత్యముసేయుచున్నాఁడు. దీనింజూడ రెండుపద్మరాగమణుల నడుమ నొక మరకతమణి పొదుఁగఁబడినట్లు మిగుల మనోహరముగ నున్నది.

5. తనపెదవిపై వేణువునునిచి గానముసేయుము, నాగానామృతముచే మన (దేవతా స్త్రీల) హృదయములకూడ నాకర్షింపుచున్నాఁడు. ఇది మనకు

మహానుగ్రహము. ఈయతిమనోహరమగు గీతము గురుకరుణావలన నారాయణతీర్థయతి రచించెను.

శ్లో. ధ్రువమటముఖముఖై స్తాళభేదైరటంతో
వనభువి వరనారో రాసగోష్ఠీగరిష్టాః,
అలఘులఘుపదాదిన్యాసభేదై శ్చనాట్యైః
సరస మభినయంతో నందసూనుం భజంతే. 17

ధ్రువతాళము, మధ్యతాళము మొదలగు ననేక తాళభేదములతోను, అలఘుపదము, లఘుపదము మొదలగు ననేకభేదములుగల నాట్యములతోను విహరింపుచు, రసభావములు బాగుగ బయల్పడునట్లు అభినయించుచు నాగోపికలు కృష్ణుని సేవించుచుండిరి. ఇట్లు సకలమనోహరముగ రాసక్రీడ ప్రవర్తిల్లుచుండెను.

శ్లో. ముహు రపి సురనారో రాసలీలావిలాసం
జగు రితి దివి దివ్యస్యందనానందవత్యః,
అభినయ మపి తాసాం వల్లవీనాం మురారే
రధిక మభినయంత్యః పుష్పవృష్ట్యార్చయంత్యః. 18

ఆకాశమునందు విమానములపై నుండి పరమానందముతో జూచుచుండిన దేవతాస్త్రీలును, ఆరాసక్రీడామహోత్సవమును వర్ణించిరి. గోపికలును, శ్రీకృష్ణుడును జేసిన యభినయముల తామును మరల నొనర్చిరి. పలుమారు పుష్పవృష్టులఁ గురిపించిరి.

౭. నాటరాగము - ధ్రువతాళము.

ధ్రువమండలమండితవధూజనమండలమహోన్నతం
భవసాగరతారకగిరాం పరిభావుకసులక్షితం
ధ్రుతమధ్యమమంధరగతిం అవలోకనసుందరం
కృతపుణ్యఫలాత్మకనృహరిం పరిపశ్యత వ్రజైకసాం

త్రిపతాకపతాకసుకరై ః కటకాముఖశిలీముఖైః
పరభావరసోత్కటపరైరపి వీక్షణసుశిక్షితైః
తనుమధ్యనియోజితకరై రపి నాట్యరసోత్కటాః
నారాయణతీర్థకృతం హరి రితి యతిజనతోషం

తాంతకకిణతధిమితకిటతరుణుతకిటత-తకధరికిటరుణుతాహతధ
ణధిమిధినుతకిటతధిమితకిటతక - రుణుతాకిటతకధణతా-తక
ధణాంతకిటరుంతరికిటతకరుం - ణంతరికిటతక-దణంతకిటత
రుంతకిట - ధిర్గడుతధైయ్యత్తక - ధాకిటతకరుం-తరికిటత
కధళంగుతకరుంతకిట - తకతధిమితకిటధణధిమిధరితక - తత
కిటతకతకరుణుతధణతద్ధిమి - తకదధిగిణధోం

(మనుష్యులలో శ్రేష్ఠుడగు) నా శ్రీకృష్ణుని బాగుగ నాలోకింపుడు. గోపికలందఱును బహువిధములగు గానములఁ జేయుచు, తాళముల మ్రోగించుచుఁ దనచుట్టును మండలాకారముగ నిలుచు వారిమధ్యనిలుచుండి మంథర, మధ్యమ, ద్రుతగతులతో నృత్యము సేయుచున్నాఁడు. ఆగోపికల భాగ్యము నేమని వర్ణింపగలము. సంసారసముద్రమును దరింపఁజేయు వేదాంతవాక్యముల బలుమాఱు విచారించిన వారికైనను సూక్ష్మముగ గోచరించునట్టిహాత్తుఁడు మనోహరాకారముతో వీరి కనులయెదుట నిలిచియున్నాఁడు. త్రిపతాక, పతాక, కటకాముఖ, శిలీముఖాదిహస్తములనేర్పుచు (ఈత్రిపతాకాదులు అభినయించునప్పుడువలయోగించు హస్తభేదములు) బ్రహ్మానందరూపమగు భావమును మిగుల నధికముగ వీరలచే నభినయింపఁజేయుచున్నాఁడు. ఆగోపికలును కృష్ణుని దృష్టులపైన సర్వవిషయములసెఱఁగి, సన్నని తమనడుములయందు హస్తములనుంచుకొని యధికానందముతో నృత్యముఁ జేయుచున్నారు. శ్రీకృష్ణుఁడీట్లు మహోన్నతుఁడై యున్నాఁడని నిర్ణించి నారాయణతీర్థుఁడు యతిజనులకుం దృప్తి గావించెను.

౭. మధ్యమావతీరాగము - మత్యతాళము.

జగతీశం పశ్యత సురవనితా
వ్రజాంగనాభి రిహ నవనవమణిదివ్య
కుండలతరణినిచయశశిగణసంజాత
శ్రీజితసత్యలోకవిచిత్రభూతి రయం
లీలానుయదివ్యసుందరమదన
కోటివిలసితతను ర్వసుధాసుధారాశి ర్నృత్యతి భువి
నిజదాసవర్గసుఖకరకృపాంబురాశి రేనం

తకధీనుతజకకిణకధిధణకిణకధికితధిమిత- ఝుణుతద్దణతద్దిమితకిటతకతోం-ధరికిటదింధిర్గుడుతద్ధైయ్యతదధీనుతధీ-తకణకఝుంతరికుంతరి-తకిటఝుంతతకధణంతరికిట- ధాకిటతకఝుంతరికిటతకతాహతధికితక - తధిమితకిట- తకఝుణుతక- ధిమితధిమితతకదధిగిణదోం

ఓదేవతాస్త్రీలారా! జగదీశ్వరుఁడగు నీశ్రీకృష్ణునిఁ జూడుఁడు. గోపికాస్త్రీలతోఁగూడి యాడుచున్నాఁడు. ఈమహాత్ముని మణిమయకర్ణకుండలములు చలింపుచు నీవల నావలఁ బ్రసరించు తమకాంతులచే లెక్కఁకు మిక్కిలి యగు చంద్ర, సూర్యబింబములఁ గల్పించుచు, ఒక్కచంద్రునితోను, ఒక్కసూర్యునితోను అలంకరింపఁబడియున్న సత్యలోకముయొక్క శోభను దిరస్కరింపఁజాలు సౌందర్యము (కృష్ణుని) ముఖంబున కొసంగుచున్నవి. దయామయుఁడగు నీనారాయణుఁడు భూమిపైకి దిగివచ్చిన యమృతకలశమోయన భక్తుల కానందముగల్గించు నిమిత్తమున మన్మథకోటి సదృశమగు మాయామానుషవిగ్రహమునుదాల్చి భూమిపై విహరింపుచున్నాఁడు.

౮. తోడీ (ముఖారీ) రాగము - రూపకతాళము.

నిత్యానంద మిహ పశ్యత నరసింహం
వ్రజవధూభి రధిలాస్యకృతం

భక్తానా మభయదం - భవబంధనవిదళనం
మునివర్యమోక్షైకఫలవేదవిదితం
ఇంగితలింగిదయానుధయా పరిమితముదా
గోపీజనమనసిజానేకరూపధర మిహా
పరిపాలితనిజజనం సిరివధికకరుణారసం త

తర్షుంకతర్షుణుతక-తధిమితకిటధణధిమితకధగికిటర్షుణు- తర్షుం
ధీ-తకగధిమిత-కిణర్షుంతరిధణతా-ర్షుణుతామాతతధిమితకిట
ర్షుణు -ధికితకధణధిమితరితధణతతధిమితకిటధాణుంధణంతధ
ణంతర్షుణుంతకర్షుంతరి-తద్ధళంగుతకర్షుణు - తకధిమితతకీట
తకతకర్షుణుత - తధిమితకిటధినుత - ధణధిమితకదధిగణధోం

పరమానందస్వరూపమగు నీపురుషోత్తమునిఁ జూడుఁడు. ఈపురు షోత్తముఁడు వేదవేద్యుఁడగు నారాయణుఁడు. ఈయన నేయుకార్యమునలనఁ నే (యీఘనుని) దయారసపరిమితిమని యూహింపనమ్మను. ఇట్లు కరుణాసము ద్రుఁడగుటచే భక్తుల రక్షించి వారిసంసారబంధములఁ దొలగించుటకై యిట జనించియున్నాఁడు. ఈగోపికాసమూహములో నెన్నెరస్వరి కెట్టెట్టిరూప ముసై నాశయుండునో యట్టి మనోహరాకారమును ధరించి వారలకు సంతస మును గల్గించుచు విహరించుచున్నాఁడు.

౯. పంతువరాళీ (నరాటీ) రాగము - జంపెతాళము.

సురలోకవనితా స్సమవలోకయతదేవ
మఖిలలోకాధార మధికతరలీలం
శరణాగతత్రాణకలితసంకల్ప మిహా
వనభువిమహోల్లాసరాసరసికం
వ్రజపురవధూకలితవివిధతాళమృదంగ
సంగీతరసవిజ్ఞ మఖిలసారజ్ఞం
ఉదయవిలయాతీతరసఘన మచింత్యం

సదయాహృదయాలోకకలితకైవల్యం
అధికతరసాహసోత్సాహగాంభీర్యం
విధిముఖవిమృగ్యపదవిమలవిజ్ఞానం
కనకకటిసూత్రవలయాంగదపటీరం
కలితకౌస్తుభశోభికమనీయకంఠం
శ్రీవత్సలక్షణ మశేషసురరక్షం
శ్రేయసా మాస్పద మశేషభువనానాం

తందిరినాదిరినా ద్రింద్రింనుతక-తధిమితకిటతకర్షుణం-తగణం
తద్ధిక్కిటతకనంధిక్కిటతక-ధింధింతత్తాది-తత్తారి-గిణగణాం
కిణ - తోదిగిదిగీ-ధాదుగుదుగుజంజంతజం - తద్ధిమితర్షుం
తరితధణాం - ధాణుధణర్షుణుతాహంత-తధిమితకిటర్షుంతక
ర్షుం - జణుతాహతజంతరి తధిమితకిటతక-ధణధిమిర్షుణుత
కదధిగిణధ్రోం

ఓదేవతా స్త్రీలారా! వీణాసములకు నిధియు, సకలలోకములకు నాధార భూతుఁడునగు నీశ్రీకృష్ణు నీక్షింపుఁడు. శరణాగతుల రక్షింపవలయునని నిశ్చయించి మహోల్లాసముతో నీబృందావనమున రాసక్రీడసల్పుచున్నాఁడు. సారభూతములగు సకలవిషయముల నెఱింగిన యమ్మహాత్ము నానందపఱచుటకై గోపికలు గానములసేయుచున్నారు. తాళమృదంగాది వాద్యముల మనోహరముగ మ్రోగించుచున్నారు. ఉత్పత్తినాశములు లేనివాఁడును, పరమానంద స్వరూపుఁడును, మనసునందు ధ్యానించుటకుకూడ నలవికానివాఁడునగు నీజ్ఞాన స్వరూపుఁడు కరుణించి చూచెనేని మోక్షము కరతలామలకంబగును. లోకములకు శ్రేయములనొసంగ నింతకంటె నధికుఁడులేఁడు. బ్రహ్మాదులకుఁగూడ లభింపని యీనురరక్షకుఁడు పరిపూర్ణములగు ఉత్సాహ, సాహస, గాంభీర్యములచే (ఉత్సాహమనగా పట్టుదల; సాహసమనఁగా చొరవ; గాంభీర్యమనఁగా తనకుఁగల సుఖ, దుర్గిఖ, కోపహర్షాదుల వెలికిఁ దోపనీకుండుట) నొప్పుచు

తనదివ్యదేహమునసుగంధచందనంబును, నవర్ణరత్నమయములగు మొలత్రాడు, కంకణములు, భుజకీర్తులు, మఱియు నానేకభూషణములును, సర్వకాలములందును తనవక్షస్థలమునకు ముఖ్యాలంకారములై రాజిల్లు శ్రీవత్సకౌస్తుభములును ప్రకాశించుచుండ సకలలోకములకును గనులపండువు సేయుచున్నాడు.

౧౦. శ్రీరాగము - త్రిపుటతాళము.

గోపాల మాకలయ సఖి హే గోపికాయుతమండలీ
చండభానుసమాగ్రమండల నియతదేవనిత్యబోధ
మఖిలసారమాదిదేవ మతులీల మమరగీత
మప్రమేయపరాక్రమనిత్యశుద్ధమ్నాయైకవిగ్రహ మచ్యుతం
తతధ్ధీనుత - ఝుంతరితధిమితకిట-తధిమితరుం- తరుం-ధణాం
ఝుణుంధణాందిమితధీధణతకతధిమితకిటఝుణుతతకిట- ధికితక
ఝుణు- ధణధిమి-తధిమితతకధణత-ఝుణుతాహతధిమితజణు
త-తకధరికిటజణుతతద్ధిమితకిట -ధికితకజణుతకతకదధిగణధ్ధోం

ఓచెలీ! ఈగోపికాసమూహమునందు నూర్యునివలెఁ బ్రకాశించు నా గోపాలకృష్ణుని జూడుము. సత్యజ్ఞానస్వరూపుఁడనియు, సర్వప్రపంచమునకును ఆదికారణుండనియు, స్వప్రకాశస్వరూపుఁడనియు, లీలార్థమై కృష్ణరూపమున నవతరించెననియు, దేవతలీయనను వినుతించుచున్నారు. నిత్యశుద్ధపరమానందస్వరూపుఁడగు నారాయణుఁడే యిపుడు బహువిగ్రహములగు పరాక్రమములఁ జూపుచున్నాఁడు. ఇది నిశ్చయము.

౧౧. ఆనందభైరవిరాగము - విళంబతాళము.

కలయతసురపనితామదనగోపాల
మనుపమలావణ్యసరిదేకనాథం
వనభువిరవితనయాతటినీతట
హారిచందనలవంగలతాదివిలసితం
నిరుపమరాగరసోల్లసితవల్లవ

యువతీజనమానసకుముదపూర్ణేందుం
మృగమదతిలకకలితఫాలసుందర
శ్రమజలకణముక్తాఫలజాలరసం
చరణకమలగతమణిమయనూపుర
మధుకరమదనిచయశిక్షాగురుం
మంద్రమధ్యమలఘుతరగతిభేద
సుందరరాస్యనందితయువతీబృందం
హరిచందనతులసీకమలకేతకికుంద
కుముదపారిజాతాదికుసుమసుగంధిం

తాం-తక్కిణకిణతకజం-తకజంతకుం తరి-తద్దణంతద్దణాంతిద్ధినుత-
ధణతద్ధిమితకజంత - తకజంత తద్దణాంతధిమితిక-తాహుజం
తరిధణాంజణుతా- తకిటజంతకజంతధిమితక- జణుతధణధిమి-
తజంతకిటతకజంకిణజం- తకధిత్తకజం-జణుతాహత-ధణధిను
త-తజణంతతధణత-తద్దిమిత కిటతకజణుతక శేతకదధిగిణధోం

నిరుపమాన మగులావణ్యమునకు సముద్రమువంటివాఁడై తనసౌందర్యముచే గోపికల మోహపరవశులంగావించి పూర్ణచంద్రుంబోలె వారిహృదయకుముదంబులకు సంతసమును గల్గించుచుండు మదనగోపాలుని చూడుఁడు.ఓదేవతాస్త్రీలారా! ఆమహాత్ముఁడు చందనము, మల్లెలు, మొల్లలు, పారిజాతములు మొదలగు నానేకపుష్పములధరించి, కస్తూరీతిలకముచే దనరారు ముఖమున చెమ్మట బిందువులు ముత్యములట్లుశోభిల్ల పాదములందలి మణిమయములగు నందియలు మదించిన తుమ్మెదలుంబోలె, ఝంకారము సేయుచుండ మంద్ర, మధ్యమ తీవ్రభేదములచే నృత్యము నాచరించుచున్నాఁడు. ఇట్లు బృందావనమున యమునానదీతీరమున నాహరి సంచరించుచుండ నాయనతోఁగూడి యాగోపికలును పరమానందము నొందుచున్నారు. (మంద్ర, మధ్యమ, తీవ్రములనఁగా మెల్లఁగను, మధ్యవిధముగను, మిగుల వేగముగను ఆచరింపఁబడు కార్యములు).

౧౨. సౌరాష్ట్రరాగము - ఏకతాళము.

కలయత వనభువి కమలేక్షణ మిహా
కలితలలితమురళీకలనినదం
కల్పితబహువిధకామవిశేషం
కరుణారసఘనమనుపమవేషం
కల్యాణాకృతికృతబహుఖేలం
శ్రీగోపాలకరాసక్రీడా
సిద్ధమహోత్సవవర్ణన మధునా
శివనారాయణతీర్థసుఘటితం
సూలాదిక మితి హరిగురుకృపయా

తకజం - తకధీధినుతజం - తద్ధిమితక్కిట- జణుధణతాం - తకకిణ జంతరి- ధణధిమితధిమిత - తకధరికిటజణుతద్ధిమితద్ధిన్నాంతక జణుతతకిటతధిమిత - ధికితకజణుతాహతధిమితకిటజంతరి - తకజణుతకతకదధిగణధోం

వేణుగానముసేయుచున్న యాపుండరీకాక్షుని వీక్షింపుడు. ఈకరుణాసముద్రుడు మనోహరమగు వేషములను (దాల్చి) మనోహరములగు ననేక ఆకారములంబూని, క్రొత్తక్రొత్త వింతల గల్గింపుచు, ననేక విధములుగా క్రీడింపుచున్నాడు. (కామవిశేష=భోగ్యపదార్థములలోని, లేక సుందర్భముల లోని భేదములు.ఆనఁగా అపూర్వములగు విషయములు, వింతలు) ఇట్లు గోపాలకృష్ణుఁ డొనర్చిన రాసక్రీడామహోత్సవమును, నారాయణతీర్థుఁడు శ్రీహరియనుపేరుగల కృష్ణుఁడనియెడు గురువు ననుగ్రహంబున వర్ణించెను.

శ్లో. అఙ్గప్రత్యఙ్గగౌణస్ఫుటసమవిషమవ్యంజకవ్యక్తిసిద్ధైః[వత్యైః,
శృంగారాద్వైరనింద్వైరధికమభినయంవ్యంజయంతోయువత్యః
రాసక్రీడావిలాసైర్వినభువినితరాంమాధవం తోషయంత్యః

తుష్టాఃసైవరమంతే చిరమిహగురుణాశ్రీధరేణాప్త
[కామాఃశ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణరాసక్రీడావర్ణనంనామ సప్తమతరఙ్గ

వారలతో విహరించి యంతర్ధానము నొందుటయు, గోపికలు విలపించుటయు, శ్రీకృష్ణుని వెదకుటయు, మరల నొక్కచో నమ్మహాత్ముఁడు పొడగాంచుటయు అను నది ఇందలి కథాసంగ్రహము.

గోపికాగీతలు.

శ్లో. ఆనన్దంనన్దయ న్హృదయగతమవిద్యాశ్రయంనాదగమ్యం
ప్రాణాదీ షోడశాకారాన్వితరథచరణ స్యార్పితా న్నాభిదేశే,
ఆకాశాదీంశ్చసర్వాన్నిజపరికలయాజృంభితాన్మాయయాతం
గోపీమధ్యేముకుందంవ్రజపురవనితాకాపిగాయత్యుదారం.

పరమానందస్వరూపుఁడై, హృదయకమలమునం దున్నవాఁడును, అవిద్యానాధారముగఁజేసికొని హిరణ్యగర్భుఁడు (ఈతఁడే సమష్టిజీవుఁడు) మొదలగు సూక్ష్మపదార్థములను స్థూలభూతములు, ఇంద్రియములు మొదలగు భోగసాధనములను నిర్మించెను. ఈపదియాఱుకళలను (హిరణ్యగర్భుఁడు, శ్రద్ధ, భూతములైదు, జ్ఞాన, కర్మరూపమగు ఇంద్రియము (ఇందు పదిఇంద్రియములును జేర్పఁబడియున్నను సామాన్యమగు నింద్రియశబ్దము ప్రయోగింపఁబడియుండుటచే ఒక కలక్రిందనే లెక్కించుకొనవలయును) మనస్సు, (వేదాంతమతములో నిది ఇంద్రియముగాదు. అని కూడ నొకపక్షముగలదు) అన్నము, వీర్యము, తపస్సు, వేదములు, కర్మ, పుణ్యపాపఫలముల ననుభవించుటకు లోకములు, సర్వలోకములందుండు వారలకును నామధేయములు.యీపదియాఱును కళలనఁబడును. (పురుషులు పుణ్యకర్మఫలముల నూర్ధ్వలోకములందును, పాపకర్మఫలముల నధోలోకములందును, మిశ్రకర్మఫలముల మనుష్యలోకమునందును అనుభవింతురని తెలిసికొనవలయును.) మాయాప్రభావమునలన నీశ్రీకృష్ణునియందే నిలుపఁబడి, ఒక చక్రమునొక్క బొడ్డునందు యిమడ్పఁబడిన పదియారాకులవలెనున్నవి. వాని కన్నిటికిని అభివృద్ధిని గల్గింపుచునుండు సర్వపరిపాలకుఁడుగూడ నీయనయే. ఇట్లు షోడశకలాత్మకమగు సకలప్రపంచమునకును,

సృష్టి, స్థితి, సంహారక ర్తయగు నారాయణుఁడు మన (గోపికల) మధ్యమున నిలిచి విహరించుచున్నాఁడు గదా యని యొకగోపిక పరమానందముతో గాన ము చేసెను.

౧. ఆహిరీరాగము - ఆదితాళము.

ప. భావయే సఖి హే
భావయే సఖి భాదృ శమీశం

అ. మధురిపు మిహ రాసభువి విహరంతం
మాధవ మింద్రియాదిషు వసంతం

1. దినకరమండలగం సుతపంతం
విశ్వేతనుం విషయాదిషు సంతం
2. సకలవిషయ మనుభవతి య దేకం
యత్ర తదా నిజ మేతి సదా కం
3. పవనగత మఖిలకారణ మాదిం
ప్రాణతయా పరివీత మనాదిం
4. య మవధి లయ మనుయాతి తు తారం
తం పర మవ్యయ మాగమసారం
5. అర మివ రథచరణస్య పినద్ధం
యత్ర కలానియమేన సుసిద్ధం
6. నిగమవిచారజనితమతిగమ్యం
జన్మలయాదిరహిత మతిరమ్యం
7. అభినవజలధరసుందర దేహం
వారితగోపవధూజన మోహం
8. హరిగురుపరిజనహృదయవినోదం
నారాయణతీర్థఫణిత మి హేదం

ప. ఓచెలీ! జ్ఞానస్వరూపుఁడును, సర్వసాక్షియు నగు పరమేశ్వరుని ధ్యానించెదను.

అ. ఇంద్రియములు మొదలగువానియందు అంతర్యామి స్వరూపుఁడై యున్న శ్రీమన్నారాయణుఁడే యిచట మనతో రాసక్రీడ సల్పుచున్నాఁడు.

1. శబ్దము మొదలగు సకల విషయములందును నిలిచి, సర్వజగన్మయుఁడ య్యు, ప్రత్యక్షముగ సూర్యబింబమునందు నిలచి ప్రకాశించుచున్నాఁడు.

2. ఈ శ్రీకృష్ణుఁడే జీవాభిన్నుఁడగుటచే సకలవిషయముల ననుభవించుచున్నాఁడు. ఈమహాత్ము నాశ్రయించిన వారలకుగాని సరోత్తమ మగు నాత్మానందము దొరకదు.

3. ఈహరియే సకలమునకును కారణభూతుఁడు. అనాదిస్వరూపుఁడు. ఈమహాత్ముఁడే వాయురూపుఁడై నిట్టూర్పుమూలమున సకల జీవులచేతను ఆకర్షింపఁబడుచున్నాఁడు.

4. సకలవేదసారభూతుఁడగు నీనాశరహితుని గూర్చియే ఓంకారము చెప్పుచున్నది. ఈయనయందే లయమగుచున్నది.

5. ఎప్పటికిని యేవిధమగు మార్పునుగాని జెందక నేకస్వరూపముతో నుండు నీగోవిందునియంద పదియాఱుకళలును నిలుపఁబడి చక్రముయొక్క నాభియందు స్థాపింపఁబడిన పదియాఱాకులవలె నున్నవి. (ఆకుల కుండయెట్లా ధారమో అట్లే ఈపదియాఱుకళలకును ఆనఁగా సకలప్రపంచమునకును పరబ్రహ్మమే యాధారమనుట).

6. జన్మ, మృత్యువులులేని యీమనోహరస్వరూపుఁడు (చిత్తశాంతి నొసంగువాఁడనుట) వేదాంతవాక్యములఁ బలుమాఱు విమర్శించిన (మననము చేసిన యనుట) వారలకుఁగాని గోచరింపఁడు.

7. అట్టి ఈభగవంతుఁడు నీలమేఘశ్యామలమగు సుందరాకారముతో విహరించుచు మన (గోపికల) యజ్ఞానము నెల్ల స్వయముగఁ బోఁగొట్టినాఁడు.

8. శ్రీ హరియను పేరుగల గురువగుని నాశ్రయించిన వారలకు సంతసమునొసంగుచున్నాఁడు. (దీనిచే నారాయణతీర్థయతికి గురువగు హరితీర్థుల ప్రభావము దెల్పఁబడినది.) ఈగీతమును నారాయణతీర్థుఁడు రచించెను.

శ్లో. సర్వప్రత్యంచమేకంప్రకృతిమఖిలభావంస్వయంభాసయన్తం
నిత్యానందస్వభావంసకలహృదయగంవ్యోమవన్నిర్వికారం,
ఆచార్యస్యప్రసాదాద్విదురిహ మునయోవేదభాగేముకున్దం
నృత్యంతీ గాయ తీతి వ్రజపురవనితా భక్తసంకల్పసిద్ధం.

మానులుకూడ వేదాంతశాస్త్రమును బాగుగ విమర్శించి, సద్గురుని యనుగ్రహమును బడసినఁగాని ఈశ్రీకృష్ణుని యథార్థతత్త్వమును గాన లేరు. ఈయన యద్వితీయుఁడు. సకలప్రపంచమునకును ఉపాదానకారణము. (మట్టికుండయైనట్లు కార్యరూపమున పరిణామమునుచెందుకారణ ముపాదానకారణ మనఁబడును.) సకలపదార్థములను ప్రకాశింపజేయు జ్ఞానంబును, ఆనందంబును, ఇమ్మహాత్ముని స్వరూపములు. వికారములుగలవారివలె గాన వచ్చు నీజీవులందరును ఈయనకంటె వేఱుకారు. ఇట్లు సకలప్రపంచమ యుఁడైనను, సకలజనుల హృదయములంగు నివసింపుచున్నను ఈయనకుఁ బ్రపంచసంబంధములను వికారములేవియు నంటవు. సర్వపదార్థములయందు నుండియు నందలివికారములతో సంబంధపడక నాకాశ మెట్లునిర్మలముగ నిలచియుండునో యట్లే యీభక్తరక్షకుండును నిలచియుండును. అన్నియొక గోపిక నృత్యపూర్వకముగ గానముచేసెను.

౨. ముఖారీ (నరాటీ) రాగము - ఆదితాళము.

ప. శ్రీనిలయం సఖి శ్రీనిలయం
ధీమహి గోపీమానసనిలయం

1. గగనపవనముఖభూతనిధానం
ప్రియతమ మాగమమృగిత మిహానం

2. యదభిసృజతి జగ దవతి పునాతి
గ్రసతి చిదాత్మతయా సువిభాతి

3. దివ్యతను మజర మమర మసంగం
అంతర్బాహ్యతతం జగదంగం

4. అనుకలితశ్రుతివాచ మధీశం
దిగ్వకరశశధరలోచనదేశం
5. విశ్వోహృదయ మవనీపద మాదిం
ప్రాణతయా పరిపీత మనాదిం
6. విశ్వనగరవరరాజ మరాజం
వివిధకలాకృతజీవసమాజం
7. ముహు రపరపరం బృంహితభావం
నిజకలయాపరిహృతభవభావం
8. వ్రజయువతీజనకృతపరిహాసం
వనభువి మునివరహృదయనివాసం
9. బుధజనమానసమండనభూతం
ఇద మిహ నారాయణతీర్థగీతం

ప. ఓచెలీ! లక్ష్మీనివాసుఁడయ్యును మన (గోపికల) హృదయపద్మము లందు విహరించుచునుండు నీసంపత్కరుని ధ్యానింతము.

1. వేదాంతవేద్యుఁడై, ఆకాశాదిపంచభూతముల కాధారమైయున్న యీశ్రీకృష్ణుఁడు మనలకు ప్రియుఁడైనాఁడు.

2. జ్ఞానస్వరూపముతోఁ బ్రకాశించుచున్న ఈభగవంతుఁడే సకల ప్రపంచముల సృజించును, రక్షించును. కష్టములనుండి యుద్ధరించును. పవిత్రముచేయును. ప్రళయకాలమున సకలమును సంహరించును.

3. జరామరణములులేనివాఁడయ్యును, వేనితోను సంబంధపడనివాఁడయ్యును, ఈకృష్ణుఁడు ప్రపంచమునకు లోపల, వెలుపలఁకూడ వ్యాపించి, సకలప్రపంచమయమగు దివ్యమంగళవిగ్రహముతో రాజిల్లుచున్నాఁడు.

4. చంద్రసూర్యులే నేత్రములుగాగల యీసకలేశ్వరుఁడు మొట్ట మొదట వేదములను పఠించెను.

5. సకలమునకును తాను మొదలై, తనకు మొదలు లేక రాజిల్లువాఁడును, తనవాయురూపుఁడై సర్వజనులచేతను శ్వాసరూపమున నాకర్షింపఁబడుచు,

కరుణారసముచే సకలలోకములను తల్లినలెఁ గాపాడుచున్నాఁడు. (హృదయఁ తల్లి. "హృదయంజీవితేచిత్తే వక్షస్యపిచమాతరి." అని నిఘంటువు.)

6. ఈశ్వరుఁడు తనయంశముచే జీవులను నిర్మించి, ప్రపంచమును విస్తరింపఁజేసి, యీజగద్రాజ్యమునకు ప్రభువై పరిపాలించుచున్నాఁడు. ఈయనకు ప్రభు వెవ్వఁడును లేఁడు.

7. ఈహరి సర్వవ్యాపకుఁ డగుటచే పరబ్రహ్మనియఁ, ఈసమస్తమునకంటె నుత్తముఁడగుటచే పరాత్పరుండనియు జెప్పఁబడుచున్నాఁడు. ఇమ్మహాత్ముని యనుగ్రహలేశమున గలిఁగిన సకలసంసారబంధములును తొలఁగిపోవును.

8. మునులహృదయములందు నివసించు నీమాధవుఁడు బృందావనమున మనలతోఁజేరి విహరించుచు, పరిహాసవాక్యములచే (మనల) నానందింపఁ జేయుచున్నాఁడు.

9. ఈయన జ్ఞానులనుసంబులకు నలంకారభూతుఁ డై యున్నాఁడు. (శరీరమునకు సౌందర్యము కలుగుటకై భూషణముల నెట్లు ధరింతురో అట్లే తమ మనస్సులకు సౌందర్యము. అనఁగా నిర్మలత్వము కలుగుటకై హరిని ధ్యానించుచున్నారు. అని భావము.) ఈగీతమును నారాయణతీర్థుఁడు రచించెను.

శ్లో. ఇతి గోప్యః పరానందం గాయంత్య స్తాః పృథక్ పృథక్,
అపరాః శ్రుతయో భూయోభూయ స్తత్రైవ సంగతాః.

ఇట్లాగోపికలు పరమానందస్వరూపుఁడగు నాశ్రీకృష్ణునిఁ బ్రత్యేకముగఁ బాడుచు స్త్రీరూపమునుదాల్చి వచ్చిన శ్రుత్తవేదములవలె పలుమారాయనను జుట్టుకొనుచుండిరి. (వేదములపక్షమున ఆహరినిగూర్చి చెప్పుటయే యాయనను జుట్టుకొనుట).

శ్రీకృష్ణుని యంతర్ధానము.

శ్లో. కదాచి ద్గోవిందే గతవతి పరానందసదనం
నిరాకారం ధామ స్వక మితి చ విజ్ఞాపయతి తాః,

తదాకారం సాక్షా త్పర మధిగతాఃకృష్ణరసికాఃా,
పున స్తం గాయంత్యో రహసి మృగయంతి ప్రియతమమ్.

ఇట్లు విహరించుచుండ నొకప్పుడు "ఓగోపికలారా! నా నివాస స్థానమున కాకారములేదు. నేనును నిరాకారుఁడను" అని ప్రకటించుచున్నాఁడో యన నాశ్రీకృష్ణుఁడు బ్రహ్మానందమున లీనుఁడై యదృశ్యుఁడయ్యెను. అప్పుడు వారు ఆయనయందు పరమానురాగముగలవా రగుటచే నించుకకలఁతనొంది యమ్మహాత్మునిరూపము నొకరికొకరు ప్రకటించుకొనుచు వెదుక నారంభించిరి. అప్పుడు వా రిట్లని గానము చేసిరి.

కృష్ణాన్వేషణము.

3. శంకరాభరణ (కాంభోదీ) రాగము - ఆటతాళము.

ప. మృగయత రాధామాధవం ముహు రిహానిగమవనేధవం

1. అనుపద మఖిలఫలప్రదశాఖిషు మృగిత మదృష్ట మనంతం
కచ్చిదపిగూఢతయా నిజధామ నికృతసుకృతై రనుభూతం

2. యదఖిలదూరత రేపి యదంతిక మాత్మతయా వియదాదిం
అనుగత మధిగత మాగమపార మనన్యమనోభి రనాదిం

3. స్వయమనగతిరవగంతృనియంతృ యదఖిలజనస్య నిరీహం
శ్రవణనయనవచనాదిదురాప మపుణ్యవతాతిదురూహం

4. యదను మనసి పరిధావతి ధావతి దూరత యేహా దురంతం
విభుతర మఖిలజనాంతరబాహ్యా మఖండచిదాత్మతయా తం

5. యదఖిలభూతనిదాన మవైతి తదాత్మత యాత్మని సర్వం
స తరతి శోకమహోదధిమాశు వివర్జితమానుషగర్వం

6. చలతి జగతియదచంచలమాతత ముపవినిహితజగదండం
ప్రభవతి భవతి పినద్ధ మిదంనిజ మాయిక మేక మఖండం

7. అసురధియామతిదుర్గమమప్రియ మాత్మహనో హి పరం తే
ఇతి నిగమా జగు రేన మపార సుఖైకరసం న భజం తే

8. కువలయదళరుచిరాకృతి మన్య మనోభిరుపాహృతదేహం
గురుకృపయాహృతగోపవధూజనశోక మపాకృతమోహం
9. శ్రుతిశిరసామనుభూషణమద్వయ మాత్మరతిప్రియశేషం
మురరిపుభావరసికవరనారా యణతీర్థఘణితమదోషం

ప. ఓచెలులారా! వేదములనియెడు నరణ్యమున (పరబ్రహ్మమగు కృష్ణుఁడు విహరించుచుండుటచే, వేదతుల్యమైన యీబృందావనమున ఆనియు నర్థము చెప్పనలెను. మనప్రియుండగు రాధాకృష్ణునివెనకుఁడు.

1. ఆయన యంతర్ధానమునొందిన తీక్షణమే యీఫలవృక్షములచెంత వెదకితిమి గదా. అచ్చటఁ గానరాలేదు. ఇకనేస్థలమున దాఁగియున్నాఁడో భాగ్య వంతమైన వారలకుఁగాని దొరుకఁడు. (కర్మలు మొదలగునానిని బోధించి నానా విధములగు ఫలములఁ గలిగించు వేదశాఖలనెంత విమర్శించినను లేక బహువిధ శాఖలుగల వేదములనెంత విమర్శించినను ఆబ్రహ్మమును దెలిసికొనుటకు వీలు లేదు. ఆయన ఇదియదియని చెప్పరాని పరమపదమున లీనుఁడై యుండుటచే అనగా మాయావలనఁబ్రకాశింపకుండుటచే పూర్వపుణ్యపరిపాకమువలన నొకానొకనికి ననుభవగోచరుండగును. అని పరమాత్మపక్షమునం దర్థము.)

2. ఆకృష్ణపరబ్రహ్మము మిగులదూరమునందున్నను సమీపమునందున్న వాఁడే (సర్వాత్మకుండగుటచేత) ఆత్మస్వరూపుఁడుగావున ఆకాశాదిసర్వప్ర పంచములందును నిండియున్నాఁడు. అయిననను ఆయనాదిస్వరూపుని, సకలవేద సారభూతుని, నిశ్చలచిత్తములతోఁ బరిశీలించువారలుగాని కనుగొనఁజాలరు. (" మనము శ్రద్ధతోవెదకినగాని కానరాఁడు " అని కృష్ణపక్షమునఁ దాత్పర్యము.)

3. ఏసంకల్పములును లేనివాఁడయ్యును, ఆనుహోత్తుఁడు సకలజనుల నియమించుచున్నాఁడు. తానొక్కఁడే జ్ఞానస్వరూపముతోను, దానిచే తెలియఁబడువిషయస్వరూపముతోను, తెలిసికొను పురుషుని స్వరూపముతోను గూడనున్నాఁడు. (తెలిసికొనువాఁడు, తెలియఁబడునది; తెలివి, చేయువాఁడు;

చేయఁబడునది; చేయుట, అను క్రియపుటిచే లోకమంతయును నిండియున్నది కావున నీభేదములన్నియును కల్పితములేకాని వాస్తవములు కావని తెలియఁ జేయుటకై యీవాక్యము చెప్పఁబడియున్నది.

4. ఈవిభుఁడు చెవులు, కన్నులు మొదలగు నింద్రియములకు గోచరమగువాఁడుకాఁడు. తగినంత పుణ్యపరిపాకములేకున్న (యీపుణ్యపరిపాకమే భగవదనుగ్రహమని కూడ చెప్పఁబడును.) మనసుతో నూహించుటకైన నలవి యగువాఁడుకాఁడు. ('మనభక్తికి మెచ్చి యీయన స్వయముగ దర్శనమిచ్చిన నీపలయు నేకాని, మనము వెదకి చూడఁగలమనుట యెప్పటికిలేదు. మనయదృష్టమెట్లున్నదో' అని కృష్ణపక్షమునఁ దాత్పర్యము.)

5. అఖండవిజ్ఞానస్వరూపుఁడగుటచే నా యనంతుఁడు సకలజనులకును లోపల, వెలుపలనిండియుండియును, న్యాపకములగు నాకాశాదులకంటే గూడ వ్యాపకుండయ్యును, మిగులదూరమున నున్నాఁడు. పరుగెత్తిపోవుచున్నాఁడో యన; మన కెంతదూరముపోయినను దానికిచిక్కఁడు, (మనకున కగోచరుఁడు అని బ్రహ్మపక్షమునందు భావము. 'మనమెంతదూరమువెదకినను కానరాలేదు,' అని కృష్ణపక్షమునందుభావము.)

6. సకలభూతములకును కారణభూతుఁడగు నాయుపాత్మునిఁ దెలిసికొని యీప్రపంచమంతయు నాయనకంటె వేఱుకాదని నిశ్చయించినవాఁడు సంసారరూపమగు దుఃఖసముద్రమును దాఁటును. 'నేను మనుష్యుఁడను' అను మొదలగు నహంకారమును విడుచును. ("మనము నిశ్చలమగు చిత్తముతో నాయనను ధ్యానించుచుండిన లేక వెదకుచుండిన మనదుఃఖము నశింపకుండదు." అని కృష్ణపక్షమునందు భావము.)

7. అద్వితీయుండును అనంతగుణములఁగలవాఁడును అగు నీ శ్రీకృష్ణపరబ్రహ్మము సర్వజగత్తులను తనయందే నిలిపికొనియున్నాఁడు. ప్రళయావస్థయం దదిచలించినను, (నశించినను) దాఁజలింపఁడు. సృష్టిసమయమునదానిని నిర్మించి, యందు వ్యాపించియుండునుగాని మాయావరణము గలుగుటచే

స్పష్టముగఁ బ్రకాశింపఁడు ("ఈమహారణ్యమున నెందుఁడాగియున్నాఁడో, తెలియకున్నది) అనిపిగద్గశబ్దముచే, కృష్ణపత్నీమనంలి తాత్పర్యమించుగ సూచింపఁబడుచున్నది).

8. ఈబ్రహ్మము అపరిమితానందస్వరూపుఁడైనను, అసురసంపదయందు (మంచిగుణములు బొత్తుగలేని నిత్తృప్తిగలవారు అసురసంపదయందు జనించినవారనఁబడుదురు). జనించినవారలకు నప్రియుండగును. ఆట్టివారాత్మఘ్నులని (తనయధార్థస్వరూపము నెఱుంగనివారు ఆత్మఘ్నులు ఆత్మహత్యజేసికొనినవారు) చెప్పఁబడుదురు. ఎంతకాలమునకైనను వారలకప్పరమేశ్వరుఁడు గోచరించుట యబద్ధము." అని వేదములు చెప్పుచున్నవి. ("మనకా శ్రీహరి యం దింతయనురాగముగలుగుటయే మహాభాగ్యము. దీనికే సంతసింపవలయును." అని కృష్ణపత్నీమునందు భావము.

9. ఆమోహదూరుఁడు కలువనలె నీలవర్ణమగు దేహముతోఁ బ్రత్యక్షమై, మనపై (గోపికలపై) మిసలఁగరుణఁజూపి సకల దుర్గతములను తొలంగించియున్నాఁడు.

10. వేదాంతివాక్యము. లిమ్మహాత్ముని గూర్చి చెప్పుచుండుటవలననే సర్వోత్తమము లనిపించుకొనుచున్నవి. మతియు నాత్మజ్ఞానులగు మహాత్ములు ఈయనకు శేషభూతులు. (అంశములనుట. సకల జీవులును ఆబ్రహ్మయొక్క అంశములేయైనను "జ్ఞానీత్వాత్మైవమే మతం=జ్ఞానియగు జీవునకును, నాకును భేదము లేదు." అని భగవంతునిచే ప్రత్యేకముగ చెప్పఁబడియుండుటవలన నిట్లు చెప్పియున్నాము). ఈగీతము నిర్దోషుఁడగు నాశ్రీహరిని సర్వకాలములందును భావింపుచుండు నారాయణతీర్థ యతివరునిచే రచియింపఁబడెను. ("మన యందాహరికి దయలేదేమో యని సంశయింప నక్కఱలేదు." అని కృష్ణుని పత్నీమున భావము).

శ్లో. ఇత్థం గోపీజనా శ్చేశే పరభావవిదః పునః,
భువి శిక్షాం వితన్వంత్యో మృగయం త్యాదికారణం. 1

ఆ గోపికలు కృష్ణుని పరమార్థతత్త్వమును బాగుగ నెఱింగినవారయ్యు, లోకులకు నావిషయమును స్పష్టముచేయుటకై, ప్రేమ నొక నిమిత్తముగాఁ గైకొని పైన నిర్ణించిన విధముగా కృష్ణుని వెదకుచుండిరి.

శ్లో. సర్వాంతఃకరణాంతఃస్థ మాధవం ప్రాణవల్లభం,
మృగయంతీ ర్వనే పుష్పైః హసంత ఇవ పాదపాః. 8

"తమ ప్రాణేశ్వరుఁడు సర్వజనుల హృదయము లందుండఁగా వెలుపల వెదకుచున్నారే. తెలిసియుండినను వీరలకెంత జ్ఞానము కలిగెను." అని యాబృందావనమునందలి నృక్షములుతమ పుష్పసంపదచే సర్వమన్నట్లుండెను.

శ్లో. మల్లికాదిలతా స్తర్వ దోషధ్యో ఽన్యాశ్చ తద్వనే,
సంబోధ్య నామభి స్తేషాం తా నాహు ర్వల్లనాంగనాః. 9

అంత నిలువక వారును మల్లెలు, మొల్లలు మొదలగు తీఁగెలను ఓషధులను, మృగాదులనుఁగూడవాని, వానిపేర్లతోఁబిలచి కృష్ణుని జాడ నెఱింగింపుమనివేడుచు, మఱియుం గొంత దూరి మన్వనమునఁదిరుగ నారంభించిరి.

ర. కాంభోజీ (భైరవీ) రాగము - ఆదితాళము.

ప. మాధవందర్శయ హేమందార మాధవందర్శయ

అ. మాధవమిహరాధికారాధితమథ సాధకజనఫలసాధకమధునా

1. రేరేమందారసంతానకల్పక పారిజాతచందన
రేరేచంపకనాగపున్నాగశ్రీ పూగపసనారికేళరసాల

2. సరసకదంబకపలాశ కురవకవటసమూహ
విలసదశోకకపిత్థకదళీవన లలితదేవదారుబృన్దపిచుమన్ద

3. బృందేబృందావనచరమహర్ని శినందనందన మతులం [లం
కుందలవంగలతే కుటిలాళక మిన్దుసుందరాననమిశమతిబ

4. ఫుల్లకుసుమమల్లికే జాజి మాలతివల్లి వనజలతికే [లితే
కల్లోలశ్రీకమలకేతకీ కుముద కల్హారాదికుసుమచయపం క్తిల

5. శుకకోకిలశారికాబృంద శకుంత శోభనహంసకుల
ప్రకటాకాశానిలానలజలధరణి సకలదేవగణ సరసగుణగణ
6. సకలనిగమగూఢమఖిలలోకా ధారమచ్యుత మఖిలగురుం
సరసగోపీగణపరిగీత మనుశివ నారాయణతీర్థ ఫణితముదారం

ప. ఓమందారవృక్షమా! మాకు శ్రీకృష్ణునిఁజూపుము.

అ. భక్తజనులకు కోరిన వరములొసంగునట్టియు, రాధాలోలుఁడైనట్టియు, శ్రీకృష్ణు నిప్పుడు మాకుఁజూపుము.

1. ఓమందార, సంతాన, కల్ప, పారిజాత, చందనవృక్షములారా! శ్రీకృష్ణునిఁ జూపుఁడు. ఓ చంపక, (సంపెఁగ) నాగ (నారింజచెట్టు), పున్నాగ, శ్రీ (మారేడుచెట్టు), పూగీ (పోకచెట్టు), పనస, నారికేళ, రసాల (తియ్య మామిడిచెట్టు) వృక్షములారా! శ్రీకృష్ణునిఁజూపుఁడు.

2. మనోహరములై యున్న కదంబక (కడిమిచెట్టు), పలాశ (మోదుగ చెట్టు), కురువక (గోరంటచెట్టు), వటసమూహములారా! మిగులఁ బ్రకాశించుచున్న అశోక, కపిత్థ (వెలగచెట్టు), కదళీవనములారా! మనోహరమగు దేవదారువృక్షసమూహమా! ఓ వేపవృక్షములారా! మాప్రియుండగు శ్రీకృష్ణునిఁ జూపుఁడు.

3. ఓతులసీ! ఆనందకుమారుఁడు, రాత్రింబగలు యీబృందావనమునఁ జేసంచరించుచుండును. (బృందయనఁగా బృందావనదేవతయనికూడ నర్థము చెప్పవచ్చును.) ఆ లోలోతరుని మాకుఁ జూపుము.

4. వికసించిన పూలతోనొప్పు మల్లికా, జాజి, మాలతీ (యిది జాజిలో నొకభేదము), లతలారా! శ్రీకృష్ణునిఁజూపుఁడు. మనోహరమగు కాంతిచే నొప్పుచుండు కమలములు, కలువలు, కల్హారములు (యివి మిక్కిలి సుగంధముగల యొకవిధమగు కమలములు) మొదలగు పుష్పములసమూహముచే మనోహరములై యుండు తామర, కలువతీవియలారా! కేతకీవృక్షములారా! శ్రీకృష్ణునిఁ జూపుఁడు.

5. ఓచిఱుకలారా! కోయిలలారా! గోరువంకలారా! ఆకాశమున సంచరించు నానేకవిధమగు పక్షిసమూహములారా! సరసులందు నివసించు హంస సమూహములారా! శ్రీకృష్ణునిఁ జూపుఁడు. ఆకాశాదిపంచభూతములారా! సుగుణవంతులగు దేవతాసమూహములారా! మాకు శ్రీకృష్ణునిఁ జూపుఁడు.

6. ఇట్లు సకలలోకములకు నాధారభూతుఁడును, నాశరహితుఁడును, గంభీరుఁడును, పరమగురువునగు నాకృష్ణునిఁగూర్చి గోపికలిట్లు గానముచేసిరని నారాయణతీర్థుఁడు గీతము రచించెను.

శ్రీకృష్ణసాక్షాత్కారము.

శ్లో. గోపీషు మృగయంతీషు వనే గోపాలనందనం,
ఆత్మానం దర్శయామాస చికీర్షు ర్భూభర్యనుగ్రహమ్. 10

ఇట్లు ఆశ్రీకృష్ణుని వెదకులాడుచు నాగోపికలువనమున దిసగుచుండ భగవదనుగ్రహముచే వారిమనసున పరబ్రహ్మరూపము ప్రకాశించెను.

గ. అథ ఖలు వల్లవయువతో స్తా నిజవల్లభవిరహసంతాపజనితదురంతచింతా సంతాపమందీకృతబాహ్య విషయవివేకవృత్తిమచ్చిత్తవతో స్తా ముహుర్ముహు స్తదీయలీలావినోదనవరసావిష్కరణప్రవీణాః గోపాంగప్రత్యంగగుణగణసమవిషమబలాబలసమబలవిలాసవిలసితగ్రీవాశిరఃకంపత్రిభంగీలలితదివ్యగాత్రభ్రూనేత్రహస్తవిశేషాద్యా విష్కృత నవరసాలంకారాలకృతవివిధలాస్యవిశేషం స్ఫురదధరమణిపరిమిళితమురళీకలరవసుధావధీరితసురసుధాఖండమండలం స్మారంస్మారంస్వస్వాంతఃకరణానపాయేన సర్వాంతరంగం మదనశతకోటి సుందరాంగం ధ్యాయంతో స్తా మనసా ప్రణమంత్య శ్శిరసావచసా చ పురఃస్థిత మివ సంబోధ్య ప్రత్యేకం గోపాలమగాయంత.

వారు విరహతాపముచే చాలకాలము నుండియు బాధింపఁబడుచున్న వారు కావున నాతాపవేగముచే, బాహ్యవిషయములపై ప్రజ్ఞయే లేక నిల్లప్పుడును తమప్రియునే ధ్యానించుచుండిరి. ఆకృష్ణుఁడు చేసిననానావిధములగు వినోదములును, ఆయన యభినయించినశృంగారాదినవరసములమాధుర్యములును, పలుమాఱు వారిమనసునకు నచ్చుచుండెను. వానినన్నిటిని పరస్పరము వర్ణించి చెప్పుకొనుచుండిరి. చేతులు కాళ్లు మొదలగునంగములచేతను, వ్రేళ్లు మొదలగు ప్రత్యంగములచేతను, గుణసమూహములచేతను, (చెమ్మట, గగ్గురుపాటు మొదలగు సాత్వికభావములచేతను లేక గౌణాభినయముచేతను) సము, విషమ ప్రకారములచేతను, అధికబలములును అల్పబలములును సమబలములునగు నానావిధవిలాసములచే మనోహరములగుచున్నకంఠికపములచేతను, త్రివిధులచే నొప్పుచున్న మనోహరశరీరము, కనుబొమలు, కనులు, హస్తములు (హస్తములనగా అభినయముకొఱకు కొన్నిమార్పులతో అనఁగా త్రిపతాక, పతాకాదిరూపములతో నుంచఁబడిన చేతులు) వీని పలుతెఱంగులమార్చుటచేతను, శృంగారాదినవరసముల స్పష్టముగ నభినయించుచునాహరి యొనర్చిన నృత్యము వారికనులఁ గట్టి నట్లుండెను. తఱచెదవిపై వేణువు నుంచుకొని యమృతమును గూడ దిరస్కరించునట్లు ఆమాధవుఁడొనర్చిన మధురగానము లప్పటికిని వారిచెవుల నింపుచున్నట్లుండెను. ఇట్లు మన్మథకోటిసమానసుందరాంగుఁడగునాహారిని, సకలజనమనోవిహారిని; వారు తెమ్మనంబులఁ బాయక నిల్పి ధ్యానించుచు, మదిలోన నమస్కరించుచు నుండ హరియు వారికభిముఖమున నిలచి నట్లుండెను. అప్పుడు సాష్టాంగముగ నమస్కరించి సత్యముగ నెదుట నున్నవాఁడ కాఁదలంచి "ఓకృష్ణ!" యనిపిలిచి వారలు ప్రత్యేకముగ నిట్లని గానముచేసిరి.

శ్లో. మదనశతకోటివేషం మాధవ మాధాయ మామకే మనసి,
విదళితసురరిపుబృందం విష్ణుం గాయామి విశ్వభర్తారమ్. 12

సకలరాక్షసులను సంహరించి జగమునుబోషించునట్టియు, మన్మథకోటి సమానలావణ్యము గల్గినట్టియు, సర్వవ్యాపకుఁడైనట్టియు, నారాయణుని నా

హృదయమునందు నిలిపి గానముసేయుదును.(పైగద్యమున "ప్రత్యేకముగా" అని చెప్పుటచే నిచ్చట సేకపదము ప్రయోగింపఁబడియున్నది.)

౫. సౌరాష్ట్రి(మోహన)రాగము - ఆదితాళము.

ప. నందనందన గోపాల జయ నవనీతచోరగోపాల
1. కందర్పశతకోటిసుందర సుఖకర మందహాస శ్రీగోపాల
2. బృందావనగో బృందఘనానంద చంద్రానన శ్రీగోపాల
3. లీలామానుష బాలకవేష బలానుజవిగ్రహగోపాల
4. మురళీధర మునిబృందవిచింతిత ముక్తజనాశ్రయ గోపాల
5. నందసునందాదివందితచరణార విందమహోన్నత గోపాల
6. బాధితరిపుబృంద బోధరసానంద సాధితజగదండ గోపాల
7. గోపీమన్మథ గోపరిపాలక గోవర్ధనోద్ధర గోపాల
8. రాసమండలనట దాసజనావన వాసవాదినుత గోపాల
8. మూలకారణ మోహవారకలక్ష్మీ పాల పరాధీశ గోపాల
10. ఘోరభవార్ణవతారకపాలిత నారాయణతీర్థ గోపాల

ప. ఓనవనీతచోరా ! నందకుమారా ! గోపాలా! నీకు నమస్కారము.

1. కోటిమన్మథులతోసమానమగుసౌందర్యముగలవాఁడా! నీచిఱునగవు దొరకిన చాలును. సకలదుఃఖములును నివారణమగును.

2. ఓచంద్రునివంటి ముఖముగల గోపాలకృష్ణా! నీవీబృందావనము నందు విహరింపుచు గోవులకు మిగుల నానందమును గల్గింపుచుందువు.

3. లీలచే మనుష్యరూపమును ధరించి,బలరామునకు తమ్ముఁడవై జనించి యున్నావు.

4. వేణుగానలోలా ! నీవు మునులచే ధ్యానింపఁబడుచు, మోక్ష మునుఁ జెందినవారి కాశ్రయుఁడవై (ఐక్యమునకు స్థానమై) యుందువు.

5. లోకోత్తరుండవగు నిన్ను సనకసనందనాదిమహాయోగులుకూడ వినుతించుచున్నారు.

6. సత్యజ్ఞానానందస్వరూపుఁడవగునీవే బ్రహ్మాండముల నిర్మించి, శత్రుసంహారముచేఁ దానిం బరిపాలించుచున్నావు. (శత్రువు లనఁగా ధర్మ శత్రువు లగువారే యని యూహించునది).

7. గోపికలకు మస్మథతుల్యుండవై, గోవులఁ బరిపాలించువాఁడవై, గో వర్ధనపర్వతము నవలీలగ నెత్తిన యో గోపాలకృష్ణా!

8. ఇంద్రాదులు వినుతింప రాసమండలమునందు (రాసక్రీడకై మండ లాకారముగ నిలచియున్న గోపికల నడుము) నిలిచి నృత్యముసేయుచు భక్తుల పరిపాలించిన యో కృష్ణా!

9. నీవు, సకల ప్రపంచమునకును కారణభూతుఁడై, పరమపదమునకు నాయకుఁడై, తన యనుగ్రహముచే అజ్ఞానమును నశింపజేయు లక్ష్మీనాథుండవు.

10. ఓ గోపాలకృష్ణా! నారాయణతీర్థుఁడను యతిని సంసారసముద్ర మునుండి యుద్ధరించి రక్షించితివి.

శ్లో. మాధవచరణసరోజే వనభువి సికతాసురేఖయా ఽనుమితే,
పృష్ట్వాతదను చ తన్వ్యశ్చరణౌ కస్యాఇతీతరాం ప్రహ్వాఃం.

ఇట్లు తిరుగుచుండ వారల కాననమున నొకచోట మహాపురుషలక్షణ ములతోఁ గూడిన యడుగు లిసుకపైఁ గానవచ్చెను. వానిం జూచి యివి శ్రీ కృష్ణునిపాదము లని నిశ్చయించుకొనిరి. బాగుగ విమర్శించి చూచునప్పటి కా యడుగుల ప్రక్కన నొక్కయువతి యడుగులుకూడఁ గానవచ్చుటం జూచి "ఈ యడుగు లెవ్వరివి? కృష్ణునితోఁగూడ నేస్త్రీ యిట్లోన నడచెను." అని యొకరితో నొకరు చెప్పుకొనిరి.

శ్లో. కాచి ద్దోషీ కనకలతికాకాంతి రంతాదిహీనం
కాంతం స్వాంతఃస్థిత మనుగతం కామకామా శ్రయంతీ,
లక్ష్మీకృత్య శ్రుతి రివ పరానందమూ ర్తిం ప్రగల్భా
నృత్యంతీ గాయ తీతి ప్రకృతిపరతరంమృగ్యమాణేముకుందే.

మతీయు శ్రీకృష్ణుని వెదకుచుండునాసమయమున సువర్ణచ్ఛాయాగల యొక గోపసుందరి మన్మథమన్మథుండగు తన ప్రియుని, యవ్యయుని ధ్యానించుచుండెను. ఆపాదములు గానరాఁగానే వేదమునుంబోలె మిగుల చమత్కార వాక్యములచే ప్రపంచాతీతుఁడని యు, పరమానందస్వరూపుఁడనియు, గానము నాచరించెను. తదనుగుణముగ నృత్యమునుగూడ సల్పెను.

ఉ. కేదారగౌళరాగము - ఆదితాళము.

ప. సంచమకుంచే పరమానంచే నయమిహాకిముమృగయామ

1. విహరతి గోపే గతభవతాపే కా మనుసరతి దురాపే
కచ్చి దపి నీతే హృతనవనీతే నిజకలయా సువిభాతే

2. అమృతకలాయామతివిమలాయామచలవిభూతినిదానే
సుఖరతాయా మతితరళాయామనుపదమహమనుమానే

3. కృతజగదంచే సుఖచిదఖంచే సకలజగత్ప్రతిభానే
శ్రుతిపరిగీతే మహదనుభూతే నిజసుఖసాధిత మానే

4. నభసి సదంశే మనసి చిదంశే పశ్యతి వితత మశేషం
ప్రకృతికృతాదిం రథతురగాదిం భానుసదృశకృతవేషం

5. మనసి విలీనే గతవతి మానే కలయతి రతి మిహ దేవే
నిజపదగతయా సుకృదభిమతయా సహగతనిజపరభావే

6. అపగతకామే జగదభిరామే జడజనమస్తవిరామే
అనుకృతవామే విగళితభీమే భీతపవనరవిసోమే

7. వ్యవహృతిహీనే మహదభిధానే బోధలయాదిసమానే
ప్రణవతురీయే శివపదమేయే నాదలయావధిమానే

8. విగతకళంకే పరిహృతశంకే గళితపరాపరభేదే
వినిహతశోకే కృతపరిపాకే గోపవధూజనమోదే

9. సదసదతీతం సతతవిభాతం కేశవపరతరభావం
అనుపరిగీతం నిగమసమేతం నారాయణతీర్థే నేదం

ప. నందకుమారుఁడగు నయ్యాదినారాయణుండు పరమానందస్వరూపుఁడై యుండ మన మిచ్చట నేమి వెదుకనలయును. (ఆహారి సర్వవ్యాపకుఁ డగుటచే నాయనను వెదుకనలసిన పనియే లేదనిభావము).

1. తనజ్ఞానశక్తిచే ప్రకాశించుచుండు నా సనినీతచోరుఁడు సంసార చూరుఁడు. ఎవ్వఁ తెనో యనుసరించి తిరుగుచు నెటకో పోయినాఁడు.

2. మఱియొకవిధముగఁ జూచినను ఈశ్రీకృష్ణుని మనము వెదుక నక్కఱలేదు. ఏల యనిన, యీహారి సకల సమృద్ధులకును ఆదికారణ భూతుఁడు ను, ఆత్మానందముచేఁ దృప్తినొందుసదియు (తనకంటె నితరమగు వస్తువే లేదు కావునను తా నానందస్వరూపము గావునను ఆపరబ్రహ్మ తేజమయందు తానే తృప్తి చెందుచుండు ననుట) సర్వజనసామాన్యముగా లభించునది గాక లభించు మన బ్లున్నను స్థిరముగాక నుండుటచే చంచలమైనట్లు కనఁబడుసదియు నైన మోక్షము స్వరూపముగా గలవాఁడును అయియున్నాఁడు.అనుమానప్రమాణ ముచే నాకునయే మనయాత్మ యగును.

3. ఈ శ్రీకృష్ణుఁడు సకల జగత్తులకు కర్త, సత్యజ్ఞానానందస్వరూపుఁడు. సర్వజగత్తుల ప్రకాశింపఁజేయువాఁడు. ఈయననుగుర్తించు ప్రమాణము బ్రహ్మానందమే. ఆదియు మహాత్ములయనుభవములో నున్నది. శ్రుతులు నట్లే చెప్పుచున్నవి.

4. ఈకృష్ణుఁడు సచ్చిదంశమున నాకాశమునుబోలి యున్నాఁడు. (సర్వవ్యాపకుఁడయ్యు దేనితో సంబంధపడక యున్నాఁడనుట.) జ్ఞానాంశమున నంతఃకరణమునుం బోలియున్నాఁడు. (సర్వమునకు సాక్షియై యున్నాఁడనుట.) ఈసాక్షియే మాయాకల్పితమగు రథము, తురగము మొదలగు నానేకభేదములతో నుండునీసర్వప్రపంచమునుఁ జూచుచున్నాఁడు. సూర్యునిఁ బోలినతేజో వంతము లగుపదార్థములను గూడ ప్రకాశింపఁజేయు చున్నాఁడు.

5. మనోవృత్తులు నశించినయెడల, నభిమానము తొలంగినయెడల నా పరమేశ్వరుఁడు పరమానుగ్రహ మొసంగును. పుణ్యాత్ములగువారు మెచ్చ నా హరిపాదములను నమ్మియుండినయనతి యొక్కఁ తె యుండ నోపు. కాకున్న

నిచట స్త్రీలయడుగు లేల యుండును ?. నిశ్చయముగ నాకృష్ణనియు త్తమమాన సము నెన్నతెరొ హరించినది.

6. అయిననను ఆలోకాభిరాముఁడు కామరహితుఁడు. పరమశాంతుఁడు. జడమగునీ ప్రపంచమువలన గల్గిన సర్వవికారములను నశింపఁజేయువాఁడు. ఈయనయాజ్ఞవలననే చంద్రుఁడు, సూర్యుఁడు, వాయువు మొదలగు దేవతలు వారివారికార్యములయందుఁ బ్రవర్తింపుచున్నారు. ఇట్టివాఁడయ్యును స్త్రీల ననుకరించుచున్నాఁడనుట (కానుపరతంత్రునివలెఁ గనఁబడుచున్నాఁడనుట) యొకలీలయే కాని వేఱుకాదు.

7. ఈయనకు నామధేయములే లేవు. అయిననను సర్వప్రపంచమయుఁడు గావున ప్రపంచమునందున్ననామము లన్నియు నిమ్మహాత్మునివే యగుచున్నవి. మఱియు; ఓంకారము, తురీయావస్థయందలియానందము అనునవి స్వరూపముగాఁ గల్గి, ప్రణవనాదము లయము నొందుకోటికావల నిలచియుండు నీ భగవంతునకు జాగ్రదవస్థలనం గాని, సుషుప్త్యవస్థలనంగాని మార్పేమియును గలుగదు.

8. జీవేశ్వరాదిభేదములు లేనట్టియు, కళంకరహితుఁడైనట్టియు నీ భగవంతుఁడు పూర్వపుణ్యపరిపాకసమూహవలన మనదుఃఖములం బోఁగొట్టుచు సంచరించుచున్నాఁడు.

9. సర్వకాలములందు ప్రకాశించుచున్నవైనను, కలదనిగాని, లేదనిగాని చెప్పుటకు వీలులేని యీనారాయణుని యథార్థస్వరూపమును గూర్చి వేద వాక్యానుసారముగా నారాయణతీర్థుఁడు వర్ణించెను.

శ్లో. పాణా వాధాయ పాణిం వ్రజపురవనితా కాపికాస్యాఃప్రగల్భా
గ్రాహ్యంగృహ్ణంతమంతర్బహిరపివితతంస్వానుభూతిప్రసిద్ధం,
సిద్ధం వేదాగ్రభాగే తదనుగుణనయైఃబ్రహ్మవిత్సుప్రసిద్ధం
నృత్యంతీ గాయ తీతి ప్రకృతిపరతరం మానతో దర్శయంతీ.

" వేదవేద్యుఁడగు నా పరాత్పరుఁడు సకలలోకములయొక్క లోపలను, వెలుపలను నిండి సకలవిషయముల నెఱుంగుచున్నాఁడు. ఇట్టి శుద్ధజ్ఞాన స్వరూపుఁడైనను మాయాగుణములగు సత్త్వరజస్తమస్సులవలన విష్ణు బ్రహ్మ రుద్రరూపములతో ప్రసిద్ధిఁ జెందియున్నాఁడు. స్వానుభవమువలనఁ గాని గోచరింపఁడు." అని మఱియొక గోపిక తన చెలియగు నొకదానిచేతిలో చేతినుంచి గానముసేయుచు నృత్యముచేసెను. ప్రమాణపూర్వకముగ తన ప్రౌఢవాక్యములచే నామహత్తునిరూపమునుఁ బ్రకటించుచుండెను.

౭. మధ్యమావతీరాగము - ఆటతాళము.

ప. దేవదేవం క్వేతి తం మృగయామ వయ మిహ

1. దృశ్యవస్తుషు దృక్తయా సతతం సతి ప్రతిభాతి
ప్రత్యగాత్మతయాఽపి బుద్ధిషు నిత్యమేన పునాతివయమిహ

2. ప్రాణబుద్ధిలయోదయా దపి భాసయ త్యమలేన
స్వప్రకాశసుఖాత్మనోదయ హానిధీరహి తేన వయ మిహ

3. యేన విశ్వపదాభిధాన ఇహైకతా మనుయాతి
తత్ర సర్వసుఖైకరసే పరాత్మని భాతి వయ మిహ

4. చింత్యతే య దచింత్యరూప తయైవ యోగినరేణ
సంతతం హృదయాంతరం సఖిభాతి ధీరవరేణ వయ మిహ

5. నందయ త్యఖిలం జనం నిజనిత్యబోధసుఖేన
ఛందసా మఖిలాగ్రభాగవిని శ్చితేన సమేన వయ మిహ

6. పౌరజానపదానుగో రమతే నృపో హి యథైవ
ప్రాణబుద్ధ్యనుగస్తనౌ వికృతిం విభాతి వినైవ వయ మిహ

7. రాజవత్ఫలమాత్రభోగితయా తనౌ సువిభాతి
బాలవద్విగతానురాగతయాఽపి యోనబిభేతి వయ మిహ

8. గోపనీయతయాఽపి గోపవధూభి రాభి రమాని
శ్రీమదాత్మకభావభావనయా స ఏవ భవాని వయ మిహ

9. వేదభాగవిచారజాతమతి ప్రియప్రణయేన
వర్ణితం శివరామతీర్థపదాంబుజ భ్రమరేణ వయ మిహా

ప. ఆదేవదేవుఁ డెచట నున్నాఁడని మనము వెదకుదము.(ఆయన సర్వ వ్యాపకుఁడైయుండ నీవనమున వెదుకనేల) అని భావము.

1. ఆమహాత్ముఁడు మన మేవస్తువును జూచుచున్నను, దేనిని వినుచున్నను, యేవిషయము నెల్లు గ్రహింపుచున్నను అచ్చట నెల్ల పాక్షీస్వరూపముతోఁ బ్రకాశించుచున్నాఁడు. (జ్ఞానరూపుఁడగు పరబ్రహ్మమే మనసును ప్రవేశించి సంకల్పముఁ జేయును. ఇంద్రియములం జెంది చూచుట మొదలగు కార్యములఁ జేయును. ఆకాశమునలె నామహాత్ముఁడు సర్వస్థలములందును వ్యాపించియే యున్నను స్వచ్ఛములగు నద్దములలో నుంపఁబడినదీపమువలె మనసు మొదలగువానియందు మాత్రము స్పష్టముగఁ బ్రకాశించుచున్నాఁడు. అని తాత్పర్యమును గ్రహించునది.) మఱియు సకల బుద్ధి వృత్తులయందును జీవ స్వరూపముతోఁ బ్రకాశించుచున్నాఁడు. ''ప్రతిబోధవిదితం మతం'' అను శ్రుతియం దీయభిప్రాయము బోధింపఁబడియున్నది. నాచేత వివరింపఁబడిన (బ్రహ్మగీత, అధ్యా. ౪. శ్లో. ౧౬-౩౦.) ఇట్లు సర్వము పవిత్రముఁజేయు చున్న ఆమహాత్ముని చనము వెలువల నెచ్చట వెదకుదము.

2. ప్రాణము, బుద్ధి మొదలగునవి నాశమునొందినను, ఉత్పత్తిఁ జెంది నను (ప్రాణ, బుద్ధివృత్తులు ఒకప్పుడు గాననమ్మను. మఱియొకప్పు డడంగి యుండును. (ప్రాణవృత్తి యడంగుట యనఁగా మృతిఁ జెందుటయే) కావున నిట్లుచెప్పఁబడినది.అనఁగా జన్మమరణములవలనఁ గాని, జాగ్రత్, సుషుప్త్యవస్థలవలనఁగాని యని భావము) ఆమహాత్ముని స్వయంప్రకాశానందస్వరూపమునకు నాకాశముగాని, రూపమునకు నాశముగాని యుత్పత్తిగాని లేదు.(ఒక గృహమునందు నివసించుపురుషుఁడు ఆగృహనాశముతోఁ గూడ తాను నశింపడుకదా. అట్లే యీపరమాత్మయు తనకు నుపాధులగు [ఆవరణములగు] బుద్ధ్యాదులు వినాశమునొందినంతమాత్రమున తాను వినాశమునొందఁడనిభావము).

ఆట్టి నిర్మలమగు ప్రకాశముతో నీసర్వమును ప్రకాశింపఁజేయుచు నేయుండ, ఆయనను మనమెచ్చట వెదుక వలయును.

3. స్థూలశరీరము నభిమానించు విశ్వుఁడను జీవుఁడెన్నఁకంటె వేఱుకాఁ డో ఆట్టి పరమానందస్వరూపుఁడు స్పష్టముగఁ బ్రకాశించుచుండఁగా ఆయనను మనమెచట వెదుకఁగలము?. (స్థూలశరీరము నభిమానించుట యనగా స్థూలశరీరావరణములో నుండుట. ఇది సర్వవ్యాపకునకు స్వతిస్సిద్ధమే యని తెలుసుకొనవలయును.)

4. ఓచెలీ ! ఆనుహాత్మని స్వరూపము దెలిసికొనుట కెవ్వరికిని సామర్థ్యము లేదు. అయినను విజ్ఞానవంతులగు యోగులు "ఓనుహాత్మా ! నీస్వరూపము మనసునకగోచరము." అనియే (ఆలంబమేమియులేకయే) ధ్యానింపుచుందురు. సకల హృదయ గతుఁడగుటచే నాసర్వవ్యాపకుఁడు స్పష్టముగఁ బ్రకాశించుచునే యున్నాఁడు. ఆయనను మనమిచట వెదుకఁగలము?.

5. వేదాంతములందు నిర్ణయింపఁబడి సర్వజనసాధారణమై (ఔహ్యములగునర్ణ, ఆశ్రమాదిభేదములు బ్రహ్మజ్ఞానమునం దాటంకములు కానని తాత్పర్యము.) యున్న యాత్మజ్ఞానానందముచే సకల భక్త జనుల నానందింపఁజేయుచు నమ్మహాత్ముఁడు ప్రకాశించుచున్నాఁడు. ఆయనను మనమెచట వెదుకఁగలము.?

6. ప్రభువగువాఁడు తనరాజ్యమునందలి పురవాసులతోను, గ్రామవాసులతోను గలసి యెట్లు క్రీడించునో అట్లే యీపరమాత్ముఁడు ప్రాణము, బుద్ధి మొదలగువానితోఁగలసియు నిర్వికారుఁడై ప్రతిశరీరమునందును విహరింపుచున్నాఁడు. ఆయనను మనమెచట వెదుకఁగలము?.

7. మఱియు నాకృష్ణుఁడు ఫలములనుమాత్ర మనుభవించుచు (ఇచ్చట యనుభవమనఁగా గ్రహించుటయే) రాజువలె (రాజుకూడ పంటలు మొదలగువానినే యనుభవించువాఁడు కాని యితరులవలె విత్తనములఁ జల్లికృషిచేయువాఁడు కాఁడు) నీ శరీరమునఁ బ్రకాశించుచున్నాఁడు. మఱియు నాఫలములయం(శరీరపక్షమున ఫలములనఁగా సుఖదుఃఖములు) దిచ్ఛలేనివాఁడగుటచే బాలునియట్లు నిర్భయుఁడైయున్నాఁడు. (రాగద్వేషములులేకుండుటచే నా

కిరి ననుసరించుటయు, నొకరితో విరోధముచేసికొనుటయు, నాయనకు లేవు. ఈకారణమువలన పరుల వలనిభయ మాయనకులే దని భావము.) ఆయనను మన మెచట వెదుకఁగలము.

8. ఆపరమేశ్వరుఁడు మనహృదయములందు నిలచి మిగుల రహస్యముగాఁగూడఁ బూజింపఁబడుచున్నాఁడు. ఆభగవంతునిత త్త్వమునకును,మనకును భేదములేదను విషయము బాగుగ ధ్యానింతుమేని మనము కృష్ణులమే యగుదుము. ఇట్లుండ ఆయనను మనమెచట వెదుకఁగలము.

9. ఇట్లు వేదాంతజ్ఞానముచే పరమార్థము నిశ్చయించియున్నరామతీర్థుని శిష్యుఁడగు నారాయణతీర్థునిచే కృష్ణచరితము నిర్మింపబడెను. (ఇంతకుముందు నారాయణతీర్థుని గురువు హరితీర్థుఁడని చెప్పఁబడియున్నది. ఆయనకే రామతీర్థుఁడని రెండవపేరుగా నుండవచ్చును.)

శ్లో. మూర్తామూర్తే యదనువితతే మాయయా యస్య రూపే
సచ్చ త్యచ్చే త్యుభయరస ఇత్యాగమోక్తో య ఆత్మా,
నేతి త్యేవం యదవధి జగ దాబ్ధ్య తే యస్య దృష్ట్యా
సరోవ్యత్కృష్టం త మిహ మృగయం త్యాహగోపీముకుందమ్.

ఆపరమేశ్వరునకు మాయానిమిత్తమువలన సాకారములనిరాకారములనగు రూపములుగలవు. (అనఁగా మనకు కనఁబడుపదార్థములును, కనఁబడని పదార్థములును గూడ బ్రహ్మమేయనుట.) ఆయాకారములకే వేదమున సత్, (మనకు కనబడు అగ్నిమొదలగు మూఁడు భూతములు) త్యత్ (మనకగోచరములగు ఆకాశవాయు భూతములు) అనునామధేయములు వ్యవహరింపఁబడుచున్నవి. ఇట్టివాఁడగుటచేతనే, ఊభయాత్మకుండని యువ్విభుఁడు వర్ణింపఁబడుచున్నాఁడు. ఆమహాత్ముని చక్కగ నెఱింగిన యాసకలప్రపంచంబును "నేతి, నేతి" అను శ్రుతివాక్యముచొప్పున నధిష్ఠానావశేషముగ (సర్వాధిష్ఠానమగు పరబ్రహ్మము మిగులు వఱకు) బాధనొందును. (పరబ్రహ్మము నెఱింగిన వానికంటె వేఱుగానేదియును గానరాదనుట). ఆట్టిలోతో త్తరుఁడగు శ్రీకృష్ణపరబ్రహ్మమును వెదకు నప్పుడు మఱియొక గోపిక యిట్లనియె.

౮. కాంభోజీ (హంసేనీ) రాగము - ఆదితాళము.

ప. సహచరి సమరస మిహ మృగయం తే

అ. సజ్జనసంగరతా మునయో భువి నిగమశిరస్సుఖదం తే

1. గిరితనుసాగరసరిదపరాత్మతయా సతి భాతి ముకుందం
సురనరఖగమృగరూపతయాఽపి విభాతి చిరం సుఖకందం.

2. ఇహ మధుమాధవముఖర్తువత్సర రూపతయాఽపి విభాతి
దినకరతారనిశాకరపావకభూజల భావ ముపైతి

3. గగనమరుద్విధాత్మతయాఽపి పరాత్మని సర్వదృగంశే
అహ మహ మిత్యనుభూతివిశేషణ భూతతయాఽనుభవాంశే

4. ఇదమిహాదృశ్యమదృశ్యతయాఽఽత్మని భాసయతిస్వవిభాతే
అపహతశోకభయే గగనోపమ దేహతయాఽఖిలభూతే

5. జగదుపమర్దిత మాగమభాగ విచారధియా పునరేతం
చిర మవివేకసమర్పిత మాత్మని యత్ర్పజనై రనుభూతం

5. ధనపశుపుత్రకళత్ర ఫలాని యదర్థతయా భువిసంతి
స్వయ మపరోక్షతయా సకలస్య మహ తుయఫలబ్ధరి భాతి

7. సకలజగన్మధుని స్వయ మవ్యయ బోధతయా సువిభాతే
అమృతరూపే జగతి వ్యయ మేతి సదాత్మతయాఽప్యనుభూతే

8. వ్రజయువతీజనవల్లభభావ ముపేయుషి నవజలదాభే
నవరసశాలిని శుభవనమాలిని కామిని కనకలతాభే

9. మురరిపుభావరసాభినివేశ జనాంతరభూషణభూతం
అధిగతబోధనిదాన మిదం శివనారాయణయతిగీతం.

ప-అ. ఓచెలీ! మన మొక్కరమే కాము. సజ్జనసహవాసమున పరిశుద్ధ చిత్తులగు నమ్మహామునులుకూడ పరమానందస్వరూపుడగు నద్వైదాంతవేద్యుని వెదకుచుందురు.

1. జ్ఞానస్వరూపుఁడగు నీనారాయణుఁడు పర్వత, వృక్ష, సముద్ర, నదీరూపములతోను, జీవరూపముతోను, దేవ, మనుష్య, పక్షీ, మృగ, రూపములతోను స్పష్టముగఁ బ్రకాశించుచున్నను మహామునులు ఆయనను చాల కాలమునుండియు వెదకుచునేయున్నారు.

2. ఆపరమేశ్వరుఁడే చైత్రము మొదలగు ద్వాదశ మాసములరూపముతోను, వసంతాదిషడృతువులయాకారముతోను, సంవత్సరాకృతితోను ప్రకాశించుచున్నాఁడు. సూర్య, నక్షత్ర, చంద్రాగ్ని, భూ, జలరూపములను జెంది ప్రపంచమున విహరించుచున్నాఁడు.

3. మఱియు; ఆకాశ, వాయ్వాదిరూపములతోఁగూడి, ప్రకాశించుచున్నాఁడు. ఇదియునుగాక లోకమునందలి సకలపదార్థములను అనుభవించునప్పుడు (యింద్రియాదులచే గ్రహించునప్పుడు) ఆయనుభవమునకు విశేషణరూపుఁడై (''నేను దీని ననుభవించుచున్నాను'' అని చెప్పునప్పుడు నేను అను పదము అనుభవమునకు విశేషణమగును. విశేషణ మనఁగా నొకవిధ మగు భేదమును కల్పించునది.) ''నేను, నేను'' అని సాక్షీస్వరూపముతోఁ బ్రకాశించుచున్నాఁడు. పశుయానుభవము ముగిసిన పిదప నీయనయేపర బ్రహ్మరూపమున నిలచుచున్నాఁడు. లేక యీ పర బ్రహ్మమునందే సకలానుభవములు నంతిమొందుచున్నవి. (ఇది, ''అనుభవాంతే పరాత్మని'' అను పదములకు వ్యాఖ్యానము.)

4. దుఃఖభయాదులులేక ఆకాశమునంబోలె సర్వవ్యాపుఁడై, లేక సర్వరూపుఁడై (ఇచ్చట ఆకాశోపమానము నిర్వికారత్వమునుఁ బొల్పుటకై మాత్రమే యుపయోగింపఁబడెనని తెలిసికొనవలయును.) యుండు నాస్వయం ప్రకాశుఁడు తా నెవ్వరికిని దృశ్యుఁడుగాక యీసకలదృశ్యపదార్థములను తనయందే నిల్పుకొని ప్రకాశింపఁజేయుచున్నాఁడు.

5. అయిసను యీ ప్రపంచము మిగుల విస్తరించియుండుటవలన దాని చేఁగప్పఁబడి యెవ్వరికిని తెలియఁబడఁడు. బహుకాలము వేదాంతవాక్యవిచారముఁ జేసి మనస్సు నిర్మలముఁజేసి కొనినచో నప్పు డనుభవగోచరుండగును.

6. లోకమునందు ధనము, పశువులు, పుత్త్రులు, భార్య మొదలగు విషయములన్నియును ఆత్మార్థముగానే (బ్రహ్మకొఱకే) కోరఁబడుచున్నవి. అవి యెల్లను దృశ్యములే కావున సర్వసాక్షియగు నమ్మహాత్ముని ప్రకాశము నాధారము చేసికొనియే ప్రకాశించుచున్నవి.

7. నిత్యజ్ఞానస్వరూపుఁ డగుటచే నా పరమేశ్వరుఁడుస్పష్టముగఁ బ్రకాశించుచున్నను మోక్షరూపుఁడై, సకలలోకములకు నానందమును కలిగించుచున్నను, సత్తామాత్రస్వరూపుఁడని (ఊనికియే స్వరూపముగా గలవాఁడని) ప్రత్యక్షముగ ననుభవింపఁ బడుచున్నను, ఆయనకును, జీవునకు భేదము లేదను విషయము అనుభవసిద్ధమైనను, లోకమునందు జనులు నాశమునొందుచున్నారు. (నశించుచున్నారని లోకులు భావింపుచున్నారనుట) ఇదియేటి చిత్రము?.

8. సువర్ణచ్ఛాయగల ఓచెలీ! ఆపరబ్రహ్మరూపుఁడు నేఁడు నీలమేఘశ్యామవర్ణముతో దివ్యశరీరముఁదాల్చి మనకు ప్రియుఁడై విహరించుచున్నాఁడు.

9. శ్రీకృష్ణభక్తులగు మహాత్ముల హృదయముల కలంకారముగా వేదాంతతత్త్వమును బాగుగఁ దెలియఁజేయుటకై యీగీతమును నారాయణతీర్థుఁడు రచించెను.

శ్లో. మధుత్వేన చ యత్సిద్ధం భూతభౌతికవర్గయోః,
సోఽయం సాక్షాత్పరానందం సహచర్యాఽనువర్తతే.

పంచభూతములకును, వానివలనజనించిన సకల పదార్థములకును, మధువై (మధువువలె నానందపఱుచువాఁడై) యుండునేపరబ్రహ్మము గలఁడో ఆయనయే యీకృష్ణుఁడు. ఒక చెలితోఁగూడి విహరింపుచుండెను. (కవి యిచటికి గోపికలవృత్తాంతమును విడచి కృష్ణునివృత్తాంతమును జెప్ప నారంభించుచున్నాఁడు. కృష్ణునియడుగులకు పార్శ్వమున నొకయువతి యడుగులుఁకూడ

గానవచ్చెనని యిదినంతయు చెప్పఁబడియున్నది. ఆప్రీనిఁగూర్చి చెప్పుటకై యీ సందర్భ మారంభింపఁబడినది.)

→※ రాధాకృష్ణసంవాదము. ※←

అథ రాధామాధవసంవాదః కథ్యతే.—

౯. మధ్యమావతీ (నాదనామక్రియా)రాగము - జంపెతాళము.

1. రాధా. కలభగవతికలిత ఘన కాలమేఘమాళ
కలయ మమ రహసి కుతుకాని నుబహూని
2. కృష్ణః. కలహంసగామిని తత్థైవ కరవాణి
కథయసి యథా సపది కథయ పర మద్య
3. రాధా. విమలకల్యాణగుణ వివిధవిశ్వాత్మక
విగళితదుకూల మథ రచయ మమ సుదృఢం
4. కృష్ణః. బాఢ మబలే తవ దృఢం విరచయామి
హాటకదుకూల మాయాహి తరుమూలం
5. రాధా. రచయ మృగమదతిలక మతిలలిత మద్య
కుచకలశయుత మపి సకుంకుమవిలేపం
6. కృష్ణః. రచయామి తిలక మపి తవ లలితఫాలే
కుచకుంభయుగళేఽపి కుంకుమవిలేపం
7. రాధా. గళితకచనిచయ మథ ఘటయ మమ కృష్ణ
గమయ మా మిహ రహసి కేశవ కృపాళో
8. కృష్ణః. ఏహి మమ హృదయ కుతుకం కలయ రాధే
ఇహ సముపవిశ రహసి దేహి ముద మద్య
9. రాధా. కుసుమనిచయాపచయ మద్య కురు కృష్ణ
కుంతలభరం ఘటయ మమ కుసుమభారైః
10. కృష్ణః. మమ రమణి కుసుమ భారై రలంకుర్వే
సుమశరశరాసన సమం తు కచనిచయ

11. రాధా. సరసవరగంధి సుర సాలఫలవర్గం
నిరవధిసుఖం దేహి నియత మపవర్గం
12. కృష్ణః. నిరుపమఫలాని చ గృహాణ సరసాని
నిర్విశంకం విహర మమ హృదయరమణి
13. రాధా. పానీయ మానీయ తాం త్వయా మహ్యం
పాతుం పిపాసా హి భూయసీ మమ భో
14. కృష్ణః. మధురం పయః పిబ మధూని సుబహూని
మమ వల్లభే తృప్తి రస్తు తవ సుతరాం
15. రాధా. అధరసుధయా మమ మనోరథపరోధిం
అధిక మిహ పూరయ కృపాపారజలధే
16. కృష్ణః. కలయ వరవర్ణిని తత్థైవ కలయామి
మిళతు తవ హృదయం మదీయహృదయేన
17. రాధా. కథ మనుసరామి వనభూమిషు భవంతం
కథయ సుభగాఽహా మబలాఽతీవ కాంతం
18. కృష్ణః. అహ మిహ వహామి తు రమామి చ సుశీలే
విహితసరసాలాప గతమదనతాపే
ఇతికలిత మిహ రాధికాకృష్ణచరితం
రహసి శివనారాయ ణాసందరచితం

1. ఓ గజగమనా ! నీలమేఘశ్యామా ! శ్రీకృష్ణా! ఈ రహస్యస్థలమున నా కోర్కులం దీర్చి యానందింపఁ జేయుము.

2. ఓ హంసగమనా!నీవెట్లు చెప్పిన నట్లే చేయుదును.ఇప్పుడేమి సేయు మనియెదవు?

3. సకల కల్యాణగుణసముద్రా! జగన్మయా! నిర్మలాకారా! నాపస్రము సడలియున్నది బిగియింపుము.

4. అట్లే ఓ యువతీమణీ ! నీ సువర్ణచేలమును దృఢము గావించెదను. ఈ వృత్తసమీపమునకు రమ్ము.

5. ఓకృష్ణా! ముఖమును కస్తూరీతిలకముచే నలంకరింపుము. కుచముల కుంకుమవిలేపనము గావింపుము.

6. సుందరమగు నీముఖమున కస్తూరీతిలకమునుఁ బెట్టెదను. కుచకలశము లందును కుంకుమపువ్వుతోఁ గలసిన యీచందనమునుఁ బూసెదను.

7. ఓ దయామయా శ్రీకృష్ణా! నాముడి వీడియున్నది. సవరింపుము. ఇది యేకాంతిస్థలము నన్నుఁ గొంతమాఁ మెత్తికొని పొమ్ము.

8. ఓరాధా! రమ్ము. ఇటఁగూర్చుండుము. నామనసునకు సంతసమునుఁ గల్గింపుము.

9. ఓకృష్ణా! ఆపుష్పములం గోసి తెచ్చి నాకొప్పున ముడువుము.

10. ఓ హృదయప్రియా! అల్లే పూలంగోసిదెచ్చి మన్మథుని ధనువుతో (అల్లెత్రాటితో; అనుట) సమములగు నీకురువుల నలంకరించెదను. మన్మథుని యల్లెత్రాడు తుమ్మెదచాలు కావున నిట్లు చెప్పఁబడెను.

11. ఓకృష్ణా! బాగుగ పండి మంచిసువాసనతోఁ గూడియున్న యీ మామిడిపండ్లఁ గోసియిమ్ము. సదానందరూపమగు మోక్షసుఖము నిమ్ము.

12. ఓ మనోహారిణీ! ఇవిగో ఫలములు వీనిం గైకొనుము. నిర్భయముగ నాతో విహరింపుము.

13. ఓకృష్ణా! నాకు మిగులఁదప్పి జనించుచున్నది త్రాగుటకు నీరుఁదెమ్ము.

14. ఓప్రియా! ఇదిగో నీరుఁ దెచ్చితిని. నానావిధములగు తేనియలను గూడఁ దెచ్చియున్నాను. వీనినిఁ ద్రావుము. తృప్తిఁ జెఁదుము.

15. ఓకరుణా సముద్రా! నీ యధరామృతమునిచ్చి నామనోరథము నీడేర్పుము.

16. ఓనారీరత్నమా! అల్లే చేయుదును. నీహృదయము నాహృదయముతో నేకీభవింపఁగాత.

17. ఓ మనోహరా! నేను సుకుమారిని బలము లేనిదానను, ఈయరణ్యమున నీతో నెట్లు నడువగలదు?

18. చక్కనిస్వభావము గలిగినట్టియు, మనోహరములగు సంభాషణము లచే మదనతాపమును జల్లార్చునట్టియు, నోరాధా! నీవు నడువలేకపోయిన నేనే

యొ త్తికొనిపోయెదను. అని యిట్లు రాధాకృష్ణుల యేకాంతచరిత్ర నారా యణతీర్థునిచే రచియింపఁబడెను.

గోపికలు కృష్ణునిగూర్చి రాధ నడుగుట.

గ. కదాచి దథ బృందావనే శారదచంద్రచంద్రికాధవళితకాళిం
దీపులిననళినానాభచరణనళినాంకరమణీయభాగే విస్మృతపతి
పుత్రబాంధవాస్తత్ర గాయంగాయం సంచరంతోస్మ మధుక
రా ఇవ మాధవ మఖిలమంతోస్మ విలపంత్యశ్చ రహా స్యారాధి
తమాధవాం రాధాం క్వాప్యుపకుంజం మాధవవిరహావ్యా
కులాంతరతయా చోన్మాదావస్థాయాం స్థితాం సర్వా గోప
యువతోస్మ దదృశుః, ఇత్థం చ తాం పప్రచ్ఛుః. 18

అట్లాగోపికలు, పతులను, పుత్త్రులను, బంధువులను విడచి యనేక ప్రకారముల నాకృష్ణునిఁ బొడుచు తుమ్మెదలనుంబోలె తమచి త్తముల నమ్మాధవునియంద నిలిపి (తుమ్మెదలపక్షమున మాధవుఁ డనఁగా వైశాఖమాసము) బృందావనమునం దంతట వెదకుచుండి యొక్కచో కృష్ణునియడుగులఁజూచిరిగదా. ఆస్థలము, యమునానదీతీరమునందలి యిసుకదిన్నె ఆశ్వత్థాకులపు వెన్నెలచే మిగుల శుభ్రమైయున్నయచ్చోట శ్రీకృష్ణునిపాదములు గానరాఁగానే, వాని ననుసరించి వారునుఁ గొంతదూరము నడచిరి. అచట నొకపొదరింటియొద్దనా రాధయు, కృష్ణవిరహమున మిగుల బాధనొందుచు నున్మాదావస్థుఁ జెంది కూర్చుండియుండెను. దానిఁజూచి వా రిట్లని ప్రశ్నింప నారంభించిరి.

౧౦. కల్యాణీ (ఆహిరీ) రాగము - అటతాళము.

ప. కథయ కథయ మాధవం హే రాధే
కథయ కథయ మాధవం

అ. అథ సఖి కథయ శ్రీమధుసూదన మశేష
విధినా వర్ణితవీర్య మమితవిభవం

1. వనభువి రహసి సమారాధితో భగవా
ననవద్యసుందరాంగి హే రాధే

ఘనజఘనయా త్వయా ఘననీలకుంతలశ్రీ
పనమాలీ పీతవాసా వసతి క్వవా జగతి

2. మృగమదకలితతిలకఫాలసుందరం
అగణితసుగుణమణిరత్నాకరం
విగతమోహా మఖిలవేదభాగవిదితం
భగవంత మాశ్రితభావుకవిధాతారం

3. సరసహసనసరళతరళ
మురళీమిళితగోపవధూజనం
అరవిందలోచన మరినర్గనూదనం
వరనారాయణతీర్థవాంఛితఫలనిదానం.

ప. ఓ రాధా ! కృష్ణుఁ డెచటనున్నాఁడో చెప్పుము.

అ. ఆపరిమితసామర్థ్యముగల్గి బ్రహ్మచే స్తోత్రము చేయఁబడుచున్న యా మధుసూదనుని వృత్తాంతము నోచెలీ ! మాకుఁ దెలియఁజేయుము.

1. ఓ సుందరాంగీ ! నల్లని వెండ్రుకలతోను, వనమాలతోను, పీతాంబరముతోను బ్రకాశించు నా శ్రీకృష్ణుని నీ వీయేకాంతస్థలమున నారాధించితివి. ఆయన యిపు డెచటనున్నాఁడో తెలియఁజేయుము.

2. ఆభగవంతుఁడు మోహరహితుఁడు, వేదవేద్యుఁడు, కస్తూరితిలకముచే మనోహరమగు తన సుందరాననముతోడను, లెక్కకు మిక్కిలియగు తన కల్యాణగుణములతోడను, ఆనందముఁ గలిగింపుచు, ఆశ్రితులగువారికి కోరిన శుభముల నొసంగుచుండురు.

3. ఆపుండరీకాక్షుఁడు తన మందహాసములతోడను, మనోహరములగు వేణుగానములతోడను, మనమనసుల నాకర్షించి యిప్పు డెటకో పోయినాఁడు. నారాయణతీర్థునకు సకల కామముల నొసంగుచునుండు నాశత్రునాశకుని వృత్తాంతము నెఱింగింపుము.

శ్లో. అథ చిరపరిభుక్తా శౌరిణాఽఖండరూపా
నిజసుఖపరితృప్తా బ్రహ్మవిద్యేవ గోపీ,
వ్రజయువతిభి రుచ్చైఃప్రార్థితా సాభిలాషం
హరిపరతరభావం దగ్ధయం తీద మూహా. 19

కృష్ణుని నేకాంతస్థలమున నారాధించి బ్రహ్మజ్ఞానమునుంబోలె మిగుల నానందమునుఁ జెందియున్న యీత్రిలోకసుందరి రాధ,శ్రీకృష్ణుని పరతత్త్వ మునుఁ బ్రకటించుచు నిట్లని వారి ప్రశ్నమున కుత్తరమిచ్చెను. (ఈశ్లోకము నందలి బ్రహ్మవిద్యాపదము "బ్రహ్మజ్ఞానముఁ గలవాఁడు"అను సర్థమున నీపు యోగింపఁబడినది. అట్లు గాకున్నను "ఆరాధ బ్రహ్మవిద్యవలె శ్రీకృష్ణునిపర తత్త్వమునుఁ బ్రకటించుచు" అని యర్థము చెప్పనవచ్చును.)

రాధ గోపికలకు శ్రీకృష్ణుని పరతత్త్వముం జెప్పుట.

౧౧. రేగుప్తీ (ధన్యాసీ) రాగము - అటతాళము.

ప. హరి మేకరసా కృతి మధునా అవధారయతాగమవిధినా

1. చిరతరపురుషం ప్రతిభావపుషం పర మిహ వియ దాతతం
ప్రశమితకలుషంభవరోగభయముషం ప్రత్యగభేద మనంతం

2. ఇద మితి సకలం జగ దతిచపలం మాయిక మధునాతనం
పరిణతివికలం ఫలా మివ విపులం కలయత పరిశోధనం

3. విలసిత మఖిలం గురుతరలీలం యద్వ దబోధవిధం
క్షణ మిహ విదితం సత్పున రుదితం పశ్యత పురతో హితం

4. అనుదయవిలయం ప్రియతమమభయం జగదుదయాదివృశం
యదవధివిదితం సకల మభిహితం నియత మబోధవశం

5. అనుకృతదురితం ఫలయుగరహితం కేవలబోధాత్మకం
చిర మిహ మృగితం మునిజనవిదితం నిరవధికసుఖాత్మకం

6. య దపృథ గఖిలం నిగమభాగఫలం భాతి హి పరదైవతం
న భవతి భూతం న చ భావి సతతం సుకృతిభి రభిభావితం

7. నిరవధివిభవం నియతానుభవం భూమపదే నేరితం
ఫల మివ కరగం సకలహృదయగం తత్త్వధియాఖండితం
8. అవచన మమతిం గతలోభరతిం నిరతనిరస్తాఖిలం
వ్రజపురవనితా గతతనుమమతాః స్వాత్మతయైవామలం
9. ఇద మిహ ఫణితం నిగమై రనుగతం కృష్ణరసై కాత్మనా
హరిగురుకృపయా నిగమజసుధియా నారాయణతీర్థేన

ప. ఓ గోపికలారా! అఖండానందస్వరూపుఁడగు నా శ్రీకృష్ణుని వేదోక్తప్రకారమున నెఱుఁగుడు.

1. ఆయ్యనాదిపురుషుఁడు జ్ఞానస్వరూపుఁడు. సమస్తపాపములను హరించి సంసారరోగమును శాంతిఁజేయువాఁడు. నాశరహితుఁడు, పరమాకాశస్వరూపుఁడు. ఆయనచేతను యీ జీవుఁడును భిన్నులుగారు.

2. ఇది, యిది యని వ్యవహరింపఁబడునీ సకలప్రపంచము మిగుల నస్థిరమైనది. మాయవలనఁ గల్పింపఁబడినది. పుణ్యకర్మములవలనఁ గల్గు సుఖము లెట్లు అంతమునకు నీరసములగునో యీ ప్రపంచముకూడ (సంసారముకూడ) అంతమునకు నిస్సారమగును. ఆది గలపదార్థములన్నియు అంత మొందవలయును గదా. కావున నీప్రపంచమునుగూర్చి బొగుఁగ విమర్శింపుఁడు.

3. ఏపదార్థము (ప్రపంచము) నానావిధములగు కార్యములతోఁ గూడియుండుటచే "దీని యథార్థస్వరూపమిది" అని తెలిసికొనుటకు వీలుగాకయుండునో, ఆపదార్థమునే జ్ఞానముతో గొంచెము విమర్శించిన యొక్కక్షణములో రహస్యమంతయును ప్రకటమగును. కావున నోగోపికలారా! మీకు మేలగువిషయమును (బ్రహ్మస్వరూపజ్ఞానమును) శీఘ్రముగఁ జూచుకొనుఁడు.

4. మనప్రియుఁడు యీ ప్రపంచోత్పత్తి లయములకు సాక్షి. ఆనందస్వరూపుఁడగు సర్వవిభునకు జన్మనాశములులేవు. ఆయనదక్కఁ దక్కినవేవిగాన వచ్చినను పైనచెప్పఁబడినట్లు నిశ్చయముగ అజ్ఞానవిలాసమే. ("అజ్ఞానమువలన నే రెండవపదార్థ మున్నదనితోఁచుట" అనిభావము).

5. ఆకృష్ణునకు పుణ్యపాపములుగాని వానివలనఁ గల్గు సుఖదుఃఖములు గాని లేవు. జ్ఞానానందస్వరూపుఁ డగునన్నుహాత్ముని బహుకాలము వెనకఁ (వేదాంతవాక్యములచే విచారించి; యనుట)కాని మానులైనను దెలిసికొనలేరు.

6. ఆపరదైవ మీప్రపంచమున కర్తిరిక్తుఁడుగాఁగాని, ప్రపంచ రూపుఁడుగాఁగాని యున్నాఁడనుటకు వీలులేదు. ఈవేదవేద్యుఁడు భూతకాలమునఁగాని, వర్తమానకాలమునఁగాని భవిష్యత్కాలమునఁగాని యుండువాఁడుకాఁడు. (పుట్టువాఁడుగాఁడు. ఈయనకు మొదలుగాని, తుదిగాని లేదనుట) సర్వవ్యాపకుఁడు. నిత్యుఁడు. పుణ్యాత్ములచే నెప్పుడును ధ్యానింపఁబడుచుండువాఁడు.

7. ఈమహాత్ముని సామర్థ్యమునకు మితిలేదు. ఆనుభవము లన్నియు నీయనయందే యంత మొందుచున్నవి.(బ్రహ్మానందమే విషయానందరూపముతోనుండి మనల నానందింపఁ జేయుచున్నదనుట).అఖండస్వరూపుఁడై, భూమపదముచేఁ జెప్పంబడుచున్న (భూమ=సర్వవ్యాపకుఁడు)యీమహాత్ముఁడు, బాగుగ విమర్శించినయెడల కరతలామలకముగ సర్వజనుల హృదయములందును (గానన చ్చుచు నే) యున్నాఁడు.

8. శరీరాభిమానములేని యో గోపాంగనలారా! జీవస్వరూపుఁడై, నిత్యశుద్ధుఁడై, యున్నయీపరబ్రహ్మమునకు వాక్కు, మనస్సు మొదలగునే యింద్రియములును లేవు. కామక్రోధాదివికారములును లేవు.

9. కృష్ణునియందు మిగుల భక్తి గలిగినట్టియు, శాస్త్రాభ్యాసమువలన చక్కనిజ్ఞానము గలిగినట్టియు, హరితీర్థునకు శిష్యుఁడైనట్టియు నారాయణతీర్థునిచే నీ గీతము రచింపఁబడెను.

శ్లో. ఏవం గోప్యస్తతఃశ్రుత్వా సమాధాయ పరాత్మని,
కృష్ణే చిత్తం తదాకారాకారితం మాన మాస్థితాఃః. 20

ఇట్లారాధ చెప్పినమాటలను విని గోపికలు పరమాత్మునియందు మనసును నిలిపిరి. పరమాత్ముఁడన నా కృష్ణుఁడే కదా. ఈరాధచేసినయుపదేశము నిమిత్తమాత్రమేకాని యంతకు మునుపే వారల చిత్తములు శ్రీకృష్ణరూపమయములైయుండెను. ఇట్లు శాంతినిఁ బొంది కృష్ణుని వెదుకవలయుననుప్రయత్నమునే కాక సర్వప్రయత్నములను విడలి మౌనమును ధరించిరి.

శ్లో.విస్మరంత్యఃస్వకం దేహం మాత్మమాత్రావశేషితం,
బాలోన్మత్తాదయో యద్వ దాత్మన్యేన సమాహితాఃా.21

క్రమ క్రమముగా పరమాత్మానుభవము అధికమగుటయు, తనుశరీరమును మఱచి బాలులవలె, నున్మత్తులవలె నిలిచియుండిరి.

శ్లో.కృతకృత్యాస్తదా దృష్ట్వా సర్వయోగేశ్వరో హరిఃా,
తాసాం తు పురతఃకుర్వన్నాస్తే మాయావిడంబనమ్. 22

అంత సకలయోగీశ్వరుండగునాశ్రీకృష్ణుఁడు ఆగోపికలిట్లు కృతార్థులగుట నెఱింగి లీలామానుషరూపముతో వారికిఁ బ్రత్యక్షమయ్యెను.

శ్లో.ముగ్ధాస్నిగ్ధాంతరఙ్గా మురనరకరిపుం మూర్తిమత్తార్తిహంతం
కామానాం కామరూపం కలితనవరసంకాలమేఘాభిరామం,
దృష్ట్వాహృష్టాస్సుపుష్టాఘటితిమురభిదం వేష్టయన్తోయథేష్టం
తాన్వలింగన్త్యోఽనురక్తాశ్శ్రుతయఇవపరబ్రహ్మగోప్యోజగుస్తమ్.

నీలమేఘశ్యాముఁడును, కోరఁదగినసకల పదార్థములచేతంగూడ గోరఁబడఁదగినవాఁడును, (మన మేయేపదార్థములను గోరుచున్నామో యాపదార్థములుకూడ నీకృష్ణునిఁ గోరుననుట) నవరసముల నభినయించుటయందు మిగుల నేర్పరియు నగుమురనరకాంతికుఁడు దమకుఁ బ్రత్యక్షము కాఁగానే యాగోపికలు పరమానంద భరితులైరి. ఆభగవంతునియందు మిగుల ప్రేమగలవారగుటచే వా శ్రీకృష్ణునిచుట్టు నిలచుచు యథేష్టముగ నాలింగనముఁ జేసికొనుచు కొంత కాలముఁ గడపి,పిదప వేదములునుం బోలె వా రా శ్రీకృష్ణ పరబ్రహ్మను నిట్లని వినుతించిరి.

౧౨. కాంభోదీరాగము - ఆదితాళము.

ప. నాథనాథ మాకలయ నందనం

అ. మాధవ మఖిలగోపీమదనకోటిమోహనం

1. పాదపల్లవకలితపద్మకులిశాదిరేఖం
వేదవేదాంతవిదితం విపులసుఖదం
సాదర మఖిలలోకసాధనకతయా భువన
నాథ మమ రేంద్రవంద్యనటనవినోదం

2. బృందావనభువి గోపీబృందానందసందోహశ్రీ
కుందసుందరరదనమందహసనం
ఇందిరాసేవ్యపాదారవిందభక్తిమకరంద
నందితామరభూసురనందనందనం - సఖ

3. కుటిలాలకశైవాలభ్రుకుటిభుజగనయనశఫరి
పటుతరలావణ్యరసతటినీనాయకం
నిటలసుందరకస్తూరీచటులతిలకనందితశ్రీ
ఘటితనారాయణతీర్థఘనపరిపాలకం

ప-అ. ఓచెలీ! సకలలోక నాథుఁడగు నీనందకుమారునిఁ జూడుము.

1. పద్మము, వజ్రము మొదలగు నుత్తమములగు రేఖలు పాదముల యందుఁ గల్గి దేవేంద్రాదులుఁ గూడ వినుతించునట్లు మనోహరముగ నృత్యము నాచరించుచున్నాఁడు. సకలలోకములను సృజించినవానికి ప్రభువై పరమ ప్రీతితో సకలసౌఖ్యము లొసఁగుచు గాపాడుచున్నయీ వేదవేద్యునిఁగన్ను లారఁ జూడుఁడు.

2. ఓచెలీ! తనయందు పరమభక్తి నొసంగి దేవబ్రాహ్మణుల రక్షించుచు లక్ష్మీసేవితుఁ డై యుండునా నారాయణుఁడు మొల్ల మొగ్గలవంటి పలువరుస గలిగినసుందరాననము చిఱునగవుతో నొప్పుచుండ నీబృందావన మున మనకెల్లరకు నానందమునుఁ గలిగింపుచున్నాఁడు.

3. చక్రములగుమంగురులు నాచు తీఁగెలుగా, కనుబొమలు సర్పములుగా, నేత్రములు మత్స్యములుగా, అపరిమితమగులావణ్యము జలముగా ప్రవహించుచుండు సౌందర్యనదికి నాయకుండును, (లావణ్యసముద్రుఁడనుట) సుందరమగు కస్తూరీతిలకముచే నొప్పు ముఖపద్మము కలవాఁడును, సకలసంపదలిచ్చి నారాయణతీర్థునిఁ బ్రోచునాఁడు నగు నీశ్రీకృష్ణునిఁ జూడుము.

శ్లో. ఉరసా మనసా దృష్ట్యా పరిష్వజ్య ముహుర్ముహుః,
కృతకృత్యా స్తదాత్మానం కృష్ణం మత్వా సమాస్థితాః. 24

ఇట్లొకరి కొకరుఁ జెప్పుకొనుచు,నక్షస్థలముతోను,మనస్సుతోను,చూపులతోను,పలుమాఱాకృష్ణు నాలింగనముఁ జేసికొనుచు కృష్ణునకును, తమకును భేదములేదని నిశ్చయించుకొని యానందము నొందుచు నాగోపికలు కృతార్థులైరి.

శ్లో. ఆత్మారామోఽపి భగవాన్ ఆత్మానం దర్శయన్ పరం,
తతః ప్రభాతే గోపీభిః సహ గోకుల మాగతః. 25

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
రాసక్రీడావర్ణనంనామ అష్టమతరఙ్గః.

అంత సూర్యోదయమగుటయు, నాభగవంతుఁడు ఆత్మతృప్తుండయ్యును తన దివ్యరూపముచే సకల జనులకు నేత్రానందముఁ గావింపుచు, గోపికాసహితుఁడై గోకులమునఁ బ్రవేశించెను.

ఇది అష్టమతరఙ్గము.

శ్రీరస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

నవమతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. శ్రీకృష్ణలీలా మథురాప్రవేశాఖ్యాత్ర వర్ణ్యతే,
కంస స్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోః. 1
బృందావనేఽథ శ్రీరామకృష్ణయో స్తదనంతరం,
నారదాగమనం పశ్చా దక్రూరాగమనం తతః. 2
కంస స్యానుజ్ఞ యాక్రూరాగమనం కృష్ణసన్నిధౌ,
శ్రీకృష్ణదర్శనం తస్య విశ్వరూప ప్రదర్శనం. 3
మథురాయాంప్రవేశ శ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః.

ఈతొమ్మిదవతరంగమున శ్రీకృష్ణుఁడు మథురాపట్టణమునుఁ బ్రవేశించుట యభివర్ణింపఁబడును. కంసుఁడు సభకునచ్చుటయు, దేవకీవసుదేవులు తమ గృహమున కృష్ణునిఁగూర్చి విచారించుటయు, నిట బలరామకృష్ణులు బృందావనమునకుఁ బోవుటయు, నారదమహాముని మథురకు వచ్చుటయు, కంససభకక్రూరుఁడు వచ్చుటయు, ఆకంసునియాజ్ఞచే నక్రూరుఁడు గోకులమునకు వచ్చుటయు, కృష్ణునిఁ జూచుటయు, మథురాపురికిఁ బోవుమార్గమున కృష్ణుఁడాయక్రూరునికిఁ దనదివ్యరూపమునుఁ జూచుటయు, అంత నందఱును మథురలోఁ బ్రవేశించుటయు ననునది యింపలి కథాసంగ్రహము.

కంసాక్రూరసంవాదము.

కంసాగమనమ్ - నారదాగమనమ్.

శ్లో. అథ నివసతి తస్మి న్గోకులే వాసుదేవే
వ్రజయువతిచకోరీబృందరాకాశశాంకే,

ఇతి కథయతి కంసం నారదే కృష్ణవృత్తం
భయవికలితచేతాఃప్రాహ కంసోఽపి దూతాన్. 4

ఇట్లా శ్రీకృష్ణుఁడు గోపికానయనచకోరములకు పూర్ణచంద్రుఁడై, గోకులమున నివసించుచుండ, మధురకు నారదుం డొకనాఁడు వచ్చి యువ్విభుని వృత్తాంతమంతయు (వసుదేవుఁడు తనపుత్రునిగోకులమున దాఁచెనని యు, కంసుని యొద్దనుండి పోవుచుండిన రాక్షసుల నందర నావిభుఁడే వధించెనని యు,) కంసుని కెటింగించెను. ఆతఁడును ఆమ్మునివాక్యములను విని భయవిహ్వలుండై, తనదూతలతో భయకారణమును గూర్చి చెప్పెను.

శ్లో. మంత్రిభి ర్మంత్రయిత్వాఽథ ధనుర్యాగచికీర్షయా,
అక్రూరం చోదయామాస కంస స్త్వినయనే తయోఃా. 5

"ఈభయమును తీర్చుకొనుటెట్లు" అని మంత్రులతోఁగూడి యాలోచించి "యేదైన నొక యజ్ఞముపేరుఁబెట్టి యారామకృష్ణుల నిచటికిఁ బిలుపించి మనయొద్దనున్న వీరాగ్రేసరులచే వారినిఁ జంపింపవలయును. ఇదియే చక్కని యుపాయము" అని నిశ్చయించెను. అంతట ధనుర్యాగము సేయుదు నని ప్రకటించి దానిం జూచుటకై రామకృష్ణులఁ గొని రమ్మని యక్రూరున కాజ్ఞనొసంగెను.

అక్రూరాగమనమ్.—

౧. నాదనామక్రియారాగము - ఆటతాళము.

ఏకాంతభక్తిసంయుక్తఃశ్రీకాంతే దేవకీసుతే
లోకానుగ్రహాయ సర్వలోకాక్రూరో విరాజతే

ఆయక్రూరుఁడు దేవకీపుత్రుఁడగు నారాయణునియందు మిగుల భక్తి గలవాఁడు. సకలజనులయెడను మిగుల ననుగ్రహముఁ జూపుచు తననామధేయములు సార్థకపఱచుకొనుచుండువాఁడు.

అథ అక్రూరంప్రతి కంసవచనమ్.—

శ్లో. మయి ద్వేషో దోషః ఖలు జగతి తేషాం ఖలజుషాం
మహా నోర్విషో మేఽద్య ప్రసరతి సర త్వం తు ఝటితి,
ధనుర్యాగవ్యాజా దథ మధురిపుం రామసహితం
న యాస్మత్సందేశా దిహ మమ సఖే క్రూర సుమతే. 6

ఆట్టియక్రూరుని తనసఖుఁడు బిలుపించి కంసుం డిట్లనియెను. ఓమిత్రమా! సుమతీ! ఆక్రూరా! నీకొకపనిగల్గెను.ఆబలరామకృష్ణులు సను మిగుల ద్వేషించుచున్నారనుట నీవెఱుంగినదియేకదా. దుష్టులతోఁజేరి ఆవిషయమున నిట్లుండుట వారలకు గొప్ప తప్పు. ఈకారణమువలన నాకు వారలపైరోషు మధికమైయున్నది.వారి నిట కెట్లైననుఁ బిలుపింపవలయుననియే నే నీధనుర్యాగ్యము నుపక్రమించితిని. కావున నీవు శీఘ్రముగఁ బోయి వారల నిటకుఁ గొనిరమ్ము.

అథ కంసంప్రతి అక్రూరవచనమ్.—

శ్లో. మహారాజ శ్రీమన్ జగతి మహిమా తే విజయతే
తథా కుర్వేఽహం త్వం వదసి తు మహారాజతనయ,
అమోఘం తద్వీర్యం బల మపి చ లోకే సువిదితం
విధే స్సంకల్పాః కిం ఫలయతి న జానే త్వయి పరం. 7

ఆవాక్యముల విని యక్రూరుం డిట్లని యుత్తరమిచ్చె.శ్రీమంతుఁడవగు నోమహారాజా! నీప్రభావము లోకమునం దంతయు మహాదభివృద్ధితోనున్నది. మీరు చెప్పినట్లొనర్చెదను. ఆబలరామకృష్ణులపరాక్రమముమాత్ర మపరిమితము. ఇప్పటికి వారెవ్వరికిని కొంచమైనను లోఁబడలేదు.దీని నెఱుంగనివారవ్వరును లేరు. ఆట్టియావసుదేవపుత్రుల మీరిటకుఁ గొనిరమ్మని చెప్పుచున్నారు. దైవసంకల్పము పిదప నెట్లుండునో తెలియకున్నది.

అథ అక్రూరంప్రతి కంసవచనమ్.—

శ్లో. అక్రూర త్వరయా గత్వా రామకృష్ణా విహానయ,

బృందావనం ధనుర్యాగచ్ఛలేన మమ తో రిపూ. 8

ఆనిన కంసుండిట్లనియె. అక్రూరుఁడా! నీవు శీఘ్రముగ బృందావన మునకుం బోయి ధనుర్యాగమనుమిషచే నారామకృష్ణుల నిచటికిఁ గొనిరమ్ము. వారిద్దరును నాకు శత్రువులు. వారలఁ గూర్చి యేమియుఁ జెప్పకుము.

శ్లో. అక్రూరోగోకులం గచ్ఛన్మధ్యేమార్గంమహాఃస్మరన్,
కృష్ణస్యగుణరత్నాని గాయంగాయం యయౌ విభి. 9

ఇట్లు కంసునిచే నాజ్ఞప్తుఁడై యాయక్రూరుఁడుగోకులమునకు ప్రయాణమయ్యెను. మార్గమధ్యమున శ్రీకృష్ణుని గుణముల నిట్లని గానముచేసెను.

అ. మధ్యమానతీరాగము - ఆదితాళము.

అక్రూరుఁడు బృందాననమున కేతెంచుట.

ప. ద్రక్ష్యామి గోకులనిలయం గోపీమాధవం
అ. ప్రక్షీణకల్మషయోగిప్ర త్యక్షైవం - నూనం
1. పాతకారణ్యకుఠార పాదపంకజం - శుద్ధ
పాదజసలిలపూత భక్తసమాజం
కేతకీచంపకతులసీల లితవారిజం - శ్రిత
కేవలానందైకభావం గళితమోహాజం - నూనం
2. పక్షిమృగబృంద మిహ యాతి దక్షిణే పథి
పశ్యామి పూర్ణకలశం భద్రలక్షణం
అక్షీణశంఖవీణాది-నాద మోక్షణం - పర
మద్యైవ శృణోమి మధుర మఖిలరక్షణం - నూనం
3. చంద్రవదనసుందరం మందహసనం - చారు
చంపకనాస మరుణార విందలోచనం
నందనందన మమరరచిత వందనం - భూరి
నందితనారాయణతీర్థా నందరసఘనం - నూనం

ప. గోకులమున నున్నయాగోపీనాథునిఁ జూచెదను.

అ. పాపరహితు లగుయోగులగు ప్రత్యక్షమగు నాదేవునిజూచెను.

1. ఆమహాత్మునిపాదములు పాపములనియెడు నరణ్యములకు కుఠారములు. ఆపాదముల నుండి పుట్టిన గంగ భక్తజనుల పవిత్రులఁ జేయుచున్నది. అజ్ఞానమువలనఁ బుట్టినవికారములేవియును లేనివాఁడును, మొగలి, సంపెఁగ, తులసీకమలపుష్పములచే మనోహరుఁడై యాశ్రితులకు పరమానంద మొసంగువాఁడును అగునాహరిని నిశ్చయముగఁ జూడఁగలను.

2. ఈపక్షులన్నియు దక్షిణపార్శ్వముగాఁ (ఎడమనుండి కుడికి) బోవుచున్నవి. శుభశకునముగాజలపూర్ణకలశ మెదురైనది. ఇప్పుడే శంఖభేరీదిమంగళవాద్యముల ధ్వనియారంభమై వినవచ్చుచున్నది. ఈశుభశకునములవలన నాహరిని నిశ్చయముగఁ జూడఁగలను.

3. చంద్రునివంటిముఖము, సంపెఁగపువ్వువంటి నాసికయు, నెఱ్ఱనిపెదవియు, రక్తకమలములవంటి విశాలనేత్రములును గల్గి చిఱునగవుతో రాజిల్లుచుండు నారాయణతీర్థుని పరమానంద సముద్రమునందేల్చుచు, దేవతలచే మ్రొక్కులఁ గొనుచునుండు నానందకుమారుని నిశ్చయముగఁ జూడఁగలను.

శ్లో. గత్వాథ యమునాం తస్యాఃపులినం దదృశే ముదా,
శ్రీహరే శ్చరణాంభోజధ్వజనజ్రాదిచిహ్నితం. 10

ఇట్లు చనుచు యమునానదిం జేరి దాని తీర్థంబున శ్రీకృష్ణపాదాంకితంబులగు నిసుక తిన్నియలం జూచి యిట్లనియె.

అథ అక్రూరవచనమ్.—

శ్లో. కళిందకన్యాలహరీహధన్యాకళిందజాయాఃపులినంచధన్యం,
మిళన్ముకుందస్య పదారవిందప్రసారభాగ్యోదయతఃప్రసన్నే.

అహో ఈయమునానదీతీరంగములును, ఇసుకదిన్నెలును మిగుల ధన్యములైనవి. ఆనారాయణుఁడు వీని సమీపమునకుం జేరి సంచరింపుచుండునుగదా. అమ్మహాత్మునిపాదస్పర్శములు గలుగుటకై యివి యెట్టి తపము నాచ

రించెనో. ఇవి మిగుల బ్రసన్నములై యుండుటకుఁ గూడ నిదియే (శ్రీకృష్ణ పాదస్పర్శమే) కారణమై యుండును.

శ్లో. అహం చ ధన్యో యమిబృందమాన్యో
యదూద్వహా స్యాంఘ్రిసరోజచిహ్నామ్,
పశ్యామి యస్మా దితి తత్త్వదర్శీ
గాయ త్యయ ఞాక్రూరపదాభిధేయః. 12

ధ్వజము, వజ్రముమొదలగు సకలలక్షణములతోఁగూడిన శ్రీకృష్ణపాదమునుఁ జూడఁ గలుగుటచే నేనును ధన్యుఁడనైతిని. మహామునులకుంగూడ పూజనీయుఁడనైతిని. అని గానము సేయుటకుఁ గూడ నారంభించెను.

3. పంతువరాళీరాగము - ఆటతాళము.

ప. ధన్య ధన్యోఽహం ధరణీతలే ధన్య ధన్యోఽహం

అ. ధన్యధన్యేయం కాళిందీ ధన్యం కాళిందీపులినం

1. శ్రీహరిచరణాంభోజ శ్రీవిలసిత మతులం
దేహధారిణా మతీవ దృష్టిరమణీయం
గేహ బాంధవపశ్వాది గేహినీపుత్ర ధనాదా
మోహపావినాశనం ముహు రపి దృశ్యతే

2. గోపగోపీజనబృందం గోకులజంతుకదంబం
పాపతాపాదివిహీనం పరమపావనం
శ్రీపతిదృగ్విలాసితం శ్రేయసా మమితాస్పదం
రూపయౌవనసంయుతం రుచిర మిహ పశ్యామి

3. శంఖచక్రవజ్రపద్మ చారుపతాకాదిశే
ఖాంకితాని భువి దృశ్యంతే అద్య నూనం
పంకజనాభస్య యదు పుంగవస్య చిహ్నాని
శంకరనారాయణతీర్థ శంసితం హరిగురుకృపయా

ప. భూలోకమున ధన్యులగు నందఱిలోపల నేనే ధన్యుఁడను.

అ. ఈయమునయు, నిచటి యిసుక తిన్నియలును మిగుల ధన్యములు.

1. ప్రాణులకనులకు మిగుల రమణీయమై, గృహము, బంధువులు, పశువులు, భార్య, పుత్రులు, ధనము మొదలగు సకలపదార్థములయందును గల ప్రేమపాశమును నశింపఁజేయునట్టియు, నా శ్రీకృష్ణపాదపద్మవిలాసము (అడుగు) పలుమాఱుదృష్టి గోచరమగుచున్నది.

2. శ్రీకృష్ణుఁడు దృష్టివిలాసములకు పాత్రములగుటచే సకలదోషములును సంతాపములును లేక మిగులఁ బవిత్రులై, సకలవిధములగు సమృద్ధులకు నాధారులై, రూపయౌవనసంపత్తులతో కనుల పండువునేయుచు లెక్కకు మిక్కిలిగ గోకుల నివాసులగుగోపగోపీజనులు గోవులనుందలతోఁగూడి యీయీ సమీపమునసే తిరుగుచున్నారు.

3. శంఖ, వజ్ర, పద్మ, చక్ర, పతాకాది దివ్యరేఖలతో నొప్పునాశ్రీకృష్ణునియడుగు లీనేలఁగాన నచ్చుచున్నవి. ఇవి యదుపుంగవుఁడగునప్పద్మనాభునిపాదచిహ్నములే యని హరితీర్థశిష్యుఁడగునారాయణతీర్థయతి నిశ్చయించినాఁడు (లేక యూహించినాఁడు.)

శ్లో. శ్రీహరిచరణసరోజే హృదయసరోజే నిధాయ భూయోఽపి,
గాయతి నందకుమారం సంభోధ్యానన్యభక్తియుక్తాత్మా.

అంత నిలువక యాయక్రూరుఁడు భక్తిపరవశుఁడై యాకృష్ణుని పాదపద్ములు తనహృదయకమలమునందునిలిపి "ఓకృష్ణా!" యని పిలచుచు మరల నిట్లని గానముచేసెను.

* ర. బిలహరీరాగము - ఆదితాళము.

ప. భావయే హృదయారవిందే తావకపాదారవిందే
అ. దేవగంధర్వాదిబృంద సేవిత మా మవ ముకుంద

1. సకలలోకనాయక సాధుజనతారక
మకరకేతుజనక మాయాధారక
వికటారివిదారక వేదసముద్ధారక
విక్రుతభయవారక విపులసుఖదాయక

2. కనకమయదుకూల కలితకల్యాణజాల
మునిమానసానుకూల మురళీలోల
వినయాదిగుణశీల వేదపురాణాదిమూల
వీరవిజయగోపాల విగతశోకాదిమూల

3. కాళిందీతటవిహార కరుణారససాగర
మేళితగోపీనికర మేరుసమధీర
కాళీయమదహార కంసాదిభయంకర
గోకులశ్రీమందార కోటికామసుందర

4. భక్తజనసంరక్ష పరమకరుణావీక్ష
సక్తజనసుశిక్ష సాధుజనపక్ష
రక్తకమలపత్రాక్ష రమణీయచరణదక్ష
భక్తనారాయణతీర్థ భవబంధనమోక్ష

ప. ఓకృష్ణా! నాహృదయకమలమున నీపాదపద్మముల ధ్యానించెదను.
అ. దేవగంధర్వాదులచే సేవింపఁబడు నోనారాయణా! ననుఁబ్రోవుము.

1. ఓసర్వలోకేశ్వరా! మాయాపీ! నీవుసత్పురుషులభయములనివారించి వారలకు సంపూర్ణ సౌఖ్యమునిచ్చెదవు. ఓమదనజనకా! నీవే దుష్టులగువారల సంహరింతువు. సోమకాసురునిచే నపహరింపఁబడిన వేదముల నుద్ధరించితివి.

2. ఓపరాక్రమశాలీ!గోపాలా! నీవువేదపురాణాదుల కన్నిటికి నాధారభూతుండవై, సుఖదుఃఖాదులు లేనివాఁడవై, సమస్తకల్యాణగుణములకాధారుఁడవైయుండు పీతాంబరుండువు. ఓవేణుగానలోలా! మహామునులు నిన్నెప్పుడు భావింపుచు నీయనుగ్రహముపొంద సకలశుభముల నొందుచున్నారు.

3. కోటిమన్మథసమానసుందరాకారా! కరుణాసముద్రా! నీవు యమునా నదీతీరమున విహరించుగోపికలనందఱ నచ్చటికిఁ జేర్చి యనుగ్రహించితివి. ఓ మహాధైర్యసంపన్నా! గోకులకల్పవృక్షమా! నీవు కాళీయుని మర్దించుటనలన కంసాదులకు భీతి గల్గినది.

4. రక్తకమలపత్రములవంటి నేత్రములుగల యోసజ్జనపక్షపాతీ! నీవు దయాదృష్టిచే భక్తుల వీక్షింపుచు, నీశుభచరిత్రను నిదర్శనముగఁ జూపి వారలధర్మమార్గమున నడపించుచుందువు. ఆనారాయణతీర్థునకు సంసారబంధ మోక్షమును గావించితివి.

అక్రూరుఁడు కృష్ణుని సేవించుట.

శ్లో. బృందావనే గవాం మధ్యే గోపమండలమధ్యగం,
దృష్ట్వాఽక్రూరః ప్రణమ్యాథ భక్త్యా ప్రార్థయతే హరిం.

పిదప నాబృందావనమునందొకయావులమంద వెనుక ననేకగోపబాల కులచేఁ బరివేష్టింపఁబడి వచ్చుచు, శ్రీకృష్ణుం డాయనకుఁ గానవచ్చెను. ఇట్లు వచ్చుహరింజూచి యాయక్రూరుండును భక్తిపరవశుండై ప్రార్థించెను.

శ్లో. శ్రీనందనగోపతన యాఖిలవిశ్వమూర్తే
శ్రీమత్పయోధితనయాధవ కృష్ణమూర్తే,
ఆనంద యాఖిల మశేషజగన్నిధాన
మీనాంకకోటిసమసుందర శుద్ధకీర్తే. 15

మన్మథకోటి సమానసుందరుఁడవును, జగన్మయుండవు నగునోనంద సుమారా! నీవు లక్ష్మీనాయకుండగు నీలవర్ణుండవు. నీకీర్తి సకలలోకములవ్యా పించియున్నది. నీకరుణాదృష్టిచే నీసకలలోకముల వానందింపఁ జేయుము.

౫. కాంభోజీరాగము - ఆదితాళము.

ప. నందగోపబాల కృష్ణ నంద యాఖిలం
అ. శ్రీచందనకుంకుమతులసీ చాంపేయాదిసుగంధితాంగ

1. అజయ్యరమణీయలోక ఆగమబృందమానక
భజదార్తినివారక భద్రదాయక
అజిత లోకనాయక ఆదిత్యాదిశాసక
విజితాసురనాయక విశ్వమంగళదాయక

2. గోపాంగనామండల గోగోపపరిపాల
తాపసజనలోల తార కాగమమూల
శ్రీపతేఽనంతలీల శృంగారకృపాలవాల
శ్రీనత్సచిహ్నాదిమూల కారణమూర్తే

3. అతులకరుణాసార అఖిలజగదాధార
ధృతదివ్యపీతాంబర దివ్యసుందర
హృతనవనీతోదార హృదయనిహితేందిర
శ్రితభక్తమందార శ్రీలసత్కస్తు భోదార

4. సంతతానందకర సాధుజననికర
చింతితార్థదోదార చిన్మయామరవీర
సత్యకామచతుర సంసారపరాపర
నిత్యనిగమశిఖర నియతవిహార

5. వ్యత్యస్తాంఘ్రికమల విమలమణికుండల
ప్రత్యస్తమోహజాల ప్రత్యక్‌దృగఖిల
నిత్యముక్తనిర్మల నిఖలనిగమమూల
భృత్యజనానుకూల భాగ్యజద్రోకులలీల

6. వైజయంతీశోభిత వామదేవాదిసేవిత
నిజభక్తసువిదిత నిత్యశుభచరిత
ఋజుమానసలలిత ఋగ్యజుస్సామాదిగీత
వ్రజనారీపరిపూత విశ్వవిఖ్యాత

7. దేవాదికృతమోద దివ్యమురళీనాద
భావితాఖిలవేద భవ్య భక్తవరద
శ్రీవసుభావినోద శ్రితజనమోక్షప్రద
శివనారాయణతీర్థ సేవితపాద

ప. ఓనందసుమూర్తా! గోపాలా! శ్రీకృష్ణా! ఈసకల ప్రపంచమును ఆనందింపఁ జేయుము.

అ. చందనము, కుంకుమపువ్వు, తులసి, సంపెగపుష్పములు మొదలగు సువాసనలతో నొప్పు శరీరముగలవాఁడా!

1. ఓవేదవేద్యా! మనోహారమగు నీస్థానము (వైకుంఠము లేక మోక్షము) నెవ్వరును జయింపనేరరు, (పొందనేరరనుట.) ఓలోకేశ్వరా! నీవు భక్తులగువారలకు శుభముల నిచ్చి వారికష్టములఁ దొలఁగించెదవు. ఓఅజితా! (అజితుడను నది విష్ణువునకు ప్రసిద్ధనామము.) నీవు రాక్షసులను మర్దించి ప్రపంచమునకు శుభములఁ గూర్చెదవు.

2. ఆదికారణభూతా! వేదాధారా! నారాయణా! నీవు శ్రీవత్సము మొదలగు చిహ్నములతో గోపాలరూపమును దాల్చి అపరిమితమగుదయతో, గో, గోపగోపికా జనుల నుద్ధరించిరక్షించుచున్నావు. ఓమునిజనలోలా! ఇది యంతయును నీకు లీలామాత్రము.

3. పీతాంబరముతోను, నక్షత్రములమునందు మెఱయులక్ష్మీకాన్తుభములతోను, ప్రకాశించు సుందరాకారముతో సకలప్రపంచములకు రక్షణ మొసంగు కరుణారసభారముతో సనాతనచోరుండవై యాశ్రితుల కల్పవృక్షమునుంబోలె రక్షించుచున్నావు.

4. ఓచిదానందస్వరూపా! సకలదేవరక్షకా! సత్పురుషులగువారు సకలఫలప్రదాతవగునిను ధ్యానించి శాశ్వతమగు నానందమును బొందుచుందురు. ఓసత్యసంకల్పా! విచిత్రమగు నీసంసారమును, దీని ననుభవించుజీవుఁడును, వానిఁ బ్రేరేపించు నీశ్వరుఁడును నీవే. వేదము లనుపర్వతముల శిఖరములపై (వేదాంతములగు ఉపనిషత్తులయందు) సంచరించుచుందువు.

5. వ్యత్యస్తములగు పాదములతో ప్రకాశించుచు, నిర్మలములగు కుండలములు మొదలగు భూషణములఁ దాల్చి మనోహరమగు గోపాలవేషముతో నున్న సర్వసాక్షీ! జగన్మయా! నిత్య, శుద్ధ, ముక్తస్వరూపా! నీవే వేదాంతవేద్యమగు పరబ్రహ్మము. భక్తుల ననుగ్రహింప లీలచే నీగోకులమున నివసించుచు, క్రీడించుచున్నావు.

6. ఋగ్యజుస్సామవేదములును, పురాణాదులును నినుఁగూర్చి యెంత విమర్శించి చెప్పినను,లోకమునంగు నీకీర్తి యెంత యధికమైనను,నీభక్తులుడక్కతక్కినవారలు నీయథార్థస్వరూపము నెఱుంగనేరరు. గోపాంగనలు సర్వకాలములందును పరివేష్టించియుండ వనమాలాలంకృతుండవై యీబృందావనమున మనోహరముగ సంచరించుచున్నావు.

7. ఓభక్తవరదా! సర్వోత్తమా ! నీమురళీగానము సకలవేదార్థములను, ప్రకటించుచుండ దానిని విని దేవతలందఱు సంతసించుచుందురు. ఈభూమికి భూషణములై జన్మించి యీ శ్రీతులకు మోక్షము నిచ్చుచు, నారాయణతీర్థుని చే సేవింపఁబడుచున్నావు.

శ్లో. ముహు ర్ముహు ర్నమ న్నమ న్ముకుంద పాదపద్మయోః
మహా న్మహా న్మహీయసాం ప్రభో మమ ప్రబోధయ,
ఇతి స్వయంప్రభం ప్రభుం హృదా హరిం స్మర న్గుణా
న గద్గదస్వరేణ తత్సమీపగోఽస్తువ న్ముదా. 16

ఇట్లాయక్రూరుఁడు పలుమాఱు శ్రీకృష్ణపాదములకు నమస్కరించుచు, "ఓమహాత్మా! ప్రభువులకు ప్రభువా ! పురుషోత్తమా ! నాకు జ్ఞానమును గల్గింపుము." అని యిట్లు ప్రార్థించెను. స్వప్రకాశస్వరూపుఁడగు నాహరిని జగన్నాయకుని తనహృదయమున నిలిపి ధ్యానించుచు నాఘనునిగుణముల గద్గదస్వరముతోఁ గొనియాడుచు నాగోపాల కృష్ణుని సమీపమునకుఁ జేరెను.

శ్లో. మాయామానుషదేహీ మాధవనామాభివాద్యతంసబలః,
తే నాలింగితమూర్తి స్సురరిపువృత్తం తదుక్తమథ వేద. 17

ఇట్లా యక్రూరుఁడు వచ్చుటంగాంచి యా శ్రీకృష్ణుఁడును బలరామ సహితుఁడై తనలీలామానుషభావమునకు యిం క్తముగ నభినయించుచు నాతనికి నమస్కరించెను. అయనయు నారామకృష్ణుల నాలింగనముఁ జేసికొని పరమా నంద పరవశుఁడై కొంతకాలముఁ గడపి, పిదప, తాను వచ్చియున్నకార్యము ను వారల కెఱింగించెను. వారును మధురాగమనమున కంగీకరించిరి.

శ్లో. అక్రూరో రామకృష్ణాభ్యాం న్యవస ద్గోకులే సుఖం,
అ థోత్థితో రాత్రిశేషే సముత్థాపయతి స్వయమ్. 18

అంత వారందఱును గోకులమునకుం జని సుఖముగ నారాత్రిం గడపిరి. అంత వేకువయగుటయు నాయక్రూరుఁడు మొదట మేల్కాంచి రామకృష్ణుని నిట్లని మేలుకొలిపెను.

అక్రూరుఁడు రామకృష్ణుల మేల్కాల్పుట.

౬. దేశాక్షీ (మలహరీ) రాగము - జంపెతాళము.

ప. హే రామ హే కృష్ణ ఇహసము త్థిష్ఠ
అ. హే రామ హే కృష్ణ హే జగ త్త్రయగురో
హే పుండరీకాక్ష రక్ష నిజవక్షం

1. ప్రాచీదిగంగనా పరిహసతి హే కృష్ణ
పతియోగపరమసౌభాగ్యమహితా
ప్రాచీనవైరస్య మభినయం త్యథ సా
ప్రతీచీదిశం రామ కామముదితా

2. నళినముకుళోదరవిదళనగళితాళయో
లలితతరరవినిహ్నుతాంధతిమిరాః
మిళితనవనళినపరిమళబహుళమకరంద
కలనయా విచరంతి కామముఖరాః

3. దధిమథనసంజాతమధురతరసంగీత
బుధజనాగమహూహరమ్యహూహం

మధుమథన సంకలయ మాధవ విధీంద్రనుత
పదకమలపద్మాకృతాభిలాషం

4. భూపాళదేశాక్షీ దేవగాంధారిశుభ
బిలవారివసంతముఖరాగబృందం
గోపికా గాయంతి గోవింద తవ తు శుభ
గుణరత్నబృంద మానందకందం

5. కలితనవమల్లికాకుసుమాని విహసంతి
కామ మిహ తారకాబృంద మమితం
లలితవచసాఽక్రూరకలిత మితి గురుభక్త
నారాయణానందతీర్థరచితం

ప. ఓ బలరామా ! శ్రీకృష్ణా ! మేల్కొనుము.

ఆ. ముల్లోకములకు గురువులగు నోబలరామ కృష్ణులారా ! పుండరీకాక్షులారా ! మీ భక్తులఁ గరుణింపుఁడు.

1. ఓబలరామకృష్ణులారా ! భర్తృసంయోగమునలన (నిచలభర్త=సూర్యుఁడు) అపరిమితమగు సౌభాగ్యమునుజెంది, కామవిహారముచే సంతసించుచు, ("సూర్యోదయముతోఁ గూడి మిగుల ప్రసన్నమై" అని యర్థము.) ప్రాగ్దిశవఱ్ఱివు దిశను పరిహాసము చేయుచున్నది. అదియు, క్షణకాలమునకు పూర్వమువలెఁ ప్రాగ్దిశ యనుభవించుచుండిన విరహాసహ్యనభినయించి చూపుచు దానిని తిరిగి వెక్కిరించుచున్నది.

2. తుమ్మెదలును, సూర్యునిచేఁదిరస్కరింపఁ బడి రూపాంతరమును దాల్చిన గాఢాంధకారములోయున వికసించినకమలములనుండి వెలికివచ్చి క్రొత్తగ వికసించిన పుష్పములలోని సుగంధమకరందముఁ బానముఁజేయుచు ఝంకార నాదములతో యథేచ్ఛగ విహరించుచున్నవి.

3. పెరుఁగుచిల్కు చప్పుళులును, మధురములగు సంగీతనాదములును, వేదఘోషంబులును ఈపల్లియఁతయందుఁ జెలంగుచున్నవి. లక్ష్మీయు, తనంతన

యీ గోకులమున నివసింపఁ గోరుచున్నదో యనితోఁచుచున్నది. ఓమధుసూదనా! బ్రహ్మేంద్రాది వినుతపాదకమలా! దీనిం జూడుము. మేల్కొనుము.

4. ఓశ్రీకృష్ణా! భూపాలదేశాక్షీ, దేవగాంధారి, బిలహరి, వసంతమొదలగు నానేకరాగములతో గోపికలందఱును పరమానందకరములగు నీసద్గుణముల గానము సేయుచున్నారు.

5. ఇప్పుడు వికసించుచుండుటచే మల్లెపువ్వులు కాంతిహీనములగుచున్న నక్షత్రములఁ బరిహసించుచున్నవి. ఇట్లక్రూరుఁడు మనోహరవాక్యములచే ప్రభాతము వర్ణించెనని గురుభక్తుఁడగునారాయణతీర్థుఁడు గీతమునుర చించెను.

శ్రీకృష్ణుఁడక్రూరునితోడ మథురాపురికి వేంచేయుట.

శ్లో. వ్యతీతాయాం స తద్రాత్రౌ సబలం బలినాం బలం,
ఆరోప్య స్యందనే తూర్ణ మక్రూ రో శ్వా నచోదయత్.
స్యందనే వసతి నందనందనే చంద్రమండలసమాననే ఘనే,
మందహాసరమణీయచంద్రికాసుందరంజగురిమాహిగోపికాః.

అంతి భాగగనూర్ధ్వోదయమగుటయు నాయక్రూరుఁడు బలరామకృష్ణులరథముపైఁగూర్చుండఁబెట్టుకొని తాను సారథి యై ప్రయాణమునకు శీఘ్రముగ నారంభించెను. చంద్రబింబముతోసమానమగు ముఖముగలయమ్మహాత్ముండు నందకుమారుఁడు రథమెక్కి చనుచుండుటఁ జూచిగోపికలందఱును మందస్మితసుందరముఖములతో నిట్లని గానముచేసిరి.

౭. కల్యాణీరాగము - ఆదితాళము.

ప. అక్రూరో గమయతి మథురా మచ్యుత మిహ సఖి సుతరాం
అ. స క్రూరో మాయావీ తస్య సాహస మథ సఖి పశ్య
1. సబలం గోపీజనహృదయాంబుజసవితారం సఖి సమాసా [శం
కబళితసవనీతం కలితాగమ కారణ మసురవిదారణ మీ
2. బృన్దావనచంద్రమసం నిజజన చన్దన మింద్రాదినుతం [తం
నందనందన మానందితవిధిముఖ బృన్ద మనిందితస్యందననియ

3. సంసారార్ణవతారకవిజయ గోపాలక మఖిలైకగురుం
కంసరిపుం శివనారాయణతీర్థకలితమిదం కవిహృదయవిహారం

ప. ఓచెలీ! అక్రూరుఁడు కృష్ణుని మధురకుఁగొనిపోవుచున్నాఁడు.

అ. వాని కక్రూరుఁ డనిపేరుమా త్రముకలదుగాని ఆయనమహాక్రూరుఁడు. ఇప్పుడొనర్చినసాహసమును జూచితివిగదా.(సాహసము దూరాలోచన సేయక మిగుల త్వరతోఁ జేసినకార్యము. మనకెంతరకు నాయాసము కలుగునని కొంచె మైనను విచారింపలేదుగదా అని భావము.)

1. సకలవేదములకు జన్మభూమియు, జగత్కారణుండును, సర్వేశ్వరుండును. దైత్యమర్దనుండును, అగుసీననినితోరుని, నుఁ(గోపికల) చిత్తముల కానందముఁ గలిగించువానిని, శ్రీకృష్ణుని బలరామునితోఁ గూడఁ గొనిపోవుచున్నాఁడు.

2. చంద్రునిలె బృందావనమును(గోకులమును) ఆనందింపఁ జేయువాఁడును, భక్తజనులపాలిటికి కల్పవృక్షంబును, లేక చందనమునలె భక్తజనులకు సౌఖ్య మొసంగువాఁడును, బ్రహ్మాదిదేవతలకు నానందమునుఁ గల్గించి వారలచే వందనంబుల వడయు వాఁడునగు నీనందకుమారుని రథముపై నెక్కించుకొని బలాత్కారముగఁ గొనిపోవుచున్నాఁడు.

3. జగద్గురువై జ్ఞానులచే నెప్పుడును ధ్యానింపఁబడుచు, వారల సంసారమునుండి యుద్ధరించుచునుండు నీకృష్ణునకు కంసుఁడు శత్రుఁడని యెటింగియు నామధురకే గొనిపోవుచున్నాఁడు. ఈగీతము నారాయణతీర్థునిచే రచియింపఁబడినది.

శ్లో.బలేన సహితం కృష్ణ మక్రూరస్యందనస్థితం,
మథురాభిముఖం దృష్ట్వా గోపికా కాపి గాయతి. 20

ఆశ్రీకృష్ణుఁడు బలభద్రునితోఁ గూడి యక్రూరుని రథముపై నెక్కి మధురవైపునకుఁ దిరుగఁగానే యొక గోపిక యిట్లని గానముఁజేసెను.

ఴ. సాఖేరీరాగము - అటతాళము.

ప. స్వామినంవనమాలినంసఖికలయ స్వామినం వనమాలినం
అ. శ్రీమహోన్నతశ్రీవత్సకౌస్తుభ విమలకామదవిజయగోపాలం
1. సుందరం సత్యసుఖబోధరసికం సోమవంశజలనిధిపూర్ణసోమం
నందనందనమిహాపరమానంద స్యందనే నందయోగినుతంసఖి
సురనరకిన్నరవరమునిసేవిత - సరసగుణార్ణవసకలగురుంమమ
2. అధరబింబసమర్పితమురళీ మధురగీతరసామృతసరసం
మధురిపుంసఖిమాధవమిహపశ్యమాధురీభాగ్యభరమన్దహాసం
శక్రాదిసురగణసన్నుతపదమిహా-వక్రకున్తళభారవరరత్నాభరణం
3. భద్రదంకలయసఖిబలభద్రం-భవ్యయోగదళితమోహనిద్రం
అద్రిరాజధీర మరివర్గరుద్రం అచ్యుతేనసహితంసుఖముద్రం
శివనారాయణతీర్థసేవితమనుపమ - భవ్యముక్తామణిభవనవి
[హరణం

ప-అ. ఓచెలీ! మిగులకాంతిగల శ్రీవత్సకౌస్తుభములతోను, వనమాలతోను రాజిల్లుచు, భక్తులకు కోరినకోర్కెల నొసంగుచునుండు నాజగదీశ్వరుని గోపాలునిఁ జూడుము.

1. సత్యజ్ఞానానందస్వరూపుఁడును, సనందనాది యోగులచేతను, దేవకిన్నర మనుష్యాదులచేతను సేవింపఁబడువాఁడును, కల్యాణగుణసముద్రుండును అగునాసుందరాకారునిఁ జూడుము. చంద్రవంశమనుసముద్రమునకుఁ బూర్ణచంద్రుఁడగు నప్పరమగురువు పరిమానందరూపుగు రథముపై నెక్కి చనుచున్నాఁడు.

2. వక్రములగు ముంగురులతోడను, నానావిధములగు రత్నభూషణములతోడను ప్రకాశించుచు అమృతమునలె సకలానందకరముగ వేణుగాన మొనర్చుచుఁ బోవుచున్నాఁడు. చూడుము. మధురాపురమునందలి స్త్రీలభాగ్యమునలన వారికీనారాయణుని మందహాసములు దొరకినవి.

3. ఓచెలీ! హిమవత్పర్వతమువలె నలిస్థిరుఁడై, శత్రుసమూహమునకు కాలరుద్రుఁడై, ఆశ్రితులగు యోగిజనుల మోహాంధకారమును దొలంగించి, వారలకు శాశ్వతసుఖము నిచ్చువాఁడై యుండు నాబలభద్రుఁడును కృష్ణుని తోఁగూడి పోవుచున్నాఁడు. చూడుము. ఆయన, ముక్తామయమగుగృహమున సంచరించుచుండెను. నారాయణతీర్థునిచే సేవింపఁ బడుచుండెను.

శ్లో. మథురాగమనోత్సాహం మాధవం వల్లవాంగనాః,
మంగళా న్యాచరంత్య స్తం జగు స్తస్య జయేచ్ఛయా. 21

ఇట్లు మథురాపట్టణమునకుఁ బోవలయునని మిగుల నుత్సాహముతోఁ బ్రయాణమైనయాకృష్ణునకు మంగళములు నాచరించి యాగోపికలందఱును యిట్లని జయజయధ్వనులఁ జేసిరి.

౯. సురటీరాగము - అటతాళము.

ప. విజయగోపాల తే మంగళం జయ విశ్వంభర తే మంగళం

1. నందయశోదానందన సుందర మందస్మిత ధృతమందర
నందసునందాదివందితపాచార విందగోవిందజయమంగళం

2. చారుకదంబకతరుమూలాశ్రిత చంచలమణిమయకుండల
దారుణనైరిసంహారణపరాక్రమ దాసపోషణ తే మంగళం

3. చందనచంపకతులసీకల్పక శీతలవనసంచారిణే [శం
వాచామగోచరచరిత సదానంద వాసుదేవాయ తే మంగ

4. గోపీమండలగూఢ పరాయణ గోవింద గోకులనాయక
ఆపదుద్ధారక అఖిలజనాధార తాపహరణ తే మంగళం

5. వర్ధితగోబృంద వనమాలిక గో వర్ధనగిరిధర వామన
తీర్థీకృతశివనారాయణతీర్థ మానససారసమందిర

ప. ఓగోపాలా! సకలప్రపంచమును రక్షించువాఁడా! నీకు మంగళమగుఁగాత. నీవు సర్వాధికుండవై వర్ధిల్లుదువు గాత.

1. నంద సునందాదియోగులచే స్తోత్రము చేయఁబడుచుండునో నారాయణా! మందస్మితసుందరముఖారవిందా! మందరధారీ! నందకుమారా! నీకు జయమంగళము.

2. రత్నకుండలమును ధరించి సర్వకాలములయందును కదంబపృక్ష మూలముననివసించుచుండునోకృష్ణా! నీవు మిగులభయంకరు లగుశత్రువుల జయించి భక్తులరక్షింపుము నీకు జయమంగళము.

3. వర్ణింపనశక్య మగుచరిత్రముగల యోపరమానందస్వరూపా! నీవుసర్వకాలములయందును చందన, చంపక, తులసీకల్పాదిపృక్షములతోఁ గూడిన చల్లనియుద్యానములయందు సంచరించువాఁడవు. ఓపసుదేవపుత్రా! నీకు జయమంగళము.

4. ఓనారాయణా! నీవుగోకులమునవిహరింపుచుండి మమ్ము(గోపికలను) మిగులననుగ్రహించితివి. ఓమోక్షస్వరూపా! నీవుసకలజనుల పాపములనుహరించి, యాపదలఁ దొలంగించి రక్షింపుము. నీకు జయమంగళము.

5. గోవర్ధనధరా! వామనాద్యవతారముల ధరించి లోకములఁగాపాడితివి. ఈయవతారమున గోసనూహముల రక్షించితివి. ఓతులసీమాలాలంకారా! నీవునారాణతీర్థుని హృదయకమలప్రదేశమును తీర్థమునుగావించితివి. (మహాత్ములసంచారస్థలములే తీర్థములు;నదులకుఁగాని పట్టణములకుఁగాని సరస్సులకుఁ గాని తీర్థములనియు, పుణ్యక్షేత్రములనియు పేరుపచ్చట, కొంత ప్రభావముఁ గలుఁగుట; యిదియంతయు మహాత్ములు ఆయాస్థలములయందు నివసించుచుండుటవలననే కాని యితరకారణములవలనఁ గాదు. ప్రకృతమున నారాయణతీర్థునిచిత్తమునందు ఆపురుషోత్తముఁడు నివసించుచున్నాఁడు గావున నది తీర్థమని చెప్పఁబడెను.

శ్లో. అక్రూరో రామకృష్ణాభ్యాం మథురాభిముఖో వ్రజన్,
ఆచరత్ యామునే స్నానం సలిలే దృష్ట్వా హరిం. 23

అంత నాయక్రూరుఁడు రామకృష్ణులఁ దోడ్కొనిమథురానగరమునకుఁ బోవుచు, మార్గమధ్యమున యమునానదివచ్చుటయు నచ్చట రథమునిలిపి తానా నదియందు స్నానముఁజేయుటకుఁబోయెను. అట్లు చని యానదీజలమున మునుఁగఁగానే శ్రీకృష్ణునివిశ్వరూపము జలమునఁ గాననచ్చెను.

శ్లో. ముహు ర్ముహు స్స్యందనస్థం నలిలస్థం హృది స్థితం,
దృష్ట్వా సరాత్మకం కృష్ణం ప్రాహ చేవం సతత్త్వవిత్. 23

అప్పుడు తనహృదయమునందును (ధ్యానింపఁబడుచున్న) కృష్ణుఁడే రథమునందును, జలమునందును గానవచ్చుటంజూచి, యాసర్వమునియథార్థస్వరూపము నెఱింగినవాఁడగుటచే నిట్లనివినుతించెను.

౧౦. తోడీరాగము - ఆదితాళము:

ప. జానే భువనసృష్టి చాతురీధురీణం
గోనికేతనం విజయ గోపాల మఖిలశరణం

1. సకలహృదయకమల సవిత్కోటిప్రకాశం
సలిలాదిభావమధ్య సంగమపూరితాశం
ప్రకట మేవ ఫణీంద్ర ప్రచురశయనదేశం
ప్రత్యగభిన్న మఖిల పరమానందనివేశం

2. నిగమగమసారసనిచయ నిత్యవిదితభావం
సుగుణమణిసమూహ సూత్రసత్స్వభావం
అఖిలజగదంతరాత్మాన మమితవిభవం
ఖగమృగసురనరాది ఘననామరూప మభవం

3. నందితవ్రజజనా నందఘనభాగధేయం
కందర్పశతకోటి కలితకాంతికాయం
నందితయోగినిచయం నారదాదిగేయం
బృందావనవిహారం బద్ధమాయూరపలయం

4. అవనీమండలతిలక మచ్యుత మఖిలజనకం
నవనవనీతరసికం నమదభయదాయకం
భవభయనివారకం భవ్యముక్తినాయకం
శివనారాయణతీర్థ సిద్ధానందదాయకం

ప. ఓగోపాలా! నీ ఉపనిషత్తులచేఁ జెప్పఁబడు పరతత్త్వమనియును, ప్రపంచమునకుసృష్టికర్తనియు, సర్వలోకరక్షకుఁడవనియు నే నెఱుంగుదును.

1. సకలజనులహృదయములయందు కోటిసూర్యప్రకాశముతో వెలుఁగు పరమానందస్వరూపుఁడును, ఆకాశాదిసకలప్రపంచమయుఁడును, ఎడమించుకైనను లేక సకలదిక్కుల వ్యాపించియున్నవాఁడును, జీవాభిన్నుఁడును అగు నాశేషశాయి నీవే, సంశయములేదు.

2. ఓజన్మరహితా! నీవు వేదాంతవిజ్ఞానము గలవారలకు స్పష్టముగఁ బ్రకాశింతువు. సద్గుణరత్నములకు సూత్రముంబోలె నున్నయోమృదుస్వభావా! నీవే సకలలోకములకును అంతరాత్మవు. ఓయపరిమితప్రభావా! అట్టివాఁడవగుటచేతనే యీ లోకములోనున్నసమస్తనామధేయములును, సకలరూపములును, పక్షులనామరూపములుగాని, మృగముల నామరూపములుగాని, దేవతలనామరూపములుగాని, మనుష్యులనామరూపములుగాని, మఱియుఁ దేనినామరూపములుగాని, యీ అన్నియును నీయవియే. (నీకంటె నితరమగు పదార్థము ప్రపంచమునఁ లేదు. ఏనామమునుఁ జెప్పినను, యేరూపమునుఁ జూచినను; నిన్నుగూర్చి చెప్పినట్లే యగును. నిన్నుఁజూచినట్లే యగును" అని భావము.

3. నారదాదియోగులకు సకలసుఖముల నొసంగుచు, వారలచే నెప్పుడును వినుతింపఁబడుచు నుండునోనారాయణా! నీవు యీగోపకుల పూర్వపుణ్యమునఁబన మన్మథకోటి దివ్యమందరవిగ్రహుఁడవై నెమలిపింఛముల భూషణములుగా ధరించి బృందావనమునఁ జరించుచు వీరి నానందింపఁజేయుచున్నావు.

4. భూలోకభూషణమా! నీవు సకలప్రపంచమునకును సృష్టికర్తయగు నారాయణుండవు. పరమపదమునకు నాథుడవు. ఆశ్రయించినవారి సంసారరోగమును బాఱదోలి యభయమొసంగెదవు. నారాయణతీర్థయతి వరునకు మోక్షమొసంగినాఁడవు.

మథురాపురీ వర్ణనము.

శ్లో. దృష్ట్వాఽథ మధురాం రామం నగరీం సురనాగరీం,
ఆహ చేదం మహోత్సాహో మాధవో మధురం వచః. 24

అంతవారంచరును మధురనుసమీపించిరి. అపుడు అనురాగవతికి సాటియగు నానగరమునుఁ జూచి శ్రీకృష్ణుఁడు బలరామునితో నిట్లనియె.

౧౧. సౌరాష్ట్రరాగము - చాపుతాళము.

ప. రామ మథురా నగరీ రమ్యా హేమగోపుర ప్రాకారకలితా

అ. రామ రమణీయకాభిరామ రత్నకోటీరసంభారా

1. సౌధచంద్రశాలాజాల సోమరవిలీలాలోలా
మాధురీభాగ్యా మారఖేలా మహనీయభూతివిశాలా

2. నవనవమణిశ్రేణీ నాకరమణీమనోహారిణీ
అవనీసురభారిణీ అమరపరివారిణీ

3. కాళిందీ హేళినందినీ కల్లోలాలోలపద్మినీ
మిళితహంసమాలినీ మీనాంకరాజరాజధానీ

4. అబ్జయోనికృత్యాతీతా అఖిలసంపదోపేతా
లబ్ధవిద్యావాదాధ్యుషితా లక్షితలక్షణసహితా

5. మాధవసుగీతమిదం మహితబలరామామోదం
బాధితసంసారఖేదం భవ్యనారాయణతీర్థసుఖదం

ప-ఆ. రత్నమయమగు కిరీటమునుఁ దాల్చియున్న యోసుందరాకారా! బలరామా! మథురాపట్టణమును జూడుము. సువర్ణమయము లగుగోపురముల తోను, ప్రాకారములతోను మిగుల మనోహరముగనున్నది.

1. ఇచటిమేడలయొక్కయు, ఉన్నతభవనములయొక్కయు, గవాక్షముల మార్గమున చంద్రసూర్యులు విహరించుచుందురు. మన్మథసమానరూపా ! మధురానగరస్త్రీల భాగ్యమున నీవు (బలరాముఁడు) ఇచటికినిచ్చితివి. నీరాకనలన నిప్పారము సమృద్ధినొందినది.

2. మతీయనిష్పారము నూతనములగు (మంచికాంతిగల) రత్నతోరణము లచేఁ ప్రకాశించుచు, దేనితాస్త్రీలకుఁగూడ నభిలాషఁ గల్గింపుచున్నది. ఇందుండు బ్రాహ్మణసమూహములు దేనితాసమూహములుం బోలె నొప్పుచున్నారు.

3. తనతిరంగములచే కమలములు గదలుచుండహంసలు మాలికలయట్లు ఆపద్మములపైఁ దిరుగుచు నానందించుచుండ మన్మథుని రాజధానియునుం బోలె సకలజనమనోహరముగఁ బ్రవహించుచుండు నీసూర్యపుత్రి యమునయు నీనగరమునకు పార్శ్వమునఁ బోయిన్నది.

4. సకలశుభలక్షణములును గలిగి సర్వసంపదలతోఁగూడి, విద్వాంసులగు వారలతో నిండియుండునీపట్టణము బ్రహ్మసృష్టిని మించియున్నది.

5. ఇట్లుబలరామునకు సంతసము గలుగునట్లుగా, వినినవారల సంసారతాపముడంగునట్లుగా, నారాయణతీర్థునకు సుఖముగలుగునట్లుగా, శ్రీకృష్ణుఁడు పురవర్ణనముఁ జేసెను.

శ్లో. ఉపవనవనజేషు హంసమాలాః
ముని రివ మానసనిస్పృహా స్తు యస్యాఃి,
నిరవధిసుఖమాత్రలగ్నచిత్తాఃి
కథ మపి బాహ్య మనుస్మరంతి నైవ. 25

ఈమథురాపురోపవనముల కొలంకులయందు నివసించుచుండు హంసలు తమనివాసమగు మానససరస్సునొకమాఱైనను దలంపవు. ఇంతమాత్రమేకాదు. బ్రహ్మానుభవముఁ జేయుచున్న మునులయ క్లేప్పుడును అపరిమితములగు సౌఖ్యములయందు తమమనసులు దగిలియుండుటచే బాహ్యములగు విషయముల నవిస్మరించునో లేదో సంశయింపవలసియున్నది.

శ్లో. అవతీర్ణో రథా త్తూర్ణ మకూ్రరాధిష్ఠితా త్పృథుఃl
మధురారాజమా ర్గేణ పద్భ్యా మేవ శనై ర్యయౌ. 26

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం కృష్ణమధురాప్రవేశవర్ణనంనామ నవమతరఙ్గఃl

అంతనప్పురమును బ్రవేశించి యాశ్రీకృష్ణుడు రథముపై నుండి డిగ్గి యామధురాపురి రాజమార్గములయందు మందగమనముతో పాదచారియై నడచెను. బలరాముడును ఆయన ననుసరించెను.

ఇది నవమతరఙ్గము.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

దశమతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. శ్రీకృష్ణచరితం కంసవధాఖ్య మభినీయతే,
కంస స్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోఃl 1
మధురానగరీవీథ్యాం రజకా దే ర్వినిగ్రహఃl
కుబ్జాద్యనుగ్రహ శ్చాథ మల్లమాతంగమర్దనమ్. 2
కంసాసురవధ శ్చాథ పితృో ర్దర్శన మాదరాత్,
సంగ్ర హోఽయం చరి త్రేఽస్మి న్ కథితఃసావధానతఃl 3

ఈదశమతరంగమునందు కంసవధవృత్తాంతము వర్ణింపఁబడును. కంసుఁడు సభకువచ్చుటయు, దేవకీవసుదేవులు తమగృహమున కృష్ణునిగూర్చి జింతించుటయు, మధురారాజమార్గమునందు నడచుచుండిన శ్రీకృష్ణుఁడు రజకుఁడుమొద

వారినిగ్రహించుటయు, కుబ్జ మొదలగువారి ననుగ్రహించుటయును కువలయా పీడమును నేనుంగును, చాణూరముష్టికు లనునుల్లరను వధించుటయు, కంసుని ద్రుంచినపిదపఁ దలిదండ్రులఁ జూడఁబోవుట యును, ననునది యిందలికథా సంగ్రహము.

గ. తౌ ఖలు రామకృష్ణౌ-స్ఫుటతరనీలపీతసుందరపరిధానౌ-మధ్య భాగసమభివ్యక్తసరస్వతీవిలసితసితాసితసరిద్వరసంయో గ స ముల్లసితవిచిత్ర కాంతి తిరస్కరణ ప్రవీణౌ-సత్పథపథికపరిశ్రాం తివిరామరమణీయమునివరమనోహంసశ్రేణీసమాశ్రయకర చ రణనదననయనాభిసరసీరుహసంపత్సరిద్వరకాంతికాయా - తుజ్జప్రాసాదశృంగసంగతచంద్ర కాంతమణిగణ శ శాంక సం యోగసముద్గళితలలితతరామృతసంసిక్తరమణీయస్థైక త మథు రారాజమార్గగామినౌ విచిత్రవనమాలినౌ-మానినీజనమో హనౌ-సరళ మురళీగీతసుధాసముద్బోధితసురకిన్న రాదివర వని తామనోమయరాజహంసగణౌ - సత్యకామాదిగుణౌ-సకల లోకసంరక్షణ ప్రవీణౌ-మథురాపురీనివాసిభాగ్యపరిపాక వి శేషలక్షణౌ- సురనగరీనాగరీగురుతరగీతసుధాసమారాధనానం దితౌ-దుర్మదమదవిభజ్గతుజ్గధైర్యవీర్యగాంభీర్యభావౌ- పరివృ తగోపకుమారభావౌ-మహానుభావౌ-దృష్ట్వా ముహుస్ముహుః సంతుష్టా స్తత్ర జనా బభూవుః. 4

అంత నారామకృష్ణు లిరువురును నలుపు, పసుపు వర్ణములుగల వస్త్ర ములఁధరించి, పచ్చనిసరస్వతీనది మధ్యభాగమునఁ బ్రకాశింప నొకదానితో నొకటి గలయుచున్న గంగా, యమునా నదీప్రవాహములవలె వింతకాంతినిఁ గల్గించుచు నామథురాపురి రాజమార్గమున నడచుచుండిరి. తెలుపు, నలుపు వర్ణ ములుగల వారలశరీరములు గంగా, యమునానదులుంబోలెఁ దనరారుచుం డెను. సన్మార్గమునఁ దిరిగి దిరిగి(సన్మార్గమున=నక్షత్రమార్గమున;ధర్మమార్గమున)

యలసి (కర్మలఁజేసిచేసియలసి) విశ్రాంతినిఁ జెందినమునిచిత్తము లనియెడు హంసలకు నాశ్రయములై, వారి పాద, హస్త, నాభి, లోచన పద్మములు ఆనందులలోనిపద్మములయట్లు ప్రకాశించుచుండినవి. ఆరాజమార్గములును, యిరు పార్శ్వములయందున్న యున్నతసౌధములయందలిచంద్రకాంతమణులు చంద్రకిరణములకు కరఁగి యమృతధారలు స్రవింప వానిచేఁ దడుపంబడి యుండెను. సత్యయవత్వము మొదలగుసను స్తకల్యాణగుణములుగల, లోకరక్షకులగు నమ్మహానుభావులిట్లు తా నుంతకు పూర్వానుభవయించుచున్నగోపబాల భానమును విడనాడి, మథురాపురినివాసుల భాగ్యదేవతలోయన నప్పురాంబరి శీలించుచు మెల్లమెల్లనఁ జనుచుండిరి. ఆజగన్మోహనాకారు లొనరించు వేణు గానామృతమునకు దేవ, కిన్నర, గంధర్వాదుల స్త్రీలుగహితము చిత్తవికార ముల నొందుచుండిరి, సర్వకాలములయందును దేవాంగనల మనోహరగానముల వినుచు వైకుంఠమున సుఖములననుభవించుచుండు నమ్మహాత్ములు దుష్టులసంహరించుటకై యపరిమితశౌర్య, గాంభీర్య, ధైర్యములఁజూపుచు, నీభూలోకమున విహరింపుచున్నారు. ఆసర్వేశ్వరులఁ గనులారఁజూచుట దటస్థించుటచే మాథురాప్రజా నివాసులకు గల్గిన యానందమింతయని నిర్ణింప నలవిగాకున్నది.

→ మథురాపురీపౌరస్త్రీలు రామకృష్ణుల నిర్ణించుట. ←

శ్లో. ఆసీనాంతం రాజమార్గేణ మథురాపురయోషితః,
ఆశ్చర్యరూపసంపన్న మాశ్చర్యం సబలం జగుః. 5

ఇట్లా శ్రీకృష్ణుఁడు బలరామసహితుఁడై రాజమార్గమునందు నమ్మ చుండ నిరుపార్శ్వములయందున్న సౌధములపైనుండి చూచుచు నచటిస్త్రీ లవిభునిరూప సంపదకాశ్చర్యపడి యిట్లని గానముఁజేసిరి.

౧. యదుకులకాంభోజీ (ఆనందభైరవీ) రాగము - ఆదితాళము.

ప. నందనందనం నిజభక్త చందన మాకలయ
1. నందాదిమునీంద్రభావ్య నంద మాళి కలయ
2. సుందరాననచంద్రశ్రీ మందిర మాకలయ

3. శృంగారరసప్రవాహా శ్రీనిధి మాకలయ
4. భూభృంగకటాక్షలక్ష్య భూరికరుణ మాకలయ
5. సర్వలావణ్యతటినీ సాగర మాకలయ
6. కలభసుందరగమన కలితలలిత మాకలయ
7. పరిజనరక్షణబద్ధ పరికర మాకలయ
8. విజయగోపాల మతుల విఖ్యాత మాకలయ
9. బలభద్రభద్రబాహు బంధ మి మాకలయ
10. మథురామానినీజన మనసిజ మాకలయ
11. శివనారాయణతీర్థసేవ్య దివ్యపద మాకలయ

ప. భక్తులకు కల్పవృక్షముగు నానందమూరునిఁజూడుము.

1. ఓచెలీ! ఈతఁడే సందాదిమునులచే ధ్యానింపఁబడుచున్న పరమానంద స్వరూపుఁడు. శిఖిపింఛముఁ జూడుము.

2. ఈయన నారాయణుఁడు. మనోహరాకారముతో నిటు వచ్చుచున్నాడు. చూడుము.

3. శృంగారరసప్రవాహమునలె, నత్యద్భుతకాంతితోఁ బ్రకాశించుచున్నాఁడు.

4. ఆక్రీగంటిచూపుల వైపుఁజూచిన సపరిమితముగు దయాబుద్ధి వెల్లివిరియుచున్నది.

5. లావణ్యమునియొక్క నదికి మహాసముద్రమునలె నున్నాఁడు.

6. గజమువలె సుందరమగు మంద గమనముతోనచ్చుచున్నాఁడు.

7. సేవకుల రక్షించుటకై యెప్పటికిని సంసిద్ధుఁడయ్యే యున్నాఁడు.

8. ఈగోపాలుఁడు లోకమునందు మిగులఁ బ్రసిద్ధిఁ జెందియున్నాఁడు.

9. శుభకరమగు నాబలభద్రుని హస్తమునుబట్టుకొని వచ్చుచున్నాఁడు.

10. మధురాపురమునందలి స్త్రీలకు మన్మథుఁడై యున్నాఁడు.

11. ఈమహాత్మునిపాదములనే నారాయణతీర్థుఁడు సేవించుచున్నాఁడు.

శ్లో. హరంతం రాజవస్త్రాణి చరంతం చారుదర్శనం,
నిరంతరపరానందసరసం కల యామి తం. 6

ఓ చెలీ! ఆవై పుఁజూడుము. ఆయఖండానందస్వరూపుఁడు ఆరజకుని యొద్దనుండి కంసమహారాజవస్త్రములఁగైకొని యీవై పునకేవచ్చుచున్నాఁడు. ఇట్లాకృష్ణుఁడు రాజవస్త్రములం దెచ్చుచుండినరజకునిఁబరిమార్చి తన కిష్టమైన వస్త్రములం గట్టికొనియెను. మఱియు రాజమార్గంబునం బోవుచు కంసునకు పువ్వులఁ గట్టువాని గృహముం జేర రాఁగానే యమ్మాలాకారుఁ డమ్మహాత్ముని సత్కరించి తనయొద్దనున్న పుష్పముల నిచ్చెను. హని ధరియించి యమ్మాలాకారునకు కోరినవరము లిచ్చి యవలం జనుచుండ.

శ్రీకృష్ణుఁడు కుబ్జనుగ్రహించుట.

అథ రజకనిగ్రహో వస్త్రాపహారశ్చ మాలాకారానుగ్రహః.
కుబ్జాగమనమ్.—

౨. నాదనామక్రియారాగము - ఆదితాళము.

కుబ్జా సమాయాతి గోవిందచిత్తా అబ్జయోనిచాతుర్యసర్వస్వ
ఉజ్జ్వలవిచిత్రభూషణోజ్జ్వల కజ్జలనేత్రశోభిత [భూతా
కస్తూరిఫాలా కరధృత కస్తూరిచందనాదిసంభారా

అంత చతుర్ముఖనిరూపనిర్మాణచాతుర్యమంతయు నొక్కచోఁ జేరి నిలిచెనో యన మనోహరాకారయై, నానావిధములగు భూషణములను, కస్తూరీతిలకమును ధరించి, కనులఁగాటుకఁబెట్టి కంసునికై సిద్ధముచేయఁబడిన సుగంధచందనమును గైకొని వచ్చుచున్నకుబ్జ యనునొక స్త్రీ శ్రీకృష్ణుని గుణముల ధ్యానించుచు, వారి కెదురయ్యెను.

శ్లో. క్వాపి కుబ్జాం సునేత్రాబ్జా మబ్జనాభో విలోక్య తాం,
ప్రాతిలోమ్యగిరాం సారైః ప్రహస న్నిద మాహ పః. 7

కమలముల వంటి విశాలనేత్రములు గల యాకుబ్జను దూరమునుండియే చూచి యాకృష్ణుడు నవ్వుచు, విపరీతలక్షణాయుక్తములగు వాక్యములతో నిట్లనియె.

3. పంతువరాళీరాగము- ఆటతాళము.

ప. కామమోహిని కథయ కిన్ను నామ తే పదం

అ. కోమళాధరకరచరణపల్లవ కుముదబంధువదనకుంతలజాలే

1. తన్వ్యజ్ఞి తావకతనురియమార్ద్రవ
మతివహతిసుతరామానన్దకారిణి
అన్వహమభినవ యూవనఘనవన
మూచరసిభువన జనమనోహారిణి

2. చన్దనమృగనాభిచంపకాదికుసుమ
గన్ధనుగన్ధిత గగనదిఙ్మండలే
కందర్పరథికరథకల్పిత శుభగాత్రి
కలహంసభాషిణి కల్యాణశీలే

3. తవయాపమన్వర్థనామవిదితమిహా
భువి పౌరజానపదైరపి విపులం
శివనారాయణతీర్థశివగీతమిదమిహా
భవభయభంజన మభయద మతులం

ప. మన్మథునిమూడ మోహింపఁజేయుఁజాలునోయువతీ! నీపేరేమి, చెప్పుము.

అ. కోమలములగు హస్త, పాద, అధర పల్లవములును, చంద్రబింబము వంటిముఖమును, విస్తారములగు తల వెండ్రుకలును కలదానా!

1. ఓ సుకుమారశరీరా! నీశరీరము మిగులఁ జక్కఁగ నున్నది.(ఈకుబ్జ సౌందర్యవతి యైనను మిగుల పరుచశరీరము మూఁడువంకరులుగఁ దిరిగి యుండును. దీనికి త్రివక్రయనియుఁ బేరుగలదు.) సకల జనులకును మోహముఁ

గలిగించుచున్నవు. నీయాజ్ఞను చూచువారికి యెప్పటి కప్పటికి క్రొత్తయగు చుండును.

2. గంధము, కస్తూరి, సంపెగలు మొదలైనపుష్పములు వీని ధరించి యుండుటచే యీయాకాశమిల్లను పరిమళముచే వ్యాప్తమైయున్నది. ఓ సద్గుణవతీ ! హంసవాణీ ! మన్మథుఁడను రథికుఁడు నీ శరీరమును తనకు రథము సేర్పరచికొనినట్లు తోఁచుచున్నది.

3. నీయాజ్ఞను జూచినయెడల నేపురవాసికైనను, యే గ్రామవాసికైనను నీపేరు స్పష్టముగఁ జెప్పియును. అని యిల్లు సంసారిభయహర మగుకృష్ణ వాక్యమును నారాయణతీర్థయతి గీతముగా రచించెను.

శ్లో. హసంతం వదంతం సమీపే వసంతం
ముహు స్సంస్మరంతం తపః ప్రాక్తనం తత్,
పరప్రేమభక్త్యా ప్రభుం ప్రార్థయంతీ
స్వయం ప్రాహ చేదం వచ స్సాధు కుబ్జా. 8

ఇట్లు సగుచు నే వేవియో మాడలాడుచు, తన సమీపమున నిలుచుండి తన కుబ్జయొక్క పూర్వజన్మసుకృతమును పలుమారు స్మరించుచున్నయాసర్వ శక్తుం జూచి, నమస్కరించి తనయందు ప్రీతి నునుప వలయు నని ప్రార్థిం పుచు నాకుబ్జ యిట్లనియె.

ర. సౌరాష్ట్రరాగము - ఆటతాళము.

ప. ఏహి ఏహి విజయగోపాలబాల
పాహిహ మాం పాలయ లోకపాల

1. భువనసుందర చారువదనాబ్జ భూరికృపాలయ భూమాభిధాన
సవిత్రమండలకోటిభాస సంసృతిధృఢపాశబంధవిదళన

2. గోపరమణీజారరమణ గోవిందగుణమణిగణవరాభరణ
పాపాసురబృందనిర్వ్రణ పరమపావనచరిత పాతకహరణ

3. గంధమాల్యాది గృహాణ గళితభవ ఫణీంద్రగరుడవిహారణ
సుందరమమ దేహిసురతమిహాసుఖయమామిహా దేనమమభవశ

4. కలితకస్తూరికాతిలక కరధృతమురళీకలనాదరసిక[రణం
బలజితసురవైరినివహా బద్ధమాయూరపించవనజాభన

5. పరిపూర్ణానందసముద్ర పాపమహాటవీపావకరౌద్ర[యన
పరిజనకృతబహుభద్ర వరనారాయణతీర్థధృతబోధముద్ర

ప. ఓ సకలలోకేశ్వరా! విజయగోపాలా! రమ్ము, రమ్ము. నను రక్షింపుము.

1. భూమపదవాచ్యా! కరుణాసముద్రా! త్రిలోకసుందరా! కోటి సూర్యప్రకాశుడవు నీవే సంసారబంధమునుండి దొలగింపఁగలమహానుభావుఁడవు. మనోహరమగునీముఖకమలమునుండి పినాఁడవు.

2. ఓనారాయణా! గోపికాజారా! గుణంబులనియెడురత్నములే భూషణములుగాఁ గల వాఁడవగుటచే నీచరిత్ర మతిపవిత్రము. నీవు రాక్షసులసంహరించి, పాపములఁ దొలగించి సకల లోకముల రక్షింతువు.

3. ఓసుందరాకారా! భవవిదూర! ఈగంధమాల్యాగులఁ గ్రహింపుము. ఓశేషశయనా! గరుడవాహనా! నాకు సురతమునిచ్చి యానందపరపుము. ఓదేవా! నను దయఁజూడుము.

4. కమలములనంటి విశాలనేత్రములతోనొప్పు ముఖమున కస్తూరీ తిలకము శోభిల్ల నెమలిపించముల నాభరణముగధరించుకొని వేణుగానామృతము వర్షించుచు మనసున కానందముఁగలిగించుచున్నావు. రాక్షసులనెల్ల నద్భుత మగుబలముచే మర్దించి లోకముం గాపాడ నున్నావు.

5. పరమానందసముద్రా! సర్వవ్యాపకా! పాపారణ్యదవానలా! నీవు భక్తులకు సకలశుభముల నొసంగుదువు. నారాయణతీర్థయతి స్వానుభవపూర్వక ముగ నిన్నుఁ దెలిసికొని యున్నాఁడు.

శ్లో.సర్వాంగసౌన్దర్య సుధాపగాయా
మపారసంసారవిశోధికాయాం,
కంసద్విషస్తస్య సుఖం చరంతీ
కుబ్జామనోవృత్తి రతన్నివృత్తా. 9

సంసారమనియెడు బురదనుకడిగి వైచునట్టి శ్రీకృష్ణశరీరసౌందర్యమని యెడు నమృతప్రవాహమున మునింగి, మజ్జనోన్మజ్జనములనాచరించుచు నాకుబ్జ యొక్కమనసు వెనుకకు మరల లేకుండెను.

శ్లో.ఆకర్ణ్య కుబ్జావచన మాశ్చర్యం తా మనిందితాం,
అకరో త్కరసంస్పర్శా దమరీం సుందరీం హరిః. 10

అప్పు డాకృష్ణుఁడును పరమాశ్చర్యకరముగ నాకుబ్జ చెప్పినమాటలవిని, యా ప్రియురాలి సద్గుణములకు మెచ్చెను. ఆమెను, గంధమాల్యాదుల స్వీకరించిన పిదప (తన) హస్తముతో స్పృశింపఁగా, నాయువతియు దేవాంగనయట్లు త్రిభువనసుందరి యయ్యెను.

శ్లో.రిరంసయా తేన సాకం కుబ్జా సా కామ మోహితా,
పీతాంబరధరం శ్యామం మధురం ప్రాహ మాధవం. 11

ఇట్లు దివ్యసుందరియై, యాకుబ్జ మన్మథునిశరములకు లోనగుచు నా కృష్ణునితోఁ గ్రీడింపనలయు ననునిచ్ఛ యధిక మగుచుండ, నీలవర్ణం డగున పీతాంబరునిఁజూచి మనోహరముగ నిట్లనియెను.

౫. కాపీ (భైరవీ) రాగము - ఆటతాళము.

ప. మాధవమేరతిం దేహి-నాథనాథ మాధవ మే రతిం దేహి
అ. మధురాధరబింబ ధన్యేయం మాననీయా త్వయా నూనం
1. దీనజనదయాఘన దేవకీవరనందన
మానినీమానభంజన మదనమదన
మునిమనోనికేతన మోహతిమిరనిధన
కనకమయపరిధాన కలితనిఖిలభువన

2. న త్యజామి చేలాంచలం నాథ తవ సురతిమూలం
అతినీలఘననుందరం ఆనందలీలం
సత్య మాశాస్మి గోపాలం సత్యకామాదిగుణజాలం
భృత్యవర్గపరిపాలం బలభద్రానుజం శౌలం
3. తరణికోటికిరణ తామసగుణనిర్హరణ
తారకముక్తాభరణ దాసపోషణ
దూరితదుర్జనగణ దోషరహితచరణ
వరనారాయణతీర్థ వర్ణితనిజచరణ

ప. ప్రభువులకు ప్రభువగు నోనారాయణా ! నాకు సురతము నిమ్ము.

అ. నీయధరామృతరసమునిచ్చి నను ధన్యుంజేయుము. అవశ్యము నన్ను మన్నింపవలయును.

1. నీవు సకల ప్రపంచములకును సృష్టికర్తవై, యజ్ఞానముల నశింపఁ జేయువాఁడవై, మానుల హృదయములందు సర్వకాలమును నివసించుచుందువు. ఓ దేవకీపుత్రా ! పీతాంబరా ! మన్మథ మన్మథుండ నగునినుం జూచినచే యువతి యనురాగముఁ జెందకుండునా ? నీకును దీను లగు వారివిషయమున దయ మిక్కుటము.

2. ఓనాథా ! నీవస్త్రమును విడువను. నీలమేఘశ్యాములుండవును, సత్యకామత్వాదికల్యాణగుణములచే నొప్పుచున్న వాఁడవును, విలాసముచే బలభద్రునకు తమ్ముఁడవుగ, గోపాలబాలుఁడవుగ జనించిన వాఁడవును అగు నోభక్తరక్షకా ! ప్రమాణముఁ జేయుమన్నాను. నీవు నాను సురతము నొసంగువఱకు నీవస్త్రమును విడువను.

3. సూర్యకోటిప్రకాశా ! నీవు దోషరహితుఁడవు. నిన్నాశ్రయించిన వారల తమోగుణమును బోఁగొట్టి యుద్ధరింతువు. ముక్తామయము లగుభూషణములధరించియున్న యోకృష్ణా ! నారాయణతీర్థుఁ డెప్పుడును నీపాదములఁ గీర్తింపుచుండును.

శ్రీకృష్ణుఁడు కువలయాపేడాదుల వధించుట.

శ్లో. ప్రార్థిత స్తవినయా కృష్ణ స్తాం సమాధాయ సత్వరం,
బలా త్కువలయాపీడం కుంజరం నిజఘాన సః. 12

ఇట్లు ప్రార్థించుచున్న కుబ్జ నొకవిధముగ సమాధానపఱచి యవలకుఁ బోయెను. అచట కంసునిచే, తనను (కృష్ణుని) వధించుటకై సర్వసన్నాహములతో నిలువఁబడియున్న కువలయాపీడమను గజమును వధించెను.

శ్లో. హత్వా ముష్టికచాణూరౌ ధనుర్భంగం విధాయ చ,
సాగ్రజో మాతులసభాం ప్రవిష్టో గీయతేఽమరైః. 13

పిదప చాణూరుఁడు, ముష్టికుఁడు అనుపెట్టినారు తనపైకిరాఁగా వారల వధించి యాగశాలయందు నుంపఁబడి పూజింపఁబడుచుండినధనస్సును విరచి బలరామసహితముగ కంససభనుఁ బ్రవేశించెను. అప్పుడు దేవత లాహరి నిట్లని వినుతించిరి.

దేవతలు కంససభం జేరిన శ్రీకృష్ణు నుతించుట.

ఆ. శంకరాభరణరాగము - ఆటతాళము.

ప. అవలోకయత శ్రీగోవిందం భోభోభూమావవలోకయత
అ. నవజలధరశ్యామం నందితబలరామం
1. భువనసుందరాకారం భూరికరుణాకరం
అవనీభారసు రారివిదారం
ననముక్తామణిహారం నానావిధవిహారం
ధ్రువపదవిధాతారం దూరితసంసారభారం
2. మల్లచాణూరమథనం మత్తమాతంగనిధనం
ఫుల్లపంకజదళ సన్నిభనయనం
వల్లవాంగనామదనం వాసుదేవాభిధానం
కల్లోలమాలిశయనం కంసేభకేసరిణం
3. ఏకాంతద్వైవతం యాదవాబ్ధిసముదితం
శ్రీకాకుళనగరీ శ్రీభూమిసహితం

నాకవల్లభగీతం నారాయణతీర్థరచితం
వికటమోహారహితం విజయగోపాలమనితం

ప. ఓమిత్రులారా! ఆనారాయణునిఁ జూడుఁడు. భూమిపై విహరించుచున్నాఁడు.

అ. నీలమేఘశ్యాముఁడై, బలరామునకానందము గల్గించునాఁడై యున్నఁ.

1. ఆదయాసముద్రుఁడు సంసారముతో సంబంధమేమియు లేనివాఁడయ్యు, మోక్షము నొసంగువాఁడయ్యు, రాక్షసులసంహరించి భూభారముం దీర్చుటకై, త్రిలోకసుందరుఁడై, ముక్తాహారములు మొదలగుభూషణములుఁ దాల్చి భూమిపై స్వేచ్ఛగ విహరించుచున్నాఁడు.

2. గోపికాజనమన్నఁడును, కమలనేత్రుఁడు సగునావాసుదేవుఁడు కువలయాపీడమను గజమును, చాణూరముష్టికులను మల్లులను వధించెను. ఆక్షీర సముద్రశయనుఁడు కంసుఁడను మదగజమునకు సింహమగుచు సభయందుఁ బ్రవేశించుచున్నాఁడు.

3. యాదునంశమును సముద్రమున జనించిన యీగోపాలుఁడే ముఖ్య దైవము. మోహరహితుఁడనియు, లక్ష్మీభూమిసహితుఁడై శ్రీకాకుళమున నివసించుచున్నాఁడనియు, దేవేంద్రుఁ డిమ్మహత్తుని వినుతించె నని నారాయణతీర్థుఁడు రచించెను. (ఈగీతమువలన నారాయణతీర్థునినివాసము శ్రీకాకుళమని యూహింపవచ్చును.)

శ్లో. అవరుహ్యాసనా ద్వీరః కంసో రంగగతః ఖలః,
యుద్ధాయ సహ కృష్ణేన స్మరన్ ప్రాగ్దేవభాషితం. 14

ఇట్లాకృష్ణుఁడు సభను (నడుమ నొకమల్లరంగము నేర్పఱిచి ఆకంసుఁడు, చుట్టును జనులందఱు కూర్చుండి చూచుటకు తగిన సన్నివేశమేర్పఱిచి యుండెను. ఆదియే యిచ్చట సభయని చెప్పఁబడినది. ఆసభాద్వారమునసే

కునలయాపీడమును, చాణూరముష్టికులను ఉండిరని తెలిసికొనవలయును.) బ్రవేశింపఁగానే కంసుఁడు తనయాసనముపైనుండి దిగి యమ్మహాత్మునితో యుద్ధముచేయుటకై రంగస్థలమునకు వచ్చెను. మొట్టమొదట, నాకాశవాణి చెప్పిన వాక్యములను దలంచి, తన మరణమును నిశ్చయించుకొనినను, వీరుఁడగుటచే నాదుష్టుఁడు యుద్ధముచేయుట యావశ్యకమని తలంచెను.

కంసవధ.

శ్లో. హతః కంసారిణా కంసః సంసారభయహారిణా,
శౌరిణా హరిణా యుద్ధే జగు స్తం సురభూసురాః. 15

ఇట్లు యుద్ధమునకు నచ్చి సంసారభయమును హరించు నాశ్రీకృష్ణునిచే నొకక్షణమాత్రమున వ్యర్థనొందెను. ఈవిషయమును దేవతలును, బ్రాహ్మణులును యిట్లు గానముఁ జేసిరి.

౭. సురటీ (భూపాళ) రాగము - ఆటతాళము.

ప. పాహి పాహి మాం పరమకృపాళో-
దేహి మేత్వయి దేవసుభక్తిం

1. అసురసంహార శ్రీవిజయగోపాల
అమరసంరక్షణ విజయగోపాల
వసుదేవతనయ శ్రీవిజయగోపాల
వాసవాదినుత విజయగోపాల

2. సంగీతలోల శ్రీవిజయగోపాల
సద్గుణశీల శ్రీవిజయగోపాల
శృంగారరసపూర విజయగోపాల
శ్రితజనపాల శ్రీవిజయగోపాల

3. ధీరగుణాధార విజయగోపాల
ధేనుకాదిహరణ విజయగోపాల
నారదమునిగేయ విజయగోపాల
నారాయణతీర్థ విజయగోపాల

ప. ఓదయామయా! స్వప్రకాశస్వరూపా। నన్‌బ్రోవుము. నాకు నీయందు నిశ్చలభక్తి నొసంగుము.

1. ఓవసుదేవపుత్రా ! గోపాల! నీవు రాక్షసులనుసంహరించి, దేవతలను రక్షించి యింద్రాగులచే స్తోత్రము చేయఁబడుచుందువు.

2. ఓసామగానలోలా! సద్గుణాకరా ! విజయగోపాలా ! శృంగారరస ప్రవాహమువలె నీరూపము సకలజగన్మనోహరముగనున్నది. నీవాశ్రితులపరిపాలింపఁ గంకణముగట్టియున్నావు.

3. ఓవిజయగోపాలా ! నీవు మిగుల ధైర్యనంతుఁడనియు, సకలసద్గుణసముద్రుండవనియు, నారదాదులచే సర్వకాలములయందును గానము సేయఁబడుచున్నావనియు, నారాయణతీర్థుఁడు వినుతించుచున్నాఁడు.

శ్లో. మథురాయాం హతే కంసే మాధవేన మహాత్మనా,
వవృషుః పారిజాతాది పుష్పా ణ్యాకాశత స్సురాః. 16.

ఇట్లాశ్రీకృష్ణుఁడు మథురాపురమున నాకంసుని వధింపఁగానే దేవతలందఱు నాకసమునుండి పారిజాతాదిపుష్పములఁ గురిపించిరి.

శ్లో. అనంతకల్యాణగుణాభిరామౌ
దురన్తసంసారతమోవిరామౌ
నిరంతరం సంస్మరతోఃస్వపిత్రో
రథాంతికంసమ్యగవాప్తవంతౌ. 17

ఇట్లు కంసవధ ముగిసినపిదప సంసారాంధకారమును నివర్తింపఁజేయఁ జాలునాకల్యాణగుణసముద్రులు రామకృష్ణులు, సర్వకాలములయందును తమునే ధ్యానించుచుండినతల్లిదండ్రులకడకుఁ బోయిరి.

శ్లో. పరిష్వ జ్యాంక మారోప్య మూర్ధ్న్యపాఘ్రాయ సాదరం,
దేవకీనసుదేవౌ తౌ వాశిషం చక్రతు ర్ముదా. 18

ఆ దేవకీసనుదేవులును తమపుత్రుల నాలింగనముఁ జేసికొని, తొడపైఁ గూర్చుండఁబెట్టుకొని మూర్ధాఘ్రాణముఁ జేయుచు నాశీర్వాదము లొనర్చిరి.

శ్లో. జగతీపతిరపి భగవా న్యదుపతిబంధు స్సుబంధు రఖిలాత్మా,
హరి రథ మధురానగరీనరపతి మానందయ న్స తత్రాస్తే.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం కంసనిర్హరణంనామ దశమతరఙ్గః.

సర్వాత్మకుఁడై, సకలజనబంధువై యున్నయీభగవంతుఁడు తాను సకలలోకేశ్వరుఁ డైనను, మధురానగరాధిపతి యగునుగ్రసేనుసను నానంద మును గల్గించుచు ఆపురమునసే నివసించుచుండెను.

ఇది దశమతరఙ్గము.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి.

ఏకాదశతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. శ్రీకృష్ణస్య ద్వారవతీప్రవేశాఖ్యం చరిత్రకం,
వర్ణ్యతేఽత్ర మహాచిత్ర మేకాదశతరంగకే. 1

ఆదౌ గోప్య స్తతః కృష్ణ స్తదనంతర ముద్ధవః,
సమాధానాయ గోపీనా ముద్ధవప్రేరణం తదా. 2

గోపికోద్ధవసంవాదః పునః కృష్ణస్య దర్శనం,
విద్యాభ్యాస శ్చ విధినా గురో ర్వాంఛితపూరణం. 3

జరాసంధేన సంగ్రామ స్తస్య సేనానిబర్హణం,
తతో గుహాప్రవేశ శ్చ నిధనం యవనస్య చ. 4

ముచుకుందస్తుతి శ్చైవ కృపయా తత్ప్రసాదనం,
ద్వారకాయాం ప్రవేశ శ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః. 5

ఈపదునొకండవ తరంగమునందు మిగుల విచిత్రముగుద్వారకాపుర ప్రవేశ కథ వర్ణింపఁబడును. కృష్ణునిఁగూర్చి విచారించుచు గోపికలు గోకుల మునఁ బరితెపించుటయు, శ్రీకృష్ణుఁడు వారింగూర్చి యుద్ధవునితో విచారించు టయుఁ, వారి సమాధానపరుప నయ్యుద్ధవుని గోకులమునకుఁ బుత్తెంచుటయు, గోపికోద్ధవులసంవాదంబును, ఉద్ధవుఁడు మరల శ్రీకృష్ణునిఁ గాంచుటయు, శ్రీకృష్ణుఁడు విద్యాభ్యాసముకొఱకు ఆవంతీపురమునకుఁ బోవుటయు, గురుని యభీష్టమును నెఱవేర్చుటయు, జరాసంధునితోయుద్ధముఁజేసి, వానిసైన్య మును సంహరించుటయు, ముచుకుందుఁడున్నపర్వతగుహలో ప్రవేశించుట యు, అచట కాలయవనునిమరణంబును, ముచుకుందుఁడు స్తోత్రముచేయుట యు, వాని ననుగ్రహించుటయు, అంత ద్వారక యనుపట్టణమును నిర్మించి బంధుసహితముగ నందు ప్రవేశించుటయు ననునది యిందలి కథాసంగ్రహము.

గోపికోద్ధవసంవాదము.

ఉద్ధవాగమనమ్.—

ద. నాదనామక్రియారాగము - ఆదితాళము.

ఉత్సాహం సర్వభూతానాం ఉగ్రకంసాదినిధనం
ఉచ్చై రనుగాయంగాయం ఉద్ధవోఽయం విరాజతే

సమస్తభూతములకును ఉత్సాహము నొసంగుచు, క్రూరుల లగుకంసా దులసంహరించి లోకోపకారము సేయుచు నున్నయా శ్రీకృష్ణునిఁ గూర్చియుద్ధ వుఁ డనునొకభక్తుఁడు సర్వకాలములయందును గానముసేయుచుండెను.

శ్లో. సమాధానాయ గోపీనాం గోవిందేన ప్రచోదితః,
ఉద్ధవో గోకులజనైః పృష్టః ప్రత్యాహ కౌశలమ్. 6

ఆయుద్ధవునిఁ బిలచి శ్రీకృష్ణుఁ డొకనాఁడిట్లనియె. గోకులమున నుండు గోపికలు నావిషయమున మిగులఁ జింతించుచుందురు. కావున నీవు వారికడకుఁ

బోయి వారి సమాధానపఱచి రమ్ము అని యిట్లు కృష్ణుఁడాజ్ఞాపింపఁగానే ఆ యుద్ధవుఁడు గోకులమునకుఁ బోయి తన్నడిగినవారికెల్ల కృష్ణునకుశలము నితిం గించెను.

శ్లో. నందాద్యై స్తోషిత స్తత్ర మాధవోక్తిం నివేద్య చ,
సంతం రహసి గోప్య స్తం ప్రాహు ర్మధుపకల్పితమ్. 7

నందుఁడు, యశోద మొదలగుబంధుజనులందఱతోను శ్రీకృష్ణుఁడు చెప్పి పంపినవాక్యముల వేఱు వేఱు నితింగించెను. ఇట్లా యుద్ధవుఁడు గోకులమున నెసించుచుండ నొకనాఁడు గోపికలందఱును నొకతుమ్మపై బెట్టి యుద్ధవునితో నేకాంతమున నిట్లనిరి.

భ్రమరగీతలు.

౨. కల్యాణి (సావేరి) రాగము - ఆటతాళము.

ప. మధుప మధుప దూతం మన్యే త్వాం మాధవీయమధునా
అ. మధురాపురనారీ వదనాంబుజ
మకరన్ద మాకలయ మాయాహి యాహి యాహి
1. మధుప మధుపూరితం మాధురీనదనకమలం
మాధవభాస్కర మహితకరకలితం
అధునా యాదవకరుణా సుధయాసమ్ల్లసితం
కథయ కథయ కిమిహ కామయ కలయ కామం
2. భ్రమర భ్రామ్య మకరందసంభృతేషు
పావనగోవింద పదచిహ్నితేషు
కమనీయమధురా కాంతారపాదవేషు
కిమపి మాధవవృత్తం కేన వాదరణీయ మిహ
3. అల మసితసఖ్యేన స్మితభాషణే నాలం
చల చంచలస్వభావ చంచరీక
పరికలయ మాధవం బహు ధామరగీతం
వరనారాయణతీర్థ వరదం విజయగోపాలం

ప. ఓతుమ్మెదా ! నీవు శ్రీకృష్ణుని దూతవని తలంచుచున్నాము.

అ. నీవిటకు రాకుము. మధురాపురవాసు లగుస్త్రీలవదనకమలమకరందము నాస్వాదింపుము. పొమ్ము. ("వారికడ దూత్యమును జేయుము. మాకడకు రావల దు." అనుట).

1. ఓ భ్రమరమా ! మధురాపురస్త్రీలముఖకమలములు స్వభావముగనే మక రందముతో నిండియుండును. (మనోహరముగానుండు ననియు, మద్యము తో నిండియుండునని భావము.) ఇపుడు శ్రీకృష్ణుఁ డనునూర్యునికిరణములు సోకుటచే మిగులఁ బ్రకాశించుచున్నవి. ఆయదుకుంజరునిదయామృతముచే పెంపఁబడుచు, మిగుల నభివృద్ధి నొందుచున్నవి. నీవు యథేష్టముగ నాపద్మము లందు విహరింపవచ్చును. ఇట్లుండ నీకిటకు రా నేమిపని? చెప్పుము.

2. ఆశ్రీకృష్ణుఁడు సర్వోత్తముఁడని చెప్పనెచ్చితివేమో, ఆయన చేయుపను లిచట నెవరికిఁ దెలియవు. ఆయన నాదరించువారెవరు నిటలేరు. నీకాయనయందు భక్తిఁగలిగినచో మధురాపురోద్యానములయందు సంచరించు ము. అచటిపుష్పములు అధికము లగుబూదేనియలతో నిండియుండును. శ్రీకృష్ణుఁడును సగ్వకాలములయందు నచటనే విహరించుచుండును.

3. ఓ భ్రమరమా ! నీవు చపలస్వభావము గలదానవు. నల్లనిదానవు. (అధర్మము నలుపని నిర్ణించు సంప్రదాయముగలదు కావున "నీ పధర్మాత్ముఁ డవు, లేక అపరిశుద్ధుఁడవు." అని భావము.) నీతో మాకు స్నేహ ముక్కఅలేదు. (లేక) నల్లనివాఁడగు శ్రీకృష్ణునితో మాకు స్నేహ ముక్కఅలేదు. చిఱునగవుల నగుచు నేమేమో చెప్పనవచ్చుచున్నావు. నీమాటలఁ జాలింపుము. నారాయణ తీర్థునకు వరము లొసంగుచు, దేవతలచే వినుతింపఁబడుచు నున్నయా విజయ గోపాలునియొద్దకుఁ బోయి యథేచ్ఛముగ విహరించుము.

శ్లో. శ్రుత్వా తద్గోపికాగీతం శ్రావ్యం శ్రుతిమనోహరం,
తత్తత్ర మావేదయత్ గోపీ ప్రత్యాహోద్ధవ ఉత్సుకః. 7

ఇట్లు వీనుల కింపుగలఁగ గోపికలుచెప్పినవాక్యములను విని యాయుద్ధ వుండును శ్రీకృష్ణుని యధార్థస్వరూపము నెఱింగించుచు వారలతో నిట్లనియె.

3. రేగుప్తీ (మోహనం) రాగము - ఆటతాళము.

ప. గోపీజనగోమధ్యచరంతం గోపాలం విద్ధి గోపాలం

1. అంతరంగే సతతం భాంతం ఆదిమధ్యాంతవసంతం
సంతతం సత్సు చరంతం సత్య మేకాంతం
అంతరే యోగివిచింత్యం అనుపమసకలాగమాంతం
హంత తురంతసంసారబంధ హంతారం విహరంతం

2. సంయోగవియోగవిహీనం సాధుమానసజీవనం
మాయోపాధివిదళనం మానసాసనం
కాయక్లేశాదివిహీనం కారణమానవజన్మానం [నం
భూయోభూయోవిచారై ర్యనం భూమానం భూరిమహిమా

3. బుద్ధివికల్పితభేదాభేదం బోధబాధితసర్వఖేదం
సిద్ధసంభావితసిద్ధిదం శ్రీతజనబర్హినారిదం
బుద్ధముక్తసిద్ధవేద బోధితానందమోదం
సిద్ధనారాయణతీర్థ సేవితశ్రీపాదం

ప. గోపికాజనులనడుమను, గోసమూహములమధ్యప్రదేశమునను విహరించుచుండిన యాగోపాలుఁడు ఈ సకలభూలోకమును పరిపాలించుటకు వచ్చినవేదవేద్యుండని యెఱుంగు(ఁడు)ము.

1. ఈ ప్రపంచమునకు ఆదియు, మధ్యమును, అంతమును ఈ మహాత్ముఁడే. సకలజనులమానసములందును సాక్షీస్వరూపముతోఁ బ్రకాశించుచు సత్తామాత్రస్వరూపుఁడై, అద్వితీయుఁడై, వేదాంతవాక్యములచే బాగుగ సిద్ధాంతము చేయఁబడి యోగిజనులచే జీవాభిన్నస్వరూపముతో ధ్యానింపఁబడుచు, ఆశ్రితులసంసారబంధముల ద్రుంచివైచును, విహరించుసాధుధన పక్షపాతి యీయనయే.

2. యేవస్తువులతోఁగాని సంబంధపడుటయును, సంబంధపడకుండుటయు, నీమహాత్మునకు లేవు. ఈ సర్వవ్యాపకుఁడు సకల జనుల మనసునందు

నున్నాఁడు. శరీరము, అజ్ఞానము మొదలగు పంచక్లేశములు. (అవిద్య, అహం కారము, రాగము, ద్వేషము, యిది నాది యని యభిమానించుట అను నీయైదును క్లేశము లనఁబడును.) లేనివాఁడైనను, సత్పురుషులగువారి మాయాబంధ ములఁ దొలగించి యుద్ధరించుటకై, వారి మనసుల కానందము గలిఁగించుటకై ఆనుసారత్తుఁడు మాయామానుషరూపమునుఁ దాల్చియున్నాఁడు కాని సామాన్య మనుష్యుఁడుకాడు. కావున నో గోపికలారా! మీ రాపురుషోత్తముని యద్భుత ప్రభావమును బాగుగ విచారించి ఆయనను నారాయణునిఁగా దెలిసికొనుఁడు.

3. ఆపురుషోత్తముఁడు జీవునికంటె భిన్నుఁడని కొందఱును, కాఁడని కొందఱును, తమతమబుద్ధి ననుసరించి వికల్పించుచున్నారు. యథార్థమును విచా రించిన వానికి భేదాభేదములు రెండును లేవు. నిత్య, ముక్త స్వరూపుఁడు జ్ఞానాత్ముఁడు, స్వతస్సిద్ధుఁడు, (సర్వకాలములయందు నొకటే విధమగుస్వభావ ముతో నుండువాఁడు. ఈ విషయమునంతయును వేదము స్పష్టముగ బోధించు చున్నది. ఆ పరమానందస్వరూపుని బాగుగ నెఱిఁగిన సకలదుఃఖములును శాంతి నొందును. ఆశ్రితజనులనెడుమయూరములకు మేఘమునంటివాఁడని యెఱిఁ గియే, అణిమాదిసిద్ధులు గలమహానుభావులు అవ్యయుని తమచిత్తముల ధ్యానిం చుచు తదనుగ్రహమువలన నిష్టసిద్ధులఁ బొందుచున్నారు. నారాయణతీర్థుఁ డును అమ్మహాత్మునిపాదముల సేవించి మోక్షమొందెను.

శ్లో. విగళితభయశోకా విద్యయా లబ్ధతత్త్వాః
కథ మపి పరతత్త్వే స్థాపయిత్వా మనాంసి,
ముహు రపి పరభక్త్యా విశ్వవంద్యే ముకుందే
మధుకరపగిక్షప్తం తం ప్రతి ప్రాహు రిష్టం. 8

ఇట్లు ఉద్ధవుఁడు చెప్పిన వాక్యములనువిని జ్ఞానమునొంది కృష్ణుని యథార్థతత్త్వమును స్మరణకుం దెచ్చుకొని యా గోపికలు తమకుఁ గలిగిన భయమును, పరితాపమును పవలి యెట్లెట్లో మనసులను పరమాత్మునియందు నిలి

పిరి. త్రిలోకవంద్యుఁ డగునారాయణునియం దధికమగు భక్తిగలవార లగుటచే నయ్యుద్ధవునిఁ జూచి మునుపటివలెనె తుమ్మెదపై మిషఁబెట్టి యిట్లనిరి.

ర. ధన్యాసీరాగము - త్రిపుటతాళము.

ప. కిము రాజ తే రాజసదసి

అ. కుముదగణేషు కోటికోటిసంఖ్యా కేషు
కుముదబంధు రివ కోటిమదన ఇవ

1. మధుపకులవతంస కథయ మధుమాధవచగిత మిహా
మధుకరాచారరసికోఽథమాధవో విజయ తే
కథ మపి కదా కిం స్మరతి న స్సదసి రహసి
కిము కుశలీ వనమాలీ సుగుణశాలీ

2. స్మరతి కి మథ బృందావనభువి
పరమరహసి నిశి ముదా పరయా యత్సుకృతం
సరళముగళీరవసుధయా సమాకృష్ట
సురవనితాగణసరససంగీత మిహ

3. కతి కతి సంతి న కలహంసగతయః
తత్పరిచర్యావిధానైకకుశలాః
త దిహ నన స్మర తీతి సాధు విదిత మిహ
త దల మసితసంగవార్తయా విఫలయా

4. మధురానగరీనారీమధురసంగీతరసికే
మాధవే వసతి మధురాయాం మధురం
వందిమాగధై రధికం గీయతే గీతం జయ హే
గోపికాజార గోపీనా థేతి న హి కిం

5. సృతపంచదశకలాచంద్ర ఇవ జీవామో
ధ్రువకలయా వయ మధునా

ఇతి మధుసూదనం వద యాహి మాధవం
ప్రతి నారాయణతీర్థప్రత్యగాత్మాన మసితం

ప-అ. అనేకకోట్ల సంఖ్యలుగలకలువలలో చంద్రునివలె కోటిమన్మథుల సముదాయమువలె నా శ్రీకృష్ణుఁడు రాజసభయందు ప్రకాశించుచున్నాఁడా?

1. సద్గుణవంతుఁ డగునా తులసీమాలాభూషణుఁడు, శ్రీకృష్ణుఁడు క్షేమముగనున్నాఁడా? మధురానగరమునందలిభామినుల యధరసుకరందము నాస్వాదించుచు, భ్రమరముంబోలె విహరించుచున్నాఁడా? సభయందుఁగాని, యేకాంతమునఁగాని, మమ్మెపుడైనస్మరించునా? ఓ మధుకరశ్రేష్ఠమా! యీ విషయముల నెల్ల మాకుం జెప్పుము.

2. నాఁటిరాత్రి బృందావనమునం దేకాంతమున చేసినవేణుగానము, రాసక్రీడయు, నెపుడైనస్మరించునా? ఆసంగీతమును విని దేవతాస్త్రీలుగూడ నపు డవ్విభునిఁ జూడవచ్చిరి.

3. ఆయనకు మేమెట్లు జ్ఞాపమునకువత్తుము. ఆ మధురాపురమున నా యనకు నేనఁజేయుటకు కలహంసగమన లెందఱో యున్నారు. కావున నమ్ముం గూర్చి యాయన యొకప్పుడైనను దలంపఁ డనుట నిశ్చయము. ఇఁక నా యనుగూర్చిన వృత్తాంతము (లేక) ప్రశంస మాకేల?.

4. అయిన నొక్కటి యడిగెదము. ఆ శ్రీకృష్ణుఁ డిప్పుడు మధురాపుర మునందలి స్త్రీలగానమున కానందించుచు, మమ్మునుఱచి యప్పురమున నివసిం చిన నివసించుఁగాక. నందిమాగధులై నను "ఓగోపికాజారా! గోపీనాథా! నీవు విజయము నొందుము" అని గానముల సేయుటలేదా?

5. మేము, పదునేనుకళలనుక్షీణింప నొకకలతో నిలిచియుండుచంద్రుని వలె జీవమాత్రావశేషులమై బ్రతికియున్నాము. (పరబ్రహ్మపూర్ణుఁడు గావున నాజీవుఁడొక్కఁడు మాత్రము నశింపక మిగిలియున్నాఁడనుట.) నారా యణతీర్థుఁడే జీవనరూపముగ ధ్యానింపఁబడుచున్న("తత్త్వమసి" అని ధ్యానింపఁబ డుచున్నదనుట.) నీలనర్తుఁ డగునా శ్రీకృష్ణునియొద్దకుఁ బోయి యీవృత్తాంత మునుఁ జెప్పుము.

శ్లో. దత్తోత్తర స్సమాధాయ గోపీబృందం స చోద్ధవః,
పున ర్వివేశ మధురానగరీం హరిమందిరమ్. 9

ఇట్లుగోపికలు చెప్పుచున్న వాక్యములను విని, వారికి సమయోచితము లగును త్తరములనిచ్చి వీడ్కొని, యాయుద్ధవుఁడు మరలి మధురానగరమునకు వచ్చి శ్రీకృష్ణుని గృహమునకుఁ బోయెను.

ఉద్ధవుఁడు గోపికలమాటలఁ గృష్ణున కెఱిఁగించుట.

శ్లో. మధురిపుంమధురాపురనాయకం
సమధిగమ్యసచోద్ధవనామకః,
రహసిగోపవధూపరిభాషితం
మధురమాహమనోభవరూషితమ్.

అంత నేకాంతమున నాకృష్ణునితోఁ గలసి, గోపికలు కామోద్రేకమున తనతో నేకాంతమున చెప్పినమాటల సన్నిటి మధుర మగురీతి నాయనకు విన్నవించెను.

ఋ. కాంభోదీరాగము - ఆదితాళము.

ప. ఇతి వదతి హి గోపీ-గోపాలకృష్ణ ఇతి వదతి హి [హితాః
అ.నతయోనుతయఃస్మృతయఃకృతయః-ప్రతిపదమస్మాభిస్తవయివి
1. మధురం మధురానగరీ నారీ-మధురం గాయతి మధుసూదన తే
అధునా మాధవతవకీయదస్మత్ -కృతిభిర్నుతిభిర్నతిభిఃస్మృతిభిః
2. నందముకుందం పరమానందం - మందస్మేరసుధావదనేందుం
బృందావనభువిసంతంవందే-స్మారంస్మారంవారంవార[సంతం
3. శ్రుతయస్స్మృతయఃకథయంతితావ్ం - సుధియఃస్వాంతఃకరణే
త దపి మనో మే నందకిశోరం - స్మరతిహాయునతీకరిణీకలభం
4.మణినాయకమణిరపిపరమధునా-గుణయోగేసతికాచమణీనాం
మతకమణి రపి మధ్యేఘటితో - గణనీయఃకిం న హి కాచేషు

5. ఇతి గోపీజనకథితం ప్రథితం - నిజజనకథితం విదితం హరిణా
యతినారాయణతీర్థగ్రథితం - గురువరకరుణాభరితం గీతం

ప. ఓగోపాలకృష్ణా ! గోపికలు నీతో నిట్లువిన్నవించుకొనుచున్నారు. (ఈగీతమున గోపికలే యెదుటనుండి చెప్పుచున్నట్లు న్యాయఁబడియున్నదని తెలుసుకొనవలయును. పల్లవిమాత్రము ఉద్ధవుని వాక్యము.)

అ. మేము (గోపికలు) అనేకవందనము లాచరించుచున్నాము. పలు మాఱునినుంగొనియాడుచున్నాము. సర్వకాలములందును ధ్యానించుచున్నాము. సర్వకర్మలను నీకు సమర్పణముగా నాచరించుచున్నాము.

1. ఓమధుసూదనా ! ఎక్కిలి సుందరులగుమథురాపురస్త్రీలుమనోహరముగ నిను గానముసేయుచున్నారు. ఇక మానమస్కారములతోఁగాని, స్తోత్రములతోఁగాని, మాధ్యానములతోఁగాని, మాకార్యములతోఁగాని నీకేమిపని. మేముచేసిన నెంత ? చేయకున్న నెంత ? నీచిత్తమన్యాయత్తమైనది.

2. అయినను, ఓపరమానందస్వరూపా! నందకుమారా ! చిఱుసగవుతో రాజిల్లుమాననముతో, బృందావనమునందు విహరించుచున్నసమయమునందలి నీయాకారమును మాటిమాటికి స్మరించుచు, మేమువిన్నవించుచునే యున్నాము. నమస్కరించుచునే యున్నాము.

3. ఓనందకుమారా! నీవు మనసునందే యున్నావని వేదములును, స్మృతులును చెప్పుచున్నవి. అనుభవజ్ఞులగు మహానుభావులును చెప్పుచునే యున్నారు. అయినను, మామనసుమాత్రము అట్లు తృప్తిఁ జెందియుండుటలేదు. మమ్ము (గోపికలను) ఆనందపఱచిన నీసుందరాకారమును సర్వకాలములయందును ధ్యానించుచునే యున్నది. (నిరాకారమగురూపమునువిడచి నీలమేఘశ్యామలవర్ణమును, పీతాంబరము, కౌస్తుభము మొదలగుభూషణములు గలసాకారరూపమును మామనసు ధ్యానించుచున్నది అనిభావము.)

4. సామాన్య మగుపూసయైనను నాయకమణిగా నుపయోగింపఁబడునేని గౌరవమునొందును. హారములో లేకున్నను దానికిట్టి గౌరవములుకలుగుచున్నదని నిఁక హారమునగూర్చుఁబడిన మరకతమణికి గౌరవముకలుగదా?. హారము

నందున్నవి గాజుపూసలై నగుఁ గాక. కావున నోమహాత్మా! మేమెట్టివారలమై నను నిష్పటికిఁ బనికిరాకున్నను గౌరవపాత్రుఁడ వగునినుఁదలంచుటకూడఁ దప్పగునా? అంతమాత్రముకూడ మేము నోచుకొనలేదా.

5. ఇట్లు గోపికలుచెప్పిరని యుద్ధవునిపలన శ్రీకృష్ణుఁడు తెలిసికొని యెను. గురుకరుణచే నారాయణతీర్థుఁడును యీగీతమును రచించెను.

శ్లో. నిత్యసిద్ధాగమజ్ఞోఽపి భగవా న్బలరామతః,
విద్యార్థీ లోకశిక్షార్థం సాందీపనిమునిం గురుమ్. 11

అంతి నాభగవంతుఁడు నిత్యము లగువేదములెల్ల నెఱిఁగినవాఁడైనను, లోకములకు సదాచారములను నేర్పుటకై, (గురువునకు శుశ్రూషచేయునాచారమును నేర్పుటకై) బలరామునితోఁగూడి సాందీపిని మహాముని యొద్దకు విద్యార్థియై పోయెను.

→ రామకృష్ణులు సాందీపనియొద్ద విద్యాభ్యాసము సేయుట. ←

సాందీపినే రాగమనం గీయతే.—

ఋ. నాదనామక్రియారాగము - ఆదితాళము.

నిష్పన్నవేదవిజ్ఞానో నిత్యం స్వాధ్యాయతత్పరః
శిష్యోపశిష్యసేవితో సాందీపిని ర్విరాజతే

సకలవేదార్థతత్త్వములనెఱిఁగి యెప్పుడును వేదాధ్యయనముఁ జేయుచు శిష్యులతోను, ప్రశిష్యులతోను గూడియుండు సాందీపినియనునొకముని యవంతీపట్టణమునఁ గలఁడు.

అథ విద్యాగ్రహణమ్.—

శ్లో. గృహీతవిద్యో భగవాన్ బలరామసహాయవాన్,
గురుం ప్రసాద్య విధినా స తస్థౌ బ్రహ్మచారిభిః. 12

ఆసాందీపినిమునిని నాశ్రయించి, బలభద్రసహితుఁడగునాశ్రీకృష్ణుఁడు బ్రహ్మచారులతోఁగూడి సకలవిద్యల నొక్కక్షణమాత్రమున గ్రహించెను. ఆగురువునకును కోరినగురుదక్షిణ నొసంగి తృప్తిఁగలిఁగించెను. (ప్రభాసతీర్థ

మున మృతిచెంది యమలోకమునన్నున్న గురుపుత్రుని మరల బ్రతికించి గురువున కుసమర్పించెను. ఇదియే కృష్ణుఁడు గురువునకిచ్చిన గురుదక్షిణ).

౬. సారంగీ (కేదారగౌళ) రాగము - ఆదితాళము.

ప. కంసాసురసంహారణంకలయ కృష్ణ
సంసారసింధుతారణ

అ. పుంసామనన్యపురాణపురుషోత్తమ
హంసయతీశ్వరశంసితచరణ

1. పంచజనాసురపాటనకలితశ్రీ
పాంచజన్యదరపటుతరనాద
వాంఛితగురుపుత్రజీవనకారణ
మంజుళమూర్తికమాధవధృతవేద

2. వాచామగోచర వసుదేవతనయ
సదాచారపాలక దనుజాన్తక
హేచారుకమలవిలోచన భవపాశ
మోచన శతకోటిమన్మథమోహన

3. వారిజసంభవవందితపాదాబ్జ
భూరిదయారసభువననాథ
నారాయణతీర్థనతచరణాంబుజ
నానావిధలీలావినోద

ప. సంసారసముద్రమును దరింపఁజేయు నోకంసవైరీ! సకలశుభముల నొసంగుము.

అ. జీవస్వరూపా! అనాదిపురుషా! పురుషోత్తమా! సకలజగతులచేతను, గీర్తింపఁబడుచున్న నీకంటె నీప్రజలకు వేఱొకదిక్కులేదు.

1. సకలవేదముల నుద్ధరించిన యోనారాయణా! ముక్తామణిభూషణా! సాందీపినిమహాముని ప్రభాసతీర్థమున మృతి చెందినతనపుత్రుని దెచ్చియిమ్మని

నిన్నువేఁడెను. నీవును ప్రభాసతీర్థమునకుఁ బోయి యచట సముద్రునిచేఁ బూజింపఁబడి యాతనివలన గురుపుత్రవృత్తాంతమేమియుఁ దెలియక పోవుటచే జలమధ్యమునఁ బ్రవేశించితివి. మఱియు సముద్రునిప్రేరణవలన నచట నున్నపంచజనాసురునిసంహరించి వాని గర్భమునందున్న పాంచజన్యమను శంఖమునుఁగైకొంటివి. పిదప యమలోకమునకుఁ బోయి యచట నున్నగురుపుత్రునిఁ దెచ్చి గురువునకు సమర్పించితివి.

2. శతకోటిమన్మథసమానా! కమలలోచనా! నీవు వాక్కున కతీతమగు (వర్ణించుటకు వీలులేని) నాకారముగలవాఁడవయ్యును, వసుదేవ పుత్రుఁడవై జన్మించి రాక్షసులమర్దించుచు ధర్మసంస్థాపనములఁ జేయుచున్నావు. సంసారబంధమునుఁ దొలంగించుచున్నావు.

3. కరుణాసముద్రుఁడ వగునోజగన్నాథా! నీలీలలు, నీవుసేయు వినోదములు అపరితములని చతుర్ముఖుఁడు యెప్పుడును స్తుతించుచుండును. నారాయణతీర్థుఁ డెప్పుడును నీపాదములకు నమస్కారము లొనర్చుచుండును.

కాలయవనాదివధ.

శ్లో. జరాసంధస్యసైన్యాని హతాని హరిణాఽసకృత్,
నిహతఃకాలయవనో ముచుకుందముఖాగ్నినా. 13

ఇట్లువిద్యాభ్యాసమును ముగించి శ్రీకృష్ణుఁడు మధురకుఁ జనినపిదప కంసునిమామ యగుజరాసంధుఁడు మిగులరోషముతో నపరిమితములగు (ఇరువదిమూఁడు అక్షోహిణీలు) సైన్యములఁ దీసికొని పదునాలుగుమారులు మధురపై దండయాత్రఁజేసెను. శ్రీకృష్ణుఁడును నాఁడుయుద్ధమునకు వచ్చినప్పుడెల్ల వానిసైన్యములనిశ్శేషముగ వధింపుచు వానిని యాత్రము విడిచిపెట్టుచుండెను. మఱియొకప్పుడునారదప్రేరితుఁడై కాలయవనుఁడనువాఁడు తనమీఁదికి యుద్ధమునకురాఁగా, ముచుకుందుఁడను రాజర్షి శయినించియున్నపర్వతగుహలోనికివానిని మాయోపాయమునఁ గొనిపోయి తా నవ్వశ్యుఁడయ్యెను. ఆ యువనుఁడును, నెదిరించుచున్నముచుకుందునిఁజూచి, కృష్ణుఁడే తనకు భయపడి యిట్లు దొంగవేసము వేయుచున్నాఁడని తలంచి యాయనను పిడికిటంబొడచెను. ఆ ప్రేటువలన

మేల్కాంచి, రాజర్షి యుగ్రదృష్టితోఁ జూచుటయు, నాయవనుఁడు భస్మ మయ్యెను.

శ్లో. చిరసుప్తోత్థిత స్యాస్య ముచుకుందస్య పశ్యతః,
అనుగ్రహాయ భగవా నావిశ్భూతో గుహాంతరే. 14

చాలకాలమునుండి నిదురించుచుండియు, ఇట్లుమేల్కాంచి యాముచుకుందుఁ డిటునటుచూచుచుండ నాతని ననుగ్రహించుటకై, శ్రీకృష్ణుఁడు సాక్షాత్కరించెను.

శ్లో. ముచుకుందోఽపి తం దృష్ట్వా బంధహారం తథాత్మనః,
నృసింహపదసంలక్ష్యం ప్రణమ్య స్తౌతి దివ్యదృక్. 15

ఆముచుకుందుఁడును దివ్యదృష్టిగలవాఁ డగుటచేఁ దనకు సంసారబంధ విచ్ఛేదమును గావించినపురుషోత్తముఁడే ప్రత్యక్ష మయ్యెనని తెలిసికొని యాయనకు నమస్కరించి యిట్లని వినుతించెను.

౭. కాంభోజీ (కల్యాణీ) రాగము - జంపెతాళము.

1. వేదాద్రిశిఖరనరసింహమాకలయామి
విమలవిద్యుజ్జ్వలితజిహ్వం
వేదాంతవేద్యవిమలానందవిజ్ఞాన
విదళితదురంతభవమోహం త్వాం నౌమి

2. పరభావభావనాదృఢబంధహార మఖిల
సురవైరిదళనఖరనఖరం
పరిపూర్ణకరుణాసుధాసమాహ్లాదిత
ప్రహ్లాదభయహారముదారం త్వాం నౌమి

3. ఘోరసంసారతారకతారకాధిపతి
తరణిమండలకోటిభాసం
క్షీరగంభీరవారిధిమథనసంజాత
వరలక్ష్మీకౌస్తుభోల్లాసం త్వాం నౌమి

4. జగదణ్డశతకోటిజననీకళత్రమిహా
జన్మమరణాదిభయవిదూరం
నిగమమయఖగవర్యవరయానసంచార
నియతలీలామయశరీరం త్వాం నౌమి

5. మణిమయకిరీటమణిమకరమణ్డలకాన్తి
మథితదిగ్దశతిమిరభారం
అణిమాదిభూతిదమనన్యశరణార్థినాం
ఆధారమఖిలసుఖసారం త్వాం నౌమి

6. నిరవద్యగుణరత్ననిర్మలాంతఃకరణ
వరణీయవరదాననిపుణం
ధీరశివనారాయణానన్దతీర్థయతి
గూఢపరమార్థ మతికరుణం త్వాం నౌమి

1. మెఱుపువలె ప్రజ్వరిల్లుచున్న నాలుకగల వేదగిరి నృసింహస్వామిని జూచుచున్నాను. వేదాంతవేద్యా! పరమానందస్వరూపా! నిన్ను దెలిసికొనుట వలన సంసారబంధమువిడిచిపోవును, ఓమహాత్మా! నీకు నమస్కారము.

2. మిగులవాడియగు నఖములచే హిరణ్యకశిపునిఁ జీల్చి, పరిపూర్ణ మగు కరుణామృతముచే ప్రహ్లాదుని భయముఁ దీర్చి యానంద పఱిచిన యో నృసింహా! నిరుధ్యానించియొడల సంసారబంధములు దొలంగిపోవును. నీకు నమస్కరించెదను.

3. కోటిసూర్యబింబములును, కోటిచంద్రబింబములు నొక్కమా ఱుదయించిన నెట్టికాంతియుండునో అట్టియధికమగుకాంతితో నీయాకారము ప్రకాశించుచున్నది. ఓ సంసారతారకా! క్షీరసముద్రమును మథించుటవల్ల జనించినలక్ష్మియు, కాస్తుభమును నీ వక్షస్థలమున రాజిల్లుచున్నవి. అట్టి నీకు నమస్కరించెదను.

4. ఈసకలబ్రహ్మాండమునకు తల్లియగు నాలక్ష్మీదేవికి నాయకుండవు, జన్మము, మరణము మొదలగు భయము లేవియునులేనివాఁడవు, వేదరూపుఁ డగు గరుత్మంతుఁడే వాహనముగాఁగలవాఁడవు, అట్టి లీలామానుషవిగ్రహుఁ డవగు నీకు నమస్కరించెదను.

5. మణిమయ మగుకిరీటముయొక్కయు, మకరకుండలములయొక్కయు, కాంతిచే చీకటులను బోఁగొట్టుచున్నట్టియు, 'నీవేదిక్కు' అని దృఢభక్తితో నాశ్రయించువారలకు పట్టుగొమ్మయై అణిమాద్యష్టైశ్వర్యముల నిచ్చువాఁడవును, పరమానందస్వరూపుఁడవును అగునీకు నమస్కరించెదను.

6. సకలగుణరత్నాకరా! పరిశుద్ధచిత్తులగువారు కోరినవరములు నిల్లలో సంగునట్టియు, జ్ఞానియగు నారాయణతీర్థయతివరునిచే ధ్యానింపఁ బడుచున్నట్టియు పరమార్థస్వరూపుఁడైనట్టియు నీకు నమస్కరించెదను.

శ్లో. ఉద్ధరోద్ధర గోవింద పతితం భవసాగరే,
భీకరే శ్రీహరే కృష్ణ వృష్ణివంశసముద్భవ. 16

యాదవవంశమునందుఁబుట్టి కృష్ణుఁడనుపేరుతో మెలంగుచున్నయో నారాయణా! భయంకరమగుసంసారసముద్రమునందుఁబడియున్న నన్నుద్ధరింపుము. ఓ గోవిందా! నన్నుద్ధరింపుము.

ఇతి స్తువంతం ముచుకుంద మాదరాత్
కృపాసుధావర్షిదృశావలోక్య సః,
హితం సమాదిశ్య చ సత్వరం పుసః
వివేశ శౌరి ర్మథురా మరిందమః. 17

ఇట్లు స్తోత్రముచేయుచున్నయాముచుకుందుని దయామృతమును వర్షించుదృష్టులతోఁ జూచి, హితము నుపదేశించి, యాశ్రీకృష్ణుఁడు తక్షణమే మధురానగరమునకుం జేరెను.

శ్లో. ద్వారకానగరీ హర్మ్యశారికా గీతసారికా,
తారకోత్కలికా మానితారకా నందపూరకా. 18

శర్మదా నిర్మలధియాం నిర్మితా విశ్వకర్మణా,
తత్ర సంతం హరిం పౌరా స్తుష్టా స్తుష్టువురీశ్వరం. 19

ద్వారక యనుపట్టణమొకటి సముద్రమధ్యమునంగలదు. అందలిమేడలయందు పంజరములం బెట్టి పెంపఁబడుచుండుగోరువంకలుకూడ పరమార్థసారము వచింపుచుండును. మానులఁ దరింపఁజేయునదియు, చూచువారికి పరమానందమొసంగునదియు, పరిశుద్ధహృదయులగువారికి నిత్యసుఖము (మోక్షము) నొసంగునదియు నగునప్పురమును శ్రీకృష్ణునకై విశ్వకర్మనిర్మించెను. శ్రీకృష్ణుఁడును స్వజనసమేతుఁడై మథురను విడచి యప్పురముం జేరెను. ఆయన యచ్చట నివసించుటఁ జూచి, పురజను లిట్లని కొనియాడిరి.

౮. సావేరీరాగము - ఆటతాళము.

ప. వయం ధన్యా వయం ధన్యా
వయం ధన్యా దేవ వసుధాతలే

అ. స్వయం వ్యక్తం పరం తత్త్వం
హరిం త్వా మవ లోకయామః

1. నిఖిలలోకనిదాన నిగమబృందైకమాన
సుఖసత్యామితజ్ఞాన సురపాలన
మఖవదాదిపావన మాయయా కృతభువన
అఘమూలవినాశన అచ్యుతానంగమోహన

2. జలధిమధ్యనిర్మిత జాంబూనదపర
కలితగోపురహర్మ్య గణకమనీయా
జలజనాభ తావక జనరమ్యద్వారకా
అల మధునాస్మాభి రవలోక్యతే

3. వసుధాసుధాసౌధ వసతీకృతవాస
కుసుమశోణవిహారణ కూలవన
వసుదేవభాగధేయ వామదేవాదిగేయ
వసుద నారాయణతీర్థ వరద విజయగోపాల

ప. ఓదేవా! ఈభూలోకమున మేమేధన్యులము. మేమేధన్యులము. మేమేధన్యులము.

అ. స్వయముగ ప్రకాశించుచున్న (నిరాకారుడై యుండుటనుజూచి పాకారుడై ప్రత్యక్షముగ గనఁబడుచున్న) పరమాత్మస్వరూపుని నారాయణునిఁ జూచుచున్నాము.

1. మాయచే సకలలోకములను నిర్మించినయోమదన్మోహనాకారా! నీవు యింద్రుఁడు మొదలగుదేవతలను గూడ పవిత్రులఁజేసి రక్షింతువు. పాపవినాశనా! వేదాంతములలోఁ జెప్పఁబడు సత్యజ్ఞానానందస్వరూపుఁడవు నాశరహితపరబ్రహ్మంబవు నీవే.

2. ఓపద్మనాభా! నీప్రభావముచే సముద్రమధ్యమున నిర్మింపఁబడి సువర్ణమయములగు గోపురప్రాకారములతో సకలజనుల కానందమునుఁ గల్గింపుచు, నీకు హృదయప్రియమై యున్నయీద్వారకాపట్టణమును గనులారఁ జూచుచున్నాము.

3. భూమియను మేడయందు నివసించునట్టియు (ఈభూలోకమునం చిలి ప్రజలందఱును తనకుటుంబముగాఁ జూచుకొనుచు నొక్కయింటియందు తిరుగుచున్నట్లు ఈ సర్వప్రపంచమునందును విహరించుచున్నాఁడనుట) అనేకములగు నుద్యానవనములయందు మన్మథవిహారముల జరిపినట్టియు ఓకృష్ణా! వసుదేవపుణ్యఫలమా! నీవు భక్తులకు సకలధనముల నొసంగువాఁడవనియు నారాయణతీర్థుని బ్రోచితివనియు వామదేవాదులు గానముసేయుచున్నారు.

శ్లో. అమరదుర్లభభూతి రియంసతీ
విమలమానసహంససమాకులా,
కమలనాభరమాతిమనోరమా
సతతమస్తుతవాద్యమహాపురీ. 20

ఓశ్రీకృష్ణా! దేవతలకుఁ గూడ దుర్లభమగు సమృద్ధిగలదియు,(పురపక్షమున సమృద్ధియుఁగా నైశ్వర్యసమృద్ధి,భార్యాపక్షమున రూపసమృద్ధి.)పరిశుద్ధమగు మనోహంసకలదియు, ('నిర్మలమగుమానససరస్సునందలి హంసలచేవ్యాపింపఁబడినదియు, అనఁగా, పురసమీపమునందలి సరస్సులలో నిర్మలములగు హంసలు నివసించుచున్నవనుట'. ఇది పురపక్షమునందలి యర్థము.) మిగుల మనోహరమైనదియు అగు నిప్పురము లక్ష్మీదేవియునుం బోలె భార్యయగుఁగాక (నీవెప్పుడును ఈపట్టణమునందు మిగుల ననురాగముతో నుండుము.)

శ్లో.అద్యాపిభక్తా ననుకంపయా ముదా
హృద్యానవద్యాం నగరీ మధిష్ఠితః,
నిరస్తశత్రు ర్భగవాఁ విరాజతే
శ్రీయా చ లక్ష్మ్యా సహ సర్వసంపదా. 21

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణద్వారవతీప్రవేశవర్ణనంనామ ఏకాదశతరఙ్గః.

ఆశ్రీకృష్ణుఁడు శత్రువుల మర్దించుచు, శ్రీదేవితోడను భూదేవితోడనుగూడి భక్తుల ననుగ్రహింపుచు, మనోహరమగు, నిర్దోషమగు నాపట్టణమునందు యిప్పటికి నివసించుచున్నాఁడు.

ఇది ఏకాదశతరఙ్గము.

శ్రీరస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

ద్వాదశతరఙ్గము.

కథాసంగ్రహము.

అథ రుక్మిణీకల్యాణమహోత్సవవర్ణన ముపనీయతే.—

శ్లో. భీష్మో థ రుక్మీ తత్సోతో రుక్మిణీ తత్సుతా సతీ,
వసుదేవో దేవకీ చ బలకృష్ణౌ సబాంధవౌ. 1

రుక్మిణ్యా లిఖితం పత్రం శ్రీకృష్ణాయ నివేదితం,
బ్రాహ్మణేన తత స్తత్ర రథో నాగమనం హరేః. 2

రాజ్ఞాం సమక్షం రుక్మిణ్యాః పాణిగ్రహణమంగళం,
రుక్మిణ్యా సహ కృష్ణస్య ద్వారకాయాం సమాగమః. 3

రుక్మిణీకృష్ణయో స్సమ్య గ్వివాహ స్తదనంతరం,
అష్టపత్నీసమాహారః కథాసంగ్రహ ఈరితః. 4

ఈద్వాదశతరంగమున రుక్మిణీకల్యాణమహోత్సవము నిర్ణింపఁబడును:—

భీష్ముఁడును, ఆయనసుమారుఁడగు రుక్మియు, పుత్రికయగు రుక్మిణియు వచ్చుటయు, ద్వారకయందు బంధుజనులతోఁగూడ దేవకీనసు దేవులును, రామకృష్ణులనుండుటయు, ఒక బ్రాహ్మణుఁడు రుక్మిణీదేవి వ్రాసియిచ్చిన పత్రికను కృష్ణునకుఁ దెచ్చియిచ్చుటయు, శ్రీకృష్ణుఁడు రథముఁజక్కి విదర్భకుఁ బోవుటయు, రాజులందఱును జూచుచుండ రుక్మిణి నపహరించుటయు, ద్వారకయందు శ్రీకృష్ణరుక్మిణులసమాగమంబును, పిదప రుక్మిణీకృష్ణులకు బాగుగ

వివాహము జరుగుటయు, అష్టభార్యలవివాహంబులును అనునది యిందలికథా సంగ్రహము.

→ భీష్మకుఁడు సభలో రుక్మిణీకళ్యాణము గూర్చి యాలోచించుట. ←

తత్రాదా భీష్మాగమనమ్.—

౧. నాదనామక్రియారాగము - ఆదితాళము.

ధీమా నిహ శ్రీమా నయం భీమపరాక్రమాన్వితః
భూమా విఖ్యాతమాహాత్మ్యో భీష్మో రాజా విరాజతే

మిగుల బుద్ధిమంతుఁడును, తేజోవంతుఁడును, పరాక్రమసంపన్నుఁడును అగుభీష్ముఁడనునొకరాజు తనప్రభావము సకలలోకములందును బ్రసిద్ధి చెందుచుండ విదర్భం బాలించుచుండెను.

అథ రుక్మ్యాగమనమ్.—

౨. నాదనామక్రియారాగము - అదితాళము.

రుక్మీ రుక్మిణ్యావరజో రుచిరాంగదకుండలీ
తిగ్మాంశుసమకిరీటీ దివ్యాయుధః సమాయాతి

మనోహరము లగుకేయూరములను, కుండలములను, సూర్యునివలె ప్రకాశించుచున్న కిరీటంబును ధరించి శ్రేష్ఠము లగునాయుధములంబూని యాభీష్మునియగ్రతనయుం డగురుక్మియు తండ్రియొద్ద కొకనాఁడువచ్చెను.

గద్యం. అథభీష్మమహారాజోరుక్మిణ్యాః స్వసుతాయా వివాహమహోత్సవాయ వర మన్వీక్ష్య స్వమంత్రిభిః కులవృద్ధైశ్చ సమం పర్యాలోచ్య వాసుదేవం వరం రోచయామాస కిల. రుక్మీ చ తదభిప్రాయం జ్ఞాత్వా చైద్యపక్షపాతీ తామర్షమువాచ. అలమహో విచారేణ గోపాలవరకన్యాప్రదానవిషయేణ. అయం హి జారచోరశిఖామణిః పరతంత్రో నాస్మత్కులోచితవర ఇతి. రాజాపి పుత్రస్నేహవశాత్తద్రోచయామాస. 5

ఆభీష్మమహారాజు తనపుత్రికయగు రుక్మిణికి వివాహము సేయఁదలంచి వరునివిచారించుచుండి, మంత్రులయొక్కయు, కులనృద్ధులయొక్కయు నాలోచన వైకృష్ణుఁడు తన కన్యకు తెగినవరుఁడని నిశ్చయించుకొనియుండెను. రుక్మియు శిశుపాలునిపై నభిమానముగలవాఁడగుటచే, తనతండ్రి నిశ్చయమును వినఁగానే కోపించి యిట్లనియె.గోపాలుఁడగుకృష్ణునకు కన్నియనిచ్చెదమని నిశ్చయించితిరా?చాలుచాలు యీవిచారములు.ఈ కృష్ణుఁడుజారుఁడు,చోరుఁడు, ఆతనికి స్వంతముగ రాజ్యములేదు. ఒకనికి లోఁబడియుండువాఁడు. ఇట్టివాఁడు మనయట్టి యుత్తమనింశస్థులతో సంబంధముసేయ నర్హుఁడగునా? కావున మనకన్యను శిశుపాలున కిత్తము. అని యిట్లు పుత్రుఁడుచెప్పగానే భీష్ముఁడును వానియందలియనురాగముచే పూర్వనిశ్చయమును మాని, వాని మతము సంగీకరించెను.

అథ రుక్మిణ్యా ఆగమనమ్.—

3. నాదనామక్రియారాగము - ఆదితాళము.

ఆయాతి శ్రీరుక్మిణీ శ్నై రిహా గేయయోషిద్భి రధునా
కృష్ణమేవ చింతయంతీ సదా హృది వృష్ణివంశసింధుచంద్రం
సౌందర్యనిందితామరీ నిరంతర చారుతరనీలకబరీ
తన్వీ స్వతనుభానునా సరాజిత తపసకిరణా తరుణీ

సూర్యునినిలె ప్రకాశించుచుండుతనశరీరకాంతిచే, సూర్యకిరణముల ధిక్కరించుచు, అతివిస్తారమై, మేఘముగలె నల్లనై యొప్పు కొప్పు ప్రకాశించుచుండ, దేవాంగనల నింద్యసౌందర్యము గలరుక్మిణి తనచెలిక త్తియలతోఁ గూడి శ్రీకృష్ణుని మదిలో ధ్యానించుచు మెల్లమెల్లఁగ క్రీడాగృహముసకు నిచ్చెను.

శ్లో. క్రీడాగృహం సమాయాంతీం క్రీడంతీం స్వసఖీజనైః,
ప్రత్యాహ రుక్మిణీం దూతీ యదృష్టం భీష్మమందిరే.

ఇట్లు క్రీడాగృహముండేరి యచ్చట చెలిక త్తియలతోఁ గూడి క్రీడించుచుండగా రాజసభనుండి యొకదూతికవచ్చి వరనిశ్చయమునుఁ గూర్చి యచటజరిగినవృత్తాంతమంతయు నామెతో నిట్లని చెప్పెను.

శ్లో. రాహిణేయే కృతోద్వాహే రేవతీప్రాణనల్లభే,
శ్రీకృష్ణ స్యాథ సమయో వైవాహికమహోత్సవే. 7
ఇతి ద్వారవతీపౌరాః ప్రశశంసుః పునఃపునః,
రుక్మీ చ రుక్మిణీం దాతుం శిశుపాలాయ రోచతే. 8
పుత్రస్నేహవశా ద్రాజా తథైవ హృది నిశ్చితః,
ఏవ మాలోచితం సర్వైఃబంధుభి శ్చాపి మానిని. 9

ఓరుక్మిణీ! మీతండ్రి సభయందు నేఁడుజరిగినవృత్తాంతమును జెప్పెద వినుము. 'బలభద్రునకు రేవతి యనెడుకన్యనిచ్చి వివాహముగావించిరి. ఇక శ్రీకృష్ణునకు వివాహముఁ జేయవలసిన సమయమునిచ్చినది.' అని ద్వారక యందు పౌరులందఱునుఁ జెప్పుకొన్నారు. మీతండ్రినిశ్చయ మెట్లున్నను మీయన్న యగు రుక్మికిమాత్రము నిన్ను కృష్ణునకిచ్చి వివాహమునేయుట బొత్తుగ నిష్టములేదు. శిశుపాలున కియ్యనలయునని యాతనినుతించెను. పుత్రుని యందలి ప్రేమచే మీతండ్రియు దానికి సమ్మతించెను. మా బంధువులందఱును ఈ విషయమునుగూర్చియే మిగుల చింతిల్లుచున్నారు.

శ్లో. ఇతి దూతీవచ శ్శ్రుత్వా రుక్మిణీ న్యపత ద్భువి,
ఉపలభ్య శనై స్సంజ్ఞాం ప్రలప త్యమలాశయా. 10

ఇట్లాదూతిక చెప్పినవాక్యముల వినినతోడనే విమలహృదయయగు రుక్మిణి మూర్ఛిల్లి నేలపైఁబడెను. కొంతసేపటికి మెల్లగఁ దెలివిఁదెచ్చుకొని యిట్లని విలపింప నారంభించెను.

-:ఁ రుక్మిణీ మనోనిశ్చయము. :ఁ-

ర. ఆహిరీ (ఆనందభైరవీ) రాగము - ఆది (జంపె) తాళము.

ప. వీక్షే కదా దేవదేవం గోపాలమూర్తిం

అ. సాక్షా న్మదనకోటి	సౌందర్యభావ్యం
1. ప్రకటమృగమదతిలక	రమణీయఫాలం
సకలగుణసంపత్తి	సహిత ముఖఖేలం
2. బృందావనాంత భువి	విస్మృతవిహారం
నందనందన మఖిల	నందితాకారం
3. కాలమేఘశరీర	కలితవిద్యున్నివసనం
కేళీకలాకుతుక	కించిత్కుంచితాధరం
4. తధిమిధిమికిధిమితి	తాండవవిలోలం
సిద్ధజనవినుత ప్ర	సిద్ధతరశీలం
5. సరసమురళీగీతర	సామృతలహరీ
నిరతనారాయణతీర్థ	నిర్మలమనోహ్లాదం

ప. గోపాలరూపుఁ డగునా దేవదేవుని నెప్పుడు చూతునో!

అ. ఆమన్మథకోటిసమానసుందరాకారు నెప్పుడుచూతునో!

1. కస్తూరీతిలకముతో నొప్పు మిద్దుమోముఁగలిగినట్టియు, భూమిపైఁ గీర్తిడించుచున్నట్టియు, గుణరత్నాకరుండైనట్టిను ఆమన్మథ.....చూతునో.

2. సర్వలోకములకు నానందకర మగురూపముతో బృందావనమున విహరించుచుండిన యానందమూరుని మన్మథ.....చూతునో.

3. నీలమేఘశ్యామలమగు శరీరమునందు మెఱుపునుంబోలెఁ బ్రకాశించు పీతాంబరమునెలుంగ, క్రీడయందలి యుత్సాహముచే పెదవిని కొంచెము నించి చరించుచుండు ఆమన్మథ.....చూతునో.

4. "తధిమిధినిశిధిమి" అని నృత్యముసేయుటయందు మిగులనిచ్ఛగల వాఁడును, మహామునులుగూడనుతించునట్టి జగత్సిద్ధసత్స్వభావముగలవాఁడును అగు నామన్మథ.....చూతునో.

5. మనోహర మగువేణుగాన మనియెడు జలప్రవాహమున సర్వకాల ములయందును నారాయణతీర్థులమన సనియెడుహంసమును ద్రిప్పచు నాయతి వరునకు కృతార్థతగతి గలిగించునట్టి యామన్మథ..... నెప్పుడు చూతునో!

శ్లో. నిధాయ హృది గోవిందం రుక్మిణీ రుక్మభూషితా,
మనః సంబోధ్య గోవిందే సమాధా యేద మాహ తత్.

స్వర్ణాలంకారములచే భూషిత యగునారుక్మిణి శ్రీకృష్ణుని తనమన సుననిలిపి 'ఓమనసా! నాయుపదేశమును వినుము.' అని సంబోధించుచు ఆ గోవిందునియందే స్థిరమగు భక్తితో నిట్లనియె.

శ్లో. శేశే చేతః శృణు విమలహృత్పుండరీకాంతరస్థే
యస్మిన్ మాయానిలసితజగత్కోటయ స్సంతి భూమ్ని,
గోపాలం తం భజ నిగమవిద్యావిలాసానుపాలం
భూపాలం తం పరిహర పునర్జన్మబంధైకమూలం. 12

ఓమనసా! నాయుపదేశమును వినుము. ఆగోపాలుఁడు సర్వవ్యాపకుఁడు. సకలజనులహృదయకమలమునందు నున్నాఁడు. మాయామయములగు నీప్రపంచసమూహములన్నియు, నావిభునియంద నిలిచియున్నవి. ఆవేదాంతవేద్యుఁ డగుపరమాత్ము నాశ్రయింపుము. పునర్జన్మమునకును, సంసారబంధమునకును కారణభూతుఁ డగుభూపాలుని (శిశుపాలుని అని ప్రస్తుతార్థము. అభివృద్ధినిఁ గోరుపురుషుఁడు శ్రీకృష్ణునే సేవింపనలయును గాని రాజుల నాశ్రయించిన ప్రయోజనము లేదు. అని ఆప్రస్తుతార్థము.) పరిత్యజింపుము.

౫. సావేరీ (రేగుప్తీ) రాగము - ఆటతాళము.

ప. రే రే మానస గోపాలం భజ దూరే పరిహర భూపాలం
అ. ఆరా దంతరతర మఖిలాత్మకబో ధానందఘనం బాలం
I. విమలహృదయకమలోదారం వేదశమితవివిధవిషయాకారం
కమనీయతరకరుణాసారం సర్వసమభావభావమహోదారం

2. సామాధినిగమాన్తసంచారన్ధీర ధీమదనుస్మృతసుగుణాకారం
సమరసమేకమనంతమనన్వయ మమితనిరంతరసుఖసాగరం

3. జగదండకోటిపరాకాశం సర్వ నిగమాంతవిదితస్వప్రకాశం
అగణితగుణమణివాగీశం దేవ మాగమయూపనిజాదేశం

4. విగళితమోహజభవపాశంవిశ్వ మంగళకృతతను మఖలేశం
భగవన్తమాదిగురుంశివమవ్వయచి-ద్గగనం నవనీతాశం

5. సుందరతరమురళీవాదం ముని బృందవిచింత్యసుందరపాదం
నందతనయ మఖిలానందం శర దిందువదన మిహా గోవిందం

6. బృందావనహితగోబృందం ధృత మందర మఖిలనిగమకందం
నందసునందాదివంద్య మనన్యక, నారాయణతీర్థయతివరదం

ప. ఓమనసా! గోపాలునాశ్రయింపుము. రాజులచెంతకుఁ బోకుము.

అ. ఆగోపాలుఁడు జ్ఞానానందస్వరూపుఁడు. ప్రపంచమయుఁడగుటచే దూరమునను, సమీపముననుగూడ నున్నాఁడు. అట్టి ఆబాలకృష్ణుని సేవింపుము.

1. సర్వసముఁ డగునాకరుణాసముద్రుఁడు మిగుల నుదారభావము గలవాఁడు. ఆనిర్మలచిత్తుఁడు పరమార్థజ్ఞానము నొసంగుటకు వేదముల నిర్మించి వానిమూలమున విషయరూపములెల్ల శాంతినొందించుచున్నాఁడు. (సమస్త విషయములయందును బ్రహ్మభావనగలుగునట్లుచేసి లోకమునకు జ్ఞానదృష్టి నొసంగుచున్నాఁడు ఆనిభావము.)

2 ఈయఖండానందస్వరూపుఁడు, అద్వితీయుఁడు, దేనితోను సంబంధపడువాఁడుకాఁడు. సనురసస్వరూపుఁ డగునీవేదాంతవేద్యుని జ్ఞానవంతులగు వారందఱును సర్వకాలములందును ధ్యానించుచుందురు. కల్యాణగుణమయమగు నిమ్మహాత్మునియాకారమును యెప్పుడును జింతించుచుందురు.

3. బ్రహ్మాండకోటుల కాశ్రయమగుపరమాకాశమే స్వరూపముగాఁ గలవాఁడును. సద్గుణము లనియెడురత్నములచే నలంకృతుండును, వక్తలలో

ను త్తముఁడును అగునాదేవునియాజ్ఞయే యీవేదము. స్వప్రకాశ మగునాపురు షోత్తముని స్వరూపమును ఆవేదము తప్ప మఱియొకటి స్పష్టము చేయునేరదు.

4. ఆద్వితీయుఁడును, చిదాకాశస్వరూపుఁడును, పరమానందమయుఁడును, అగునాసర్వేశ్వరుఁడు సకలలోకములకును ఆదిగురువు. అజ్ఞానమునలన జనించిన యీ సంసారబంధములేనివాఁడయ్యును, ఆ భగవంతుఁడు సకల జగములకును సుఖములు గల్గించుటకు మనుష్యశరీరమునుఁదాల్చి నవనీతచోరుఁడై యున్నాఁడు.

5. శరత్కాలచంద్రునివంటిమోముతో సకలమునిజనులచే ధ్యానింపఁబడుచున్న సుందరము లగుపాఁడికములతో సకలజనులకు నానందమును గల్గించుచు, మనోహారిముగ వేణుగానము సేయుచు, విహరించుచుండు నీనందకుమారుఁడు నారాయణుఁడే.

6. ఆ సుందరబృందుఁడే బృందావనముసందు గోవులను మేపుచుండినవాఁడు. సమస్తవేదములకును మూలకారణభూతుఁడై, నందసునందాదిమునులచే వినుతింపఁబడుచున్న యాభగవంతుఁడే తనయం దేకాంతభక్తిగల నారాయణతీర్థునకు కోరినవరముల నొసఁగినాఁడు.

శ్లో. ఇతి నిశ్చిత్య సా శైష్మీ గోవిందావాప్తయే హృది,
ఆరాధయంతీ తం కృష్ణం ప్రేమభక్త్యేద మాహ చ. 13

ఇట్లామెశిష్మిణి శ్రీకృష్ణునిఁ దప్ప వేఱొకనిని వరింప నని నిశ్చయించుకొని యాయననే మనసున ధ్యానించుచు భక్తిపరవశయై మరల నిట్లనియె.

ఉ. కమాస్ (పంతువరాళీ) రాగము - ఆదితాళము.

ప. గోపాలమేవ దైవతం భజే-సదా గోపాల మేవ దైవతం

1. సర్వలోకకారణం సత్యకామాదిగుణం
2. భక్తానుగ్రహాభివ్యక్త భవ్యమూర్తిధారిణం
3. యాదవాబ్ధిచంద్ర మిహా యతిజనమోహాపహం

4. కంసాదినై రివిరామ కలితదివ్యవిగ్రహం
5. గోపీకాననకుముద గురుతరచంద్రోదయం
6. ఘోరసంసారకారణ వారణకేసరిణం
7. మనసాఽపి న గణయామి మాధవా దన్యదైవం
8. భవ్యనారాయణతీర్థ దివ్యదృగ్విధాయినం

ప. ఆగోపాలునే యెప్పటికిని పరమదైవమునుగా సేవించెదను.

1. సత్త్వకామత్వాదిసను స్తకల్యాణగుణములుగల్గి, సకలలోకములకును కారణభూతుఁ డైన ఆ గోపాలునే.....సేవించెదను.

2. భక్తుల ననుగ్రహించుటకై యింద్రియగోచర మగుమనోహరాకారముఁ, దాల్చినట్టి (నిరాకారుఁడుగా నుండుటను విడచినట్టి) ఆగోపాలునే .....సేవించెదను.

3. యదుకులచంద్రుఁడై జనించి యతులయజ్ఞానములెల్లఁ దొలంగించుచు, నున్నట్టి ("యే నిర్జితేంద్రియగ్రామా యతినో యత యశ్చతే" అను వాక్యము ననుసరించి యతులనఁగా నింద్రియములజయించినవాఁడు,స్థిరచిత్తులు, కావున సన్యాసాశ్రమమును తీసికొనినవారే యతులనితిలంపవలదు. అట్లైనను సన్యాసులకు యింద్రియజయము మానశ్యకము కావున వారియందు యతిశబ్దము సామాన్యముగ వాఁడఁబడుచున్నది.) ఆగోపా.....నమస్కరించెదను.

4. కంసుఁడు మొదలగు శత్రువుల (ధర్మశత్రువుల, సజ్జన శత్రువుల) మర్దించుటకై మనోహర మనుమనుష్యరూపముతో జన్మించియున్న, యాగోపాలునే.....నమస్కరించెదను.

5. గోపికల ముఖము లనియెడుకలువలకు సంపూర్ణ చంద్రుఁడైన యాగోపాలునే .....నమస్కరించెదను.

6. అతిఘోరమగు వీసంసారమునుఁ గలిగించిన యజ్ఞానమునియెడు మద గజమునకు సింహమువంటివాఁడైన (అజ్ఞానమును నశింపఁ జేయునట్టి, అనుట) యాగోపాలునే.....నమస్కరించెదను.

7. ఆనారాయణునికంటె నితరుఁడగుచైవమును మనసుతోనైనను దలంపను, గౌరవింపను, ఆగోపాలునే.....నమస్కరించెదను.

6. నారాయణతీర్థునకు దివ్యదృష్టిని (జ్ఞానమును)దయచేసిన యాసగోవత్తమునిగోపాలునేసర్వకాలములందును సేవించుచుందును. ధ్యానించుచుందును.

గ. తతో రాజవిగ్రహధారిణే సురవిద్వేషకారిణే శిశుపాలనామ్నే స్వాం దాతుం కృతనిశ్చయం స్వజనం జ్ఞాత్వా సా రుక్మిణీగోపరమణీమానసమానససరోవరరాజీవరాజివిరాజమానరాజహంసం మర్దితమహాసురకంసంభక్తజనరచితప్రశంసంగోవిందం ఆత్మానందం స్మరంస్మరం విగళితమానుషభోగతృష్ణా శ్రీకృష్ణైకబంధుత్వనిష్ఠాతా నిజసహచరసాహచర్యావలంబినీ సదాస్తే.

ఇట్లారుక్మిణి రాజరూపముతోనున్న రాక్షసుఁడగు, శిశుపాలునకు, తన బంధువులు తన నొసంగెదరని తెలియగానే మిగుల దుఃఖాక్రాంత యయ్యెను. గోపికలమానసంబులను మానససరస్సులకు రాజహంస యగునాశ్రీకృష్ణుని, కంసాసురమర్దనుని, భక్తశరణ్యుని, సర్వకాలములందును తెల్విరయై ధ్యానించుచు, తానాకృష్ణునిఁ జేఁబట్టనలయు ననువాంఛ యంతెకంతె కధికమగుచుండ సుఖభోగములం దిచ్ఛనెదలియుండెను. మిగుల కృశించి, సంచరించుటకుకూడ తనచెలుల సాహాయ్యకముగఁ గోరుచుండెను.

రుక్మిణి శ్రీకృష్ణునకుఁ బత్రిక సంపుట.

శ్లో. బ్రాహ్మణం బ్రహ్మవిద్వర్యం బ్రహ్మ ణ్యేవపరాయణం,
దృష్ట్వా తు లిఖితం దత్వా తమా హూసయ వై హరిమ్.15

అంతె బ్రహ్మవేత్తయు, బ్రహ్మణ్యపరాయణుండు నగు నొక బ్రాహ్మణునిఁబిలచి యాయనచేతి కొకపత్రికనిచ్చి "ఓ బ్రాహ్మణోత్తమా! నాపైఁ గరుణించి శ్రీకృష్ణు నిటకుఁ దోడ్తెమ్ము." అని చెప్పిపంపెను.

శ్లో. లిఖిత్వా లిఖితం దత్తం విప్రహస్తే తు కన్యయా,
గృహీత్వా లిఖితం విప్ర స్త్వరయా ద్వారకాం యయౌ.

ఆ పత్రికను స్వయముగనే వ్రాసియిచ్చెను. ఆ బ్రాహ్మణుఁడును దానిం గైకొని సత్వరముగ ద్వారకాపురముం జేరెను.

శ్లో. స గత్వా ద్వారకాం రమ్యాం దృష్ట్వా గోపాలనందనం,
విజ్ఞాపయామాస వచో రుక్మిణ్యా లిఖితం ద్విజః. 17

ఇట్లు సుందర మగుద్వారకంజేరి, శ్రీకృష్ణుంజూచి రుక్మిణి పంపిన పత్రిక నొసంగి యందున్నవిషయముల స్వయముగాఁగూడ నిట్లని చెప్పెను.

రుక్మిణ్యాః పత్రికాలేఖనప్రకారః.—

గ. తథా హి శ్రీమతే సత్యకామసత్యసంకల్పసర్వకామసర్వరస సర్వగంధసర్వసంకల్పాదిగుణవతే కృతాకృతమాత్రమాన మేయభేదభిన్నసకల జగదాధారావభాసకాయ నిష్ప్రతూర్య హానిరతిశయానందావధీరితబ్రహ్మలోకానన్దాయ విశ్వవై శ్వా నరాదిసకలనామరూపనిర్వాహకాయ సర్వత్రశక్తిసమన్వితా యసర్వాంతిర్యామిణే దుష్టనిగ్రహశిష్టప్రతిపాలకాయ భ క్తానుకంపయా పరిగృహీతగోపకుమారభావాయ కరచరణన ళినవిలసితధ్వ జవజ్రాంకుశాదిరేఖాయ మహాపురుషలక్షణా య కనకమణిమయమకరకుండలకటకకటిసూత్రాంగ దా దివ్యభూషణభూషితాయ భక్తజనకామితకామవర్షిమహా మోఘనీలమేఘసముజ్జ్వలవిద్యుత్పుంజకల్పదివ్యపీతాంబర ధారిణే శ్రీవత్సకౌస్తుభాదిశోభితాయ దీనదయాపరమూర్త యే శ్రీకృష్ణాయ శతకృత్వస్సహస్రకృత్వశ్చ నమోనమః.18.

కాంతిమంతుఁడవును, సత్యకామత్వము, ధృఢసంకల్పము, లోకు లనుభ వించు సకలవిధము లగునానందములును స్వరూపముగాఁ గలిగియుండుట, సర్వ రసములును, సర్వగంధములును, సర్వసంకల్పములును, ఆకారముగాఁ గలిగియుం డుట మొదలగుసకలకల్యాణగుణములఁ గలవాఁడవును. కార్యము, కారణము,

ప్రమాత, (ఒక ప్రమాణముచే నొక విషయమును గ్రహించువాఁడు) ప్రమాణము. (ఒకవిషయమును గ్రహించుట కుపయోగఁబడు జ్ఞానము.) ప్రమేయము. (అజ్ఞానముచే తెలియఁదగిన విషయము) ఆను మొదలగుపరస్పరవిరుద్ధము లగుభేదములతోఁగూడిన యీసకలప్రపంచమునకును ఆధారమై దీనిం బ్రకాశింపఁజేయుచున్నవాఁడవును, నిర్విఘ్నమై (ఆ యానందానుభవమును విఘ్నము సేయఁ గలపదార్థమేదియును లేదనుట,) నిరతిశయమై (ఆ యానందమునకంటె అతిశయ మగువేఱొక యానందము లేదనుట) యున్న పరమానందము ననుభవించుచు బ్రహ్మలోకమునందలి యానందమునుఁగూడఁ దృణీకరించి యున్నవాఁడవును విశ్వఁడు, (స్థూలదేహము నభిమానించు జీవుఁడు) వైశ్వానరుఁడు మొదలగునామములను, రూపములను నిర్వహించువాఁడవును, యే విషయమునండైనను ఆడ్డములేని సామర్థ్యము గలవాఁడవును, అంతర్యామి స్వరూపుఁడవును, దుష్టులశిక్షించుచు, శిష్టులబ్రోచుచుండువాఁడవును, భక్తుల ననుగ్రహించుటకై గోపాలరూపమునుఁ దాల్చియున్నవాఁడవును, హస్తపాదపద్మములయందు, ధ్వజము, వజ్రము మొదలగురేఖలచే నొప్పువాఁడవును, మహాపురుషలక్షణములతో కూడినవాఁడవును, సువర్ణరత్నమయము లగుకర్ణకుండలములు, కంకణములు, మొలత్రాడు, భుజకీర్తులు, కిరీటము మొదలగు నానావిధభూషణములచే నలంకృతుండవై యున్నవాఁడవును, భక్తులయభీష్టముల నిరంతరము వర్షించునట్టిదియు, అమోఘమైనట్టియు, (ఈమేఘము కనఁబడినంతనే వృష్టి కురిసియే తీరు ననుట) నీలమేఘంబవై యచట మెఱయు మెఱుపులో యన దనరారుపీతాంబరముం దాల్చువాఁడవును! శ్రీవత్సము, కౌస్తుభము మొదలగువానిచేఁ బ్రకాశించువాఁడవును! దీనులయెడ మిగులఁ గరుణగలవాఁడవును, అగు నో శ్రీకృష్ణా! నీకు నూరుమాఱులు, వేయుమాఱులు వందనములు.

శ్లో. త్వత్ప్రసాదం పరం కాంక్షే కృష్ణ నాన్యం తు కామయే,
మనసో వచసా నూనం మత్వాణిగ్రహణంకురు. 19

ఓకృష్ణా! నేను నీయనుగ్రహ మొక్కటానే కోరుచున్నానుగాని

వేఱేమియుఁ గోరుటలేదు. కావున నను వివాహముఁజేసికొనుటకు మనమున సంకల్పింపుము, అట్లే చెప్పుము. ఆరీతిగ నాచరింపుము.

సావేరీ (మధ్యమావతీ) రాగము - అటతాళము.

ప. కాంక్షే తవ ప్రసాదం గోపాలబాల కేవల మే వాహం

1. అమితభాగ్యదాతార మతులభూరివిస్తారం
కమనీయకరుణాకరం గోపాలబాల
విమతమదవిదారకం విద్వజ్జనాధారం
శమితభూరిభూభారం శకలీకృతారినికరం

2. కామయే నాన్య మహం కంసారేతిదుర్వహం
శ్యామసుందరవిగ్రహం గోపాలబాల
నామభూపనిగ్వహం నానాభువననివహం
త్వా మే వాశ్రయే సాహం త్వరయానయమాంస్వగే

3. ధరణీమండలతిలక తాపసతారక [హం
పరిజనసుఖకారక గోపాలక బాల
కలవేణునాదరసిక ఘనతరమూర్తిక
వరనారాయణతీర్థ వారితదుస్తరానర్థ

ప. ఓగోపాలబాలా ! నేను నీయనుగ్రహ మొక్కదానినే కోరుచున్నాను.

1. ఓగోపాలా! సకలవిధము లగుభాగ్యముల నొసంగునట్టియు, లోకోత్తరమగు సమృద్ధితోఁగూడినట్టియు, కృష్ణుని యనుగ్రహముసకంటె నధికమగు నది (అనఁగా అధికమగు మేలునేయునది) లోకమున లేనేలేదు. ఈకృష్ణుని యట్లే దేవతలును వాంఛాపూర్తి చేయుటేకదనుట) దయామయమైనదియు, (దయయనునది అనుగ్రహమునకు కారణము. అనఁగా ఆశ్రితునియొక్క సుగుణములనుగాని, దైన్యమునుగాని చూచినతోడనే దయగల్గును. పిదప ననుగ్రహిం

తురు) నగు నీయనుగ్రహము నొక్కడానినే కోరుచున్నాను. విద్వాంసులంద
ఱును సర్వమునుఁ బరిత్యజించి నీయనుగ్రహము నొక్కడానినే యాధారముగ
గోరుచుందురు. నీయనుగ్రహము దొరకెనేని శత్రువులందఱు నడంగదురు.
ఆయనుగ్రహమువలనే భూమికి గలభారమంతయునుఁ దీరిపోయినది.

2. దినికంటె వేఱేమియు నాకక్కఱలేదు.ఓకంసమర్దనా! గోపాలా!
ఊహించుటకుఁగూడ నలవిగానిస్వరూపముగలవాఁడవయ్యును, నీలమేఘ శ్యా
ముల మగసుందరాకారముగల్గియున్నవాఁడవును, సకలజగన్మయుఁడవై, నాను
రూపముల నిర్వహించువాఁడవై, ప్రకాశించువాఁడవు నగు నిన్నే యాశ్ర
యించెదను. నన్ను శిష్యుఁగ నీగృహమునకుఁ గొనిపొమ్ము.

3. ఓభూలోకతిలకమా! వేణుగానలోలా! గోపాలబాలా! నీవు
మానులరక్షింతువు. నిన్ననమ్మినవారికి కోరినసౌఖ్యములనొసంగుదువు. మా క్తిక
భూషణముల ధరించినవాఁడా! నీవు నారాయణతీర్థునకు గలయశుభముల నివా
రించితివి.

శ్లో. నాన్యం వృణే పతి మశేషగురో రనంతాత్
త్వత్తః సనుఃస్తగుణధామభి రాప్తకామాత్,
క్షేమం సదైవ కురుదేవశిఖామణే త్వాం
యాచే త్వదంఘ్రికమలే ప్రణతాస్మి నిత్యమ్. 20

ఓసకలదేవశిఖామణీ! సనుఃస్తసద్గుణధామాకరుండవై, సకలజగద్గురుం
డవై యిన్నిని విడచి మఱియొకరిని భర్తనుగాఁ గోరను. ఓనాశరహితా!
నీవే నాకుదగినపతిభుండవు. నీవు నన్నుఁ బరిగ్రహింపుమయ్యా. నీపాదపద్మముల
కుఁ బలుమాఱులు నమస్కరింపుచు నీవిషయమునే పలుమాఱు యాచించుచు
న్నాను.నాకు శుభము నొడఁగూర్పుము.

౮. సావేరి (సహానా - మోహనా) రాగము - ఆదితాళము.

ప. క్షేమం కురు సతతం గోపాల-మమ క్షేమం కురు సతతం

అ. కామంతవపాద కమలే భ్రమరీభవతు శ్రీ
మ న్మ మ మానసం మధుసూదన

1. అక్షీణకరుణానిధే-ఆనందఘన ప్రక్షీణదోషతతే
శిక్షితాసురగణ రక్షితనిజజన
కుక్షిస్థితానేక కోటిలోకావన

2. ప్రస్ఖలదభయవిదూర-పరమయోగిపావన భువనాధార
మోహరహితచిత్త మౌనిమానసహంస
సాహసహతవైరి సంఘ మహోదార

3. అజితవిజయగోపాల-అనంతలీల అద్భుతపదకమల
విజయద్వారకాపురీ విమల కమలాలోల
నిజనారాయణతీర్థ నిత్యానందబాల

ప. ఓగోపాలా ! సర్వకాలములందును నాకు క్షేమమునుఁ గల్గింపుము.

అ. ఓమధుసూదనా ! నామనస్సు నీపాదకమలములయందుఁ దుమ్మిద యగుగాత (నాకు నీపాదపద్మముల సేవించు భాగ్యమొసంగునునట).

1. ఓ ఆనందస్వరూపా! సకలదోషరహితా! నీవుకరుణాసముద్రుఁడవు. నీవు సకలలోకములను గర్భమునందు నుంచుకొని వానిరక్షించుటకై దుష్టులగు రాక్షసుల సంహరింతువు. శిష్టులగుభక్తజనుల రక్షింతువు.

2. ఓ మహాత్మా! లోకాధారా! నీవు యోగిజనుల పవిత్రులఁ జేసెదవు. అజ్ఞానరహితములై నిర్మలములగు మునిచిత్తము లనియెడు మానససరస్సులకు హంసవై (ఋషులచే ధ్యానింపఁబడుచున్నవాఁడై) యున్నావు. అపరిమిత మగుశౌర్యముచే శత్రువుల ఖండించితివి.

3. అపరిమితము లగువిలాసములతోను మిగుల నాశ్చర్యకరములై భక్తుల కోర్కెల నొసంగుపదకమలములతోను రాజిల్లుచు యెదురులేని పరాక్రమ మున విజయములంగాంచుచు, ద్వారకాపురి యనెడులక్ష్మియందు మిగుల నా

దరముగల్గి (ద్వారకావాసివై) భక్తుఁడగునారాయణతీర్థునకు సర్వకాలముల యం దానంద మొసంగుచు నున్న మోగోపాలబాలా! నాకు శుభంబుల నొన ర్పుము.

శ్లో. గౌరీశంకరపూజార్థం యాత్రా మే నగరా ద్బహిఃr,
యదా తదా హ్యావసరో భవతో మత్ప్రిగ్రహే. 21

ఓ కృష్ణా! నీవు విదర్భకు శీఘ్రముగరమ్ము. వివాహమునకు ముందుగఁ భార్వతీ పరమేశ్వరులం బూజించుటకై నేను యూరివెలుపలికి రావలసియుం డును. నీవు నన్నుఁ గొనిపోవుట కదియే సమయము.

శ్లో.ఇతి విప్రముఖా చ్ఛ్రుత్వా రుక్మిణ్యా లిఖితం హరిఃr,
ప్రత్యుత్తరం లిఖి త్వాఽథ తత్ర గంతుం మనో దధే. 22

ఇట్లు రుక్మిణి పత్రికయందు వ్రాసియున్నవిషయముల నన్నిఁటిని బ్రాహ్మణుఁడు చెప్పఁగా విని, శ్రీకృష్ణుఁడును, ప్రత్యుత్తరమును వ్రాసిపం పెను. విదర్భపుఁ బోసలయు నని నిశ్చయించుకొనియెను.

॥ రుక్మిణీవిరహము. ॥

రుక్మిణీవచనమ్.—

శ్లో. హే మూనాస్త్ర సముల్లసద్విరహిణీసంహారనోషా మిహ
ప్రాప్తోసిత్వ మనంగతాం తనశరాఃr పంచత్వ మాపు స్తథ్వం,
చాప స్తే ధరణిం గతఃr స్మర నదీగామీ త్వదీయో ధ్వజఃr
త్వేవంకృచ్ఛ్రగ తోపి మన్మథ వధూహింసాగుణం నోజ్ఝసి.

అచట రుక్మిణిఁయు శ్రీకృష్ణుఁడు శీఘ్రముగ రాకపోవుటచే మిగులఁ బరితపించుచు మన్మథు నుద్దేశించి యిట్లనియె. ఓ మన్మథా! వియోగమును చెం దియున్న స్త్రీల నచింనుమండుటచే ఆస్త్రీహత్యాదోషములనలన నీవు శరీరవిహీ నుఁడవై తివి. నీబాణములును పంచత్వమునొందినవి. (పంచత్వ మనఁగా మృతి.

అయిగుగానుండుట) నీధనుస్సు (పుష్పములు) నేలపాలైనది. (ఎంతచిన్న గాలి వీచినను పూలురాలును గావున నిట్లు చెప్పఁబడెను.) నీధ్వజము (చేప) నదులలోఁ బడినది. నిశ్చయము.ఓమదనా! స్త్రీహత్యాదోషమువలన నిన్నికష్టములు సంభవించెనని బాగుగ నెఱింగియుండియు, ఆగుణము నిప్పటికిని మానకున్నావు.

శ్లో. అకళంకఃకమలాప్త స్సామ్య శ్శౌరి ర్భవాంస్తు సకళంకః,
కమలారి రుగ్రమూళిఃకథ మిందోతవా హ్యహోవిధునామ.

అంతచంద్రు నుద్దేశించి యిట్లనియె. ఓ చంద్రా! నీకును 'విధు' అనెడు పేరుండుట మిగులఁ జిత్రముగ నున్నది. ఆది శ్రీమన్నారాయణుని పేరుకదా. ఆమహాత్ముఁడు కళంకరహితుఁడు, కమలాప్తుఁడు, (లక్ష్మీదేవి ప్రియుఁడు అనిప్రస్తుతార్థము. కమలములకు ప్రియుఁడు అని రెండవయర్థము) శాంతస్వభావుఁడు, నీవన్నచో కళంకసహితుఁడవు కమలారివి. (కమలములకు శత్రువు అని ప్రస్తుతార్థము. లక్ష్మీకి శత్రుఁడవు. అని రెండవయర్థము.) ఉగ్రమూర్తివి. (భయంకర మగునాకారముగలవాఁడవు అని ప్రస్తుతార్థము. ఈశ్వరుని యష్టమూర్తులలో నొక్కఁడవు అని రెండవయర్థము.) ఇట్లుప్రత్యక్ష విరుద్ధముగా నున్న నీకు విధుఁడనుపేరేలగల్గెనో దెలియకున్నది.

శ్లో. శ్రీకృష్ణహృదయం జ్ఞాత్వా పునరాగమనే ద్విజః,
శ్రీకృష్ణాగమనోత్సాహం ప్రాహ భైష్మీం ప్రతి ప్రియం.25

అంత శ్రీకృష్ణునియొద్దకుఁ బోయి యుండిన బ్రాహ్మణుఁడు తిరిగి వచ్చెను.శ్రీకృష్ణుని యభిప్రాయమును బాగుగఁ దెలిసికొనివచ్చిన వాఁడగుటచే తక్షణమే రుక్మిణియొద్దకుఁ బోయి "కృష్ణుఁ డిచటకు రావలయునని మిగుల నుత్సాహముతో నున్నాఁడు."అని యాశుభవార్త నామె కిట్లనియెతెంగించెను.

౯. యదుకులకాంభోజీరాగము - ఆదితాళము.

ప. శరణం జగతా మేవ సకలాంతరాత్మా
త్వర యై వాయాతి హరి స్తే మతి మాతను తే

1. వనమాలీ కిల నూనం పసుదేవాపత్యం
సనకాదిమునిహృదయ సత్కమలసంవేద్యం
2. చారుతరేణరథేన దారుకసారథినా
ద్వారవతీనగరా దాయాతి తవ స్వామీ
3. మా బాలే కురు చింతాం మంజుతరాలాపే
మాధవ మేష్యసి నూనం వసుధాతలతిలకం
4. క్షేమం కురుతే తవ క్షీరాబ్ధిశాయీ
శ్రీమా నఖిలాత్మా చామీకరపరిధానీ
5. హరిచరితమధు నారాయణ తీర్థముఖోద్గళితం
పరిజనమునినరమత్త భ్రమరై రాపీతం

ప. ఓ రుక్మిణీ! సకలలోకములకును రక్షకుఁడును, సర్వాంతర్యామియు నగు శ్రీకృష్ణుఁడు శీఘ్రముగనే వచ్చును. నీవు కోరినట్లే యాచరించును.

1. సనకసనందనాదిమహామునులు తమజ్ఞానదృష్టులనలనఁ దెలిసికొని సర్వకాలములందును ధ్యానించుచుండ, నలరారునట్టి యీవసుదేవపుత్రుఁడు, వనమాలాలంకారుఁడు నిశ్చయముగ నిటవచ్చును.

2. దారుకుఁ డనువాఁడు సారథ్యము సేయుచుండ, మనోహర మగు రథమునెక్కి నీ ప్రాణనాథుఁడు ద్వారకానగరమునుండి వచ్చును.

3. ఓ మంజుభాషిణీ! రాజపుత్రీ! నీవు చింతింపవలదు. భూలోకతిలకుం డగు నాశ్రీకృష్ణుఁడు నినుఁ బరిగ్రహించును. సంశయములేదు.

4. శ్రీమంతుఁడును, సర్వాత్ముండును, పీతాంబరుండు నగునా క్షీరసాగరశయనుఁడు నీకు శుభము లొనర్చును.

5. నారాయణతీర్థునిముఖకమలమునుండి స్రవించుచున్న శ్రీకృష్ణుని కథయనెడు సుకరందమున విష్ణుభక్తులగు మునులును, (యతులును) మనుష్యులును, భ్రమరంబులునుంబోలెఁ బానముసేయుచున్నారు. (కృష్ణకథ యాహ్లాదకరము

గా నుండును గావున సామాన్యజనులు కూడ అనఁగా భక్తిలేనివారలుకూడ దీనిని వినుచుందురు.) ఈ విషయమును సూచించుటకే ప్రత్యేకముగా నర శబ్దము ప్రయోగింపఁ బడియున్నది.)

శ్లో. ద్విజముఖసరసిజగళితం హరివచనామృతం సమాపీయ,
ఆనందానుభవాఢ్యా రుక్మిణ్యాస్తే మన స్సమాధాయ.26

ఇట్లాబ్రాహ్మణుని ముఖకమలమునుండి స్రవించిన శ్రీకృష్ణవాక్యామృత మును బానముఁజేసి (శ్రీకృష్ణుఁడు చెప్పినమాటలను, బ్రాహ్మణుఁడు తనతో జెప్పఁగా విని) పరమానందము ననుభవించుచు నా రుక్మిణి మదిలో నూరటఁ జెందియుండెను.

→ రుక్మిణీస్వయంవరము. ←

గ. అథ కోసలకురుపాంచాలమైథిలచేదిమాగధమత్స్యమాళవ వంగకళింగసౌరాష్ట్రఘూర్జరమహారాష్ట్రసైంధవకాశ్మీరకేర ళకొంకణద్రవిడనేపాళకర్ణాటకాదిదేశాధిష్ఠితారో మహా ప్రభావాః అతిరథమహారథాదిపద్మమహాపద్మసంఖ్యాకసైన్య కాః రాజతజాంబూనదమహార్హవజ్రవైడూర్యమరకతాది విచిత్రరత్నయుతానేకకోటితటిద్రత్నప్రద్యోత మానదివ్య విమానసమారూఢాః ధిక్కృతసురసంపదః మత్తమాతంగతు రంగవాహనవాహినీశతపరివేష్టితాః మదనమదాపహారిసౌం దర్యశాలినః సకలకలాకుశలాః కుండినపురవరపరిసరసముది తాః పంక్తిరథా స్సమాసతే. 27

ఇట్లుండ వివాహదినము సమీపించెను. అప్పుడు కోసల, కురు, పాం చాల, మైథిల, చేది, మాగధ, మత్స్య, మాళవ, వంగ, కళింగ, సౌరాష్ట్ర, ఘూర్జర, మహారాష్ట్ర, సైంధవ, కాశ్మీర, కేరళ, కొంకణ, ద్రవిడ, నేపాళ, కర్ణాటకా ధీశ్వరులు, పద్మము, మహాపద్ముమొదలగు నపరిమితిసంఖ్యలుగల రథగజతురగపదాతిసైన్యములు దమ్ము పరివేష్టించి వచ్చుచుండ వెండితోను,

బంగారుతోను చేయఁబడినవియు, వజ్రవైడూర్యాద్యుత్తమరత్నములచే నలంకృతములై, మెఱుపు దీఁగెలవలె ప్రకాశించుచుండినవియు నగురథములపై నెక్కి కుండిననగరప్రాంతమునకుఁ జేరిరి. మన్మథుని జయించుసౌందర్యముతోను, దేవేంద్రునిమించుధనసమృద్ధితోను, అద్భుత మగుప్రభుశక్తితోను, సర్వనాతీతమగుపాండిత్యముతోను వీరులు ప్రకాశించుచుండిరి.

శ్లో. త్రైలోక్యసంపత్కలయావతీర్ణా
యా రుక్మిణీ సాగరరాజకన్యా,
నేయం భవానీభవభావయుక్తా
సంపూజ్య నిర్యాతి సఖీసమేతా. 28

త్రిభువన సంపద్రూపిణియయ్యుఁ, గృష్ణరూపమున నవతరించిన విష్ణువును సేవించుటకై యాలక్ష్మీదేవియే రుక్మిణియై యవతరించియుండెను. అట్టి జగన్మోహిని యగురుక్మిణి యవివాహాదినమునఁ దొలుతొలుత పార్వతీ పరమేశ్వరులఁ బూజించుటకై యూరువెలుపలనుండు దేవాలయమునకుఁబోయి యచట నర్చనను ముగించి యారాజులఁచఱు నిలచియున్నమార్గమున బయలు దేరెను.

శ్లో. అథ త్రాంతరే ద్వారవతీనగర్యా
రథేన గత్వా స రథాంగపాణిః,
ఆస్తే మహీపాలసహాసభాయాం
నూర్యో యథా దీపసహస్రమధ్యే. 29

ఈనుధ్యకాలముననే చక్రపాణియు రథారూఢుఁడై ద్వారకాపురమునుండివచ్చి దీపములనడుమనున్నసూర్యునియట్లు ప్రకాశించుచు రాజసమూహమధ్యమున నిలిచి యుండెను.

గ. తత్ర ఖలు వేత్రపాణయః నిరస్తసమస్తసమ్మర్దా రుక్మిణ్యాః
పరిజనాః పరితో బభూవుః. 30

అట్లు ప్రయాణమైనచ్చుచుండిన రుక్మిణీదేవికిఁజుట్టును బెత్తములధరించి జనసమ్మర్దములనివారించుము పరిచారకులు నడచుచుండిరి.

శ్లో. పదాంగుళిన్యస్తభృశంవ్రజన్తీం
భైష్మీం ప్రతిప్రాహచదర్శయన్తీ,
తస్యాస్సఖీ రాజసుతాక్రమేణ
వేత్రేణవిజ్ఞాపయతీవ దూతీ. 31

అప్పు డారుక్మిణి తలవాంచి పాదాంగుష్ఠములఁ జూచుచు నడచుచుండఁ, నొకచెలికత్తె నచ్చటనున్న రాజకుమారుల వరుసగఁ జూపుచు నిట్లని విన్నవించె.

౧౦. ముఖారీరాగము - ఆటతాళము.

1. దూతీ. కోమలాధరి రుక్మిణి కోసలాధిపతి రయం
కామసుందర మాకలయ కల్యాణి రాజకన్యకే

2. రుక్మిణీ. దూతి మాకురు విలంబం నీతిసారజ్ఞే సుందరి
భాతి కిన్న తే మానసం భావుకం మానసవృత్తం

3. దూతీ. పశ్య పాంచాలమైథిలా పార్థివా వథ సంపన్నే
నిశ్చలా విభూతి ర్యత్ర నీతి రప్యబ్జలోచనే

4. రుక్మిణీ. తారకా ఇవ దృశ్యంతే శారదచంద్రసన్నిభా
వారయ దూతి పార్థివాన్ సారవివేకచతురే

5. దూతీ. కౌరవం కలయ దేవి కురుదేశాధిప మిహా
పౌరజానపదోపేతం పద్మ పవిత్రలోచనే

6. రుక్మిణీ. అత్ర కిన్ను తే విచిత్రం చిత్రచారిత్రసంపన్నే
తత్ర తత్రాట తన్వంగి తామసీ మా భవ దూతి

7. దూతీ. మాగధమత్స్యమాళవ వంగకళింగసౌరాష్ట్ర
నగరఘూర్జరదేశ నరపాలానాలోకయ

8. రుక్మిణీ.సంతు రాజానో దూతికే సఖిసహస్రశో భువి
కిం తవో మే చల బాలే కీర్తి మాకలయ మయి

9. దూతీ. కేరళనేపాళకోంకణద్రవిడాన్ధ్రకర్ణాటకకోసలకురుపాం
ధారిణీపాలకా నవ ధారయరాజకన్యకే[చాల

10.రుక్మిణీ.చర్వితచర్వణే నాలం చక్రిణం దర్శయ బాలే
సారకమలసంకాశాక్షం శారదచంద్రసన్నిభాస్యం

11.దూతీ. సుందరం పశ్య సుందరి నందయశోదానందనం
నందనందన మాకలయ నారాయణతీర్థయతిగీతం

12.రుక్మిణీ. ద్వారకాపురీపాలకం దూరితదుర్జనజాలకం
ధీర మాకలయే కృష్ణం-వసు దేవ దేవకీతనయం

1. దూతీ. ఓకల్యాణీ ! చిగురాకుంబోలె కోమలమగు పెదవిగల సుందరాంగీ ! రుక్మిణీ ! ఈయన కోసలదేశపురాజు. ప్రత్యక్షముగ మన్మథునివలె నున్నాడు. చూడుము.

2. రుక్మిణి. ఓదూతీ! నీవాలస్యము చేయకుము. నీకు నీతిశాస్త్రప్రసారముచక్కగ దెలియును, నామనసునందున్నమంగళకరమగు నభిప్రాయము నీకుదెలియుదా ?

3. దూతీ. ఓకమలలోచనా ! వీరు పాంచాలమిథిలాదేశపురాజులు. వీరింజూడుము. ఓసంపన్నురాలా ! వీరిరాజ్యములందు ఐశ్వర్యమునకు కొదువలేదు. నీతికిని తక్కువలేదు.

4. రుక్మిణి. ఓదూతీ ! నీవు మిగుల వివేకముగలదానవు. ఈరాజుల లందఱును చంద్రునియెదుటనున్న నక్షత్రములవలెఁ గన్పట్టుచున్నారు. వీరిని విడువుము.

5. దూతీ. కమలమువంటివిశాలనేత్రములుగల యోరుక్మిణీ ! ఈయన కురుదేశాధీశ్వరుఁడు. పురజనులతోను, గ్రామవాసులతోనుఁ గూడివచ్చి యున్నాఁడు.

6. రుక్మిణి. ఓదూతికా! నీకిటవేమి విచిత్రముగాన వచ్చినది. ఓ తన్వీ! నీకార్యములు మిగుల విచిత్రములు.ఇఁక నాలస్యము చేయుక ఆవైపునకుఁబొమ్ము.

7. దూతీ. మాగధ మత్స్యమాళవ వంగ కళింగ సౌరాష్ట్ర ఘూర్జరదేశాధీశ్వరు లిచట నున్నారు. రుక్మిణీ ! వారినిఁ జూడుము.

8. రుక్మిణి. ఓచెలీ ! ఈభూలోకమున నెందఱో రాజులున్నారు. వేన వేలుగనున్నారు. వారందఱితో నాకేమిపని?,కదలుము.కీర్తిని సంపాదింపుము.

9. దూతీ. ఓరుక్మిణీ ! కేరళనేపాళకొంకణ ద్రవిడాంధ్రకర్ణాటక రాజులనుఁజూడుము.

10. రుక్మిణి. తామరరేకులవలె విశాలములగు నేత్రములుగల్గి నట్టియు, శరత్కాలచంద్రునితో సమానమగు ముఖము గల్గినట్టియు, నాశ్రీకృష్ణునిఁ జూఁపుము. ఓబాలికా! పలుమా రీరాజులనుఁ గూర్చి చెప్పనేటికి?.

11. దూతీ. ఓసుందరీ! రుక్మిణీ ! త్రిభువనసుందరుఁ డగునాకృష్ణుఁ డిచటనున్నాఁడు. నందయశోదలకానందమును గలిగించినట్టియు, నందుఁ డనుమునికి మోక్షమునిచ్చునట్టియు, నారాయణతీర్థునిచే వినుతింపఁబడుచున్నట్టియు నాహరినిం జూడుము.

12. రుక్మిణి. ద్వారకాపట్టణమునకు నాయకుండును, దుష్టులమర్దించువాఁడును,దేవకీసుదేవులకు పుత్రుండును, ధీరుండునగు నాశ్రీకృష్ణునిఁ జూచుచున్నాను.

శ్లో. వైదర్భీవసుదేవసూనునయనా న్యన్యోన్యవిన్యాసతో
ధన్యానా మపి ధన్యతాం.....కన్యావరాణాం ధురి,
అన్యోన్యోపమితాని యాని భువిసంత్యన్యాని వస్తూని తత్
సర్వస్యాప్యుపమాపయం త్వితి తయో శ్చిత్రైకతాంకుర్వతే.

రుక్మిణీ కృష్ణులయొక్క ప్రేమాంచితములయిన వీక్షణములు అన్యోన్య సంమేళితములయి ఆఖిలములయిన కన్యావరుల ప్రేమాతిశయమునకు నుపమాన మును జూపుచున్నవోయనునట్లు మిగుల సుందరములై వారిమనస్సుల నొకటిగాఁ గూర్చెను.

కృష్ణుఁడు రుక్మిణిని రథముపై నిడుకొని ద్వారక కేగుట.

శ్లో. గృహీత్వా పాణినా పాణిం రుక్మిణ్యా స్త్వరయా ప్రభుః,
ఆరోప్య స్యందనే భైష్మీం ద్వారకాం ప్రస్థితో హరిః. 33

ఇట్లు తనసమీపమునకు ఆరుక్మిణిదేవి రాఁగానే శ్రీకృష్ణుఁడు సత్వరము గవచ్చి తనహస్తముతో నామె హస్తమును బట్టుకొని రథముమీఁద నెక్కించుకొని ద్వారకాపురమునకుఁ బ్రయాణ మయ్యెను.

శ్లో. రుక్మీ తు సమరే కృష్ణం జేతు మగ్నిం పతంగవత్,
ప్రవృత్త స్తేన నిర్జిత్య రథే బద్ధః పశు ర్యథా. 34

రుక్మిణియన్నయగు రుక్మి యగ్నిపై కురుకు మిడుతవలె నాకృష్ణునిపైకి యుద్ధమునకు పోయెను. ఆహరియు నాతని జయించి పశువునుంబోలె తనరథంబునకుం గట్టెను.

శ్లో. రుక్మిణ్యా ప్రార్థితః కృష్ణో రుక్మిణం చ తదగ్రజం,
ప్రాగ్బంధా న్మోచయిత్వాఽథ ప్రహసన్ ద్వారకాంయయౌ.

ఆపుడు రుక్మిణి తనయన్నను జంపనలదని యాతనను బ్రార్థించెను. ఆహరియు నామె చేసినప్రార్థన నంగీకరించి రుక్మినిబంధవిముక్తుం గావించి బంపి తాను సంతసముతో ద్వారకకుఁబోయెను.

శ్లో. సమగ్రసేనయా సార్ధం మధ్యేమార్గం సమాహితః,
బలభద్రోఽఖిలాన్ జిత్వా పార్థివాన్ ద్వారకాం యయౌ.

సకలసైన్యసమేతుఁడై కృష్ణు ననుసరించుచుండిన బలభద్రుఁడు రుక్మిణీ నిమిత్తమున యుద్ధముచేయనచ్చినరాజులనందఱ నశ్రమమున నోడించి ద్వారకకుఁ జేరెను.

శ్లో. రుక్మిణీసహితే కృష్ణే ద్వారకాపుర మాగతే,
వసుదేవాదయ స్సర్వే సంతుష్టా స్తా శ్చ యోషితః. 37

ఇట్లు శ్రీకృష్ణుఁడు రుక్మిణీసహితుఁడై ద్వారకాపురము ప్రవేశించుటఁ జూచి వసుదేవాదులును, దేవకీదేవి మొదలగు సకలస్త్రీజనంబులును మిగులసంతసించిరి.

గ. తత్ర ఋలు ద్వారవత్యాం సకలసురభూసురగరుడగంధర్వ
కిన్నరవిద్యాధరప్రముఖామరసహితసంపదధరీకృ తేంద్రమహా
సభాయాం తప్తజాంబూనదానేకకోటిచంద్రరవికాంతస్ఫటిక
సంఘటిత వజ్రవైడూర్యాద్యనేకరత్నస్తంభమంటపవిరాజ
మానసురగురుస్పర్ధావర్ధితవిద్యావద్విబుధోన్నతసంకులా
యాం అనేకకోటిమహాకవివందిగాయకపరిహాసకాదిలక్షణ
లక్షీతాయాం ఇక్షుక్షీరదధిమధుఘృతగుడగోరోచనజీరకమ
రీచికాదిమంగళద్రవ్యసంభారవత్యాం గర్గప్రభృతయః వసు
దేవానుమత్యా మహాసంకల్పపూర్వకం రుక్మిణీకృష్ణయో
ర్గాంధర్వవిధినా వైవాహికమహోత్సవాయ లగ్నాష్టక
మారభంత. 38

అంతి నాద్వారకాపట్టణమున శ్రీకృష్ణవివాహార్థమై సభాభవనమలంక రింపఁబడెను. ఆసభయందు దేవతలను బ్రాహ్మణులును, యక్ష, కిన్నర, గరుడ, గంధర్వ, విద్యాధర ప్రముఖులుండుటచే నదిదేవసభనుమించిన వైభవముతో రాజిల్లుచుండెను.తప్తకాంచనమయములై అనేకకోట్లసంఖ్యలు గలచంద్రకాంత సూర్యకాంత వజ్రవైడూర్యాదిరత్నములచే భూషితములైయుండు విశాల స్తంభములతో మనోహరములై యాసభాభవనమునందలి మంటపము లలరారు చుండెను. తనుబుద్ధివిభవముచే బృహస్పతిని ధిక్కరింపఁజాలు పండితోత్తము లామంటపముల నలంకరింపుచుండిరి. అనేకకోట్ల సంఖ్యలుగల స్తుతిపాఠకులు, గానముసేయునాసు, మహాకవులు, పరిహాసకులు మొదలగువారును వారివారి స్థానములయందుఁ గూర్చుండి సభాలక్షణముల పూర్ణము చేయుచుండిరి.(గాయ కులు మొదలగువారు ఎచ్చటనుందురో అదియే సభయని చెప్పఁబడియున్నది) చెఱకు, పాలు, పెరుఁగు, తేనియ, ఘృతము, బెల్లము, గోరోచనము, జీలకఱ్ఱ, మిరియములు మొదలగు మంగళద్రవ్యము లందుఁగూర్పఁబడియుండెను. ఇట్టి యాసభయందు రుక్మిణీకృష్ణుల నొకయాసనమునైఁ గూర్చుండఁబెట్టి వసుదేవుని

యనుమతిఁ గైకొని గర్గాదులగుపురోహితులు గాంధర్వవిధి ననుసరించి వివాహము జరుప నుపక్రమించిరి. అందు లగ్నాష్టకముల నిట్లనిపతించిరి.

→❀ లగ్నాష్టకము. ❀←

శ్లో.సత్యజ్ఞానసుఖస్వరూపమమలం సర్వోత్తమం నిత్యదృక్
ప్రత్యక్తత్త్వమచింత్యశక్తివిలసద్విశ్వం పరం బ్రహ్మ యత్,
లోకానుగ్రహవిగ్రహస్య జగతాం నాథస్య తస్యామరాః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన.39

సత్యజ్ఞానానందస్వరూపుఁడును, నిత్యసిద్ధుఁడును, సకలపదార్థములలోనుత్తముఁడును, సాక్షిస్వరూపుఁడును, జీవాభిన్నమగు స్వరూపముతో నొప్పువాఁడును, అపరిమితమగు సామర్థ్యముగలవాఁడును, జగద్రూపుఁడు నగునే పరమాత్మగలఁడో అయినయే నీవు. ఓ జగన్నాథా! లోకముల ననుగ్రహించుటకొఱకై మనుష్యరూపమును ధరించియున్నావు. అట్టి నీకును రుక్మిణికినిజరుగు నీ వివాహసమయమునఁదు సకలదేవతలును మంగళముల నొసంగుదురుగాత.

శ్లో.గంగాద్యాస్సరితో గృహాశ్చ శుభదా గంధర్వవిద్యాధరా
దిక్పాలా ఋషయశ్చ దేవమునయో దేవ్యశ్చ గౌర్యాదయః,
శ్రీవత్సాంకితవక్షస స్సుమనసా మగ్రేసరస్య ప్రభోః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన.40

గంగాదిమహానదులును, శుభగ్రహములును, గంధర్వులును, విద్యాధరులును, దిక్పాలకులఁను, భూలోకవాసులగు ఋషులును, నారదాదిదేవమునులును, పార్వతిమొదలగు దేవపత్నులును, శ్రీవత్సముతో నొప్పుచున్న వక్షస్థలముగల్గి దేవతలలో శ్రేష్ఠుఁడవై, సర్వసమర్థుఁడవై రాజిల్లునట్టి నీకును రుక్మిణికిని జరుగువివాహమున మంగళము లాచరింతురుగాత.

శ్లో.యో గోపీనయనోత్పలైరనుపమై రారాధితో గోకులే
గోభి ర్గోపసుతైరనేకమునిభిర్ మృత్పక్వకోశాంతరే,

మాయామానుషవిగ్రహస్య మరుత స్తే వాలఖిల్యాదయో
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 41

నీవు గోపాంగనల నేత్రము లనియెడు కలువలచేఁ బూజింపఁబడుచు గోవులచేతను, గోపకులచేతను, సకలమునీంద్రులచేతను, హృదయకమలమధ్యమున భావింపఁబడుచు గోకులమున విహరించితివి. ఓ కృష్ణా! మాయామానుషస్వరూపుఁడవైన నీకును రుక్మిణికిని జరుగువివాహసమయమున దేవతలును, వాలఖిల్యాదిమహామునులును, మంగళముల నొనర్తురు గాత.

శ్లో. బ్రహ్మావిష్ణు రుమాపతి శ్శ్రీతిచయోవాణీ రమోమాయుతా.
ఆదిత్యా వసవో గణాధిపముఖా రుద్రాశ్చ భద్రప్రదాః,
కాలాంభోధరదివ్యకాంతివిలసత్కాయస్య మాయావినో
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 42

బ్రహ్మ, విష్ణువు, రుద్రుఁడు, వేదములు, సరస్వతి, లక్ష్మి, పార్వతి, ద్వాదశాదిత్యులు, గణాధిపతిమొదలగు ప్రమథులు సకలలోకములకు శుభము లొసంగునేకాదశరుద్రులు వీరందఱును, నీలమేఘశ్యామలవర్ణముతో నొప్పు శరీరముగలవాఁడవును, మాయామానుషుఁడవుగను నీకును రుక్మిణికిని జరుగువివాహమున మంగళము లాచరింతురుగాత.

శ్లో. వంశీనాదవినోదనందితసునందాద్యోఽనవద్యో మహా-
నందాద్యై ర్భవిపూజితః పరమయా భక్త్యా ముహుర్లాలితః,
యః పూర్వం కమలేక్షణస్య కమలానాథస్య తస్యానురా
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 43

ఓ దోషరహితా! మహాత్మా! నీ వింతకు మునుపు గోకులమున నున్న, ప్పుడు వేణుగానవినోదముచే సనందాదిమహామునుల కానందముఁ గల్గించు.

చుంటివి. నందుఁడు, యశోద, మొదలగు గోపన్నిద్ధులుకూడ నిను లాలించు చున్నవారైనను, మిగుల భక్తితో పూజించుచునే యుండిరి. ఓ కమలలోచ నుఁడవగు లక్ష్మీనాథా! అట్టి నీకును రుక్మిణికిని జరుగువివాహమున దేవతలు మంగళము లాచరింతురుగాత.

శ్లో. విద్యుత్పుంజనిభాంబరస్య విలసద్గ్రైవేయకస్య ప్రభోః
ముక్తాహారమహోర్వికౌస్తుభమణిగ్రీవస్య కృష్ణాత్మనః,
పూర్ణేందుప్రతిమాననస్యసుతరాంపూర్ణస్యభక్త్యాఽనురాః
రుక్మిణ్యా సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 44

మెఱుపులవలెఁ ప్రకాశించుపీతాంబరము ధరించి, ముత్యాలహారములు, కౌస్తుభరత్నము, వీనిని గంఠమునం దాల్చి పూర్ణచంద్రబింబసమానమగు ముఖ ముతో రాజిల్లుచు, నీలవర్ణుఁడవై యున్న యోసర్వవ్యాపకా! నీకును రుక్మిణి కిని జరుగువివాహమున దేవతలు మిగులభక్తితో మంగళము లాచరింతురుగాత.

శ్లో. మీనాంకాధికసుందర స్మరవధూదృక్చాతకాంభోధరో
గోపీమండలమండనాంచితతనుర్య స్సుందరః పూరుషః,
తస్యాఖండసుఖాత్మకస్య విదుషా మేకాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యా సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 45

నీవు మన్మథునికంటె నధికమగు సౌందర్యముగల్గి దేవాంగనల నేత్రము లనియెడి చాతకములకు మేఘతుల్యుండగుచు, (చాతకపక్షులు నేలపైఁబడిన నీటిం ద్రావవు. మేఘమునమ్మినంతనంబకుఁ గాచుకొనియుండి వర్షముఁ గురియు నపుడు ఆనీటిని నడుమునే ద్రావును. అని తెలుసుకొనవలయును.) మండలా కారముగ నిలచియున్న గోపికలనడుమ రాజిల్లుచుంటివి. ఓ జగత్ప్రభో! అఖం డానందము స్వరూపముగాఁ గల్గి అద్వితీయుఁడవని జ్ఞానులచే నెఱుంగఁబడు చున్ననీకును రుక్మిణికిని జరుగువివాహమున దేవతలు మంగళము లాచరింతురు గాత.

శ్లో. యే సత్యం ప్రవదంతి సర్వభువనే యా ధర్మశీలాః స్త్రియః
పాతివ్రత్యపరాయణా స్సురభయోమందారముఖ్యద్రుమాః,
తే సర్వే యదునాయకస్య మహత స్సర్వాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళం.
సులగ్నే సావధాన. 46.

ఈలోకమునందు సత్యవాదులగు మహాత్ము లెవ్వరెవ్వరు గలరో, పాతివ్రత్యమునందు మిగులనియమము గల్గి ధర్మశీలులై యున్ననారీరత్నము లెవ్వరు గలరో వారును, కామధేనువు మొదలగు సమస్తగోగణంబులును, మందార, పారిజాతాది సమస్తవృక్షజాతులును, ఇవియన్నియు సర్వమయుఁడును, సర్వప్రభువును, యాదవవంశభూషణుండవును అగు నీకును రుక్మిణికిని జరుగు వివాహమున మంగళములాచరింతురు గాత.

శ్లో. గర్గాద్యైర్మునిభి స్సదామితమహాశీర్వాదవర్షాంచితో
దేవై రోవ్యమ్ని విమానమధ్యకలితై ర్దత్తప్రసూనాంజలిః,
సంతుష్టామరసమ్యగాచరితభేరీనాదసంతుష్టవాగ్
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్యా త్సదా మంగళం.
సులగ్నే సావధానం. 47

ఈవిధముగా గర్గాదిపురోహితు లందఱు నాకృష్ణు నాశీర్వాదకవచము లచే సురక్షితుంజేసిరి. పరమానందభరితులై దేవతలును ఆకసమున విమానము నందుండి పుష్పవృష్టిఁ గురియించుచు, దేవదుందుభుల మ్రోయించిరి. ఇట్లు రుక్మిణికిని తనకును వివాహము జరుగునప్పుడు పరమానందభరితుఁడై యుండినయాహరి సర్వకాలములందును లోకములకు సుఖముల నొసంగుగాత.

రుక్మిణీకల్యాణము.

౧౧. శంకరాభరణరాగము - ఆటతాళము.

ప. శ్రీవాసుదేవప్రభో పాలయ మాం

1. సకలహితకర సరసగుణగణ నిగమసరసిజనియతరసఘన
విగతభవభయ వినుతసురవర గగనసునిమల గరుడవిహరణ

2. సరసిజోదరచరణవిలసిత సరసనూపుర సాధుహితకర
తరళకుండల తాండవానన మురరిపో ఖిలమోహ నాభవ

3. నిరుపమధ్వనినికరపావన మురళికారవమోహితాఖిల
సురవధూగణసుందరానన కరివరావన కాంచనాంబర

4. దివ్యమంగళగోపవేష దీనపాలన వీతదోష
నవ్యతరనవనీతరసిక నరసఖానఘ నిఖిలజనక

5. దేవకీవసుదేవతనయ దేవరాజవిరచితవినయ
దేవ నారాయణానంద తీర్థవిరచితదివ్యగీత

ప. ఓనసుదేనపుత్రా! జగదీశ్వరా! ననురక్షింపుము.

1.ఓ గుణరత్నాకరా! నీవు సర్వజనులకును హితమాచరించువాడవు. వేదము లనియెడికమలమునకు మకరందమవు, (వేదసారభూతుడ వనుట) సంసారదూరుడవై, ఆకాశమువలె నిర్మలుడవై, యున్న యోగరుడవాహనా! నిను దేనత లెప్పుడును నుతించుచుందురు.

2. ఓజన్మరహితా! జగన్మోహనా! మురవైరీ! నీవు కాలియందెలు ధ్వనించుచుండ, చలించుచున్న కర్ణకుండలములతో ముఖము కపలుచుండ నృత్యము నేయుచుందువు. ఓపద్మనాభా! సత్పురుషులకు హితము నేయుచుందువు. (సకలజనులునుగోరు విషయములలో ప్రియములనియు, హితములనియు రెండు తెఅంగులు గలవు. ప్రియములనిన ఉత్తరకాలమున దుఃఖము కలిగించినను, ఆప్పటికి మాత్రము సంతసము గల్గించువి. హితములనిన, నప్పటికి కొంతకష్టము గలిగించినను యుత్తరకాలమున నపరిమిత మగునానందము గల్గించునవి అని దెలిసికొనవలయును.)

3. ఓగజసంరక్షకా! పీతాంబరా! లోకమునందు శ్రేష్ఠములని చెప్పఁబడుసకలధ్వనులకంటెను పవిత్రమగువేణుధ్వనిచే సర్వజనులను మోహింపఁజేయుచున్నావు. నీసదనమును జూచిన దేనతా స్త్రీలకుఁగూడ 'యింతటిసౌందర్య మెందైనగలదా' అని యాశ్చర్యముఁ గలుగుచున్నది.

4. ఓ పాపరహితా ! నరునికిమిత్రుఁడవగు నారాయణా ! నీవు సకల జగత్తులకు కారుణుండవగు పరమేశ్వరుండవైనను, దీనులఁ బ్రోవఁ డివ్యమంగళ మగు నీగోపాలవిగ్రహముతో వెన్నముద్దల మ్రింగుచు భూమిపై విహరించు చున్నావు.

5. దేవేంద్రుఁడు గూడ మిగుల వినయముతో సేవింపుచుండ, నారా యణతీర్థుఁడు స్తోత్రమునేయుచుండ విహరించు నోదేవకీపుత్ర ! నీవు స్వప్ర కాశమూపుఁడవు.

౧౨. కల్యాణీరాగము - ఆటతాళము.

ప. కల్యాణం భవతు సదా కనకాంబర కనకాభే భైష్మి

1. అవలోకయ భైష్మీవదనం కృష్ణ భువనసుందర భూశశినం
నవనీతప్రియవదనం భైష్మి భవభయతారకమతిశుభదం

2. సంకల్పం కురు కంసరిపో జయ సత్యం ప్రతి ధర్మాచరణం
పంకేరుహనయ నామరనరపతి పరిషద్భైష్మ్యాసహా శ్రీకృష్ణ

3. భ్రూమధ్యం పరిసన్మృజ్యాచ్యుత భూషయ భైష్మీవదన మిహా
కామంయుగనిహితాంగుళిమేనాంస్పయహరేభైష్మీమధు

4. నవ్యసుందరపరిధానే నానఘు దేవీ మధు నాచ్ఛాదయ
దివ్యకనకమణిమంగళసూత్రం దేవీకంఠే స్థాపయ భో

5. ద్వారవతీ నగరీ తవ సుఖదా ధీర హరే రమయా భవతు
కారణ నిర్భర జగతా మసురవి దారణనారాయణతీర్థశరణ

ప. ఓపీతాంబరా ! కృష్ణా ! సువర్ణచ్ఛాయగల రుక్మిణీ ! మీకిరువుర కును సర్వకాలములందును శుభమగుగాక.

1. ఓశ్రీకృష్ణా! భూలోకమునకు వచ్చిన చంద్రుఁడో యన రాజిల్లుచుం డు నారుక్మిణివదనమును వీక్షింపుము. ఓరుక్మిణీ ! సంసారభయమునుండి తరిం పఁజేయునట్టిగును, సకల శుభముల నొసంగునట్టియు ఆశ్రీకృష్ణుని ముఖముఁ జూడుము.

2. ఓ కమలలోచనా! శ్రీకృష్ణా! దేవతలును, ఆసేకరాజులును కూడి యున్నయీసభయందు, రుక్మిణితో ధర్మమును జేయుటను గూర్చి (రుక్మిణిని భార్యగా పరిగ్రహించుటను గూర్చి) సంకల్పముఁ జేయుము.

3. ఓనాశరహితా! నీవు రుక్మిణియొక్క భూమధ్యప్రదేశమును దుడిచి ముఖమున తిలకము దిద్దుము. ఓకృష్ణా! యీరుక్మిణి కూడిమ్రాఁకుపై వేలును బెట్టుకొనియున్నది. ఆమ్రాకులోని రంధ్రములలోనున్న నీటిని దీసి యా రుక్మిణిపైఁజల్లుము.

4. ఓపాపరహితా! రమణీయ మగునస్త్రమును నీ దేవిపైఁ గప్పుము. సువర్ణరత్నమయమగు నీమంగళసూత్రమును దేవీకంఠమునం గట్టుము.

5. జగత్కారణా! రాక్షససంహారా! ఈద్వారకాపట్టణము లక్ష్మితోఁ గూడ, లేక లక్ష్మీదేవియవతారమగు రుక్మిణీదేవితోఁ గూడ ఆనందకరమగును. ఓధైర్యశాలీ! విష్ణూ! నారాయణతీర్థుని కరుణతో రక్షింపుచున్నావు. నీకు శుభమగును గాత.

శ్లో. భైష్మ్యాః పాణిసరోరుహాంజలిగతా రక్తా స్తు ముక్తాః స్థితా
యా ముక్తా గళితానురాగవిమలాఃకృష్ణోత్తమాజ్ఞాశ్రయాః,
యాతా స్తస్యయదూద్వహస్యపరమంసామ్యంవిశుద్ధాత్మనః
తాఃకుర్వంత్వభిత శ్శుభాని సతతం శ్రీకృష్ణవైవాహికాః.

ఇట్లు మంగళసూత్రధారణము, ముగిసినపిదప నాదంపతులు తలఁ బ్రాలుఁ బోసికొనిరి. ఆసమయమున చిగురాకువలె నెఱ్ఱనినగు రుక్మిణిహస్తముల యందున్నపుడు, తలఁబ్రాలకై కైకొనఁబడినముత్యములు రక్తములయ్యెను. కృష్ణునిశిరముపైఁబడిన వెనుక తమకు సహజమగు శ్వేతకాంతిని మరలఁ గైకొనినవి. దీనిఁజూడ, రుక్మిణీదేవి యొద్దనున్నపుడు అనురాగయుక్తమగు నామె హృదయముతో సరిబోలసలయుననియు, శ్రీకృష్ణునియొద్ద నున్నపుడు రాగద్వేషాదిదోషరహిత మగునమ్మహాత్ముని నిర్మలహృదయమునకు సాటిగావలయు ననియునాముత్యములు తలంచినవేమోయని తోచుచుండెను. (రాగశబ్దమునకు

అనురాగమనియు, నెఱుపనియు రెండర్థములు. ఈశ్లోకమునందు "రక్త" యని యొకచోటను, "అనురాగ" యని మఱియొకచోటనుఁ బ్రయోగించియున్నారు.) అట్టి శ్రీకృష్ణవివాహసమయమునంతలి తలఁబ్రాలమొత్యములు సకలశుభములఁ గొసంగుఁగాత.

౧౩. పున్నాగవరాళీరాగము - రూపకతాళము.

ప. రుక్మిణీకల్యాణం! సదా దృశ్యతాం

1. కల్యాణగోపాలం కరుణాలవాలం
మాల్యాలంకృత మీడే మదనగోపాలం

2. అమరనారీగీతం ఆగమవిదితం
అమితభాగ్యోపేత మాశ్ర యేఽనంతం

3. సత్యకామాదిగుణం సకలజగత్కారణం
భృత్యసంరక్షణం భవబంధమోక్షణం

4. మురళీసరళగానం మునిబృందాధీనం
శరణాగతపాలనం శరదిందువదనం

5. భవతిమిరఘనభానుం భక్తకామధేనుం
శివనారాయణతీర్థ శీఘ్రఫలదానం

ప. రుక్మిణీకల్యాణమును జూడుఁడు.

1. కరుణాసముద్రుఁడగు నీ మదనగోపాలుఁడు పుష్పమాలికలు మొదలగువానిచే నలంకరించుకొని పెండ్లికొడుకై యున్నాఁడు. ఇట్టి యీకృష్ణునకు నమస్కరించెదను.

2. నాశరహితుఁడనియు, సకలభాగ్యసమేతుఁడనియు, దేవాంగనలు ఈయననుగూర్చి గానము సేయుచున్నారు. ఈవేదవేద్యు నాశ్రయించెదను.

3. సత్యకామాదిగుణములుగలిగినట్టియు, సంసారబంధమును దొలంగించి భక్తులఁ బ్రోచునట్టియు, నీజగద్రక్షకుని నాశ్రయించెదను.

4. భక్తులగుటచే నమ్మనులకు భగవంతుఁడగువాఁడును, శరణాగతరక్షకుఁడును, చంద్రునియట్టి ముఖముగల్గి మనోహరుఁడై యుండువాఁడునగును. వేణుగానలోలు నాశ్రయించెదను.

5. సంసారమునియెడుచీఁకటికి సూర్యుని యట్టివాఁడును, కామధేనువుంబోలె భక్తులకు కోరినకోర్కుల నొసంగువాఁడును, నారాయణతీర్థ యతికి శీఘ్రముగ శుభఫలముల నిచ్చినవాఁడును అగు నా శ్రీకృష్ణు నాశ్రయించెదను.

౧౪. ఆరభీ (శంకరాభరణ) రాగము - ఆది (ధవళ) తాళము.

ప. జయ జయ బాలగోపాల జయ జయ మదనగోపాల
జయ జయ విజయగోపాల జయ జయ కల్యాణగోపాల

1. నిరుపమగుణరత్నాకాశ నిర్మలకీర్తిపూరితాశ
శరనిధిమధ్యనివేశ సారసనేత్ర లక్ష్మీశ

2. బ్రహ్మాదిసురపూజ్యపాద పాతకజాలవిభేద
బ్రహ్మణ్యదేవ ధృతవేద బలభద్రానరజ భక్తవరద

3. పరిజనహృదయప్రభావ పరిచితమురళీరావ
చరితపుణ్యైకసేవ శివనారాయణతీర్థదేవ

ప. ఓబాలగోపాలా ! ఓవిజయగోపాలా ! మన్మథునితో సమానమగు సుందరాకారముతో నొప్పుచు, పెండ్లికొడుకవైయున్న యోగోపాలా ! నీకు జయమగును గాక.

1.ఓకమలలోచనా ! పరమాకాశస్వరూపా ! నారాయణా ! సద్గుణములనియెడు రత్నములచే నొప్పుచు, కీర్తిచే సకలదిక్కుల నిండించుచు క్షీరసముద్రమధ్యమున నివసించుచుందువు.

2. బ్రహ్మనిష్ఠులగువారలు నిన్నే ధ్యానించుచుందురు. ఓభక్తవరదా ! బలభద్రునకు తమ్ముఁడ వగునోకృష్ణా ! పాపముల నశింపచేయువాఁడవని బ్రహ్మాదులు నీపాదములనే సేవింపుచుందురు.

3. ఓ వేణుగాననిరతా ! నారాయణతీర్థపూజితా ! యెంతయోపుణ్య ముచేసినవారలకుఁగాని నిను సేవింపుభాగ్యము దొరకదు. ఆభక్తులహృదయము నందు నీ వెప్పుడును తేజోరూపంబులఁ బ్రకాశించుచుందువు.

శ్లో. బ్రహ్మగ్రంథిం విధా యాగ్నిం ప్రతిష్ఠాపయ కేశవ,
కృత్వా సప్తపదం కర్మ ప్రధానం హోమ మాచర. 49

ఓకృష్ణా ! బ్రహ్మముడి వైచి అగ్నిని స్థాపింపుము. సప్తపదీవిధానమును సడపి ప్రధానహోమము నాచరింపుము.

శ్లో. రాజహోమం తతఃకృత్వా ప్రవేశం హోమ మాచర,
గంధర్వపూజాం కృత్వాఽథ స్థాలీపాకం సమాచర. 50

పిదప రాజహోమమును, ప్రవేశహోమమును ముగింపుము. గంధర్వ పూజ నాచరించి స్థాలీపాకమును చేయుము.

శ్లో. భుక్త్వాఽద్య బంధుభి స్సార్ధం భక్ష్యం పాయస ముత్తమం,
శేషహోమం కురు స్వామిన్ తతో నాగబలిం కురు. 51

ఓస్వామీ ! ఇపుడు బంధువులతోఁగూడి భుజింపుము. తరువాత శేష హోమము నాచరించి నాగబలి నొసర్తువు.

శ్లో. పుష్పశయ్యాసమారూఢో రుక్మిణ్యా రమయా సహ,
భుంక్ష్వాఽఖండసుఖం సత్వం భూమాఖ్యం కృష్ణ కేవలమ్.

ఓ కృష్ణా ! ఇట్లు వివాహమును ముగించి, లక్ష్మీదేవియవతారమగు రుక్మిణితోఁ గూడి పూలపాన్పు వసించి, భూమపదవాచ్యమును, సాత్వికము నగు పరమానందము ననుభవింపుము.

౧౫. కేదారగౌళరాగము - ఆదితాళము.

1. బ్రహ్మగ్రంథిం కురు కృష్ణ త్వం
పరిహారమాయాకృతబంధం
బ్రహ్మసభాయామిహవై వాహిక
పావక మిహ సంస్థాపయభో

2. గుప్తపదస్త్వంతవమామాకృత
సప్తపదాఖ్యంవిహితం కర్మ
క్షప్తం తత్ర ప్రధానహోమం
కృష్ణ కురు త్వం కృతకృత్యోఽసి

3. లాజహోమమథకురుకృష్ణత్వం
లక్ష్మణలక్షిత మిహ లక్ష్మ్యా
శ్రీజానేఽథ ప్రవేశహోమం
శ్రేయస్కర మాచర కృష్ణ

4. గంధర్వం సంపూజ్య చ విధినా
గరుడధ్వజకేశవకృష్ణ
కురు విధినా స్థాలీపాకాఖ్యం
కర్మ చ కరుణారసజలధే

5. ఇష్టతమంపాయసమతిమృష్టం
పిష్టకమతిసంతుష్టమనా
ఇష్టజనైస్సహభుంక్ష్వయథేష్టం
తుష్టింపుష్టింకురుజగతాంభో

6. శేషశయన లీలామయవిగ్రహ
శేషవావనమిహకురుకృష్ణ
దోషరహితకురునాగబలింభువి
భూషయ భైష్మిమిహభూమన్

7. లక్ష్మణశయ్యా మధిరూఢస్త్వం
లక్ష్మ్యాసహభవ ధనపాలిన్యా
అక్షయసుఖమనుభవనిగమాంత
ర్లక్ష్మణసంబోధితమమలం భో

8. శ్రీకల్యాణగోపాలక
రుక్మిణ్యాః కల్యాణమిదం
శ్రీకర మిహ నారాయణతీర్థ
ప్రకటితమితి యతివరసుఖదం

1. ఓ కృష్ణా ! బ్రహ్మముడివైవుము. మాయాగ్రహితముగు గ్రంథిని పోఁ గొట్టుము. ("బ్రహ్మగ్రంథి" అనుచోట బ్రహ్మశబ్దమునకు పరబ్రహ్మమునికూడ రెండవయర్థముకలదు. "మాయాగ్రంథిని తీసివైచి బ్రహ్మగ్రంథిని వేయుము. అనఁగా పరబ్రహ్మమును హృదయమున స్థిరముఁజేయుము." అని తాత్పర్యము.) ఈ బ్రాహ్మణ సభయందు వివాహ సంబంధముగు నగ్నిని సంస్థాపింపుము.

2. ఓ కృష్ణా ! నీ పదములు (పాదములు; నివాసస్థానములు) మిగుల రహస్యములు అయినను నీమాయ సప్తపదమును పేరుగల (యిచట "గుప్తపదుఁడు, సప్తపద [సప్తనివాసస్థానములుగల] మనియెడు కర్మనాచరించెమన్నాఁడు." అనుటలో నొకయపూర్వమగు న్యూరస్యము గానవచ్చుచున్నది. సప్తపద మనఁగా "ఏడడుగులమూర మెదురుననుచుట" అని ప్రస్తుతార్థము) నొక కర్మను ప్రపంచహితార్థమై నిర్మించియున్నది. ఆకర్మకంగముగా ప్రధానహోమము విధింపఁబడియున్నది. నీవాకర్మనాచరింపుము. కృతకృత్యుఁడవై తివి. (రుక్మిణిని సాధించితినుట).

3. ఓ కృష్ణా ! శాస్త్రోక్తమగు లాజహోమము నాచరింపు. ఓలక్ష్మీనాథా! లక్ష్మీదేవి యవతారమగు నీ రుక్మిణితోఁగూడి ప్రణేశ్హోమమునుఁ జేయుము. అది మిగుల శ్రేయస్కరము.

4. ఓ దయాసముద్రా ! గరుడధ్వజా ! కేశవా ! నీవు వేదోక్తవిధానముతో గంధర్వునిఁ బూజించి స్థాలీపాకము నొనర్పుము.

5. శ్రేష్ఠమగు పాయసమును, రుచ్యములగు పిండివంటలును, మఱియు నానావిధములగు పదార్థములను బంధువులతోఁ గూడి భుజింపుము. లోకములకు సంతోషమును, అభివృద్ధిని కలుగఁ జేయుము.

6. ఓ పరమానంద స్వరూపా! శేషశాయీ! కృష్ణా! లీలామానుష విగ్రహా! శేషవోమము నాచరింపుము. ఓ నిర్దోషా! నాగబలి నాచరింపుము. రుక్మిణికి తిలకము దిద్దుము.

7. ధనాధిదేవతయను లక్ష్మీదేవియొక్క యవతారమైనరుక్మిణితోఁ గూడి లక్షణయుక్తమగుపాన్పు నధిష్ఠింపుము. వేదాంతములచే బోధింపబడు చున్నశాశ్వతసుఖము ననుభవింపుము.

8. ఓ కల్యాణ గోపాలా! యతులకు మేలునేయుటకై మంగళకర మగు రుక్మిణీకల్యాణమును నారాయణతీర్థుఁడు ఇట్లు ప్రకటించెను.

శ్లో. ఆచార్యవచనా త్సర్వ మకరో ద్యదునందనః,
వాచామగోచరాత్మాఽపి వానుదేవ స్స్వమాయయా. 53

ఇట్లు గర్గాచార్యులు చెప్పచుండినవాక్యముల ననుసరించి శ్రీకృష్ణుఁడు సమస్తక్రియల నాచరించెను. ఆ నసుదేవపుత్రుఁడు వాక్కులకగోచరమగు స్వరూపముగలవాఁడైనను తనమాయచే మనుష్యలీలల నాచరించుచునే యున్నాఁడు గదా.

శ్రీ కృష్ణుడు జాంబవతి మున్నగువారలఁ బెండ్లియాడుట.

శ్లో. హైమ్యా జాంబవతీ భామా సత్యా భద్రా చ లక్ష్మణా,
కాళిందీ మిత్రవిందా చ మహిషీష్టా భవన్ హరేః. 54

అంత క్రమముగ నాశ్రీకృష్ణునకు రుక్మిణీ జాంబవతీ, సత్య భామా, భద్రా, లక్ష్మణా, కాళింది, మిత్రవింద అని అష్టభార్య లేర్పడిరి.

శ్లో. ద్వారకానగరీమధ్యే సహస్ర స్తంభమంటపే.
రత్నసింహాసనారూఢం సకళత్రం జగు స్సురాః. 55

ఇట్లు అష్టభార్యలతోఁగూడి ద్వారకాపురీమధ్యమున నుండువేయు స్తంభములమంటపమున రత్నసింహాసమునైఁ గూర్చుండి యుండినశ్రీకృష్ణునిఁ గూర్చి దేవత లిట్లని గానము చేసిరి.

౧౬. కాంభోజీరాగము - ఆదితాళము.

ప. ఆలోకయే రుక్మిణీ కల్యాణగోపాలం

అ. నీలమేఘనిభాకారం, బాలార్కసమానచేలం
నీలాంబరానుజం గో పాలంనీలాలకాంతం

1. ద్వారకాపురమంటపే ద్వాదశాదిత్యసన్నిభే
భూరిరత్నసింహాసనే భూసురఘునే
వీరాసనే సమాసీనం వికసితాంబుజాననం
ధీరయోగిసేవ్యమానం దేవకీవసుదేవసూనుం

2. శంఖదుందుభినాదితే శతశోగంధర్వాదిగీతే
పుంఖానుపుంఖ నిగమ బుధజనావృతే
పంకజేక్షణరంభాది పటునటనవినోదితే
కుంకుమకేసరవర్షి తే కోమలాకారచరితే

3. దివ్యకిరీటకుండల దీప్తపీతాంబరధరం
నవ్యముక్తామణిహారం నానావిహారం
అవ్యయభూతివిస్తారం అమరనారీసురాధారం
భవ్యకౌస్తుభకంధరం భక్తమానససంచారం

4. అష్టమహిషీసమేతం అమరనారీసుసేవితం
తుష్టపుష్టజనావృతం తుంబురుగీతం
ఇష్టజనసమాశ్రితం ఈశ్వరమపరాజితం
దృష్టసర్వలోకజాతం దేవరాజాదినినుతం

5. హేమముక్తామణిచత్రం హీరరత్నకటిసూత్రం
చామరవ్యజనావృతం శరదిందువక్త్రం
కామకోటిసమగాత్రం కనకాంగదాదివిచిత్రం
శ్యామసుందరం పవిత్రం శరణాగతోద్ధారగోత్రం

6. చంద్రానభైష్మీభామా జాంబవతీసత్యామిత్రం
విందాభద్రాలక్ష్మణాకాళిందీనాయకం
నందనందనమాశ్రిత బృందబృందారకవంద్యం
నందిత నారాయణతీర్థ నందద మానందకందం

ప. రుక్మిణిని వివాహము చేసికొని కూర్చుండి యుండినయా కల్యాణ గోపాలునిఁ జూచుచున్నాను.

అ. నీలమేఘశ్యాములవర్ణుఁడును, పీతాంబరుఁడును, మేఘములంబోలు కేశములుగలవాఁడును, అగు బలభద్రానుజునిఁ జూచుచున్నాను.

1. దానవాదిత్యులు నొక్కమా ఱుదయించినమాడ్కి మిగులఁ బ్రకాశమానమై బ్రాహ్మణసమూహముచే నధిష్ఠితంబై, ద్వారకానగరమధ్యమునం దనరారు సహస్రమస్తంభ మంటపమున రత్నసింహాసనముపై దేవకీపుత్రుండు కూర్చుండియున్నాఁడు. సకలయోగిజనులును దనను సేవింపుచుండ నప్పట్లో చనుఁడు వీరాసనముచే నొప్పుచున్నాఁడు. (వీరాసనమనగా, హస్తపాద్యాది విన్యాసములలోని భేదము.)

2. ఆ మంటపమున శంఖములు, దుందుభులు మొదలగు మంగళవాద్యములు త్రోయుచున్నవి. గంధర్వాదులనేకవిధముల గానము సేయుచున్నారు. వేదవేత్తలగు విద్వాంసులనేకులు పరివేష్టించి యున్నారు. కమలనేత్రులగు రంభాదిదేవాంగనలు మనోహరముగ నృత్యము సేయుచున్నారు. ఆకసము నుండి కుంకుమపుష్పములు వర్షింపఁ బడుచున్నవి. ఇట్లుండుటచే నా సభయొక్క మనోహరాకారము వర్ణింప నశక్యమై యున్నది.

3. మా దేవకీపుత్రుఁడు, శ్రేష్ఠములగు కిరీట, కుండల, ముక్తాహారాది భూషణములతోను, కౌస్తుభరత్నముతోను, అలంకృతుఁడై, పీతాంబరముగట్టి యపరిమితమగు కాంతిచే రాజిల్లుచున్నాఁడు. అనేకవిధముల నీ భూషణకమున విహరించుచుండుటచే సర్వకాలములయందును భక్తులమనసులయందే సంచరించుచున్నాఁడు. (ధ్యానించుటకు మిక్కిలియనుకూలముగనున్నాఁడనుట.)

4. సకల ప్రపంచములకు సాక్షియు, నెన్నడును అపజయమనుమాట నెఱుంగని ప్రతాపవంతుఁడును, అగు నీ సకలేశ్వరుడు దేవేంద్రుఁడు మొదలగు వారు స్తుతించుచుండ, తుంబురులు గానము సేయుచుండ, దేవాంగనలు సకలోపచారము సేయుచుండ, పరమానందభరితుఁడై తన స్వజనులు చుట్టుం బరివేష్టించియుండి, అష్టభార్యాసమన్వితుఁడై కొలువుదీరి యున్నాఁడు.

5. నీలమేఘశ్యాములుఁడును, శరత్కాలచంద్రునితో రమ్యమగు ముఖముతోఁ గూడినమన్మథకోటిసమానసుందరశరీరముతో రాజిల్లువాఁడునగు నా జగత్పవిత్రుఁడు శరణాగతరక్షకుండు, నిజస్థగితమగుకటిసూత్రముతోను, సువర్ణముద్రలగు కేయూరాదిభూషణములతోను రాజిల్లుచున్నాఁడు. పరిజనులు, సువర్ణముక్తామయమగు నాతపత్రమును ధరించి, అన్ని పార్శ్వముల యందును వింజామరములతోను, తాళవృంతములతోను (విసనకఱ్ఱలతోను,) వీచుచు సేవించుచున్నారు.

6. చంద్రనదనలగు రుక్మిణీ, భామా, జాంబవతీ, సత్యా, మిత్రవిందా, భద్రా, లక్ష్మణా, కాళిందులకు ప్రాణనాథుఁడగు నానంద కుమారుఁడు ఆశ్రితులగు దేవమనుష్యాదులచే సేవింపఁబడుచు, నారాయణతీర్థుని కానందముఁ గల్గింపుచు, కొలువుదీరి యున్నాఁడు.

శ్లో. శ్రీగోపాలఘనా దపారకరుణాపీయూషధారాసృతా
యానారాయణతీర్థభూధరపరిష్వక్తా సమస్తా తదా,
సంభూయాచ్యుతభక్తభూమిషువహంత్యానందయంతీజగత్
పాతివ్యం విధునోతు కృష్ణవిలసల్లీలాతరంగిణ్యసౌ. 56

శ్రీకృష్ణుఁడనియెడుమేఘమునుండి స్రవించినదయ యనియెడు నమృతధార నారాయణతీర్థుఁడనుపర్వతముపైఁ బడెను. అటనుండి శ్రీకృష్ణవిలాస వర్ణన మనురూపముతోనది (ఆయమృతధార) యొకనదియై, లోకములెల్లనానందింపఁ జేయుచు విష్ణుభక్తులనియెడుక్షేత్రములపైఁ బ్రవహించుచున్నది. ఆనది యాశ్రయించిన వారలకల్మషముల నపహరించును గాత.

శ్లో. కామదా కామినా మేషా ముముక్షూణాం చ మోక్షదా,
శృణ్వతాం గాయతాం భక్త్యా కృష్ణలీలాతరంగిణీ. 57

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణరుక్మిణీకల్యాణమహోత్సవవర్ణనం నామ
ద్వాదశతరఙ్గః.

ఈకృష్ణలీలాతరంగిణిని భక్తియుక్తులై వినినను, గానము చేసినను, భోగములం దిచ్ఛ గలవారికి భోగములుగల్గును. మోక్షమును గోరువారికి మోక్షమబ్బును.

ఇది ద్వాదశతరఙ్గము.

మంగళము.

శ్లో. స్వామిన్ సర్వజగన్నివాస రచితాం డోలాం సురేంద్రాదిభిః
వజ్రస్తంభవిచిత్రరత్నఖచిత స్వర్ణస్థలేమంటపే,
ఆరుహ్యామరవర్యగీతమునిభిర్ధ్యేయాత్మమూశ్రేహరే
లావణ్యామృతవారిధే విహర సత్కీర్తిం సువిస్తారయ.

ఓస్వామీ ! జగన్నివాసా! ఇంద్రాదిదేవతలందఱును నిన్ను ఆనందింపఁ జేయుటకై యొకయుయ్యాలను నిర్మించి, వజ్రస్తంభములతోను, రత్నములచే నతివిచిత్రముగ నలంకరింపఁ బడినపర్ణమయభూభాగంబును గలమంటపమున నునిచి యున్నారు. ఓలావణ్యసుధాసముద్రా! కృష్ణా! కరుణచేదాని స్వీకరించి దేవతలచేతను, మునులచేతను వినుతింపఁబడుచు విహరింపుము. కీర్తిని విస్తరింపఁజేయుము.

౧. గౌరీరాగము-ఆదితాళము.

ప. జయమంగళం - నిత్యశుభమంగళం

1. మంగళంరుక్మిణీరమణాయ శ్రీమతే
మంగళం రమణీయమూర్తయే తే
మంగళం శ్రీవత్సభూషాయశార్ఙ్గిణే
మగళం నందగోపాత్మజాయ

2. పూతనాకంసాదిపుణ్యజనహారిణే
పురుహూతముఖదేవహితకరాయ
సూతాయవిజయస్య సుందరముఖాబ్జాయ
శీతకిరణాదికులభూషణాయ

3. కాళీయమౌళిమణిరంజితపదాబ్జాయ
కాలాంబుదశ్యామదివ్యతనవే
కారుణ్యరసవర్షినయనారవిందాయ
కల్యాణగుణరత్నవారినిధయే

4. నవనీతచోరాయ నందాదిగోపగో
రక్షిణే గోపికావల్లభాయ
నారదమునీంద్రనుతనామధేయాయ తే
నారాయణానందతీర్థగురవే

శ్రీ మన్నారాయణతీర్థవిరచితా
శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ సమాప్తా.

ప. ఓ శ్రీకృష్ణా ! నీకుజయముంగలము, నీకు శుభముంగలము.

1. రుక్మిణీ నాయకుండవును, కాంతియుక్తుడవును, మనోహరాకారుడవును, శ్రీవత్సమును మచ్చతోడ ప్రకాశించు నాడవును, శార్ఙ్గమనుధనువుడాల్చువాడవును, సంపదమారుడవు నగునీకు శుభముంగలము.

2. ఓపార్థసారథీ ! సుందరముఖారవిందా ! నీవు పూతన, కంసుడు మొదలగురాక్షసుల సంహరించి, దేవతలరక్షించుటకై చంద్రకులాలంకారుండవై జనించినావు అట్టినీకు శుభముంగలము.

3. కాళీయునిశిరసులయందలిరత్నముల కాంతిచేఁ ప్రకాశించిన (కాళీయమర్దనసమయమునందును) పాదపద్మముతో జలసహితమై నిగ నిగలాడుచున్న మేఘముతో సమముగ శ్యామలవర్ణముగల్గి రాజిల్లు సుందర శరీరముతో, దయారసమును వర్షించునేత్రములతో నొప్పుచు, నీవు కల్యాణగుణములనియెడురత్నములకు సముద్రంబునుం బోలె నున్నావు, అట్టినీకు శుభముంగలము.

4. నందాదిగోపకులను, గోవులను రంజింపచేసినట్టియు, గోపికాప్రాణనాథుండవై నట్టియు, ఓనవనీతచోరా! నీవునారాయణ తీర్థయతికి గురుండవై, నారదాది మహామునులచే నుతింపఁబడు చున్నావు. అట్టినీకు జయమంగళము. నిత్యమును శుభమంగళము.

శ్రీ కృష్ణలీలాతరఙ్గిణి సమాప్తము.

ప్రకీర్ణకీర్తనలు.

౧. కల్యాణీరాగము - ఆదితాళము.

ప. బ్రూహి ముకుందేతి
హేరసనే పాహి ముకుందేతి

1. అక్రూరప్రియ చక్రధరేతి
హంసనిరంజన కంసహరేతి

2. రాధారమణ హరే రామేతి
రాజీవాక్ష రఘురామేతి

3. కేశవ మాధవ గోవిందేతి
కృష్ణా సంతస దానందేతి

4. అచ్యుత శ్రీకృష్ణ హరే
రామేతిహరినారాయణతీర్థప రేతి

౨. ఆరభీరాగము - ఝంఝతాళము.

ప. జయ జయ వైష్ణవి దుర్గే జయ జయ కల్పితసర్గే
జయ జయ తోషితభర్గే జయ జయ కుచజితదుర్గే

1. శ్రీకరసద్గుణజాలే సిందూరరంజితఫాలే
పాకశాసనమణినీలే ప్రాలేయభూధరబాలే

2. పాలితకిసలయచాపే పార్వతి లోకైకదీపే
కాళికకోమలరూపే ఖండితత్రిభువనతాపే

3. భక్తజనామరభూజే భాసితలోకసమాజే
రక్తమృదులపాదాంభోజే రంగదుత్తుంగవక్షోజే

4. శంకరిసత్కృపపూరే సంభృతసన్మణిహారే
సాంకవలిస్తశరీరే సంగతాంగకేయూరే

5. వీణావినోదిని గిరిజే విద్రుమమణిసన్నిభగిరిజే
మానితలోకసమాజే మదనగోపాలకసహజే

3. మధ్యమావతీరాగము - ఆదితాళము

ప. మదనగోపాల తే మంగళం మందరధర తే మంగళం

1. శ్రీరమణీకుచకుంకుమపంకవిలిప్తవిశాలభుజాంతర
వారిజలోచనవల్లవయువతీ జారసదా తేమంగళం

2. కుండలయుగళీమండితమృదుతర గండస్థల తేమంగళం
భండనసముదితచండపురాసుర ఖండనచరణ తేమంగళం

3. రంగదభంగపరాక్రమ సంగత గంగాధర తేమంగళం
అంగజజనక భుజంగమతుంగతు రంగశయన తేమంగళం

4. దినకరమండలమధ్యగ సంతత వినతామర తేమంగళం
వనజభవార్చితపాదసరోరుహ మునిజనహిత తేమంగళం

5. సామజపోషణశత్రువిభీషణ సంభృతకౌస్తుభభూషణ
కామితదాయకకమలానాయక సోమాన్వయ తేమంగళం

౪. సౌరాష్ట్రరాగము-ఆదితాళము.

ప. శివ శివ భవ భవ శరణం...ము భవతు సదా తవ స్మరణం

1. గంగాధర చంద్రచూడ-జగ న్మంగళ సర్వలోకనీడ
2. కైలాసాచలవాస-శివ కర పురహర దరహాస
3. భస్మోద్ధూళితదేహ-శంభో పరమపురుష వృషవాహా
4. పంచానన ఫణిహేమ-శివ పరమపురుష మునివేష
5. ఆనందనటనవినోద-సచ్చి దానంద విదళితఖేద
6. సవవ్యాకరణస్వభావ-శివ నారాయణతీర్థదేవ

చెన్నపురి : వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
ఆదిసరస్వతీనిలయము ముద్రాక్షరశాలయందు
ముద్రితము. —1916.

సంస్కృత గ్రంథములు.

పురాణములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ప్రతిపదాంధ్రటీకాతాత్పర్య విశేషార్థసహిత శ్రీమద్రామాయణము, షట్కాండలు 15 వాల్యములు ...	70	0
బాలరామాయణము, సటీక ...	0	2
అధ్యాత్మరామాయణము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ...	8	0
అధ్యాత్మరామాయణము, మూలము ...	0	12
సుందరకాండము, మూలము, చిన్నసైజు ...	0	12
బాలకాండము, ఆంధ్రతాత్పర్యసహితము ...	1	4
సుందరకాండము, ఆంధ్రతాత్పర్యసహితము ...	1	4
సుందరబాలకాండలవలె, అయోధ్యా అరణ్య కిష్కింధా యుద్ధకాండలు, ఆంధ్రతాత్పర్యసహితముగ అచ్చుగుచున్నవి.		
శ్రీమద్రామాయణము, మూలము, చక్కనికూర్పు ...	4	0
శ్రీమద్రామాయణము, ఉత్తరకాండము ...	1	4
శ్రీమద్రామాయణము, వ్యాఖ్యాన చతుష్టయ విశిష్టము, 2 సంపుటములు, చిన్నసైజు ...	10	0
పద్మపురాణాంతర్గతమాఘపురాణము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనికూర్పు ...	1	8
కార్తీకమాహాత్మ్యము, చక్కనికూర్పు ...	0	6
గరుడపురాణము, సవ్యాఖ్యానము ...	0	12

వైదిక గ్రంథములు.

యజుర్వేదసంధ్యావందనము, పురుషసూక్తము, శ్రీసూక్తము, ఆంధ్ర టీకాతాత్పర్యసహితము, చిన్నసైజు, మంచికాగితములు...		0	4
యజుర్వేదసంధ్యావందనము, మూలము, సస్వరము	...	0	2
యజుర్వేదఆబ్దికమంత్రములు, మూలము, చిన్నసైజు	...	0	6
పితృతర్పణము, చిన్నసైజు	...	0	1
వ్రతచూడామణి, 360 వ్రతములు, మంచికాగితములపై చక్కగముద్రితము	...	1	4
అమావాస్యతర్పణము	...	0	1
యాజుషపూర్వప్రయోగచంద్రిక, సస్వరము, ఆసేక విషయములఁ జేర్చి యాంధ్రమహాజనసంప్రయానురూపముగఁ బరిష్కరించి ముద్రించియున్నాము	...	1	4
మహన్యాసము, చిన్నసైజు, శుద్ధప్రతి	...	0	5
రుద్రము, పురుషసూక్తము వగైరాలు, చిన్నసైజు	...	0	2
మంత్రపుష్పము, సటీక, చిన్నసైజు	...	0	1
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, చిన్నసైజు	...	0	4
ఆపస్తంబగృహ్యసూత్రములు	...	0	2
ఋగ్వేదసంధ్యావందనము, సటీక, చిన్నసైజు	...	0	2
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము, సస్వరము	...	2	0
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము, ఆశ్వలాయనము, చిన్నసైజు	...	0	4
శ్రీవైష్ణవఆహ్నికము, చిన్నసైజు	...	0	4
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము ,,	...	0	4
సూర్యనమస్కారము ,,	...	0	1
దేవతార్చన ,,	...	0	1
సంధ్యావందనభాష్యము, చక్కనిప్రతి	...	0	8
వ్రతరత్నాకరము, ప్రథమభాగము	...	0	6
వ్రతరత్నాకరము, ద్వితీయభాగము	...	0	14
మంత్రప్రశ్నములు, మూలము	...	0	3

జ్యోతిష గ్రంథములు.

కాలామృతము, సటీక, చక్కనికూర్పు	...	1	0
శ్రీపతి, సాంధ్రతాత్పర్యము	...	1	8
అహోబిలనాథీయము, సటీక	...	1	4
బృహజ్జాతకము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనిప్రతి, నూతన ముద్రితము	...	1	4
ముహూర్తదర్పణము, సటీక, చక్కనికూర్పు	...	0	12
జాతకచంద్రిక, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యము	...	0	8
సర్వార్థచింతామణి	...	0	12
ఛప్పన్నము, ప్రశ్నశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము, చక్కనిప్రతి		0	5
షోడశ ప్రశ్నరత్నావళి, నెపోలియన్ అనుష్ఠించిన ప్రశ్నగ్రంథమునకు తెనుగు	...	0	2
నక్షత్రచూడామణి, చక్కనిప్రతి	...	0	4
భృగుసూత్రములు, సాంధ్రతాత్పర్యము	...	0	4
భావార్థచంద్రిక ,,	...	0	8
లఘుజాతకము ,,	...	0	12
బృద్ధపరాశరము ,,	...	0	10
అష్టకనర్గు, సాంధ్రతాత్పర్యము, చక్కనిప్రతి	...	0	4
కేరళ ప్రశ్నము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	3
సనత్కుమారగృహవాస్తువు ,,	...	0	3
మయవాస్తువు ,,	...	0	3
వనమాల (పద్మ ఫణి) ,,	...	0	2
గాళిశాస్త్రము, తెనుఁగు	...	0	2
శకునశాస్త్రము	...	0	4
స్వప్నశాస్త్రము	...	0	6

ధర్మశాస్త్రము.

గౌతమస్మృతి, సటీక	...	0	2
శంఖలిఖితస్మృతి ,,	...	0	2

		ప్రతి	1-కి రూ.	అ
బుధస్మృతి,	సటీక	...	0	2
బృహస్పతి స్మృతి	,,	...	0	3
ఆప స్తంబప్రవరకాండము,	సటీక	...	0	3
ఆశ్వలాయనప్రవరకాండము	,,	...	0	3

వేదాంతము.

శాంకరగీతాభాష్యము,	క్రొత్తకూర్పు	...	1	8
బ్రహ్మసూత్రములు,	మూలము, చిన్నసైజు	...	0	3
అపరోక్షానుభూతి,	సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...	0	4
వివేకచూడామణి,	సాంధ్రతాత్పర్యము	...	0	10
హరిమీడేస్తోత్రము,	సటీక, చక్కనికూర్పు	...	0	3
ఆత్మబోధము	,,	...	0	4
సౌందర్యలహరి,	ఆంధ్రటీకాసహితము, చక్కనికూర్పు	...	0	4
శివగీతా,	సాంధ్రతాత్పర్యము, చిన్నసైజు	...	0	10
రామగీతా,	సటీక ,,	...	0	6
భగవద్గీతలు,	మూలము	...	0	4
భగవద్గీతలు,	ఆంధ్రతాత్పర్యసహితము, చిన్నసైజు	...	0	8
	డిటో కాలికోబైండు	...	1	0
భగవద్గీతలు,	చిన్నసైజు, శ్రీ ఆనిబిసెంటుగారి ఇంగ్లీషుతర్జుమాసహితము		0	4
భగవద్గీతలు,	శ్రీరామచంద్ర సరస్వతీకృత ఆంధ్రటీకాతాత్పర్యసహితము, మత్రయభాష్యములనుండి అనేకాంశము లిందుచేర్చి శ్లోకానుక్ర మణికతో చక్కగ ముద్రింపఁబడినది.	...	2	0
ఉత్తరగీతా,	సటీక, చిన్నసైజు, మంచికాగితము	...	0	6
ఆద్వైతోపదేశపంచరత్నములు,	సాంధ్రతాత్పర్యము	...	0	2
సర్వసారోపనిషత్తు	,,	...	0	2
నిరాలంబోపనిషత్తు	,,	...	0	1
కైవల్యోపనిషత్తు	,,	...	0	2
అమృతబిందూపనిషత్తు	,,	...	0	2
స్కందోపనిషత్తు	,,	...	0	1

ఆత్మబోధోపనిషత్తు, సాంధ్రితాత్పర్యము	...	0	2
శారీరకోపనిషత్తు ,,	...	0	1
రాజయోగరత్నాకరము, శ్లోకతాత్పర్యవిశేషార్థములతోను, వేదాంతపటములతోను ముద్రితము	...	2	0
హఠయోగప్రదీపిక, శ్లోకతాత్పర్యవిశేషార్థములతోగూడ అభ్యాసకుల ఉపయోగార్థమై 128 యోగాసనపటములు, రాజయోగదీపిక, యోగశాస్త్రసారము, బ్రహ్మవిదాశీర్వాదపద్ధతి ఆనునవి యున్నవి.		3	0
పాతంజలయోగశాస్త్రము, ఆంధ్రతాత్పర్యసహితము	...	1	0

కావ్యనాటకములు.

హితోపదేశము, చక్కనికూర్పు	...		6
భాషామంజరి, సటీక ,,	...	0	4
రఘువంశము, 6 సర్గలు, పదచ్ఛేదము అర్థము ఆకాంక్షాశబ్దసమాస తాత్పర్యవ్యాఖ్యానసహితము, సాధారణప్రతి	...	3	8
రఘువంశము 10 సర్గలు, సవ్యాఖ్యానము	...	0	12
మేఘసందేశము, సవ్యాఖ్యానము	...	0	6
మేఘసందేశము, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము	...	0	12
ఋతుసంహారము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము	...	0	8
పుష్పబాణవిలాసము, సంస్కృతాంధ్రవ్యాఖ్యానసహితము	...	0	4
కుమారసంభవము, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు	...	0	14
కుమారసంభవము, సంస్కృతాంధ్ర టీకాతాత్పర్యసహితము	...	1	4
మాఘము, సవ్యాఖ్యానము, 6 సర్గలు, చక్కనికూర్పు	...	0	12
మాఘము, 3 సర్గలు, శబ్దసమాసతాత్పర్యసంస్కృతాంధ్ర వ్యాఖ్యానసహితము	...	2	0
భారవి, సవ్యాఖ్యానము, 9 సర్గలు, చక్కనికూర్పు	...	0	12
నైషధము, సవ్యాఖ్యానము, 6 సర్గలు, చక్కనికూర్పు	...	0	12
కాదంబరి, క్రొత్తకూర్పు	...	1	4
భారతచంపు, సవ్యాఖ్యానము, మంచిప్రతి	...	1	8
పంచబాణవిజయము, చక్కనికూర్పు	...	0	4

వసంతతిలకభాణము, చక్కనికూర్పు ... 0 4
ప్రహసనము ,, ... 0 4
విక్రమార్కచరిత్ర, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ... 0 14
భోజచరిత్ర, ఆంధ్రటీకాతాత్పర్యసహితము ... 0 14
రామాయణచంపు, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ... 1 8
దశకుమారచరిత్రము, క్రొత్తకూర్పు ... 0 12
భర్తృహరినుభాషితము, ఆంధ్రపద్యతాత్పర్యసహితము, అట్టపైండు 0 12
విశ్వగుణాదర్శము, సవ్యాఖ్యానము, క్రొత్తకూర్పు ... 0 12
విల్హణచరిత్ర, సటీక, చక్కనికూర్పు ... 0 6
లఘుకౌముది, చక్కనికూర్పు, సటిప్పణము ... 0 8
శబ్దమంజరి, చక్కనికూర్పు, శుద్ధప్రతి ... 0
తిజన్తమఞ్జరీ, ధాతుమఞ్జరీ ... 0
కావ్యప్రకాశిక, సవ్యాఖ్యానము ... 3 2
ప్రతాపరుద్రీయము ,, ... 1 8
చంద్రాలోకము, సంస్కృతాంధ్రటీకాసహితము ... 0 8

స్తోత్రములు.

శ్రీగుణరత్నకోశము, సటీక ... 0 4
ముకుందమాలా, సటీక, చిన్నసైజు ... 0 4
సనాతనమానవధర్మములు, సాంధ్రీతాత్పర్యము, చిన్నసైజు ... 0 4
ప్రాతఃస్మరణ, ఆంధ్రతాత్పర్యసహితము ... 0 2
నవగ్రహస్తోత్రము ... 0 4
పరమేశ్వరస్తోత్రకదంబము, శుద్ధప్రతి ... 0 4
దేవీస్తోత్రకదంబము, చిన్నసైజు ... 0 6
శంకరాచార్యస్తోత్రాది ... 0
లక్ష్మీహృదయము, నారాయణహృదయము ... 0
ఇంద్రాక్షీవజ్రకవచము ... 0

			ప్రతి	1-కి	రూ.	ఆ.
మృత్యుంజయమానసికపూజ			...	0	1	
రామబ్రహ్మమానసికపూజ, చిన్నసైజు			...	0	1	
విష్ణుసహస్రనామస్తోత్రము, నామావళీసహా			...	0	4	
లలితాసహస్రనామము, త్రిశతీ, పంచదశీస్తోత్రమువగైరా, నామావళీ సహితము, చిన్నసైజు			...	0	8	
సహస్రనామకదంబము			...	0	12	
దేవీఖడ్గమాల			...	0	1	
భజగోవిందము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము			...	0	2	
నామకర్ణామృతము, ఆంధ్రపద్యతాత్పర్యసహితము, శుద్ధప్రతి, కాలికోబైండు			...	1	4	
లక్ష్మీనృసింహస్తోత్రము, ఆంధ్రతాత్పర్యసహితము			...	0	2	
కృష్ణకర్ణామృతము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము			...	1	4	
శివానందలహరి, సంస్కృతాంధ్రటీకాసహితము			...	0	8	
రామసహస్రనామము, నామావళీ సహితము, చిన్నసైజు			...	0	4	
లక్ష్మీ	,,	,,	...	0	3	
శివ	,,	,,	...	0	3	
ఆంజనేయ	,,	,,	...	0	3	
సుబ్రహ్మణ్య	,,	,,	...	0	3	
అన్నపూర్ణ	,,	,,	...	0	3	
గణపతి	,,	,,	...	0	3	
కృష్ణ	,,	,,	...	0	3	
గోపాల	,,	,,	...	0	3	
సీతా	,,	,,	...	0	3	
వేంకటేశ	,,	,,	...	0	3	
ప్రశ్నోత్తరరత్నమాలిక, సటీక			...	0	8	
దక్షిణామూర్తిస్తోత్రము	,,		...	0	4	
కాలిదాసస్తవము, ఆంధ్రతాత్పర్యసహితము			...	0	2	

		ప్రతి	1-కి రూ.
వేదాంతడిండిమము, చిన్నసైజు		...	0
సనత్సుజాతీయము, ఆంధ్రటీకాతాత్పర్యసహితము		...	0
సప్తర్షిస్తోత్రము, సటీక, చిన్నసైజు		...	0
దేవీమానసికపూజ	,,	...	0
శ్రీకృష్ణలీలాతరంగిణి, ఆంధ్రితాత్పర్యసహితము		...	1

వైద్యము, నిఘంటువులు వగైరా.

* వైద్య శతశ్లోకి	,,	...	0
* అనుపానమంజరి	,,	...	0
* నాడీజ్ఞానము	,,	...	0
* లోలంబరాజీయము	,,	...	0
* గదనిగ్రహము, సోధలకృతము	,,	...	2
* శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు	,,	...	3
* భేషజకల్పము	,,	...	0
* శార్ఙ్గధరకృతత్రిశతి	,,	...	0
* సుశ్రుతశారీరము	,,	...	2

* వైగ్రంథములు మాచే చక్కగ ముద్రణముచేయఁబడినవి.

దేవీసప్తశతి, చక్కనికూర్పు, చిన్నసైజు	...	0
ఆరము, మూలము, మూడుకాండలు, శుద్ధప్రతి	...	0
అమరము, సటీక, ఇంగ్లీషుఅర్థసహితము, చక్కనిప్రతి	...	1
గురుబాలప్రబోధిక, చిన్నసైజున రామాశ్రమీయాద్యనేక గ్రంథముల సహాయముతో చక్కగ పరిష్కరింపించి అకారాదిఅనుక్రమణికతో ముద్రించి యున్నాము, కాలికోబైండు	...	2
నానార్థరత్నమాల, చక్కనికూర్పు	...	1

ఇవిమొదలగు సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మావద్దదొరకఁ

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
192, ఎస్ప్లనేడ్, చెన్నపురి